09-01Pg1fGV:Layout 1 1/1/02 6:38 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 340, పేజీలు : 16 వెల : 6.50

మళ్లీ తీవ్రమవుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 5లో

500 మంది విద్యార్థినులపై ప్రొఫెసర్ లైంగిక వేధింపులు




## పారదర్శకంగా ఓటర్ల జాబితాల సవరణ



### ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

### వివిధ పార్టీల ఫిర్యాదుతో 5,64,819మందిని అనర్హులుగా గుర్తింపు

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎటువంటి గందరగోళం లేకుండా ఓటర్ల జాబితా సవరణకు చర్యలు తీసుకున్నట్లు ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి(సిఇఒ) ముకేశ్‌కుమార్ మీనా తెలిపారు. ఈ ఏడాది ఓటర్ల తుది జాబితా తయారీలో భాగంగా 2023 డిసెంబరు9 వరకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించామన్నారు..ఆ తరువాత వచ్చిన దరఖాస్తులను జనవరి 12 లోపు పరిష్కరిస్తామని చెప్పారు.
విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఎటువంటి సందిగ్ధత లేకుండా ఓటరు జాబితాను సవరించేందుకు కార్యచరణ చేపట్టామన్నారు. మరణించిన ఓటర్లు ,నకిలీ కేసులు,ఓటు బదిలీ దరఖాస్తు ఇంటింటి సర్వే నిర్వహించి పరిష్కరించామన్నారు. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 5,64,819 పేర్లను అనర్హులుగా గుర్తించామన్నారు. కొన్ని నియోజకవర్గాలో భారీ సంఖ్యలో ఆన్‌లైన్ దరఖాస్తులు చేస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయన్నారు. కాకినాడ నగరంలో ఫాం 7 ద్వారా గంపగుత్తగా ఓటర్లను చేరుస్తున్న 13 మంది, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దురుద్దేశ పూర్వకంగా దాఖలు చేసిన ఆరుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసామన్నారు.
చంద్రగిరి నియోజకవర్గంలో ఐపిసి, ఐటీ చట్టాల కింద కేసులు పెట్టామన్నారు. అక్కడ ఉల్లంఘనలకు పాల్పడిన 24 మంది బీఎల్‌వదోలపై చర్యలు తీసుకున్నామన్నారు. పర్చూరులో 10 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసామన్నారు. జీరో డోర్ నంబర్లు ఒకే ఇంటిలో 10మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేసుల్లో 97శాతం మేర తనిఖీలు పూర్తి చేసి ఓటర్ల జాబితాను సవరించామన్నారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు మారిపోయిన ఘటనలు విశాఖ,ఎన్టీఆర్ జిల్లాల్లో నమోదయ్యాయన్నారు. ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా ఉంటుందన్నారు.

# అన్ని ఇళ్లకు స్వచ్ఛమైన మంచినీరు

## ఇంటింటికి కొళాయిలక్ష్యం 90% పూర్తి

## మంచినీటి సరఫరాకు రూ. 10,974 కోట్లు

## గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు: సిఎం జగన్



**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మంచి స్పందన లభిస్తోందని సిఎం జగన్ స్పష్టం చేసారు. జలజీవన్ మిషన్ అమలులో రాష్ట్ర లక్ష్యాలకు మించి పనిచేస్తోందని తెలిపారు. జలజీవన్ మిషన్‌పై ఆయన అధికారులతో పలు అంశాలపై సమాచారాన్ని తీసుకున్నారు. ఆయా అంశాల్లో వారికి వర్చువల్‌గాను ఆదేశాలను ఇచ్చారు. గ్రామం నుంచి నగరం వరకు స్వచ్ఛమై మంచినీరు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మన ప్రభుత్వంలో నాలుగేళ్ల లక్ష్యంలో ప్రతి ఇంటింటికి కుళాయి ఉండాలన్నదే కీలకమన్నారు. ఇందుకు కేంద్ర సహకారంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. రమారమీ 90శాతం వరకు లక్ష్యాలకు చేరుకున్నామన్నారు. ఇంకా మిగిలిన గ్రామాల్లోని అన్ని ఇళ్లకు ఈ ఏడాది ముగింపు నాటికి కల్లా మంచినీటి కుళాయిలు అమర్చి, ప్రతి రోజు ఒకొక్కక్క వ్యక్తికి 55 లీటర్లు చొప్పున నీటి సరఫరా చేయాలన్న లక్ష్యంతో జలజీవన్ మిషన్‌ను అమలు చేయాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇందులో సగం రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తుంది.
రాష్ట్రంలోని గ్రామీణప్రాంతాల్లో 95,66,332 ఇళ్లు ఉండగా వీటిలో 31,93,400 ఇళ్లకు మాత్రమే ఇప్పటి వరకు మంచినీటి కుళాయిలున్నాయి. 63,72,932 ఇళ్ళకు జలజీవన్ మిషన్ పథకం ద్వారా కుళాయి సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ పథకానికి సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులు ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ వద్ద ఇప్పటికి రూ.976కోట్లు అందుబాటులో ఉన్నాయి, అంతేకాకుండా ఈ పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2020-21 ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడిగా మరో రూ.1,581 కోట్లు కేటాయించాయి. 2021-24 ఆర్థిక సంవత్సరాల్లో ఈ పథకానికి రూ.8,417కోట్లు కేటాయింపులు జరుగుతాయని అధికారిక అంచనా. మొత్తంగా ఈ పథకానికి రూ.10,974కోట్లు వ్యయం చేయాల్సి వుంటుంది. ఇందుకు అనుగుణం చేపడుతున్న చర్యలన్ని ప్రణాళికా బద్ధంగా జరగాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసారు. జాతీయ స్థాయిలో మన రాష్ట్రంలోని పలు జిల్లా ర్యాంకులు సాధిస్తుందన్నారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి రాకముందే గ్రామాల్లో మంచి నీటి ససమస్యలు తెలత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు ఉద్దేశించిన పథకం జలజీవన్ మిషన్. ఈ కార్యక్రమం అమలులో రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజన నిలిచింది. రాష్ట్ర కేంద్ర ఉమ్మడి నిధులతో ఈ పథకం అమలు జరుగుతుంది. రాష్ట్రాల వారిగా పథకం అమలు జరుగుతున్న తీరుపై కేంద్రం ర్యాంకులు ప్రకటిస్తోంది. కేంద్రజలశక్తి శాఖ పరిధిలోని మంచినీరు, శుద్ధీకరణ విభాగం జలజీవన్‌మిషన్ సర్వేక్షణ్ బులిటిన్ పేరుతో ఎప్పటికప్పుడు తాజాప్రగతినివిడుదల చేస్తోంది. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మంచినీటి ≫2



## బిల్కిస్ బానో కేసు 11మంది క్షమాభిక్ష రద్దు

### 'సుప్రీం' సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, జనవరి 8:** గుజరాత్‌లో బిల్కిస్‌బానోపై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబసభ్యుల హత్య కేసుల్లో దోషులైన 11 మందిని జైలు నుంచి ముందుగానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఆ ఖైదీలకు రెమిషన్ (శిక్షా కాలం తగ్గింపు) మంజూరు చేస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆ 11మంది రెండు వారాల్లోగా జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.
ఈ పిటిషన్లపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ భుయాన్‌లతోకూడిన ధర్మాసనం.. సోమవారం తీర్పు వెలువరించింది. ఈ కేసు విచారణ మహారాష్ట్రలో ≫2

# ఉద్యోగులందరికి 'పట్టా'ల పండుగ

### మూడో విడతలో 350 ఎకరాలు పంచుతాం: టిటిడి ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి



సోమవారం లబ్దిదారులకు పట్టాలు పంచుతున్న ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతోబాటు సుదీర్ఘకాలం భక్తులసేవలో తరించివిశ్రాంతి పొందిన ఉద్యోగులకు ఇంటిస్థలాలు అందజేస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూడవవిడతలో ఇంటిస్థలాలు ఇవ్వడం కోసం తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పాగాలి వద్ద 350 ఎకరాల భూమి టిటిడికి ఇవ్వడంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి కృషి అభినందనీయమన్నారు. ఇందుకోసం టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో 87.50కోట్ల రూపాయలు మంజూరుచేయించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించానని అన్నారు. తాను పేరు కోసం కాకుండా బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నట్లు భూమన తెలిపారు. టిటిడిలో పనిచేస్తున్న మరికొంతమంది ఉద్యోగులకు రెండవ విడత ఇంటిపట్టాల పంపిణీ కార్యక్రమం తిరుపతి మహతి ఆడిటోరియంలో పండుగ కార్యక్రమంలా చేపట్టారు. ఉద్యోగులకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చేతుల మీదుగా ఇంటిపట్టాలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేనివిధంగా అతి తక్కువ ధరకు టిటిడి ఉద్యోగులందరికీ ఇంటి పట్టాలు ఇచ్చిన ఘనత టిటిడికే దక్కుతుందని అన్నారు. తన చేతులమీదుగా ఉద్యోగులకు ఇంటి పట్టాల పంపిణీ జరగడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఉద్యోగులకు మంచి చేయాలనే తలంపుతో నిస్వార్థంగా చేస్తున్నామన్నారు. 17 సంవత్సరాల క్రిందట టిటిడి ఛైర్మన్‌గా తాను ఉన్న సమయంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని కలసి ఉద్యోగుల ఇళ్లస్థలాల విషయమై చర్చించానన్నారు. తన ఒత్తిడి వల్లే ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు మంజూరుచేసినట్లు 2009లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇదే వేదికపై వెల్లడించారన్నారు. నామమాత్రపు ధరతో ఉద్యోగు ≫2

## ఆ నలుగురిపై అనర్హత వేటు! 2లో



సోమవారం విజయవాడలో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

# అంగన్‌వాడీల ఆందోళన ఉద్ధృతం

### విజయనగరంలో మంత్రి బొత్స ఘెరావ్

### ఎస్మా చట్టాన్ని లెక్కచేయని కార్యకర్తలు

**విజయవాడ, జనవరి8, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అంగన్‌వాడీలు తమ ఆందోళనను ఉధృతం చేసారు. వారికి ఎస్మా పరిధిలో నోటీసులు జారీ చేసి, ఈ రోజు అయిదుగంటల కల్లా విధుల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే ఈ నోటీసులపై అంగన్‌వాడీలు పెద్దగా పట్టించుకోలేదు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆందోళన శిభిరాల వద్ద, సీపీడీవో, మండల రెవెన్యూకార్యాలయాల ఎదుట ధర్నాలు, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు, ముక్కు చెవులు మూసుకుని వారు ఆందోళన కొనసాగించారు. ఎస్మా చట్టాన్ని తమపై పెట్టడాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర ఆక్షేపణ తెలిపారు. అంగన్‌వాడీ సేవలు అత్యవసర సేవల్లోకి తీసుకుని వచ్చిన ప్రభుత్వం ఎందుకు మా సమస్యలు పట్టించుకోలేదని వారు ప్రశ్నిస్తూ ఆందోళన శిబిరాల వద్ద వారు మాట్లాడారు. ఈ ఆందోళన నేపథ్యంలో 5గంటల తరువాత వారి ఎస్మా పరిధిలో ఎందుకు చర్యలు తీసుకోకూడదని కోరుతూ సీపీడీవోలు వారి సెల్‌ఫోన్లకు మెసెజ్‌లు అంగన్‌వాడీలకు మేసేజ్‌లు పంపారు. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణను కారును విజయనగరం జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిలిపివేసి, ఆయనను ఘెరావ్ చేసినట్లు సమాచారం.



సోమవారం పెనుమూరు పులిగుండులో సమావేశమైన డిప్యూటీ సిఎం వ్యతిరేక వర్గ నాయకులు

## డిప్యూటీ సిఎం నారాయణ స్వామిపై తిరుగుబాటు

### నాయకులు, కార్యకర్తల అభీష్టానికి వ్యతిరేకంగా అభ్యర్థిత్వం ఖరారు చేస్తే ఎలా!

### ఇతరులెవరికైనా అభ్యర్థిత్వం కేటాయిస్తే 60 వేల ఓట్ల మెజార్టీ ఖాయమంటున్న నేతలు

**చిత్తూరు, జనవరి 8 ప్రభాతవార్త:** గంగాధరనెల్లూరు నియోజకవర్గ పరిధిలోని అసమ్మతి వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు డిప్యూటీ సిఎం నారాయణ స్వామిపై తిరుగుబాటు చేశారు. నియోజకవర్గంలో పార్టీని గ్రూపులు కట్టి నాశనం చేసిన డిప్యూటీ సిఎం నారాయణస్వామికి మళ్లీ అభ్యర్థిత్వం కేటాయిస్తే ఓడించడం ఖాయమని వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామికి మినహా మరెవరికైనా అభ్యర్థిత్వం కేటాయిస్తే 60 వేల ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని అసమ్మతి నేతలు స్పష్టం చేశారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామిని వ్యతిరేకిస్తున్న వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలకు పెనుమూరు మండలంలోని పులిగుండు సోమవారం వేదిక అయ్యింది. పులిగుండులో డిప్యూటీ సిఎం నారాయణస్వామి వ్యతిరేక వర్గమంత కలిసి సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో అసమ్మతి నేతలు మాట్లాడుతూ ఈ సారి ఎన్నికల్లో డిప్యూటీ సిఎం నారాయణస్వామికి అభ్యర్థిత్వం కేటాయిస్తే ఓడిపోవడం తథ్యమన్నారు. నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలతో గ్రూపులు కట్టి వారిని విడదీసిన ఘనత డిప్యూటీ సిఎం నారాయణస్వామిది అన్నారు.
పలుమార్లు సమస్యల పరిష్కారంకోసం తామువెళ్లి డిప్యూటీ సిఎం నారాయణ స్వామిని కలిస్తే నీరు అతని గ్రూపు కదా! నీ కెందుకు నేను పని చేసి పెట్టాలి! ఎవరికి చెప్పుకొంటావో చెప్పుకో! అని నిర్లక్ష్యంగా మాట్లాడిన సంఘటనలు కొకొల్లాలుగా వున్నాయని నాయకులు పేర్కొన్నారు. తామందరు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి విధేయులుగా వున్నామని, స్థానికంగా డిప్యూటీ ≫2

## కార్పొరేటర్ పదవికి కేశినేని శ్వేత రాజీనామా

### త్వరలోనే టిడిపికి గుడ్‌బై

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని) కుమార్తె, నగర పాలక సంస్థ ఎన్నికల్లో టిడిపి మేయర్ అభ్యర్థి కేశినేని శ్వేత కార్పోరేటర్ పదవికి రాజీనామ చేశారు. టిడిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆమె తన రాజీనామాను విజయవాడ నగర మేయర్ భాగ్యలక్ష్మికి అందించారు. ఈ సందర్భంగా తన కార్పొరేటర్ సభ్యత్వం రాజీనామా లేఖను కౌన్సిల్లో పెట్టి ఆమోదించాలని మేయర్‌ను శ్వేత కోరారు. ఈ సందర్భంగా కేశినేని శ్వేత మీడియాతో మాట్లాడుతూ విజయవాడ పదకొండవ డివిజన్ కార్పొరేటర్‌గా నేను రాజీనామా చేశానన్నారు. రాజీనామా ఆమోదం పొందాక ≫2



పారిశుధ్యకార్మికులు సోమవారం ఎన్టీఆర్ జిల్లాలో ఆందోళన చేస్తున్న దృశ్యం

## ఆగని పారిశుధ్య కార్మికుల ఆందోళన

### డిమాండ్లు పరిష్కరించేదాకా ఆందోళన కొనసాగిస్తామని వెల్లడి

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** తమ సమస్యల పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వారు విధులను బహిష్కరించి మున్సిపాల్ కార్యాలయాలు, నగర పాలక సంస్థల ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నారు. తమ ఆందోళనలో భాగంగా సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌ను మున్సిపల్ కార్మికులు కలెక్టరేట్‌ను ముట్టడించే ప్రయత్నం చేసారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైనడిమాండ్లను పరిష్క ≫2


పూరీలోని జగన్నాథ ఆలయం వద్ద పునర్నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్న దృశ్యం

## కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులను
# కలవనున్న చంద్రబాబు

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు,జనసేన అధినేత పవన్ కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను కలిసేందుకు సన్నద్ధమవుతున్నారు. రాష్ట్రంలో ఎన్నికల జాబితాలో ఓటు చేసుకున్న అక్రమాల గురించి వారికి వివరించనున్నారు. ఇప్పుడిదా నమోదు చేసిన ఓట్లు తొలగించాలని అధికారులకు విజ్ఞప్తి చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతను పరిశీలించేందుకు మూడు రోజులపాటు కేంద్ర ఎన్నికల కమిషన్ పర్యటించనుంది. ఎన్నికల అధికారుల బృందం విజయవాడ చేరుకొంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు రాష్ట్రానికి రానున్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ బృందం ఎల్లుండి (మంగళవారం) పార్టీలతో భేటీ అవుతారు. ఓటర్ల జాబితాలో తప్పులు, ఫిర్యాదులపై రాష్ట్ర సీఈఓతో సమీక్ష నిర్వహిస్తారు. జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఎస్పీలతో సీఈసీ సమీక్ష చేస్తారు. ఎన్నికల సన్నద్ధతపై ఈ నెల 10న సీఈవో ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఎన్నికల కమిషన్ కేంద్ర విభాగాలు, సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులతో భేటీ అవుతారు. ఈనెల 10న సాయంత్రం 4.30 గంటలకు సీఈసీ, కమిషనర్లు మీడియా సమావేశం జరగనుంది మీడియా సమావేశం అనంతరం సీఈసీ, ఎన్నికల కమిషనర్ల బృందం ఢిల్లీ వెళ్లనుంది.

## సిఆర్‌డిఏ కార్యాలయం ఎదుట
# రాజధాని ప్రాంత రైతుల ఆందోళన

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక సీఆర్డీఏ కార్యాలయం ఎదుట రాజధాని ప్రాంత రైతులు ఆందోళన దిగారు. వార్షిక కౌలును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. అసైన్డ్ రైతుల,భూమిలేని రైతు కూలీలను ఆదుకోవాలని నినాదాలు చేసారు. రాజధాని ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ చెయించాలని కోరారు. రైతులు సీఆర్డీఏ కార్యాలయంలో లోపలికి వెళ్ళేందుకు వారు ప్రయత్నించగా అందుకు వారికి అనుమతి లభించలేదు,.వారు లోపలికి వెళ్ళకుండా పోలీసులు గేట్లు మూసివేసారు. దాంతో కొద్దిసేపు రైతులు వారితో వాగ్వాదం చేసారు. న్యాయమైన అంశాలపై తమ పోరాటాన్ని కోరుతూ వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చామని, అధికారులు అందుకు అంగీకరించకపోవడం దారుణమని రైతులు వాదించారు. తమ ముఖాన గేట్లు వేయడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేసారు. సీఆర్డీఏ అధికారులు బయటకు వచ్చి వినతిపత్రం తీసుకోవాలని కోరారు. ఇందుకు తొలుత తగిన స్పందన లభించలేదు. చివరికి రైతు సంఘాల నాయకులు వినతిపత్రాన్ని సీఆర్డీఏ కార్యాలయంలో సమర్పించారు.

# అన్ని ఇళ్లకు స్వచ్ఛమైన మంచినీరు

ఎద్దడి అనేది తలెత్తకుండా ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం ప్రణాళిక అమలు సత్వరం జరగాలని ఆదేశాలు జారీ చేసారు. పల్లెప్రాంతాల్లో ప్రతి ఇంటికి మంచినీరు అందేవిధంగా చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు అమలులో జాప్యం జరుగకూడదన్నారు. ఈ ఉత్తర్వులు అనుసరించినట్లు గ్రామీణ ప్రాంతంలో మంచినీటికి కటకటఉండకూడదనే లక్ష్యంతో రూ.10,974కోట్లను కేటాయించు జరిగినట్లు సమాచారం ఆయా అంశాలలో అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమార్పులు తీసుకొని వచ్చింది.గ్రామాల్లో మంచినీటి ఎద్దడిలేకుండా చర్యలు చేపట్టింది.గ్రామీణ ప్రాంతాల్లో అన్ని తరుణాల్లో మంచినీటికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితులే ఉంటున్నాయి. భూగర్భజలాలు అడుగంటి, సరైన నిర్వాహణలేనందున పలు మంచినీటి బోర్లు కూడా సహకరించని పరిస్థితులున్నాయి. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి జగన్ పలు పర్యాయాలు వెల్లడించారు. ప్రతి ఇంటికి మంచినీరు అందాలని జగన్ ఆదేశాలను అధికారులు జారీ చేసారు. మంచినీటిని మెరుగైన రీతిలో గ్రామీణ ఇళ్లకు అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇందులో భాగంగా ఇంటింటికీ కుళాయికనెక్షను ఇచ్చేందుకు జలజీవన్‌మిషన్ కింద ఏర్పాట్లు సంసిద్ధం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా లేనందున వలన ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో కలుషిత నీరు తాగుతున్న పరిస్థితులకు స్వస్తి చెప్పాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు. జలజీవన్ మిషన్ పరిధిలోనే కాకుండా మంచినీటి వ్యవస్థను మరింత పటిష్టంగా అమలు చేసే దిశలో జగనన్న ప్రాజెక్టులను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. ఇదే సందర్భంలో వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ప్రజలందరి ఆరోగ్యసమస్యలు, వైద్య అవసరాలు ఉన్నాయి. కరోనా అనుమానిత లక్షణాలున్నా అత్యవసర సేవలు అందించడానికి వీలుగా వారికి అత్యవసరంగా చేసే కాల్‌సెంటర్లు నెంబర్లున్న పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు. 104,14410, 1902 నెంబర్లకు ఫోన్ చేసినా వెంటనే వెళ్లి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. వైద్య సేవలందించడ వంటి ప్రక్రియలు సజావుగా జరిగే విధంగా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

# ఉద్యోగులందరికి 'పట్టా'ల పండుగ

ులకు, విశ్రాంత ఉద్యోగులకు అందరికీ ఇళ్లస్థలాలు మంజూరుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంగీకరించారన్నారు. ఈ కార్యక్రమాన్ని సాకారం చేయడంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఇతర కార్యనిర్వాహక వర్గం తనకు చేదోడువాదోడుగా నిలిచి సహకరించారని భూమన అభినందించారు. మూడవవిడతలో విశ్రాంత ఉద్యోగులకు, మిగిలిన ఉద్యోగులకు ఇంటిస్థలాలు ఇవ్వడం కోసం ఏర్పేడు పాగాలి వద్ద స్థలం సిద్ధం చేశామన్నారు. టిటిడి ఛైర్మన్‌గా,తిరుపతి ఎమ్మెల్యేగా ఉండటం వల్ల ఈ కార్యక్రమం విజయవంతంగా చేయగలిగానని భూమన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో ప్రభుత్వాలు ఉద్యోగుల ఇళ్లస్థలాల విషయమై మాస్టారు,చేస్తాం అన్నారుగానీ చేసిందిమాత్రం గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలని ఆయన చెప్పారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ ఇళ్లస్థలాల విషయంలో ఉద్యోగులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, పూర్తిగా ప్రభుత్వ భూమి కొనుగోలుచేసి అందరికీ అందిస్తామన్నారు. కోర్టు కేసులు ఉండవని స్పష్టం చేశారు. శ్రీవారికి భక్తులంటే ఎంతో ప్రేమని, వారికి ఉద్యోగులు మరింత అంకితభావంతో సేవలందించాలని ధర్మారెడ్డి కోరారు. రెండవవిడతలో సోమవారం 1,703మంది ఉద్యోగులకు ఇంటిపట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, న్యాయాధికారి జగన్ వీరాజు, సిఇ నాగేశ్వరరావు, టిటిడి ఉద్యోగసంఘాల నాయకులు వీర్రెడ్డి, హేమలత, గోల్కొండ వెంకటేశం,మల్లారపు నాగార్జున, వెంకటమునిరెడ్డి, రవికుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# హజ్ కోటాపై భారత్-సౌదీ ఒప్పందం

**రియాద్, జనవరి 8:** హజ్ కోటాపై భారత్-సౌదీ అరేబియా తాజాగా ఒప్పందం చేసుకున్నాయి. ఇందులో భాగంగా 2024 సంవత్సరానికిగాను భారత్‌నుంచి 1,75,025 మంది యాత్రికులకు అవకాశం కల్పించనుంది. జెడ్డాలో జరిగిన కార్యక్రమంలో భారత్ తరపున మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి స్మృతి ఇరానీ, విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి మురళీధరన్, సౌదీ తరఫున హజ్ మినిస్టర్ డాక్టర్ తౌఫిక్ అల్‌రబియా ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కోటా ప్రకారం 1,40,020 సీట్లు హజ్ కమిటీ ద్వారా వెళ్లే వారికి కేటాయిస్తారు. 35,005 సీట్లు ప్రైవేట్ ఆపరేటర్ల నుంచి వచ్చే వారికి ఇవ్వనున్నారు. యాత్రికులకు కీలక సమాచారం అందించడంలో భారత్ చేపట్టిన డిజిటల్ కార్యక్రమాలను సౌదీ బృందం అభినందించింది. వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం వంటి అంశాలు చర్చకు వచ్చినట్లు స్మృతి ఇరానీ పేర్కొన్నారు.


రాజ్యసభ ఎన్నికలకు ఆప్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న స్వాతి మలివాల్

# 11మంది క్షమాభిక్ష రద్దు

జరిగినందున.. దోషులకు రెమిషన్ మంజూరు చేసే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది. అంతేగాక, ఈ కేసులో రెమిషన్ కోరుతూ దోషి చేసిన విజ్ఞప్తిని పరిశీలించాలంటూ 2022 మార్చిలో సుప్రీంకోర్టు మరో బెంచ్ ఇచ్చిన ఆదేశాలపైనా తాజా ధర్మాసనం స్పందించింది. వాస్తవాలను దాచి, మోసపూరిత మార్గాల ద్వారా దోషి ఆ ఆదేశాలను పొందాడని పేర్కొంది.

2002లో గోద్రా రైలు దహనకాండ తర్వాత గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ అత్యాచార ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఆ సమయంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న జీవితఖైదు విధించింది. బాంబే హైకోర్టుకూడా దీన్ని సమర్థించింది. దోషులు 15 యేళ్ల కారాగారంలో గడిపారు. తర్వాత తనను విడుదల చేయాలంటూ వారిలో ఒకడు సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. అతడి విజ్ఞప్తిని పరిశీలించాలని సర్వోన్నత న్యాయస్థానం గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కేసులో నిందితులందరికీ రెమిషన్ మంజూరు చేయాలని కమిటీ సభ్యులు సిఫార్సు చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ కోర్టు రెమిషన్ మంజూరు చేయడంతో 2022 ఆగస్టు 15న వారంతా విడుదలయ్యారు.

**సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**

కాగా, సర్వోన్నత న్యాయస్థానం తీర్పును విపక్ష పార్టీలు స్వాగతించాయి. ఇది న్యాయం సాధించిన విజయమని వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ కాషాయ పార్టీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. నేరస్తులను కాపాడేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను రాహుల్ ఎండగటారు.

# కార్మికుల ఆందోళన

రించే అంత వరకు సమ్మె వదలబోమని మున్సిపల్ కార్మికులు స్పష్టం చేశారు. కోవిడ్ సమయంలో ఎనలేని సేవలు అందించిన మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం గుర్తించడం లేదని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేసారు. కలెక్టరేట్ ముట్టడి నేపథ్యంలో మున్సిపల్ కార్మికులను అరెస్ట్ చేసేందుకు భారీగా పోలీస్ బలగాలు మోహరించాయి. సుమారు రెండు కిలోమీటర్ల మేరకు బస్సులను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషనులకు, కళ్యాణ మండపాలకు మున్సిపల్ కార్మికులను తరలించేందుకు పోలీసులు ప్రణాళిక సిద్ధం చేశారు. అయినప్పటి వారు విజయవాడ కలెక్టరేట్‌ను ముట్టడిం చేందుకు యత్నించగా పోలీసులు వారిని సమీప పోలీసు స్టేషన్లుకు తరలించారు. తరువాత వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలచేసారు. గుంటూరు, కాకినాడ, తిరుపతి, ఏలూరులో పారిశుద్ధ్య కార్మికులు ఆందోళనను తీవ్ర స్థాయిలో నిర్వహించారు.

## ప్రస్తుతం రాజకీయాలకు
# దూరంగా ఉన్నా
### - లగడపాటి రాజగోపాల్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 8, (ప్రభాతవార్త):** ప్రస్తుతం తాను రాజకీయాలకు దూరంగా ఉన్నానని మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ అన్నారు. సోమవారం రాజమండ్రిలోని మాజీ ఎంపిలు ఉండవల్లి అరుణ్‌కుమార్, హర్షకుమార్లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఓ ప్రత్యేక కార్యక్రమానికి హాజరవడానికి వచ్చి తన ఆత్మీయ మిత్రులైన ఉండవల్లిని, హర్షకుమార్ కలవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై పలువురు పాత్రికేయులు ప్రశ్నించగా దానిపై మాట్లాడేందుకు ఆయన తాను ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నానని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా లగడపాటిని పలువురు ప్రముఖులు కలిసి గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు.

| SINGAM KUIL YELLOW MONDAY DrawDate on:08/01/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:221 | DAY - KUIL SERIES Dr No:221 |
| 1st Prize Rs.100000/- 823286 | 1st Prize Rs.100000/- 346646 |
| 2nd Prize Rs.7000/- 69876 | 2nd Prize Rs.7000/- 57748 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10504 23975 26389 34374 35975 | 01218 06196 08082 21212 49302 |
| 59081 65882 74148 90929 96819 | 50291 61427 67425 76057 87679 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0315 0583 3515 4703 5269 7644 7929 | 0526 0776 1702 2248 2399 2907 5425 |
| 8332 8617 9173 | 6713 9687 9853 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0762 1972 2067 5075 5811 7246 7363 | 0782 1087 1486 1630 2859 5666 7178 |
| 7660 8170 8178 | 7402 7903 7923 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1539 3537 4829 6292 7779 8879 | 0206 1639 3231 4268 5781 7020 9214 |
| 0060 1928 3558 4917 6501 7795 8908 | 0282 1922 3350 4419 5880 7144 9337 |
| 0324 2041 3622 5050 6585 7836 9037 | 0336 1935 3365 4480 6273 7276 9401 |
| 0455 2081 3714 5091 6785 7908 9047 | 0382 2021 3418 4529 6274 7288 9412 |
| 0557 2151 3874 5213 6824 7952 9684 | 0701 2025 3504 4812 6391 7335 9526 |
| 0702 2191 3969 5295 6848 7979 9699 | 0876 2171 3634 4836 6541 7408 9535 |
| 0714 2337 4078 5455 6888 8065 9770 | 0977 2325 3694 4843 6565 7664 9549 |
| 0785 2397 4092 5490 7039 8081 9807 | 1028 2447 3743 4935 6598 7710 9668 |
| 0816 2453 4095 5552 7063 8182 9812 | 1221 2548 3788 4940 6600 7758 9772 |
| 0872 2455 4189 5588 7174 8266 9862 | 1240 2731 3922 5413 6629 7912 9792 |
| 0938 2476 4391 5756 7320 8329 | 1272 2743 3929 5427 6642 8317 |
| 0978 2796 4628 5989 7349 8701 | 1303 2803 3942 5428 6683 8373 |
| 1182 2877 4717 6116 7533 8722 | 1475 2884 3978 5548 6691 8391 |
| 1210 3020 4752 6175 7583 8740 | 1547 3041 4160 5553 6870 8432 |
| 1349 3185 4777 6177 7608 8832 | 1617 3087 4164 5649 6951 8859 |

| ROSA DEAR ROYAL MONDAY DrawDate on:08/01/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:221 | DAY - DEAR SERIES Dr No:221 |
| 1st Prize Rs.100000/- 142610 | 1st Prize Rs.100000/- 961297 |
| 2nd Prize Rs.7000/- 85641 | 2nd Prize Rs.7000/- 10859 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07935 11882 15630 23259 25653 | 06152 17965 23778 33376 36306 |
| 29447 44247 63638 74664 77209 | 38215 45664 53520 58248 85948 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0235 0820 2639 4793 6199 6515 8336 | 0858 2054 4411 4543 6321 7184 8115 |
| 9323 9587 9692 | 8492 9864 9932 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1015 1496 2122 2262 5912 5930 6022 | 1387 2759 3072 3075 3689 3800 3927 |
| 6410 8587 9700 | 5590 6372 9302 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0651 1570 3124 4761 6751 8322 9328 | 0053 1728 3541 4547 6080 7941 8914 |
| 0664 1713 3232 5198 6780 8368 9443 | 0140 1806 3611 4604 6082 7981 8933 |
| 0681 1748 3316 5234 6782 8462 9523 | 0152 1825 3642 4654 6328 7992 9017 |
| 0862 1793 3391 5493 6865 8481 9554 | 0750 1888 3656 4731 6413 8037 9086 |
| 0907 1842 3403 5506 6945 8510 9607 | 0796 1892 3660 4930 6676 8118 9210 |
| 0985 1849 3532 5709 7288 8591 9631 | 0836 1946 3757 4994 6741 8120 9485 |
| 1094 2072 3577 5744 7371 8718 9637 | 0934 2208 3860 5038 6907 8163 9595 |
| 1095 2194 3599 5905 7375 8747 9686 | 1020 2258 3910 5166 7085 8196 9775 |
| 1140 2223 3642 6079 7408 8930 9850 | 1162 2372 3914 5203 7147 8291 9816 |
| 1157 2260 3675 6268 7691 8995 9919 | 1187 2439 4070 5246 7268 8303 9942 |
| 1205 2327 3780 6402 7711 9016 | 1266 2567 4077 5282 7435 8663 |
| 1354 2502 4579 6532 7850 9025 | 1355 2693 4078 5447 7487 8728 |
| 1397 2515 4701 6640 7911 9078 | 1441 2767 4139 5457 7589 8765 |
| 1459 2638 4724 6722 8179 9245 | 1558 2979 4243 5568 7639 8813 |
| 1540 2983 4757 6742 8292 9268 | 1724 3314 4407 5780 7901 8845 |

| THANGAM VAIRAM LUCK MONDAY DrawDate on:08/01/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:221 | DAY - VAIRAM SERIES Dr No:80 |
| 1st Prize Rs.100000/- 285642 | 1st Prize Rs.50000/- 795784 |
| 2nd Prize Rs.7000/- 68481 | 2nd Prize Rs.7000/- 53209 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12595 35726 45551 65531 68793 | 05605 11034 30470 58603 61125 |
| 72284 78525 90887 96720 99726 | 62704 71419 83275 87888 91894 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0524 0933 1083 2365 3696 3979 5478 | 0361 0806 1011 3988 4246 4958 6774 |
| 7615 7792 8453 | 6877 8359 9972 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1280 2191 3993 5587 6490 6959 7445 | 0435 1218 2096 2634 5557 6234 8222 |
| 7721 8759 9819 | 8538 8902 9773 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 2286 3450 4524 5888 7480 8439 | 0264 1684 3251 4579 6119 7087 8517 |
| 0096 2339 3478 4543 6111 7487 8474 | 0300 1746 3257 4791 6176 7136 8788 |
| 0256 2461 3679 4793 6205 7494 8754 | 0353 1759 3288 4932 6239 7203 9209 |
| 0522 2540 3682 4851 6255 7570 8880 | 0379 1943 3423 4988 6250 7236 9319 |
| 0579 2545 3693 4943 6273 7571 9041 | 0425 2124 3623 5235 6336 7383 9329 |
| 0678 2582 3694 5060 6274 7592 9267 | 0635 2312 3645 5251 6400 7399 9619 |
| 0861 2627 3766 5073 6290 7961 9319 | 0865 2326 3691 5321 6451 7726 9877 |
| 0866 2682 3771 5078 6321 7979 9667 | 0944 2473 3813 5381 6598 7734 9942 |
| 1100 2893 3785 5096 6346 8091 9674 | 0949 2572 3865 5523 6654 7832 9973 |
| 1374 2910 3793 5125 6596 8109 9779 | 0962 2644 3923 5720 6722 7860 9993 |
| 1485 3195 3798 5269 6691 8157 | 0978 2783 4168 5731 6725 7962 |
| 1526 3286 3900 5276 6705 8210 | 1081 3093 4439 5743 6861 7976 |
| 1606 3353 4000 5415 6946 8232 | 1384 3129 4442 5759 7009 8088 |
| 1775 3372 4218 5622 7068 8400 | 1511 3138 4573 5962 7034 8218 |
| 2137 3425 4439 5807 7231 8426 | 1526 3199 4578 6037 7056 8468 |

| NALLANERAM MANI LUCK MONDAY DrawDate on:08/01/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:221 | DAY - MANI SERIES Dr No:80 |
| 1st Prize Rs.50000/- 531580 | 1st Prize Rs.50000/- 449439 |
| 2nd Prize Rs.7000/- 50329 | 2nd Prize Rs.7000/- 06647 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00963 28617 30653 40818 42162 | 00019 05567 20248 22754 25951 |
| 49648 65807 67220 75694 78725 | 27937 30912 71593 72806 77385 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0136 0679 2817 4328 5103 5546 5552 | 0668 4684 5793 5836 6774 6980 7255 |
| 8397 8913 9295 | 7751 7993 9330 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1041 1064 1475 3354 4260 4571 4647 | 0574 1275 1812 2603 4915 5069 5921 |
| 6243 7826 9698 | 7378 8047 8939 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0143 1356 2523 4652 6022 7920 8904 | 0095 1398 2502 4467 5663 7774 9206 |
| 0225 1359 2689 5041 6119 7931 8998 | 0234 1456 2536 4522 5678 7874 9249 |
| 0315 1432 2747 5130 6295 8056 9369 | 0477 1583 2573 4658 6193 7903 9316 |
| 0326 1490 2766 5164 6393 8097 9393 | 0488 1673 3061 4731 6252 7952 9515 |
| 0336 1518 3321 5322 6636 8183 9605 | 0696 1851 3270 4990 6362 7966 9547 |
| 0347 1535 3474 5505 7053 8259 9618 | 0759 1926 3353 5059 6458 7979 9614 |
| 0605 1540 3755 5513 7092 8357 9731 | 0768 2124 3393 5077 6470 8065 9771 |
| 0773 1633 3777 5576 7184 8423 9844 | 0793 2222 3408 5090 6700 8082 9960 |
| 0800 1683 3799 5605 7234 8471 9917 | 0797 2249 3680 5117 6933 8084 9979 |
| 0868 1958 3857 5622 7253 8559 9987 | 0886 2251 3713 5186 6976 8329 9996 |
| 0894 2104 4037 5655 7315 8560 | 0911 2332 3751 5351 7278 8522 |
| 1109 2139 4078 5773 7400 8630 | 0921 2359 3989 5412 7359 8944 |
| 1121 2262 4144 5809 7407 8689 | 0963 2392 4135 5454 7454 8977 |
| 1192 2358 4181 5951 7635 8836 | 0992 2406 4208 5493 7613 8978 |
| 1202 2401 4548 5993 7830 8870 | 1317 2428 4371 5520 7746 9186 |

| KUMARAN VISHNU SUN MONDAY DrawDate on:08/01/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:221 | DAY - VISHNU SERIES Dr No:221 |
| 1st Prize Rs.50000/- 842256 | 1st Prize Rs.50000/- 667134 |
| 2nd Prize Rs.7000/- 28577 | 2nd Prize Rs.7000/- 37933 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16475 44729 58576 59668 72167 | 07441 14375 20725 24555 53659 |
| 72188 75357 78739 90324 93073 | 54885 55341 73192 88803 97488 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0356 0497 2087 4685 4774 5017 7123 | 2123 2693 2840 3714 5260 5275 6241 |
| 7572 7661 8718 | 7141 8370 9728 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0779 0798 0856 3457 4589 4763 6561 | 0687 1381 3232 4588 5322 5405 5613 |
| 7099 8244 9927 | 6049 7563 7850 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0258 1871 3130 3941 6320 7997 9281 | 0001 1141 2852 4698 6141 7279 9187 |
| 0284 1872 3356 4265 6348 8080 9292 | 0165 1241 3122 4780 6280 7423 9278 |
| 0318 1892 3398 4310 6540 8275 9314 | 0179 1253 3296 4824 6317 7529 9430 |
| 0426 1928 3445 4429 6555 8307 9357 | 0190 1372 3397 4865 6367 7679 9477 |
| 0535 2207 3491 4444 6699 8311 9576 | 0365 1383 3435 5049 6455 7847 9535 |
| 0608 2265 3495 4585 6957 8343 9833 | 0580 1713 3494 5158 6525 7939 9584 |
| 0673 2333 3529 4602 6978 8477 9845 | 0617 1760 3586 5372 6544 7964 9631 |
| 1020 2338 3536 4638 7068 8500 9867 | 0635 1826 3611 5389 6586 7967 9796 |
| 1072 2644 3564 4861 7200 8505 9930 | 0639 1937 3667 5447 6589 8055 9864 |
| 1143 2645 3631 5410 7424 8627 9994 | 0680 2171 3696 5448 6619 8061 9962 |
| 1202 2880 3641 5444 7432 8660 | 0713 2183 4023 5481 6859 8273 |
| 1245 2885 3726 5509 7579 8910 | 0820 2288 4216 5576 6924 8356 |
| 1335 2892 3845 5617 7602 9212 | 0868 2398 4479 5808 6968 8386 |
| 1480 2906 3850 5985 7692 9238 | 0882 2646 4576 5950 6976 8614 |
| 1530 3065 3895 6048 7845 9258 | 1066 2742 4696 5974 7027 8619 |

| SWARNALAXMI LION PEARL MONDAY DrawDate on:08/01/24 | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:221 | DAY - LION SERIES Dr No:80 |
| 1st Prize Rs.50000/- 952129 | 1st Prize Rs.50000/- 638143 |
| 2nd Prize Rs.7000/- 74215 | 2nd Prize Rs.7000/- 51472 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17396 28630 39120 41392 52903 | 16668 27634 38314 49726 51675 |
| 63111 74787 85361 85832 96257 | 62492 73423 84778 95396 95834 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0817 5130 5234 6029 6338 6850 8183 | 3692 4573 5496 7595 7806 8062 8674 |
| 9259 9313 9523 | 8980 9526 9865 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1194 1419 1572 2824 5451 5674 6205 | 2651 2911 3201 3976 4081 5647 5689 |
| 6743 6841 9107 | 7596 9035 9818 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 1745 3819 4942 6562 7872 9045 | 0123 1207 2718 4323 5848 7267 8929 |
| 0345 1748 3961 5144 6582 7991 9108 | 0158 1239 2912 4336 5946 7449 9018 |
| 0363 1843 3968 5332 6609 8068 9157 | 0216 1245 2975 4430 5967 7497 9019 |
| 0591 1931 3986 5368 6675 8075 9192 | 0286 1384 3049 4440 6097 7529 9436 |
| 0727 2118 4057 5384 6809 8131 9209 | 0325 1617 3356 4758 6107 7724 9450 |
| 0827 2143 4075 5508 6939 8516 9658 | 0530 1763 3402 4791 6108 7836 9656 |
| 0900 2163 4217 5565 6995 8533 9720 | 0609 1764 3410 4810 6122 7894 9696 |
| 1175 2184 4334 5582 7144 8543 9785 | 0870 1959 3536 4811 6542 7902 9721 |
| 1248 2189 4429 5694 7150 8570 9806 | 0918 2069 3668 4872 6650 8043 9724 |
| 1344 2218 4445 5895 7154 8589 9870 | 0957 2125 3918 4929 6686 8050 9971 |
| 1376 2619 4546 5990 7290 8699 | 0987 2193 3956 5021 6705 8390 |
| 1413 2741 4553 6012 7431 8780 | 1053 2306 4148 5388 7027 8491 |
| 1669 3183 4610 6106 7434 8896 | 1115 2405 4157 5437 7080 8512 |
| 1734 3224 4774 6382 7460 8966 | 1138 2505 4253 5610 7144 8765 |
| 1743 3544 4888 6547 7839 9018 | 1177 2649 4257 5624 7206 8793 |

# ఆ నలుగురిపై అనర్హత వేటు!

**విజయవాడ,జనవరి8, ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌ను పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలపై వైఎస్సార్సీ అధిష్టానం తీవ్ర అసహనం ఉంది. వారిపై శాసనసభ స్పీకరు,శాసనమండలి చైర్మన్‌లకు షిర్యాదు చేసింది. వారిని అనర్హులుగా చేయాలని కోరుతూ ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి,ఆనం రాంనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి,ఎమ్మెల్సీలు వంశీకృష్ణ, సి.రామచంద్రయ్యపై అనర్హత వేట వేయాలని ఫిర్యాదు చేసింది. నార్టీ తరపున మండలి కార్యదర్శికి శాసనమండలి మంత్రి మేరుగు మురళీ, మాజీ వెల్లంపల్లి శ్రీనివాస్.ఎంఎల్‌సీ లేళ్ల అప్పిరెడ్డి ఫిర్యాదుచేసారు.

# 108,104 వాహన సిబ్బంది సమ్మె నోటీసులు

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అత్యవసర వైద్యసేవలను అందించే 108, 105 వాహన సిబ్బంది ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ నెల 22లోపు తమ సమస్యలు పరిష్కరించాలని ఆ ఉద్యోగులు డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఈ నెల 23 నుంచి సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వారు సమ్మె నోటీసు పత్రాలను ఆరోగ్యశ్రీ సీఈవో,వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి అందజేసారు. మొత్తం 7వేలమంది ఉద్యోగులు 108,104 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో పనిచేస్తున్నట్లు నోటీసుల్లో పేర్కొన్నారు. ఈఎంటీ పోస్టుల భర్తీలో వెయిటేజీ కల్పించాలని కోరారు. ఈ నెల 22 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే గత కొన్ని రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తున్నారు. అయితే అత్యవసర వైద్యసేవల సిబ్బందితో వైద్యఆరోగ్యశాఖ త్వరలోనే చర్చలు జరిపే అవకాశం ఉంది.

# కేశినేని శ్వేత రాజీనామా

నేను కూడా టిడిపికి రాజీనామా చేస్తాను. మేము ఎప్పుడూ టిడిపిని వీడాలని అనుకోలేదు. టిడిపి మమ్మల్నీ వద్దనుకున్నపుడు మేము పార్టీలో కొనసాగడం కరెక్ట కాదు. పార్టీకి తర్వాత కేశినేని నాని కార్యకర్తలతో మాట్లాడి భవిష్యత్ కార్యచరణను ప్రకటిస్తారు. గౌరవం లేని చోటు మేము పనిచేయలేము. కేశినేని నాని, నేను ప్రజల తరుపున పోరాటం చేస్తాము. గత సంవత్సరం కాలం నుంచి టిడిపిలో కేశినేని నాని అవమానాలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కృష్ణాజిల్లాలో జరుగుతున్న విషయాలు ఇప్పటి వరకూ టిడిపి అధిష్టానానికి తెలియదు అనే భ్రమలో ఉన్నాము. మున్సిపల్ ఎన్నికలప్పుడు విజయవాడలో ముగ్గురు నాయకులు మమ్మల్ని ఇబ్బంది పెట్టారు. మేము బయటకి వెళ్లున్నము పార్టీ నుంచి మాతో వచ్చే వాళ్లకి కచ్చితంగా అండగా ఉంటాము. తిరువూరు సభకి కేశినేని నానికి ఏంటి సంబంధం అని లోకేష్ అడిగారు. ఆయన పార్లమెంట్ నియోజవర్గంలో అయనకు సంబంధం ఏంటి అని అడగడం లోకేష్ తెలివితేటలకు నిదర్శనం. కేశినేని నాని మూడోసారి కూడా విజయవాడ పార్లమెంట్ నుంచే పోటీ చేస్తారు అని కామెంట్స్ చేశారు. ఇక అంతకుముందు కేశినేని శ్వేత, టిడిపికి రాజీనామా చేయబోతున్నట్టు ఎంపీ కేశినేని నాని ట్విట్టర్ వేదికగా తెలిపారు. వీరి రాజీనామాలతో టిడిపికి బిగ్ షాక్ తగిలినట్టు అయ్యింది. రాజీనామాకు ముందు టిడిపిలో ఉన్నప్పుడు తనను అన్నగా ఆదరించిన నారాలోకేష్,బిడ్డగా తనకు మద్దతు తెలిపిన చంద్రబాబుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు..రాజీనామా సందర్భంలో ఆమె టిడిపికి చెందిన విజయవాడ తూర్పు ఎంఎల్‌ఏ గద్దె రామ్మోహనరావును కలుసుకున్నారు. నాని తాను ఢిల్లీ వెళ్లి లోక్‌సభ స్పీకరు రాజీనామా పత్రం అందజేస్తానని తెలిపారు. ఆయన ఆమోదించిన వెంటనే టిడిపికి రాజీనామా చేస్తామన్నారు. ఈ పరిణామాలతో విజయవాడలో రాజకీయం రసవత్తరంగా మారింది.

# నారాయణ స్వామిపై తిరుగుబాటు

సిఎం నారాయణస్వామి పనితీరుతో నాయకులు, కార్యకర్తలు తీవ్ర మనోవేదనకు గురైనట్లు జిల్లా వైఎస్సార్సీ కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామి వ్యవహారశైలిపై తాము పలుమార్లు ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వీరు సైతం సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు డిప్యూటీ సిఎం నారాయణస్వామిపై తీవ్ర వ్యతిరేకంగా వుండటంతో ఇక్కడి నుండి వైఎస్సార్సీ విజయం సాధించాలంటే కొత్త అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలపాలని నాయకులు, కార్యకర్తలు పార్టీ అధిష్టానంకు స్పష్టం చేశారు. కొత్త అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలిపితే నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పని చేసి జిడినెల్లూరు స్థానం వైఎస్సార్సీ ఖాతాలో వేస్తామన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు 'సిఎం వైఎస్ జగన్ ముద్దు - డిప్యూటీ సిఎం నారాయణస్వామి వద్దు' అనే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సమావేశంలో నియోజవకర్గ వైఎస్సార్సీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, గుణశేఖర్‌మొదలియార్, శుఖర్‌రెడ్డి, బండి ధనంజయరెడ్డి, ఎంపిపి హేమలత సురేష్‌రెడ్డి, జడ్పీటీసీ దొరస్వామి యాదవ్, నియోజకవర్గ ఎంపిటిసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-01-2024, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
త్రయోదశి రా.9.25, జ్యేష్ఠ రా.9.11,
వ.తె.4.40-6.10, ఉత్తరాషాఢ కార్తె
దు.ఉ.9.01-9.46, 2) 10.24-11.09
శుభసమయం-ఉ.7.30-8.20,
రాహుకాలం - మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృషభం:** నూతన విద్యా అవకాశాలు పొందుతారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మిథునం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థికంగా బాగుంది.

**సింహం:** పట్టుదలతో ముందుకు సాగుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కన్య:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. రాజకీయ రంగంలో రాణిస్తారు.

**తుల:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది. పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం:** శ్రమ తప్ప ఫలితం అంతగా ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టిన ముందుకు సాగవు. దైవదర్శనం.

**ధనుస్సు:** గృహ నిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**మకరం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. వాహన యోగం.

**కుంభం:** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. వస్తు లాభం.

**మీనం:** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# గ్రామంలోని అపరిష్కృత సమస్యలపై కమిషన్ చైర్మన్‌కు మొర

**తిరుపతి,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా డక్కిలిమండలం పాతనాలపాడు గ్రామంలోని నక్కలకులస్తుల అపరిష్కృతంగా ఉన్న ఇంటిస్థలాలు, ప్రభుత్వంచేటాయించిన భూములకు పట్టాల విషయంపై రాష్ట్ర షెడ్యూల్‌తెగల కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావుకు మొరపెట్టారు. తమ సమస్యలు గతంనుంచి అలాగే ఉన్నాయని, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం షెడ్యూల్‌తెగల కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు డక్కిలి మండలం పాతనాలపాడు గ్రామంలో పలువురు పికిరీలు కలిసి తమ సమస్యలను విన్నవించారు. 1984వ సంవత్సరం నుండి భూమిలో సాగుచేసుకుంటున్నామని, పట్టా ఇవ్వలేదని, 70యేళ్ల వృద్ధురాలు విన్నవించారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఆయన జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను గ్రామస్థులు దుశ్శాలువతో సన్మానించారు.

# చంద్రబాబు 'రా..కదలిరా'కు ప్రజలు జేజేలు

**ఓర్వలేకనే సిఎం, మంత్రులు పిచ్చిప్రేలాపనలు**

**'మాటతప్పకపోవటం..' అంటే రైతుల ఆత్మహత్యల్లో ఎపిని దేశంలోనే తొలిస్థానంలో నిలపడమేనా?**

**'జయహో బిసి'లో భాగంగా త్వరలో టిడిపి 962 మండల స్థాయి సమావేశాలు**

**మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర**



**అమరావతి, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** 'రా..కదలిరా' కార్యక్రమం ద్వారా టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు రాష్ట్రంలోని ప్రజలతో మమేకం అవుతున్నారని, టిడిపి చేపట్టిన బహిరంగ సభలకు ప్రజలు భారీస్థాయిలో తరలివచ్చి, ఈ అరాచక ప్రభుత్వం దుర్మార్గ పాలనను ఇకపై సహించేది లేదని గొంతెత్తుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.. సోమవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కులమతాలకు అతీతంగా పిల్లలనుంచి వృద్ధుల వరకు 'రా..కదలిరా' సభలకు హాజరవుతున్న తీరుచూసి తమ బిడ్డల భవిష్యత్ కోసం ప్రజలు ఎంతగా తపన పడుతున్నారో అర్థమవుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ బహిరంగసభలకు ఉవ్వెత్తున తరలివస్తున్న ప్రజల్ని చూసి వైకాపా నేతలు, మంత్రులు పిచ్చిప్రేలాపనలు పేలుతున్నారని అన్నారు. ఒక్క చాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అన్ని వర్గాల వారిని తీవ్రంగా వంచించాడని అన్నారు. రైతులు ఈ ప్రభుత్వాన్ని, సిఎంను నమ్మి మునిగిపోయారని అన్నారు. నష్టపోయిన రైతులకు పైసా పరిహారం ఇవ్వలేని ఈ ప్రభుత్వం కనీసం వారిని పరామర్శించి ధైర్యం చెప్పేందుకు కూడ ముందుకు రాకపోవటం విచారకరమని అన్నారు.. తమది రైతు ప్రభుత్వమంటూ, రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి దేశంలోనే అగ్రస్థానంలోన నిలిపారన్నారు. రాష్ట్రంలోని యువతను జగన్‌రెడ్డి దారుణంగా వంచించారని, ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి తన అవినీతి పత్రిక క్యాలెండర్లు విడుదల చేసుకున్నా రన్నారు. సంక్షేమం ముసుగులో దోపిడీచేస్తూ జగన్‌రెడ్డి మోసకారి సంక్షేమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ఒకచేత్తో రూ.10 ఇస్తూ మరో చేత్తో వారి నుంచి రూ.100 లాక్కుంటున్నారని అన్నారు.జగన్‌రెడ్డి తన 4 ఏళ్ల 9 నెలల పాలనలోరాష్ట్రం కోసం, ప్రజల కోసం ఒక్క నిర్మాణం చేసింది లేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో కట్టిన భవనాలు, ప్రజల ఇళ్లకు కూడ తన పార్టీ రంగులేసుకున్నారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పేర్లుమార్చేరే తప్ప ,ఎక్కడా ఒక్క ప్రాజెక్టు పూర్తిచేసి, ఒక్క ఎకరుకు నీరిచ్చింది లేదన్నారు. సర్వేరాళ్లపై, రైతులకు అందించే పట్టాదారు పాసుపుస్తకాలపై, ఆఖరికి బాత్రూమ్ తలుపులు, గోడలపై కూడ తన బొమ్మలు ముద్రించుకుంటూ ప్రచార పిచ్చిలో తనకెవరూ సాటిరారని జగన్‌రెడ్డి నిరూపించుకున్నారని అన్నారు.

**చంద్రబాబు ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలు ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయి**

చంద్ర బాబుప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయని కొల్లు రవీంద్ర అన్నారు. ప్రతినెలా 18 ఏళ్ళ నిండిన ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఆర్థికసాయం, 'తల్లికి వందన' పథకం కింది చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు, ప్రతికుటుంబానికి ఏడాదికి 3 వంటగ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీరు, ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల ఆర్థికసాయం, ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి , బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, రాబోయే ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పన వంటి చంద్రబాబు ప్రకటించిన గొప్ప పథకాలతో ప్రజాభిమానం టిడిపివైపు కొట్టొచ్చినట్టు కన్పిస్తోందన్నారు.కాగా 'జయహో బిసి' కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో 962 సమావేశాలు నిర్వహించబోతున్నామని కొల్లు రవీంద్ర వివరించారు.

# తిరుమల సమాచారం



## 16న తిరుమలలో పార్వేట ఉత్సవం

### 15న సంక్రాంతి వేడుకలు, ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాసం చివరన ఈనెల 15వతేదీ సంక్రాంతి పర్వదినం, 16వతేదీ కనుమపండుగరోజు పార్వేట ఉత్సవం జరుగుతుంది. అదేరోజు గోదాకల్యాణం వైభవంగా నిర్వహించనున్నారు. తిరుమలేశుని ఆలయంలో 16వతేదీ మంగళవారం మధ్యాహ్నం ఉభయ దేవేరులతో కలసి మలయప్పస్వామి, శ్రీకృష్ణ స్వామి ఆలయం నుండి మంగళవాయిద్యాలు, ఛత్రచామరల నడుమ పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం చేరుకుంటారు. అక్కడ ఆస్థానం, పార్వేట కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారు వేటాడిన రీతిలో బాణాలు విసిరి వన్యమృగాలను వేటాడుతారు. అక్కడ నుండి ఊరేగింపుగా ఆలయానికి చేరుకుంటారు.

కాగా 16వతేదీ గోదాదేవి కల్యాణం వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమా లతో ఆలయంలో జరిగే అష్టదళపాదపద్మా రాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. కాగా తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలోనూ 15వతేదీ సంక్రాంతి పర్వదినం సందర్భంగా భోగితేరు నిర్వహిస్తారు.

# నడకదారి భక్తుల రక్షణకు పటిష్ట ప్రణాళికలు

**ఏరియల్‌వాక్‌వే, అండర్‌పాస్, ఓవర్‌పాస్‌లు ఏర్పాటుకు కార్యాచరణ: టిటిడి ఇఒ ధర్మారెడ్డి**



**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుపతి అలిపిరి కాలినడక మార్గంలో తిరుమలకు వచ్చే భక్తుల రక్షణకు పటిష్టప్రణాళికలు రూపొందించామని, త్వరలోనే అనుమతులు వస్తే తగిన చర్యలు తీసుకోనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. వన్యప్రాణిసంరక్షణ చట్టం ప్రకారం తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై కూడా ఆలోచన చేస్తున్నామన్నారు. భారతప్రభుత్వ వన్యప్రాణిసంరక్షణ కేంద్రం(డెహ్రాడూన్)కు లేఖరాసి, ఏరియల్‌వాక్‌వే, అండర్‌పాస్, ఓవర్‌పాస్‌లు ఏర్పాటుకు ఆకృతులు అందించాలని కోరనున్నట్లు చెప్పారు. కాలినడక మార్గ భక్తుల రక్షణలో భాగంగా వన్యప్రాణుల నుండి భక్తులకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించేందుకు టిటిడి, ప్రభుత్వ అటవీశాఖ అధికారులతో ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిసిఎఫ్ నాగేశ్వర రావు, సిఇ నాగేశ్వరరావు, ఎస్‌విసిఎఒ బాలాజీ, జూపార్కుక్యూరేటర్ శెల్వం, డిఎఫ్ఒ శ్రీనివాస్, డిఎఫ్ఒ సతీష్ తదితరులతో ఆయన సమావేశమై పలు అంశాలపై సమీక్షించారు. టిటిడి అందించిన 3.75కోట్ల రూపాయలతో వన్యప్రాణుల పర్యవేక్షణకు కాలవసిన కెమెరాట్రాప్‌లు, మానిటరింగ్ సెల్, వ్యాలైన్ల ఏర్పాటు, అవుట్‌పోస్టుల నిర్వహణకు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. కాలినడకమార్గంలో ఏడవమైలు నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు నడకదారికి ఇరువైపులా లైటింగ్ సౌకర్యంకల్పించాలని, మానిటరింగ్ కోసం భవనాన్ని సమకూర్చాలని సిఇని కోరారు. తిరుమల నడకమార్గాల్లో ఏరోజుకారోజు వ్యర్థాలను తొలగించాలని, తద్వారా అడవి జంతువులు రాకుండా చేయాలని ఆరోగ్యశాఖాధికారిణి ఆదేశించారు. నడకదారి మార్గంలో భక్తుల రక్షణకు తీసుకోవాల్సిన స్వల్పకాలిక,దీర్ఘకాలిక చర్యలను నివేదికలో పొందుపరిచారని తెలిపారు.



## దేవదేవుడి సేవలో రాఘవేంద్రరావు

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వ రస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు సినీ దర్శకుడు కె.రాఘవేంద్రరావు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహాద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఏప్రిల్ నెల సేవాటిక్కెట్లు అందుబాటులోకి

### 18న ఎలక్ట్రానిక్ డిప్‌లో, 21న ఆర్జితసేవా టిక్కెట్లు

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న ఏప్రిల్ నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఏప్రిల్‌నెల ఆర్జిత సేవా టిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 18వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 20వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు.

# ప్రభుత్వం దృష్టికి సిపిడబ్ల్యు స్కీం వర్కర్ల సమస్యలు తీసుకెళ్తా: చంద్రశేఖర్‌రెడ్డి

**విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త :** గ్రామీణ రక్షిత సమగ్ర పథకాలలో వివిధ స్కీంలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చే ప్రక్రియపై ప్రభుత్వ పెద్దల దృష్టికి తీస్కెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారు ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారు. గ్రామీణ రక్షిత పథకాల ఆర్‌డబ్ల్యూఎస్ విభాగాల్లోని కాంప్రహెన్సివ్ ప్రొటక్ట్ వాటర్ సోర్స్ స్కీముల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల రాష్ట్ర సమావేశాన్ని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యూనియన్ గౌరవాధ్యక్షులు



ప్రసంగిస్తున్న ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి

వినుకొండ రాజారావు అధ్యక్షతన నిర్వహించగా మరో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి, గోసిపాతల శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా రెండు లక్షల మంది ఉద్యోగులకు భరోసా కల్పించి చిన్నస్థాయి ఉద్యోగులను ఆదుకున్నటువంటి సిఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ సమగ్ర నీటి సరఫరా విభాగాల్లో వివిధ క్యాడర్లు, ఎలక్రిషన్, లైన్‌మెన్, ఫిట్టర్లు, అటెండర్లు, తదితరులు 20 ఏళ్ళుగా విధులు నిర్వహించే వారిని కాంట్రాక్టు వ్యవస్థ నుండి ఆప్కాస్‌లో చేర్చడానికి ప్రయత్నిస్తామన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వినుకొండ రాజారావు, రాష్ట్ర అధ్యక్షులు రాయుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌బాబు, గోపాల్, మల్లికార్జున్ కృష్ణ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు కాంట్రాక్టర్ల వ్యవస్థనుండి భరోసా కల్పించాలని ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అన్నిజిల్లాల కార్మికులు పాల్గొన్నారు.

# మేం పార్టీకి విధేయులం

**రాజకీయంగా జగనన్నతోనే నడుస్తా**

**ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోంది**

**ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి**

**శింగనమల, జనవరి 8 ప్రభాతవార్త:** తాము వైఎస్ఆర్‌సిపికి విధేయులమని ప్రాణం పోతున్నా సరే రాజకీయంగా వైఎస్ జగన్‌తోనే నడుస్తామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యేపత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఆదివారంరాత్రి తాను ఫేస్ బుక్‌లోలైవ్‌లో నేను మాట్లాడిందేమిటి, ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోంది ఏమిటని అని కావాలంటే నా లైవ్ వీడియో మరోసారి చూడాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను నీటి పంపిణీ గురించి జిల్లా స్థాయిలో అధికారులను ఉద్దేశించి మాట్లాడినట్లు అందరూ ఒకే పార్టీకి చెందిన వారం అయినప్పటికీ ఎవరికీ వారు నియోజకవర్గాల ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తారని అన్నారు. ఈ క్రమంలోనే పక్క నియోజకవర్గాల్లోని వారితోనే పోరాటం చేయాల్సి వస్తోందని వివరించారు. ఇలాంటి పోరాటాలు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ జరిగింది ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోండి ఎమ్మెల్యే టికెట్ గురించి ప్రశ్నలు అడిగినప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి అప్పజెప్పిన బాధ్యతను మేము చేశాం. ఆయన స్ఫూర్తితోనే నియోజకవర్గ ప్రజలకు మా చేతనైంది చేశాం అని సమాధానం ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆశీస్సులు లేకపోతే 40 ఏళ్లుగా పరిష్కారం కాని శింగనమల చెరువు లోకలైజేషన్ సాధ్యమయ్యేదా, మిగులు జలాలను మానియోజకవర్గం చెరువులకు కేటాయించుకోవడం అయ్యే పనేనా, సీఎం రిలీఫ్ ఫండ్ మొదలుకుని ఎన్నో రకాల మా నియోజకవర్గ ప్రజలను ఊదారంగా ఆయన ఆదుకున్నారు. ఇవన్నీ మర్చిపోతామని ఎలా అనుకున్నారు. అనవసరంగా ఎక్కడికక్కడ నా మాటలను వక్రీకరించి పద్మావతి పార్టీకి గుడ్‌బాయ్ చెబుతోందని, ఎదురు తిరిగిందని బురదజల్లే ప్రయత్నం చేస్తోందని దుష్ప్రచారం చేస్తున్నారు. అప్పటికీ, ఇప్పటికీ ఎప్పటికీ, నేను నా భర్త ఆలూరు సాంబశివారెడ్డి జగనన్నకు విధేయులం. రాజకీయంగా ఓనామాలు తిరగని మమ్మల్ని జగన్‌మోహన్‌రెడ్డి ఈ రోజు ఈ స్థాయికి తీసుకొచ్చారు. మాది రాజకీయ కుటుంబం కాదు, అనవసర రాజకీయాలు చేయడం మా చేత కాదని, మాకు చేతనైందల్లా ఒక్కటే అది జగన్ అడుగు జాడల్లో నడవడమే అని ఆమె గంటాపదంగా చెప్పారు.





## ఆధునీకరించిన వెబ్‌సైట్‌లో టిటిడి ఆలయాల సమాచారం

### ఇకపై టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్‌లోనే సమగ్ర వివరాలు

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల ఆలయంతోబాటు టిటిడికి అనుబంధంగా ఉన్న అన్ని ఆలయాల సమగ్రసమాచారం భక్తులకు సులభంగా తెలిసేలా టిటిడి ఆధునీకరించిన వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. 'టిటిదేవస్థానమ్స్. ఎపి.జిఒవి. ఇన్' పేరుతో రూపొందించిన ఈ నూతన వెబ్‌సైట్‌ను సోమవారం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, న్యాయాధికారి జస్టీస్ వీర్రాజు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఐటి జిఎం సందీప్‌రెడ్డితో కలసి తిరుపతి మహతి ఆడిటోరియంలో ఆవిష్కరించారు. తిరుపతితోబాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న టిటిడి ఆలయాలు, అనుబంధ ఆలయాలకు విస్తృత ప్రాచుర్యం కల్పించే దిశగా అన్ని వివరాలతో వెబ్‌సైట్‌ను ఆధునీకరించడం జరిగింది. టిటిడిలో 60కిపైగా ఉన్న స్థానిక ఆలయాలు, అనుబంధ ఆలయాలకు సంబంధించిన స్థలపురాణం, ఆర్జితసేవలు, దర్శన వేళలు, రవాణా సౌకర్యం వివరాలు, ఇతర వివరాలకు పొందుపరిచారు. ఆలయాల విశిష్టతపై ఫోటోలు, వీడియోలను అందుబాటులో ఉంచారు. జియో సంస్థ సహకారంతో టిటిడి ఐటి విభాగం ఈ వెబ్‌సైట్‌ను ఆధునీకరించింది.

# తండోపతండాలుగా భక్త జనం, నిబంధనలు ప్రశ్నార్థకం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనానికి నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు.అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహలాడుతారు.కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు,పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి.దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగు పయనమవుతున్నారు. ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తున్నారు. దేవాదాయ శాఖ స్పష్టంగా విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని ఆదేశించా రు. ధర్మకర్తల మండలి తీర్మానాలు, ఉన్నతాధికా రుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకు బడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2244 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1030, రూ.1500ల టిక్కెట్లుతో 210 మంది., రూ.2500ల టిక్కెట్లు 211, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 47 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 72 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 18. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 4వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిటితో కిటకిట లాడింది.

# నేరాన్వేషణలో పోలీసు శాఖకు ఫోరెన్సిక్ కీలకం

**ఏలూరు డివిజన్ ఐజి జివిజి అశోక్ కుమార్**

**ఆదిత్యలో పారంభమైన జాతీయ స్థాయి సదస్సు**

**గండేపల్లి , జనవరి 8,ప్రభాతవార్త:** నేర అన్వేషణలో ఫోరెన్సిక్‌శాఖ పోలీసు శాఖకు చాలా కీలకమైనదని ఏలూరు డివిజన్ ఐజి జివిజి అశోక్ కుమార్ తెలిపారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల ఫోరెన్సిక్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఫోరెన్సిక్ వివిధ నూతన అన్వేషణ పద్ధతులు వాటి అధ్యయనం అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే జాతీయ సమావేశాన్ని ఘనంగా ప్రారంభించారు. ఆదిత్య అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏలూరు డివిజన్ ఐజి జివిజి అశోక్ కుమార్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ ఎం.నాగిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు మొదలు పెట్టారు. ముఖ్య అతిథి ఏలూరు డివిజన్ ఐజి జివిజి అశోక్‌కుమార్ ఈ సదస్సుని ఉద్దేశించి మాట్లాడుతూ నేర అన్వేషణలో ఫోరెన్సిక్ శాఖ, పోలీస్ శాఖకు చాలా కీలకమైనదని అటువంటి ఫోరెన్సిక్ సైన్స్ కోర్స్‌ను ప్రాథమిక విద్య నుండి డిగ్రీ వరకు మన ఆంధ్ర రాష్ట్రంలో ఆదిత్య విద్యాసంస్థలలో ఉండటం చాలా గర్వ కారణమని ప్రస్తుత సమాజంలో నేరాలు, ఆన్లైన్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేర అన్వేషణ ఏ విధంగా చేధించాలి అనే అంశాలను వివరించారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ డాక్టర్ జైశంకర్, ఫౌండర్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ జస్టిస్ , పోలీస్ సైన్సెస్ బెంగళూరు డాక్టర్ రాజేష్ కుమార్, ఫోరెన్సిక్ శాఖ అధిపతి, గవర్నమెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్, ఔరంగాబాద్ డాక్టర్ రంజిత్ సింగ్, డైరెక్టర్, షెర్లాక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్, న్యూఢిల్లీ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, సైంటిస్ట్ గ్రూప్ హెడ్ సెంటర్ ఫర్ డిఎన్ఎ ఫింగర్‌ప్రింటింగ్ దియాగ్నోస్టిక్స్ (సిడిఎఫ్‌డి) హైదరాబాద్ పాల్గొని జాతీయ సదస్సును ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ విలాస్ అనీల్ చవాన్, జగ్గంపేట సిఐ లక్ష్మణరావు, గండేపల్లి ఎస్సై నౌడు రామకృష్ణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## అల్పపీడనంతో తిరుమలలో మోస్తరు వర్షం

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళా ఖాతంలో అల్పపీడనం ప్రభావంతో సోమవారం ఉదయం నుండి తిరుమలలో మోస్తరం వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా వాతావరణం లో మార్పుతో చల్లటిగాలులు వీయడంతో సోమ వారం తెల్లవారుజాము నుండి చిరుజల్లులతో మొదలైన వర్షం ఉదయం గంటపాటు మోస్తరు గా కురిసింది. మధ్యాహ్నం కొద్దిసేపు తెరపిచ్చినా మళ్లీ సాయంత్రం వాన చిరుజల్లులతో మొద లైంది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపో యారు. తిరుమలలో కురిసిన వర్షం నీటికి ఆల యం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పే సింది. మంచుతో తిరుమ లను, ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించే పరిస్థితి లేదు.

**VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY**

'e' Procurement Tender Notice

VMRDA, Visakhapatnam is inviting tender on "e" Procurement Platform for 1 No. of work with a total ECV of Rs.23.23 Lakhs with last dates varying from 18-01-2024.

For further details please logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

వార్త


శాంతంగా, నిబ్బరంగా ఉండగలగడమే నిజమైన శక్తికి నిదర్శనం.

- స్వామి వివేకానంద

# పెద్దలపాలవుతున్న పేదల బియ్యం!


దారిద్య్ర రేఖకు దిగువన వుండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలో కొంత సహకారం అందించి ఆదుకునే పవిత్రాశయంతో ప్రవేశపెట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థ రాజకీయ సుడిగుండంలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నది. మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదల కంటే పెద్దలకే ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందేమోనని అనిపిస్తున్నది. ఆకలితో అల్లాడుతున్న అన్నార్తులకు వేలాది కోట్ల రూపాయల సబ్సిడీతో అందిస్తున్న బియ్యం పక్క దారి పడుతున్నాయి. ఈ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓట్లను ఆకర్షించేందుకు రాజకీయ నేతలు ప్రయత్నించడం రోజురోజుకు పెరిగిపోతున్నది. అసలు వాస్తవానికి ఎంత మంది పేదలున్నారో అంతు పట్టకుండా పోతున్నది. ఈ పార్టీ ఆ పార్టీ అని తేడా లేకుండా అధికారంలో వున్నప్పుడు విచక్షణారహితంగా కేవలం రాజకీయ ప్రయోజనాల ఆశతో కార్డులను పంపిణీ చేసి మొత్తం పౌర సరఫరా వ్యవస్థనే అస్తవ్యస్థం చేస్తున్నారు. ఒక పక్క పేదల అభ్యున్నతికి, సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వారిని దారిద్య్ర రేఖ నుంచి దాటించేందుకు ఎనలేని కృషి చేస్తున్న అంకెలతో సహా వివరిస్తున్నా పెరుగుతున్నా తెల్ల కార్డుల సంఖ్య చూస్తే ఆ నిధులు ఏమైపోతున్నాయనే ఆందోళన కలగక తప్పదు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశ వ్యాప్తంగా పెరుగుతున్న తెల్లకార్డుల సంఖ్య చూస్తే పేదరికం ఏ స్థాయిలో రికార్డుల్లో పెరుగుతున్నదో బోధపడుతుంది. తెలంగాణ వరకు పరిశీలించిన ఎంతో ముందు చూపుతో పెద్దలు ఏర్పాటు చేసిన పౌర సరఫరాల విభాగం 1946 నుంచి 1952 వరకు అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్‌గా పని చేస్తుండేది. 1952లో పౌర సరఫరాల శాఖ ఏర్పాటైనా 1958 జులై 1న ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖగా ఆవిర్భవించింది. ఈ శాఖ మొదట్లో రెవెన్యూ బోర్డు అధీనంలో ఉండేది. రెవెన్యూ బోర్డు రద్దు కావడంతో పౌర సరఫరాల శాఖకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఆదిలో ఈ శాఖ కేవలం రెగ్యులేటరీ శాఖగా వున్నా క్రమేపీ విస్తరించి కనీస మద్దతు ధర కింద ఆహార ధాన్యాల సేకరణ, సబ్సిడీ బియ్యం పథకాల పంపిణీ, ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ఈ శాఖ ప్రాముఖ్యత పెరిగింది. ముఖ్యంగా 2 రూపాయల కిలో బియం ప్రవేశపెట్టిన తరువాత ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకున్నది. 1982-83లో కేవలం నాలుగు కోట్ల రూపాయల సబ్సిడీతో ప్రారంభమైన ఈ కంపెనీ వ్యవస్థ నేడు వేలాది కోట్ల రూపాయల సబ్సిడీకి చేరుకున్నది. పార్టీలు మారినప్పుడు, ముఖ్యమంత్రి మారినప్పుడు కూడా ఇష్టానుసారంగా విధానాలు మారుస్తున్నారు. కార్డుల పంపిణీ వ్యవహారం గందరగోళంగానే ఉంది. రాష్ట్రంలో లక్షలాది బోగస్ కార్డులు వున్నాయని, మరెన్నో కార్డులు అనర్హుల వద్ద, డీలర్ల వద్ద కూడా వున్నాయని ప్రభుత్వానికి స్పష్టంగా తెలిసినా కోట్లాది రూపాయల ప్రజాధనం దళారుల పాలవుతున్నా పట్టించుకునే సాహసం చేయలేకపోతున్నారు. కళ్లముందే జరుగుతున్న ఈ దోపిడీకి నిస్సహాయ సాక్షులుగా నేతలు ఉంటున్నారు. అందులో కొందరు రాజకీయ నాయకులు, మరికొందరు వారి అనుచరులు భాగస్వాములు కావడమే కారణమనేది అందరికీ తెలుసు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. గతంలో ఒకటి, రెండుసార్లు స్పష్టమైన ఫిర్యాదులు వచ్చినపుడు ఆనాటి ప్రభుత్వాలు బోగస్ కార్డుల ఏరివేతకు నడుం కట్టినా రాజకీయ ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆలోచనతో ముందుకు అడుగు వేయలేకపోయారు. ఫలితంగా కోట్లాది రూపాయలు విలువైన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. దీనికితోడు ఇటీవల నూతనంగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పడుతున్న రేషన్ బియ్యంపై దృష్టి సారించింది. ప్రతి నెలా తెలంగాణ రాష్ట్రంలో పేదలకు పంపిణీ అవుతున్న లక్షా ఎనభై వేల మెట్రిక్ టన్నుల బియ్యంలో అధిక శాతం బియ్యం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వానికి స్పష్టమైన సమాచారం అందింది. అయితే దీనిని అడ్డుకునేందుకు పటిష్టమైన చర్యలు చేపడతామని సంబంధిత మంత్రి ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో కోటికి పైగా కుటుంబాలుంటే తొంభై లక్షల పధ్నాలుగు వేల ఆహార భద్రతా కార్డులతో రెండు కోట్ల ఎనభై మూడుమంది లబ్దిదారులున్నారు. ఈ బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా మూడు వేల అయిదు వందల ఎనభై కోట్ల రాయితీ ఇస్తున్నది. కిలో దాదాపు ముప్పై తొమ్మిది రూపాయలు వెచ్చించి కార్డుదారులకు అందిస్తున్నది. అయితే ఆ బియ్యం ముతక బియ్యం కావడంతో చాలామంది వెంటనే అయిదు, పది రూపాయలు కిలో చొప్పున అమ్ముకుంటున్నారు. ఇది మళ్లీ కొందరు దళారులకు చేరి రీసైక్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికే అమ్ముతున్నారు. ఈ వ్యవహారం ఏనాటి నుంచో జరుగుతున్నా ఫుల్‌స్టాప్ పెట్టించలేకపోతున్నారు. ఇటీవల పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఓ ఐపిఎస్ ఆఫీసర్‌ను నియమించడంతో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఆశ పడుతున్నారు. అయితే దళారులకు రాజకీయ అండదండ వుండడంతో ఎంతవరకు నియంత్రించగలరో అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. నిజమైన అర్హులైన పేదలకు నిర్దిష్టమైన అర్హతలు నిర్ణయించి, వారందరికీ తెల్లకార్డులు ఇవ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. కానీ నిరుపేదల పేర్ల మీద పెద్దలు, దళారులు భోంచేయడాన్ని ఏ పరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. ఒకపక్క వేలాది కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకుంటూ మరోపక్క ఇంత పెద్ద ఎత్తున దుర్వినియోగం అనుమతించడం ఎంతవరకు సమంజసమో బాధ్యత కలిగిన నేతలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.

మిక్కిలి ధనం కానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.



అరిస్టాటిల్

విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.



డబ్ల్యు.ఎమర్సన్

## ప్రజావాక్కు



### ఆరోగ్య వివరాలు వెల్లడించాలి

ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరాలంటే ఆ అభ్యర్థికి ముందుగా వైద్యపరీక్షలన్నీ చేసి ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని రుజువైతే ఉద్యోగానికి అర్హుడిగా పరిగణిస్తారు. లేకపోతే తీసుకోరు. అలాంటప్పుడు పాలనకు బాధ్యత వహించే రాజకీయ నాయకులు తమ ఆరోగ్యవివరాలను కూడా ప్రజలకు తెలియచేయడం వారిబాధ్యత. ఎలక్షన్ కమిషన్ వారు ఈ విషయంలో ఎందుకు జోక్యం చేసుకోవడంలేదో తెలియడంలేదు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాయకుల ఆరోగ్య వివరాలు వెల్లడించాలి. గతంలోజరిగిన ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ ఆర్థికపరమైన ఆస్తులను ప్రకటించినట్లే తమ ఆరోగ్య స్థితిగతుల్ని కూడా ప్రజలకు తెలియచేయాలని ఐఎంఏ వెల్లడించింది. ఐదేళ్లపాటు రాజకీయ ఒత్తిడిని తట్టుకుని ప్రజాసేవ చేయగలరా లేదా అని తెలుసుకోవడం ప్రజల హక్కు. ఒక నేత తనకున్న అనారోగ్య సమస్యలను పూర్తిగా దాచిపెట్టి ఎన్నికల్లో గెలిచిన తర్వాత దురదృష్టవశాత్తు తాను మరణిస్తే మళ్లీ ఉప ఎన్నిక జరిపి ఇంకో నాయకున్ని ఎన్నుకోవాలి.

-కె. శ్రావణి, హైదరాబాద్

### ప్రాణాలు హరిస్తున్న పొగమంచు

ఉష్ణోగ్రతల్లో మార్పు కనిపిస్తుంది. ఎండ తీవ్రత తగ్గి సాయంత్రం వేళల్లో చలిగాలులు, తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంది. ఉదయం 7 గంటల వరకు పొగమంచు చట్టంగా అలముకుంటుంది. దీంతో రోడ్లపై ప్రయాణించే వాహన డ్రైవర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ముందున్నవాహనాలు, రోడ్డు మార్జిన్లు స్పష్టంగా కనిపించడంలేదు. జాతీయ రహదారులపై ప్రయాణం ఇబ్బందిగా మారుతుంది. డ్రైవర్లు వాహనాల హెడ్లైట్లు ఇష్టానుసారం మారుస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. పొగమంచు కారణంగా కర్ణాటకలో జరిగిన ప్రమాదంలో కొంతమంది మృత్యువాతపడడం కలచివేస్తుంది. వీలైనంత వరకు పొగమంచులో ప్రయాణం చేయరాదు. ఒకవేళ ప్రయాణించాల్సి వస్తే లోబీమ్ లైట్లు వాడుతూ ప్రయాణించాలి.

-సి. చంద్రశేఖర్, నెల్లూరుజిల్లా

### విలువలు నేర్పాలి

పాఠశాలల్లో సిలబస్ కేవలం మార్కుల కోసమే కాదు, సమకాలీన సమాజంలో జీవించడానికి ఉపయోగపడాలి. ఆరోగ్యం, సాధారణంగా వచ్చేవ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఎథిక్స్,నలుగురితో ఎలా మాట్లాడాలి. ఎలా మెలగాలి, నలుగురికి సహాయం ఎలా చేయాలి, ప్రాథమిక హక్కులు, విధులు వగైరా సిలబస్‌లో ఉండాలి.

- వి.కనకమ్మ, విశాఖపట్నం

### ఉచితాలతో ఖజానా ఖాళీ

ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు.చీరెలు,ధోవతులు, రెండు రూపాయలకు కిలో బియ్యం, పప్పులు ఉప్పులు ఇచ్చి ప్రభుత్వ ఖజానాలో పైసాలేకుండా చేశారు. కానీ కొత్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు మహాలక్ష్మిపథకం పేరుతో డబ్బులు ఇస్తున్నారు.అంతేకాకుండా బస్సులో ప్రయాణం కూడా ఉచితం చేశారు.అన్ని వయసుల వారికి పెన్షన్ ఇస్తున్నారు. ఇవికాక రైతుబంధు, దళితబంధు, మహిళాబంధు ఆబంధు ఈ బంధు అని చెప్పి వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేస్తామన్నారు. ఓట్లకోసం అధికారంకోసం ఏమేమో చేస్తున్నారు.గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వమే కాదు కాంగ్రెస్ అంతకన్న ముందు తెలుగు దేశం పార్టీలుకూడా ఎన్నో సంక్షేమ పథకాలు అందించాయి.

-రాశి, హైదరాబాద్

### రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం సీట్లు మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు పాస్‌కావడం హర్షణీయం. అయితే ఈ రిజర్వేషన్లు మరో ఆరేళ్ల తర్వాత మాత్రమే అమల్లోకి వస్తాయని రాజ్యాంగ సవరణ బిల్లులో పేర్కొనడం జరిగింది. దీనికి కారణాలు ఏమైనా కాంగ్రెస్‌తోసహా అన్ని ప్రతిపక్ష పార్టీలు బాధ్యతగా మెలగాలి.మహిళా రిజర్వేషన్లను మరో ఆరేళ్ల తర్వాత కాకుండా తక్షణమే అమలు చేయాలని ఇతర రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. సుదీర్ఘకాలం ఎదురు చూసిన తర్వాత దాని ఫలితాలు మన మహిళలు అనుభవించబోతున్నారు. ఈలోగా అన్ని రాజకీయ పార్టీలు తక్షణం జరగబోయే ఎన్నికల్లో 33శాతం సీట్లను మహిళా అభ్యర్థులకు స్వచ్ఛందంగా కేటాయించి ఆదర్శంగా నిలవాలి. డిమాండ్ చేయడం ప్రాధాన్యంకాదు. రాజ్యాంగ సవరణ బిల్లుతో ప్రమేయం లేకుండా ఎన్నికల్లో మహిళలకు సీట్లు కేటాయించి రాజకీయ పార్టీలు తమ నిబద్ధత చాటుకోవాలి

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### పేదరికంపై దృష్టిసారించండి

మనదేశం వేదభూమి. సాగునీరు, తాగునీరు ఇస్తే సరిపోతుంది. మన దేశంవ్యవసాయక దేశం. కట్టడాల వలన ప్రయోజనమేమి. దేవాలయాలు కట్టిస్తే దేశంలో పేదరికం పోదు. ప్రజలకు అన్నంపెట్టె ఉపాయం చూడాలి.దేశంలో ఇంకా కొన్ని చోట్ల ఆకలి, దారిద్య్రం,నిరుద్యోగ సమస్య, పేదరికం పెరిగిపో తుంది. ఏ ప్రభుత్వాలు అధికారం లోకి వచ్చినా ముందు ప్రజల సంగతి చూడాలి.

-ఎస్. రవి, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు శోకం జాతికి శాపం!

**అన్నదాతకు సరైనగిట్టుబాటు కల్పించనంతవరకు దేశ ఆహారభద్రత గాలిలోన దీపమే. అన్నం తినేముందు అవి పండించే రైతన్నను మొక్కుకోవాలి. అలాగే ఓ కవి మాటల్లో అన్నం తింటుంటే ఎక్కిళ్లు వచ్చాయి కారణం అమ్మ నీళ్లు ఇవ్వనందుకు కాదు! ఎక్కడో రైతు ఆత్మహత్య చేసుకుంటున్నట్టుందనే కవి ఆవేదన నేటి భారత రైతాంగ దుస్థితికి అద్దం పడుతుంది. పాలకులు, టెక్నాలజీ,రియల్ ఎస్టేట్ పెనవేసుకొని నింగి, నేల తేడాలేకుండా వ్యాపారం చేస్తున్నారు. కానీ రైతు ఆత్మహత్యలను ఆపలేకపోతున్నారు. భారత దేశంలో ఎంత డిజిటల్ అయినా తినే అన్నంమాత్రం డౌన్లోడ్‌చేసు కోలేదన్న వాస్తవాన్ని గ్రహించండి. రైతుశోకం జాతికి శాపం అన్న స్పృహతో రైతాంగం కన్నీళ్లను తుడవాలి,కష్టాలను తీర్చాలి.**

మేకిరి దామోదర్

భారత జాతికి పట్టెడు అన్నం పెట్టి ఆకలి మంటలు చల్లార్చే కిసాన్‌లకు, సరిహద్దుల్లోశత్రువు దాడుల నుంచి దేశాన్ని రక్షించే జవాన్లకు ఏకవాక్యంలో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జై కొట్టారు. రైతు అంటే జాతి ఆహార భద్రత కోసం రేయింబవళ్లు కంటికి రెప్పలా కాచుకునే జవాన్.త అలా దేశంలో కర్షక వీరుల ప్రాముఖ్యత ఎంతటిదో ఏనాడో ఘనంగా చాటారు. దేశానికి వెన్నుముక, అన్నదాత అనే పాలకుల పల్లకి మోతలే కానీ ఆరుగాలం స్వేదం చింది పంట పండించినా.. చేతికందే దాకా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, మార్కెట్ దోపిడీలు, దళారుల మోసాలు, పంటపొలాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్ల విజృంభణలతో రైతన్నలపై ముప్పెట దాడులు చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వాల విధానాల పరమైన వైఫల్యాలను, ఎన్నోకష్టాలను అన్నదాతలు అనుభవిస్తూ అధిగమిస్తూ ముందుకు సాగుతున్నారు.వాస్తవంగా వ్యవసాయ రంగానికి సముచితమైన ప్రాధాన్యం, పంటకు గిట్టుబాటు ధర దక్కకపోవడంతో వ్యవసాయం చేసేవారు నానాటికి తగ్గిపోతున్నారు.వ్యవసాయం లేనిదే మనుగడలేదన్న సోయి, సేద్యం చేసిపంటలు పండించే వారు లేకపోతే చక్రంతిప్పి దేశాన్ని పాలించే వారికి, పాలితులకు తిండి దొరకదు అన్న భావన ప్రస్తుత, భవిష్యత్ తరాలకు గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. రైతు పచ్చగా ఉంటేనే దేశానికి సౌభాగ్యం అనే వాస్తవం నేటికీ విధాన నిర్ణేతల్లో కొరవడం దురదృష్టకరం. సరళీకృత ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత మూడు దశాబ్దాలలో వ్యవసాయ రంగంలో సుమారు మూడున్నర లక్షల రైతుల హత్యలు చోటు చేసుకున్నాయి. శాస్త్రీయ పద్ధతుల్లో పంటల ప్రణాళికల లేమి,సేద్య ఉత్పత్తుల్లో పతనానికి దారి తీస్తున్న పరిస్థితులు ఏమిటి? ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఎండమావైన ఉదంతాలలో రుణాల్లో చిక్కుకున్న రైతులు మరో దారి లేక అర్థాంతరంగా జీవితాలు చాలిస్తున్నారు. వ్యవసాయంలో స్థానిక అనుకూలతలు, ఎగుమతి అవకాశాల ప్రాతిపదికన ఏ ప్రాంతంలో ఎంత విస్తీర్ణంలో ఏమేమి పంటలు సాగు చేపట్టగల వీలుందో! రైతాంగానికి సరైన మార్గనిర్దేశం చేసే పకడ్బందీ వ్యవస్థలు నేటికీ లేవు. పాలకులు ఎన్నికల వేళ రుణమాఫీ, రైతుబంధు, పనిముట్లు, పంటల మార్పిడి లాంటి ఉత్తుత్తి వాగ్దానాలు తప్ప రైతులకు నికరంగా ఆదాయం పెంచేలా భరోసా లేదు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు చట్టాలు వెనక్కి తీసుకున్న సందర్భంలో రైతు పంటలకు కనీస మద్దతు ధర వ్యవస్థ బలోపేతానికి 29మంది సభ్యుల ప్రత్యేక కమిటీ కొలువు దీరిన తర్వాత కూడా మన దేశంలో పంటలకు మద్దతు ధరల తీరు తెన్నులు మారనే లేదు. వాస్తవిక వ్యయాలన్నింటిని పరిగణలోకి తీసుకోకుండా అరకొర మద్దతును ప్రకటిస్తూ, రైతాంగాన్ని యాచకులుగా భావిస్తూ పాలకులు క్రూర పరిహాసమాడడం భావ్యమా! వ్యవసాయ ప్రధాన దేశమైన భారత్ లో పంటలకు మద్దతు ధరల ఖరారులోని అశాస్త్రీయ విధానాలను ప్రక్షాళన చేయాలన్న ఎన్నోకమిటీలు ఏనాడో చెప్పాయి.అంతేకాదు ఇప్పుడిస్తున్న మద్దతు ధరను నిర్ధారించే పద్ధతిని తీవ్రంగా తప్పు పట్టినాయి. వ్యవసాయ రంగంలోని డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల్లో ప్రధానంగా ..రైతాంగ వాస్తవిక వ్యవసాయానికి అదనంగా



50 శాతం జోడించి గిట్టుబాటు ధరను ప్రతి రైతు వర్తింప జేయాలన్న సిఫారసులను ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనికి తోడు విపణి శక్తుల మాయాజాలానికి రైతుల ప్రయోజనాలసంగతి కాదు కదా! వారి కుటుంబాలకు భరోసా లేకపోవడంతో జీవనం గడపలేక రోడ్డున పడుతున్నారు. నానాటికి రుణభారం పెరిగిపోతుంది. ఎవరినీ మోసం చేయలేని అన్నదాతలు ఆత్మాభిమానం మెండుగా ఉండడంతో కలత చెంది ఆత్మహత్యల పాలవుతున్నారు. జాతీన నేరరికార్డుల బ్యూరోరైతాంగ ఆత్మహత్యల వివరాలను ఈ మధ్య విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత తొమ్మిదేళ్లుగా రోజుకు సగటున సుమారు 30 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపింది. మాటలకు, చేతలకు పొలికలేని ఘనమైన పాలకుల విధానాలే ఇందుకు నిదర్శనం. రైతులఉసురు తీస్తున్న ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న రుణభారం, వ్యవసాయం పథకాలకు తగ్గుతున్న బడ్జెట్ కేటాయింపులకు తోడు ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోతున్నాయి.కీలక పరిశ్రమల ప్రైవేటీకరణ, విదేశీ వాణిజ్యాన్ని అనుమతించడం, ప్రభుత్వ సబ్సిడీలు తగ్గడం ఇలా ఇవన్నీ రైతులకు ఇబ్బందులను మరింత పెంచాయి. ప్రభుత్వం నుంచి ఉన్నకష్టాలు చాలవన్నట్టు ఖరీదైన విత్తనాలు ఎరువులు, క్రిమిసంహారక మందులు, రైతులకు ప్రతికూలమైన వాతావరణ పరిస్థితులు, ఇటు మార్కెట్‌లోచోటు చేసుకున్న పరిస్థితులను ఎదుర్కోలేక సతమతమవుతున్నారు. ప్రభుత్వం ఎన్నికల వేళ అన్నదాతపై అంతులేని ప్రేమను కురిపించింది. కానీ ఆ మాటలన్నీ నీటి మూటలేనని ఇప్పుడిప్పుడే తెలుస్తుంది. అంతే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గుతూ వస్తున్నాయి. రైతుసంక్షేమానికి కేటాయింపుల సంగతి చెప్పనక్కర్లేదు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కేటాయింపులు గత సంవత్సరం ఎటా 33% తగ్గిపోయి, మొత్తం జీడీపీలో ఈ కేటాయింపులు కేవలం 0.198శాతం మాత్రమే అటు వ్యవసాయ కార్మికులు ఇటు రైతులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఎన్‌సీఆర్‌బీ నివేదిక ద్వారా వెల్లడైంది. ఈ నివేదికను మీడియా ఎంత మాత్రం పట్టించుకోలేదు. అంతేకాదు ఈ రైతు ఆత్మహత్యలపై వార్తా చానళ్లలో చర్చలు కూడా జరపలేదు. ఈ భావోద్వేగాల మరణాలపై ప్రభుత్వాలు నిలదీసి, ప్రజలవైపు నిలవాల్సిన మీడియా తప్పించుకోవడం దురదృష్టంగా భావించాల్సి వస్తుంది. ఎన్నికల్లో ఓట్లు దండుకునే హామీలు, ఆచరణను విఫలమవుతున్న పథకాలు, అరకొర కేటాయింపులు ఇవన్నీ దేశంలో అన్నదాతలను ఆర్థిక సుడిగుండంలోకి, రుణభారంలోకి నెట్టివేశాయి. ఇలా ఓ పద్ధతి ప్రకారం వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లనే అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.భారత దేశంలో గత ఏడాది స్వాతంత్ర్య అమృత్యోత్సవాల సందర్భంగా అభివృద్ధిగొప్పలు చెప్పుకున్నప్పటికీ ,రైతాంగం స్థితిగతులు మారకపాయే దీనికి పాలకులు బాధ్యులు కాదా! ఇన్నాళ్లు నిర్లక్ష్యం వీడి రైంతాంగాన్ని ఆత్యహత్యల బారినుండి కాపాడాలంటే ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. సమీపకు..ఏ మూలకారణాన్ని అన్వేషించి దానిని పరిష్కరించడానికి బదులు, ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం వంటి పైపైపూతల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.ఇలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలతో జాతి ఆహార భద్రతకే పెను ముప్పు పరిణమిస్తుంది. ప్రభుత్వా లోపభూయిష్ట విధానాలు, ప్రణాళికలు రైతాంగాన్ని, ప్రజానీకాన్ని,దేశ ఆర్థికాన్ని సుడి గుండంలోకి నెట్టివేస్తుంది. ప్రపంచంలోనే అధిక జనాభా ఎదిగిన భారతావని ఆకలి తర్చేదివరు? అన్నదాతకు సరైనగిట్టుబాటు కల్పించనంతవరకు దేశ ఆహారభద్రత గాలిలోన దీపమే. అన్నం తినేముందు అవి పండించే రైతన్నను మొక్కుకోవాలి. అలాగే ఓ కవి మాటల్లో అన్నం తింటుంటే ఎక్కిళ్లు వచ్చాయి కారణం అమ్మ నీళ్లు ఇవ్వనందుకు కాదు! ఎక్కడో రైతు ఆత్మహత్య చేసుకుంటున్నట్టుందనే కవి ఆవేదన నేటి భారత రైతాంగ దుస్థితికి అద్దం పడుతుంది. పాలకులు, టెక్నాలజీ,రియల్ ఎస్టేట్ పెనవేసుకొని నింగి, నేల తేడాలేకుండా వ్యాపారం చేస్తున్నారు. కానీ రైతు ఆత్మహత్యలను ఆపలేకపోతున్నారు. భారత దేశంలో ఎంత డిజిటల్ అయినా తినే అన్నంమాత్రం డౌన్లోడ్‌చేసు కోలేదన్న వాస్తవాన్ని గ్రహించండి. రైతుశోకం జాతికి శాపం అన్న స్పృహతో రైతాంగం కన్నీళ్లను తుడవాలి,కష్టాలను తీర్చాలి. ♦

# ప్రజాస్వామిక విలువలకు చేటుతెచ్చిన పెగాసస్ నిఘా!

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ఇజ్రాయెల్ దేశానికి చెందిన 'పెగాసస్' నిఘా సాఫ్ట్‌వేర్‌తో కేంద్ర ప్రభుత్వం హ్యాకింగ్‌కు పాల్పడిందన్న ఆరోపణలకు తాజాగా బలం చేకూరింది. ప్రభుత్వ ప్రాయోజిత హ్యాకర్లతో దేశంలోని ప్రముఖుల ఐఫోన్లను లక్ష్యంగా చేసుకున్నారంటూ 'యాపిల్' సంస్థ నుంచి ముందస్తు అప్రమత్తతో కూడిన హెచ్చరిక సందేశాలు అక్టోబర్‌లో వచ్చిన విషయం ప్రజలందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇద్దరు భారతీయ జర్నలిస్టులు అనుమానించి తమ ఫోన్లను ల్యాబ్ పరీక్షలకు పంపగా, అవి పెగాసస్ స్పైవేర్ హ్యాకింగ్‌కు గురయ్యాయని తెలిసింది. తమ సెక్యూరిటీ ల్యాబ్ పరీక్షలో ఈ విషయం నిర్ధారణ అయిందని లాభాపేక్ష లేని అంతర్జాతీయ సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ప్రకటించింది. దీనితో ఆనాడు చాలా మందికి పొరపాటున అలాంటి అలర్టులు వచ్చాయన్న ఆపిల్ సంస్థ ఇచ్చిన వివరణ తప్పు అని తేలిపోయింది. 'పెగాసస్' తమ ' నిఘా సాఫ్ట్‌వేర్'ను కేవలం సార్వభౌమ దేశాల ప్రభుత్వాలకే విక్రయిస్తామని, వ్యక్తులకు, ప్రయివేట్ సంస్థలకు విక్రయించమని కూడా ఇజ్రాయెల్‌కు చెందిన ఆ సంస్థ స్పష్టంగా పేర్కొంది. భారత్‌కు చెందిన నిఘా విభాగం సైతం ఇదే సంస్థ నుంచి కొంత హార్ట్‌వేర్‌ను 2017లో కొనుగోలు చేసినట్లు మనదేశ వాణిజ్య గణాంకాల్లో కూడా వివరాలు స్పష్టంగా గతంలోనే వెల్లడైంది. ఈ స్పైవేర్ సహాయంతో మన భారతదేశంలోని ప్రముఖుల





విపక్ష, అనుమానిత స్వపక్ష రాజకీయవేత్తల, సామాజిక కార్యకర్తల, న్యాయమూర్తుల, జర్నలిస్టుల ఫోన్లను హ్యాక్ చేసి వారి వ్యక్తిగత సంభాషణలు, ఇతర గోప్యతగల సమాచారాన్ని అధికార వర్గాలు భారతీయ చట్టాలకు వ్యతిరేకంగా సేకరించారని 2021 జులై నెలలో అంతర్జాతీయ మీడియాలో సంచలన కథనాలు కూడా వెలువడిన విషయం తెలిసిందే. ఈ వివాదాన్ని కప్పిపుచ్చే ఉద్దేశంతోనే భారత ప్రభుత్వమే యాపిల్ సంస్థపై ఒత్తిడిని తీసుకువచ్చి తప్పుడు అలెర్ట్‌లు ఇతర దేశాలకు కూడా వచ్చాయని చెప్పించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల ఐఫోన్ల యూజర్లకు ఇలా పొరపాటున అలర్టు వెళ్లాయి అని ఆపిల్ ఆనాడు బొంకింది. రాహుల్‌గాంధీతో సహా పలువురు విపక్ష నేతలు, జడ్జీలు సామాజిక కార్యకర్తల ఫోన్లహ్యాకింగ్ ఉదతం గతంలో పార్లమెంటులోనూ కుదిపేసింది.ఇంత జరిగినా తాముస్పైవేర్‌ను కొనలేదు. వినియోగించలేదు అని కేంద్ర ప్రభుత్వం చెప్పకపోవడం గమనార్హం. భారత రక్షణ నిఘా విభాగానికి చెందిన సిగ్నల్ ఇంటెలిజెంట్ డైరెక్టరేట్ గతంలో 'కాగ్నెసైట్' అనే సంస్థ నుంచి నిఘా పరికరాలు కొనుగోలు చేసిందని ఆరోపణలు వచ్చాయి. ఏదిఏమైనా దేశపౌరుల విపక్ష నేతల,న్యాయమూర్తుల, జర్నలిస్టుల వ్యక్తిగత గోప్య సమాచారాన్ని సేకరించడం చట్టరీత్యా నైతికంగా కూడా క్షమించరాని నేరం.ఇలాంటి నీతిబాహ్య విషయాలకు కేంద్ర ప్రభుత్వమే పూనుకోవటం శోచనీయం. ♦

# పార్టీలో అంతరాలవల్లే ఎన్నికల్లో వైఫల్యం!

మోటె చిరంజీవి

స్వరాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కొత్త పథకాలు కొత్త కార్యక్రమాలతో రాష్ట్రం ముందుకు సాగుతున్న శుభ తరుణంలో కొత్త రాష్ట్రంలో కొత్త పాలనకు శ్రీకారం చుట్టారు. 2014 జూన్ 2వ తేదీన తెలంగాణరాష్ట్రం సాధించుకున్న తర్వాత టిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మెజారిటీ వచ్చింది. ఆ మెజారిటీతో తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా పాలన కొనసాగించారు.నీళ్లు, నిధులు, నియామకాలు అనేటువంటి అంశాలను తీసుకుని తెలంగాణ రాష్ట్రంకోసం అనేక ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి ధ్యేయంగా రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంటుతో పాటు భూమికి నీళ్లు అందిస్తే భూతల్లి నుండి బంగారాన్ని పండించవచ్చు అనేవిషయాన్ని గ్రహించి అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు నిర్మించి తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి తెలంగాణ రాష్ట్రంలో భూగర్భజలాలను పెంచారు. నీటిని వృధా చేయకుండా చెరువులలో కాలువలలో ఉన్నటువంటి నీటిని సమృద్ధిగా వాడడానికి చెరువులను పూడిక తీసి మిషన్ కాకతీయ అనే పథకంతో చెరువుల మరమ్మత్తులు చేసి నీటి నిల్వలను పెంచారు. ఈ విధంగా నీటిని సమృద్ధిగా వాడుకున్నారు. నిధుల విషయానికొస్తే దేశంలోనే అత్యధికంగా నిధులు సమకూర్చేలా జిడిపి పెరిగినటువంటి విషయం అందరికీ విదితమే.నియామకాల విషయంలో1,60,000 పై చిలుకు ఉద్యోగాలను భర్తీచేసి, మిగతా ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగింది. కానీ టిఎస్పీఎస్సీ తప్పిదాలు, పేపర్ లీకేజీల ద్వారా ప్రభుత్వం అప్రతిష్ట పాలైంది. దాన్ని బహిరంగంగానే తప్పు అని ఒప్పుకోకపోవడం టిఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వ తప్పిదం.బిఆర్ఎస్ నాయకుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాత్రమే ప్రాధాన్యతనివ్వకపోవడం, కొంత మందికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం, జెండాలు మోసిఉద్యమం చేసినటువంటి ఉద్యమకారులను నాయకులను పట్టించుకోలేని పరిస్థితి దాపురించింది.మొదటి ఐదేళ్లు బాగానే పర్వాలేదనిపించిన తర్వాత ఐదేళ్లు పాలన కెసిఆర్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత ఏర్పడడం జరిగింది. 2018లో సరైన మెజారిటీ వచ్చిన పక్క పార్టీల నుండి చాలా మందిని పార్టీలో చేర్చుకొని, వచ్చినటువంటి వారికి పెద్దపీట వేస్తూ అనేకపదవులు ఇచ్చారు. పార్టీ జెండాను నమ్ముకున్నటువంటి వారిని నట్టేటా ముంచారు. ఎమ్మెల్యేలు సైతం వారి క్యాడర్‌ను కాపాడుకోలేకపోయారు. వాళ్ల పరిధిలో ఉన్నగుడి, బడి,మార్కెట్, గ్రంథాలయం వంటి వాటిళ్లలో కూడా నామినేటెడ్ పదవులను భర్తీ చేయలేకపోయారు. తొమ్మిదేళ్ల పాలనలో కొన్ని మార్కెట్లలో, కొన్ని దేవాలయాల్లో 8 సంవత్సరాలు కమిటీ లేకుండా ఉండడం వారి, స్వార్థబుద్ధికి నిదర్శనం. వేరే నాయకుడు ఎదగకూడదు కార్యకర్త ఎదుగకూడదు అనే ఉద్దేశ్యంతో ఎటువంటి పదవులు ఇవ్వకుండా తాత్సారం చేస్తే,అలాంటి నాయకులను ఇటీవల జరిగిన ఎన్నికల్లో సైతం మట్టికరిపించారు. నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలను గుర్తించ




లేక మాటలు చెప్పేవాళ్లకు పెద్దపీట వేశారు.పనిచేసే వాళ్లను పక్కన పెట్టారు. ముఖ్యమంత్రి మంత్రులతో పని ఉన్నప్పుడు వారిని కలిసేందుకు వెళ్లినప్పుడు అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం, వారి సమస్యలను వినకపోవడం, వారి పనులను చేయకపోవడం కూడా నాయకులు జీర్ణించుకోలేకపోయారు. ఊకదంపుడు ఉపన్యాసాలు మాత్రమే ఇస్తూ, పార్టీ కార్యకర్తలను కాపాడుకోలేకపోయారు. అతి ముఖ్యమైన విషయమేమిటంటే 35 నియోజకవర్గాల్లో వ్యక్తులను మారిస్తే గెలిచేసీట్లను సైతం కోల్పోవడం బాధాకరమైన విషయం. అన్నీ తెలిసి ఉండి వ్యక్తులను మార్చలేదు. సిఎం రేవంత్‌రెడ్డి ఉచ్చులో పడి కెసిఆర్ సిట్టింగులకి సీట్లు ఇచ్చి, అధికారాన్ని కోల్పోయారు. సీట్లు మార్చిన దగ్గర ఫలితాలు వచ్చాయి. 100 మంది ఓటర్లకు ఒక బూతు ఇన్‌చార్జిని పెట్టి, మానిటరింగ్ చేయమంటే కూడా వారు సరిగా చేయకపోవడం, కొంత మందిని నమ్ముకొని పనులు అప్పగిస్తే వారు అసంపూర్తిగా పనిచేశారు. మీడియా వారిని సైతం చులకనగా మాట్లాడుతూ, చులకన చేస్తూ చూడడం వల్ల కూడా తప్పు జరిగిపోయి వారు ఓటమిచెందారు. కిందిస్థాయిలో పర్యవేక్షణ కొరవడింది. అలాగే గత పది,పదిహేను సంవత్సరాల నుండి ఉన్నటువంటి ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. కొంత మంది ఎమ్మెల్యేల పేర్లుచెప్పి అక్రమంగా సంపాదించుకోవడమే కాక, అనేక ఆక్రమణలు సైతం ఆక్రమించుకున్నారు. కుల సంఘాలతో సైతం చర్చలు జరపలేదు. పైపైకి మాత్రమే చర్చలు జరిపి వదిలేయడం జరిగింది. ఇక్కడ వ్యతిరేకతతోపాటు రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి, మంత్రులు, మిగతా ముఖ్య నాయకులు చెప్పినటువంటి సమస్యలను వినకుండా పెడచెవిన పెట్టడం జరిగింది. సమస్య ఉన్నదని చెప్పినా స్పందించలేదు. నాయకున్ని నమ్ముకున్నటువంటి వారు ఎన్నిసార్లు పదవులు కావాలని మొర పెట్టుకున్నప్పటికీ ఇవ్వకుండా ఆలస్యం చేయడం జరిగింది. ఇవన్నీ ఒక్కఎత్తు అయితే అనేక వర్గాలు ఏర్పడి,వర్గపోరు నడుస్తున్నటువంటి సమయం.ఇవన్నీ కూడా అభ్యర్థిఓడిపోవడానికి గల కారణాలు. ఇదే కాకుండా నిరుద్యోగుల ఆత్మహత్యలు జరిగినప్పుడు కూడా ప్రభుత్వం స్పందించలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు పెంచే వేతనంలో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. వారు దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వలేదని ప్రభుత్వంపై బహిరంగంగానే విమర్శలు చేశారు. వీటితోపాటు కర్ణాటకలో అమలు చేసిన ఆరు గ్యారంటీలు, తద్వారా ఏర్పడిన ప్రభుత్వం,ఆ అంశాలనే తీసుకుని తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు వెళ్లి,సంపూర్ణమైన గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి తప్పులను వెతికే పనిలో నిమగ్నమైంది కాంగ్రెస్ ప్రభుత్వం.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆర్థిక స్థితిగతులపై శ్వేతపత్రం కూడా అసెంబ్లీ వేదికగా విడుదల చేశారు. ఏదిఏమైనా 9ఏళ్ల పాలనలో అభివృద్ధి జరిగిన మాట వాస్తవమే అయినప్పటికీ నాయకులను పట్టించుకోలేదు. నాయకుల సమస్యలను వినలేదు. సలహాలు సూచనలు చెబుతున్న బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వినలేదనే విషయాన్ని ఆ పార్టీ నేతలే బహిరంగంగా తెలుపుతున్నారు.కార్యకర్తలను కాపాడుకోలేని నాయకులు ఎంతోకాలం అధికారంలో నిలువరని విశ్లేషకులుఅభిప్రాయం. తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేసిన ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలే ప్రధానంగా వినిపించాయి. అలాగే తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేసిన ఉద్యమకారులు ఆర్థికంగా మానసికంగా గురైనప్పటికీ వారిని ఆదుకునే నాధుడేలేడు. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీకార్డులు, వంటివి గత ప్రభుత్వాలలో నిరంతర ప్రక్రియలుగాఉండేవి. ఎప్పటికప్పుడు అప్లై చేసుకుని పొందేవారు. కానీ 9 ఏళ్ల నుండి ఒక్క కార్డు కూడా ఇవ్వని పరిస్థితి. డబుల్‌బెడ్‌రూమ్‌లను నిర్మించి అక్కడక్కడ ఇచ్చినప్పటికిని ఎక్కువ ప్రాంతాలలో ఇవ్వనటువంటి దుస్థితి కూడా ఏర్పడింది. కొంత మంది నాయకులు, ఎమ్మెల్యేలు ఆ ప్రాంతాలలోని సమస్యలను వారికి తెలిపినప్పటికీ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లలేకపోయారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల కోసం సమయాన్ని కేటాయించాలి. ♦

# గిరిజనుల అభివృద్ధికి కట్టుబడిన ఎన్డీయే




## వికసిత్ సంకల్ప్‌యాత్రలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, జనవరి 8:** తమ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ఛత్తీస్‌ఘర్‌కుచెందిన ఒక మహిళకు ప్రభుత్వ పథకాలపై ఉన్న అవగాహనను ప్రశంసించారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లబ్దిదారులతో వర్చువల్‌గా ముఖాముఖి నిర్వహించినమోడీ గిరిజన ప్రాంతాల్లో ప్రజల జీవనాభ్యుదాయానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్రమంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, స్థానికప్రజాప్రతినిదులు సైతం పాల్గొన్న ఈ కార్యక్రమంలో మోడీ గిరిజనులకు ప్రభుత్వ పథకాలపై ఉన్న అవగాహనను ప్రశంసించారు. రాష్ట్రంలోని కాంకర్‌నుంచి పాల్గొన్న భూమిక భూరాయా మాట్లాడుతూ తాను మొత్తం 29 వన్‌ధన్‌గ్రూప్‌లలో ఒక గ్రూప్‌కు సెక్రటరీగా ఉన్నానని, వివిధప్రభుత్వ పథకాలు వినియోగించుకోగలిగానని, ఉజ్వల గ్యాస్,జల్‌జీవన్, ఎంఎన్‌రేగా కార్డు, రేషన్‌కార్డు, పిఎం కిసాన్‌వంటివి సాధించుకోగలిగానని చెప్పడంతో ప్రధాని అచ్చెరువొందారు. అలాగే వీరితో రేషన్ సకాలంలో అందుతున్నదీ లేనదీ కూడా విచారించారు.

ప్రభుత్వపథకాలపట్ల ఇంతపరిజ్ఞానం ఎలా వచ్చిందని ప్రశ్నించిన మోడీతో ఆమె తన కుటుంబ సభ్యులు, తల్లితండ్రులు సహకారంతో అవగాహన పెంచుకున్నట్లు తెలిపారు. తన తమ్ముడు ఇపుడు కళాశాలలో చదువుతున్నాడని, తమ గ్రామంలోని పిల్లల్ని కూడా చదివించాలని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. వన్‌ధన్‌గ్రూప్‌లో తయారువుతున్న ఉత్పత్తులు మార్కెట్‌లో కిలో 700కి విక్రయిస్తున్నట్లు తెలిపింది.

తరచూ మత్తుకోసం వినియోగించే మహ్వానున సరైన పద్ధతిలో తయారుచేయడాన్ని మోడీ అభినందించారు. వన్‌ధన్‌కేంద్రాలద్వారా గిరిజనులకు లబ్దిజరుగుతున్నదనడానికి భూమికే ప్రత్యక్ష నిదర్శనమని ఈసందర్భంగా మోడీ తెలిపారు. భగ్వాన్ బిర్సాముండా జయంతిరోజున పిఎం జన్‌మాన్‌యోజనను ప్రారంభించామన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని నందానయలనుంచి సయీద్ ఖ్వాజా మొహియుద్దీన్‌తో కూడా మాట్లాడారు.

102 సంవత్సరాలుగా నడుస్తున్న సహకార గ్రూప్‌లో ఆయన సభ్యుడిగా కొనసాగుతున్నారు. తాను పనిచేస్తున్న గ్రూప్‌నకు నాబార్డు మూడు కోట్ల రూపాయల రుణం గోదాము వ్యవస్థకు ఇచ్చేందుకు అంగీకరించిందన్నారు. ఈ మొత్తంతో ఐదు గోదాములు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వందేళ్లుగా గ్రామంలోని రైతులు ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి కొనసాగడం సంతోష కరమని మోడీ వారిని ప్రశంసించారు. ఎరువులు వినియోగం తగించాలని, సేంద్రీయ పద్ధతుల్లో సాగు పెంచాలనికోరారు. యూరియా, నానో యూరియాను కూడా వినియోగించుకోవచ్చని, నానో యూరియా ఎక్కడ అందుబాటులో ఉందో అక్కడ వినియోగించాలని సూచించారు. మిజోరమ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలనుంచి కూడా పలువురు లబ్దిదారులు ఈసందర్భంగా మోడీతో ముఖాముఖి ముచ్చటించారు. గత ఏడాది నవంబరు 15న ప్రారంభించినప్పటినుంచి వికసిత్ సంకల్ప్‌యాత్రపరంగా మోడీ దేశవ్యాప్తంగా పలువురు లబ్దిదారులతో ముఖాముఖి నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.



## మళ్లీ జాబిల్లిపైకి అమెరికా ల్యాండర్

**వాషింగ్టన్,జనవరి 8:** దాదాపు 50ఏళ్ల తర్వాత అగ్రరాజ్యం అమెరికా మరోసారి జాబిల్లిపైకి ల్యాండర్‌ను పంపించింది. వచ్చే నెలాఖర్లో ఇది చంద్రుడిపై అడుగు పెట్టనుందని తెలుస్తోంది. ఈ ఏడాది చివర్లో నాసా..అర్టెమిస్-2 ప్రయోగం చేపట్టనుంది. సన్నాహాల్లో భాగంగా మరో కీలక మిషన్‌ను నిర్వహించింది. సోమవారం.. లూనార్ ల్యాండర్‌ను ప్రయోగించింది. జాబిల్లిపైకి అగ్రరాజ్యం ల్యాండర్‌ను పంపించడం దాదాపు 50 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే. ఈ ల్యాండర్‌ను ఓ ప్రైవేట కంపెనీ అభివృద్ధి చేయడం విశేషం.ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీస్ సంస్థ రూపొందించిన పెరిగ్రీన్ ల్యాండర్‌ను నేడు విజయవంతంగా ప్రయోగించారు. ఫ్లోరిడాలోని ప్రయోగ కేంద్రం నుంచి యునైటెడ్ లాంచ్ అలయన్స్‌కు చెందిన 'వల్కన్ రాకెట్ ఈ ల్యాండర్‌ను తీసుకొని నింగిలోకి దూసుకెళ్లింది. అన్ని సజావుగా జరిగితే.. ఫిబ్రవరి 23న ఇది జాబిల్లి ఉపరితలంపై దిగనుంది. అంతరిక్ష రేసులో ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసేదిశగా నాసా కీలక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే సొంతంగా లూనార్ ల్యాండర్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఇటీవల రెండు కంపెనీలకు కాంట్రాక్టు ఇచ్చింది.పెరిగ్రీన్ ల్యాండర్ కోసం 108 మిలియన్ డాలర్లకు అస్ట్రోబోటిక్‌తో కాంట్రాక్ట్ కుదుర్చుకుంది.1969లో అపోలో 11 రాకెట్‌లో వెళ్లిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, బుజ్ ఆల్డ్రింగ్, బుజ్ ఆల్డ్రిన్, మైఖేల్ కాలిన్స్ జాబిల్లికిపై అడుగుపెట్టారు. ఆ తర్వాత 1972 వరకు ఆరు సార్లు మానవసహిత జాబిల్లి యాత్రలు, పలు సార్లు మెషిన్ ల్యాండర్లను నాసా పంపించింది. ఈ ఏడాది చివర్లో అర్టెమిస్-2 ప్రయోగంతో మరో నలుగురు వ్యోమగాములను చంద్రుడిపైకి పంపించింది. ఈ ఏడాది చివర్లో అర్టెమిస్-2 ప్రయోగంతో మరో నలుగురు వ్యోమగాములను చంద్రుడిపైకి పంపించేందుకు సన్నాహాలు చేస్తోంది.

తాజాగా ప్రయోగించిన పెరిగ్రీన్ ల్యాండర్ పలు సైంటిఫిక్ పరికరాలను మోసుకెళ్లింది. జాబిల్లి ఉపరితలంపై ఇవి అధ్యయనం చేసి సమాచారాన్ని నాసాకు పంపించనున్నాయి. ఆర్టెమిస్-2 మిషన్‌కు ఇది కీలకం కానుంది.చంద్రుడిపై అడుగుపెట్టే తొలి ప్రవేటు కంపెనీగా అవతరించాలని ఆస్ట్రోబోటిక్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అంతకంటే ముందుగానే మరో కంపెనీ త్వరలోనే ల్యాండర్ ప్రయోగాన్ని చేపట్టనుంది. దీన్ని చంద్రుడిపైకి నేరుగా వెళ్లే మార్గంలో పంపించనున్నారు. తాజాగా ప్రయోగించిన పెరిగ్రీన్ ల్యాండర్‌ను వచ్చే నెల ఆరంభంలో స్పేస్‌ఎక్స్ రాకెట్ తీసుకెళ్లనుంది. వారం రోజుల్లోనే చంద్రుడిపైకి అడుగుపెట్టేలా దీన్ని ప్రయోగించనున్నారు. చంద్రయాన్-3 ప్రయోగంతో జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్ట తొలిదేశంగా భారత్ అవతరించిన విషయం తెలిసిందే. చంద్రుడిపై కాలుమోపిన నాలుగో దేశంగానూ నిలిచింది. అంతకు ముందు అమెరికా, రష్యా, చైనా ఈ ఘనత సాధించాయి.



## ఖైబర్ ఫక్తుంక్వాలో పోలీస్ వ్యాన్‌పై బాంబుదాడి

### ఐదుగురు పోలీసులు దుర్మరణం

**ఇస్లామాబాద్, జనవరి 8:** పాకిస్థాన్ ఖైబర్ ఫక్తుంక్వాలో సోమవారం భారీ పేలుడు జరిగింది. ఘటనలో ఐదుగురు పోలీసులు దుర్మరణం చెందారు. మరో 20 మందికిపైగా గాయపడినట్లు సమాచారం. పోలీసులే లక్ష్యంగా ఈ దాడి జరిగింది. బజౌర్ జిల్లాలో పోలియో వ్యతిరేక కార్యక్రమానికి బందోబస్తు కోసం ట్రక్కులో తరలిస్తుండగా ఈ దాడి ఘటన చోటుచేసుకున్నది. ఐఇడితో పేలుడు జరపగా.. ఐదుగురు పోలీసులు మృతి చెందారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. దాడి జరిగిన సంఘటనా స్థలం బజౌర్‌లోని మాముండ్ ప్రాంతం. ఈ ప్రాంతం అఫ్ఘానిస్తాన్ సరిహద్దును ఆనుకొని ఉంది.

## హైకమిషనర్లతో భారత్, మాల్దీవులు సంప్రదింపులు



### రాజుకుంటున్న వివాదం.. భారత్ సార్వభౌమత్వంపై దాడిగా ప్రకటన

### బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలన్న లక్షద్వీప్ అడ్మినిస్ట్రేటర్

**న్యూఢిల్లీ, జనవరి 8:** భారత ప్రధాని నరేంద్రమోడీ లక్షద్వీప్ పర్యటనలపై మాల్దీవులకు చెందిన ముగ్గురు మంత్రులు చేసిన అసందర్భ వ్యాఖ్యలపై దుమారం రేగింది. భారతరాయబారిని మాల్దీవుల ప్రభుత్వం సంప్రదింపులకు పిలిస్తే భారత విదేశాంగశాఖ ఇక్కడి మాల్దీవుల రాయబారిని సంజాయిషీకోరింది. తమ ప్రభుత్వ నిరసనను వ్యక్తంచేసింది. ఇప్పటికే మాల్దీవుల ప్రభుత్వం ముగ్గురు డిప్యూటీ మంత్రులను సస్పెండ్‌చేసినా ఈ నిరసనలు ఆగలేదు. ఈజ్‌మైట్రిప్ అయితే మాల్దీవులకు తమ టికెట్ల బుకింగ్‌ను నిలిపివేసింది. అనేకమంది పర్యాటకులుకూడా భారత్‌నుంచి మాల్దీవులకు వెళ్లడం మానుకున్నారు. చలనచిత్రాల షూటింగ్‌లు కూడా నిలిచిపోయేపరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా పర్యాటక ఆదాయమే కీలకవనరుగా ఉన్న మాల్దీవుల ప్రభుత్వానికి భారత్‌నిర్ణయం షాక్ ఇచ్చింది. సాలీనా మూడులక్షలమందికి తగ్గకుండా మాల్దీవులకు భారత్‌నుంచి పర్యాటకులు వెళుతుంటారు. ఇక లక్షద్వీప్‌ల అడ్మినిస్ట్రేటర్ అయితే మాల్దీవుల మంత్రుల తరహా ధోరణులను ఎప్పటికీ భారత్ అంగీకరించదని ప్రఫుల్‌ఖోడా పటేల్‌పేరొనకన్నారు. ఇలాంటి అవమానకర వ్యాఖ్యలు భారత్‌పై ఎప్పటికీ అనుమతించబోమని, దేశం మొత్తం ప్రధాని నరేంద్రమోడీ వెంట నడుస్తున్నదని పేర్కొన్నారు. మాల్దీవుల ప్రభుత్వం ఈ వ్యాఖ్యలపై బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేసారు. మా విలువలు ప్రత్యేకమని, భారతీయులు అపరిశుభ్రంగా ఉంటారనిచెప్పడం దేశానికే అవమానకరమని, పరిశుభ్రత అనేది భారత్‌నుంచే ప్రపంచదేశాలకు వ్యాపించిందని ఆయన గుర్తుచేసారు. బాలివుడ్‌నటులు, క్రికెటర్లుసైతం మాల్దీవుల మంత్రుల వైఖరిని తీవ్రంగా ఖండించారు. మాల్దీవులనుంచి ఎవరు తమ వద్దకు వచ్చినా గౌరవంగా స్వాగతిస్తామని లక్షద్వీప్ అంటేనే పర్యాటక దీవులని ఎవరు వచ్చినా గౌరవిస్తామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా లక్షద్వీప్‌లో ప్రధానిమోడీ పర్యటించిన తర్వాతనుంచి అక్కడి పర్యాటక వివరాలను తెలుసుకునేందుకు ఆన్‌లైన్‌లో లక్షలాదిమంది శోధించినట్లు తేలింది. ఇప్పటికీ 3400శాతం ఇంటర్నెట్‌లో మాల్దీవులు,భారత్ మధ్య నెలకొన్న వివాదాన్ని శోధించినట్లు మేక్‌మైట్రిప్ వెల్లడించింది. అయితే తాము మాత్రం ఆద్వీపదేశానికి బుకింగ్‌లను నిలిపివేసామన్నారు.

**మాల్దీవులకు ఫ్లైట్ బుకింగ్స్ నిలిపివేసిన ఈజ్‌మైట్రిప్**

భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతూ మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో దేశీయ ప్రయాణ సంస్థ ఈజ్‌మైట్రిప్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశానికి ఫ్లైట్ బుకింగ్స్ నిలిపివేయాలని సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన నిషాంత్ పిట్టి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ సంస్థ ఢిల్లీ కేంద్రంగా సేవలు అందిస్తోంది. నిషాంత్ పిట్టి, రికాంత్ పిట్టి, ప్రశాంత్ పిట్టి దీనికి 2008లో స్థాపించారు. ప్రధాని మోడీ గత వారం లక్షద్వీప్‌లో పర్యటించి సాహసాలు చేయాలనుకునే వారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. ఆ వెంటనే ఈజ్‌మైట్రిప్ స్పందించింది. 'లక్షద్వీప్‌లోని బీచ్‌లు కూడా మాల్దీవులు, సీషెల్స్‌లో వలే బాగుంటాయి. మన ప్రధాని ఇటీవల వెళ్లిన ప్రాంతంలో పర్యటనల నిమిత్తం మా సంస్థ క్రూజీ ఆఫర్లు తీసుకురానుంది' అని వెల్లడించింది.

## తమిళనాడుకు రూ.6.64 లక్షల కోట్ల పెట్టుబడులు

### రెండురోజుల ఇన్వెస్ట్ సదస్సులో గణనీయంగా ఒప్పందాలు: సిఎం స్టాలిన్

**చెన్నై, జనవరి 8:** తమిళనాడుప్రభుత్వం ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించిన గ్లోబల్‌ఇన్వెస్టర్ల సదస్సులో రాష్ట్రానికి సుమారు 6.64 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందాయని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. సదస్సుముగింపుసభలో మాట్లాడుతూ తమ రాష్ట్రానికి గణనీయంగా అంతర్జాతీయ ఇన్వెస్టర్లు వస్తున్నారన్నారు. 2030నాటికి తమిళనాడు రాష్ట్రం లక్షకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థఉన్న రాష్ట్రంగా మారుతుందన్నారు. సెమికండక్టర్, అడ్వాన్స్ ఎలాక్ట్రానిక్స్ పాలసీ ద్వారా లెక్కకుమించిన పెట్టుబడుల ఒప్పందాలుజరిగాయని తెలిపారు. 6.64 లక్షల కోట్ల పెట్టుబడులతో 26,90,657 మందికి ఉపాధి అవకాశాలు కల్పించగలుగుతామని చెప్పారు. అలాగే ప్రత్యక్షంగా 14,54,712 మందికి ఉపాధి లభిస్తుందని సీఎం తెలిపారు. తమిళనాడులో సింగపూర్ నుంచి 31వేల కోట్లపెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్నారు.

ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో కూడా కంపెనీలు స్థాపనకు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారన్నారు. ఆదాని గ్రీన్‌ఎనర్జీ 24, 500 కోట్లు, అంబూజా సిమెంట్స్ 3500కోట్లు, ఆదాని కన్నెక్స్ 13,200 కోట్లు, ఆదాని టోటల్ గ్యాస్ సిఎన్జీ 1568 కోట్లరూపాయలు పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. సెంబ్‌కార్ప్ 36,236 కోట్లు మేర తూత్తుకుడిలో పెట్టుబడిపెడుతున్నట్లు చెప్పారు.

## అయోధ్య ప్రాణప్రతిష్ట వేడుకకు ఏడువేలమంది అతిథులు!



**అయోధ్య, జనవరి 8:** అయోధ్యలోని రామమందిరంలోప్రాణప్రతిష్ట కార్యక్రమానికిగాను రామజన్మభూమి తీర్థట్రస్టు ఏడువేల మందికి ఆహ్వానాలు పంపించినట్లు ప్రకటించింది. క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లీ, బాలివుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్, పారిశ్రామికవేత్తలు ముకేష్ అంబాని, గౌతమ్ ఆదాని వంటివారికి కూడా ఆహ్వానాలు వెళ్లాయి. ఆహ్వానపత్రాలను కూడా విభిన్న రీతిలో డిజైన్‌చేసారు. మొత్తం అలనాటి రామమందిర చరిత్రను స్పష్టం చేసేవిధంగా ఆహ్వానపత్రికలనురూపొందించారు. వీరితోపాటు విభిన్న రంగాలకు చెందినప్రముఖులను కూడా ఆహ్వానించారు. అనేక గిరిజన సంతతికి చెందిన ప్రతినిధులు, రూపశిల్పులు కూడా ఎందరో వస్తున్నారు. రామమందిరంలో జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమం ఈనెల 22వ తేదీ జరుగుతుంది. ప్రధాని నరేంద్రమోడీసైతం ఈకార్యక్రమంలోపాల్గొంటారు. పోస్టల్, కొరియర్లద్వారానే కాకుండా టెంపుల్‌ట్రస్టుకు ఉన్న వలంటీర్ నెట్‌వర్క్‌ను ఈ ఆహ్వానాల పంపిణీకి వినియోగిస్తోంది. రాజకీయ ప్రముఖులు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, సోనియా గాంధీలకు వ్యక్తిగతంగా ఆహ్వానాలను టెంపుల్‌ట్రస్టు ప్రతినిధి స్వయంగా అందించారు. అలాగే ఈకార్యక్రమానికి దేశవ్యాప్తంగా నాలుగువేల మంది సాధుపుంగవులు కూడా వస్తున్నారు. విదేశాలనుంచి 50మందికిపైగా విశిష్ట అతిథులు వస్తున్నట్లు ప్రకటించింది. విదేశీ అతిథులకు కూడా స్వయంగా కలిసి ఆహ్వానాలు అందించినట్లు ట్రస్టు ప్రకటించింది. రామజన్మభూమి, బాబ్రిమసీదుకేసులో ముఖ్య లిటిగెంట్ అయిన ఇక్బాల్ అన్సారికి సైతం ఈ ప్రతిష్టాపన ఉత్సవానికి ఆహ్వానం అందించారు. 2019 సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తున్నామని, రామ్‌జన్మభూమి వివాదాన్ని పరిష్కరించి శాంతియుత వాతావరణం ఏర్పాటుచేసారన్నారు. అరుణ్‌గోవిల్, దీపికా చిక్లియా వంటి వారు రామాయణ్‌సీరియల్‌లో ముఖ్యపాత్రలు పోషించారు. వీరిని కూడా ఈ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానించారు. ఆహ్వానాలు హిందీ, ఇంగ్లీషుభాషల్లో ముద్రించారు. ఆహ్వానంతోపాటే ఒకబుక్లెట్‌ను కూడా అందిస్తున్నారు. ట్రస్టుప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ మాట్లాడుతూ 50 మంది కర్‌సేవకుల కుటుంబాలనుకూడా ఆహ్వానించారు. రామమందిర్ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరుల కుటుంబీకులను ఆహ్వానించామన్నారు. న్యాయమూర్తులు, శాస్త్రవేత్తలు, రచయితలు, కవులు కూడా ఆహ్వానాలు అందుకున్నవారిలో ఉన్నారు. నగారా శైలిలో రామమందిరం నిర్మించామని, 380 అడుగులు పొడవు, 250 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎత్తుతో నిర్మాణం జరిగిందని, 392 స్తంభాలతోపాటు మొత్తం 44 గేట్లు ఏర్పాటుచేసారన్నారు.

## 'అయోధ్య' విరాళాలు మొత్తం ఎంత?

**అయోధ్య,జనవరి 8:** అయోధ్యలో నూతన రామాయల నిర్మాణానికి విరాళాల రూపంలో ఇంతరకూ ఎంత మొత్తం వచ్చిందానే ప్రశ్న చాలా మంది మదిలో మెదిలే ఉంటుంది. అలాగే ఎవరు అత్యధిక మొత్తంలో విరాళం సమర్పించారనేది దానిపై కూడా చాలా మంది ఆలోచించే ఉంటారు. ఇప్పుడు ఆ ప్రశ్నకు ఏ మీడియా దగ్గరున్న సమాధానం తెలుసుకుందాం.

అయోధ్యలో నూతన రామాయల నిర్మాణానికి దేశంలోని 11 కోట్లమంది ప్రజల నుంచి రూ.900 కోట్లు సేకరించాలని రామమందిర్ ట్రస్ట్ లక్ష్యంగా పెట్టుకుంది.అయితే డిసెంబర్ ఆఖరి వరకు రామాలయ నిర్మాణానికి ఐదువేల కోట్ల రూపాయలకు పైగా విరాళాలరూపంలో అందింది. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ తెలిపిన వివరాల ప్రకారం రామమందిర నిర్మాణం కోసం ఇప్పటి వరకు 18 కోట్ల మంది రామభక్తులు నేషనల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఖాతాలలో సుమారు 3,200కోట్ల రూపాయల మొత్తాన్ని జమచేశారు.ఈ బ్యాంకు ఖాతాలలో విరాళంగా వచ్చిన మొత్తాన్ని ట్రస్ట్ ఫిక్సిడ్ డిపాజిట్ చేసింది. దానిపై వచ్చిన వడ్డీతో ఇప్పటి వరకు ఆలయ నిర్మాణంజరిగింది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం ఆధ్యాత్మిక గురువు, కథకులు మొరారీ బాపు అయోధ్యలో నిర్మితమవుతున్న రామాలయానికి అత్యధిక విరాళం అందించారు. మొరారీ బాపు నూతన రామాయల నిర్మాణానికి 11.3 కోట్ల రూపాయల విరాళం ఇచ్చారు.దీనికి తోడు యూఎస్ఏ, కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్న అతని అనుచరులు సమిష్టిగా, విడివిడిగా ఏనిమిది కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చారు. గుజరాత్‌కు చెందిన వజ్రాల వ్యాపారి గోవింద్ భాయ్ ఢోలాకియా రామమందిర నిర్మాణానికి 11 కోట్ల రూపాయలను విరాళంగా ఇచ్చారు. అయోధ్యలోని రామాలయానికి తొలివిదేశీ విరాళం అమెరికానుంచి వచ్చింది.

అమెరికాలోఉన్న ఒక రామభక్తుడు ఆలయట్రస్ట్‌కు విరాళంగా రూ.11,000 పంపాడు. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి విరాళాలు సేకరించే ప్రచారాన్ని అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 2021, జనవరి 14న ప్రారంభించారు. రామ మందిరానికి విరాళం ఇచ్చిన మొదటి వ్యక్తి రామ్‌నాథ్ కోవింద్.ఆయన శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌కు చెక్కు రూపంలో రూ. 5లక్షలు విరాళంగా అందించారు.

## 500 మంది విద్యార్థినులపై వర్సిటీప్రొఫెసర్ లైంగిక వేధింపులు!

### పిఎంఒ, సిఎంఒలకు ఆకాశరామన్న ఫిర్యాదులు

**సిర్సా(హర్యానా), జనవరి 8:** సిర్సాలోని చౌదరి దేవిలాల్‌యూనివర్సిటీలో పనిచేసునతన్న ప్రొఫెసర్ ఒకరు తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, ఆయన జాబితాలో ఐదు వందలమంది విద్యార్థినులు ఈ తరహా లైంగింక వేధింపులకు పాల్పడిన వారేనని చెపుతూ వారంతా ప్రధానికార్యాలయానికి, హర్యానా సీఎం మనోహర్‌లాల్‌ఖట్టర్‌కు ఫిర్యాదులుచేసారు. వెంటనే ఆతడిని సస్పెండ్‌చేసి రిటైర్డ్ జడ్జితో విచారణజరిపించాలని డిమాండ్‌చేసారు. ఈ ఫిర్యాదు కాపీలను వైస్‌ఛాన్సలర్ డా.అజ్మీర్‌సింగ్ మాలిక్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, హర్యాన హోంమంత్రి అనిల్‌విజ్ జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ రేఖాశర్మ ఇతర సీనియర్‌ప్రభుత్వ అధికారులు, మీడియా సంస్థలకు కూడా విడుదల చేసారు. ప్రొఫెసర్ తమపై ఎప్పుడూ అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపించారు. తమను ఆయన కార్యాలయానికి పిలిపించుకునే వాడని, వారిని బాత్‌రూమ్‌లకు తీసుకెళ్లి ప్రైవేటు భాగాలను స్పృశిస్తూ అసభ్యంగా ప్రవర్థించేవాడని ఆరోపించారు. వారు నిరసన తెలిపినా, ప్రతిఘటించినా వారికి పరిస్థితి తీవ్రంగా ఉంటుందని బెదిరించేవాడన్నారు. కొన్నినెలల తరబడి ఇలా జరుగుతోందని, ప్రతి ఒక్కరికీ ఆయన పైకి మాత్రం అందరికీ గౌరవప్రదమైన వ్యక్తిగాకనిపిస్తాడని, లోపల మనిషి వేరని అన్నారు. ఆయనకు రాజకీయ పలుకుబడి కూడా దండిగాఉందని, ఎదిరిస్తే తమను సస్పెండ్ చేయిస్తామని బెదిరించేవాడని అన్నారు. వైస్‌ఛాన్సలర్‌కూడా తాముచేసే ఆరోపణలను అణిచివేసారని, తమకు మార్కులు ఎక్కువ వేస్తామని, లిఖిత పరీక్షలు, అభ్యాసపరీక్షల్లో మార్కులు ఎక్కువ వేస్తామని భ్రమలు కల్పించారన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.రాజేశ్‌కుమార్ బన్సాల్ తనకుఈ ఫిర్యాదు అందిందని, అయితే ఎవరు రాసిందీ ఎవరిపేరిట వచ్చింది కూడా లేఖలో లేదన్నారు. మరోపక్క పోలీసులు విచారణప్రారంభించారు. యూనివర్సిటీలో కూడా ఇలాంటి ఫిర్యాదులపై ఏర్పాటుచేసిన కమిటీ విచారణచేస్తోందని తెలిపారు. ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయని, లేఖలో ఎవరిపేరు లేదని, అయినా తాము విచారణచేస్తామని వరినసటీ అదికారులు తెలిపారు.

## మళ్లీ తీవ్రమవుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం

**కీవ్,జనవరి 8:**ఉక్రెయిన్‌పై రష్యా తాజాగా మరోసారి బాంబుల వర్షం కురిపించింది. సోమవారం జరిగిన ఈ దాడులు నివాసాలతోపాటు పరిశ్రమల భవనాలు లక్ష్యంగాసాగాయి.ఈ దాడుల్లో పలువురు పౌరులు గాయపడ్డారు. 'శత్రువు ప్రశాంత ప్రదేశాలనుకూడా వదిలిపెట్టడం లేదు' అని దేశంలో ప్రధాన పట్టణం కీవ్ మేయర్ తెలిపారు.'రష్యన్లు దేనిని టార్గెట్ చేస్తున్నారో తెలియడం లేదు. ఈ దాడుల్లో పారిశ్రామిక వాడలు లక్ష్యంగా మిసైళ్ల పేల్చారు' అని కార్కివ్ మేయర్ తెలిపారు. మరోవైపు సోమవారం ఉక్రెయిన్ జరిపిన దాడుల కారణంగా తమతమ దేశంలోని బెల్గార్డ్ పట్టణంలోని 300 మంది స్థానికులను అక్కడి నుంచి వేరే ప్రదేశాలకు తరలించినట్లు రష్యాలోని బెల్గార్డ్ గవర్నర్ తెలిపారు. బెల్గార్డ్ పట్టణం ఉక్రెయిన్ సరిహద్దులోనే ఉండడం గమరార్హం.

## 44,015 కోట్లమేర బోగస్ ఐటిసి క్లెయిమ్



**న్యూఢిల్లీ, జనవరి 8:** బోగస్ సంస్థలను స్థాపించి జీఎస్టీని ఎగవేయడమేకాకుండా 44,015 కోట్లరూపాయలు ఐటిసిని క్లెయిమ్‌చేసినట్లు జీఎస్టీ సెంట్రల్ అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించి మొత్తం 29,273 బోగస్ సంస్థలు అవినీతికి పాల్పడానడయి. అయితే ఇలాంటి బోగస్ రిజిస్ట్రేషన్లను కట్టడిచేయడంద్వారా ఇప్పటివరకూ 4646 కోట్లరూపాయలు ఆదాచేయడం జరిగింది. అక్టోబరు డిసెంబరుత్రైమాసికంలో 4153 బోగస్‌సంస్థలు ఐటిసి పొంది, పన్నులు ఎగవేసినట్లు తేలింది. 12,036 కోట్లరూపాయలు ఈ విదంగా అక్రమ కైంకర్యం జరిగిందని తేల్చారు. సెంట్రల్ జీఎస్టీ అధికారులు 2358 బోగస్ సంస్థలను గుర్తించినట్లు తెలిపారు.

మహారాష్ట్ర ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. మొత్తం 926 బోగస్ సంస్థలు గుర్తించారు. రాజస్థాన్‌లో 507, ఢిల్లీలో 483, హర్యానాలో 424 సంస్థలు గుర్తించారు.

ఈ త్రైమాసికంలోనే 1317 కోట్లు అక్రమ ఐటిసిలను గుర్తించారు. 319 కోట్లరూపాయలను రికవరీచేస్తే 997 కోట్లరూపాయలను ఐటిసి బ్లాక్ చేయడంద్వారా అక్రమ మార్గంలోకి వెళ్లకుండా నిరోధించారు. ఇప్పటివరకూ ఈత్రైమాసికంలో 41 మందిని అరెస్టుచేసినట్లు తెలిపారు. గత ఏడాది మే నెలనుంచి చేపట్టిన రికవరీ డ్రైవ్‌తో మొత్తం 29,273 సంస్థలు ఇలా బోగస్ ఐటిసి క్లెయిమ్‌చేసినట్లు గుర్తించారు. మొత్తం 44,015కోట్లు అక్రమంగా అనుచితలబ్ధిపొందినట్లు గుర్తించారు. అలాగే రికవరీలద్వారా 4646 కోట్లు రాబట్టారు.

మరో 3802 కోట్లను ఐటిసి బ్లాక్‌చేయడంద్వారా కట్టడిచేసారు. 121 మందిని అరెస్టుచేసినట్లు కూడా జీఎస్టీ సెంట్రల్ అదికారులు గుర్తించారు. అదే మహారాష్ట్రలో అయితే 926 బోగస్‌సంస్థలను గుర్తించారు. 2201 కోట్ల బోగస్ క్లెయిమ్‌లుచేసారని ఈసందర్భంగా 11 మందిని అరెస్టుచేసినట్లు తెలిపారు. ఢిల్లీలో కూడా 483 బోగస్‌సంస్థలు 3028 కోట్ల ఐటిసి క్లెయిమ్‌చేస్తే 11 మందినిఅరెస్టుచేసారు. ఆంధ్రప్రదేశ్‌లోకూడా 19 బోగస్‌సంస్థలు 765కోట్ల ఐటిసిని క్లెయిమ్‌చేసాయి. హర్యానాలో 424 బోగస్‌సంస్థలు 624కోట్లమేర ఐటిసి క్లెయిమ్‌చేసాయి.

ఉత్తరప్రదేశ్‌లోకూడా 443 బోగస్‌సంస్థలు జీఎస్టీ ఎగవేయడంతోపాటు 1645 కోట్లు ఐటిసి క్లెయిమ్‌చేసాయి. ఐదుగురిని అరెస్టుచేసారు. జీఎస్టీ రిటర్నులు సకాలంలో రాకుంటే జరిమానాలు, రద్దుచేయడం వంటి వాటివల్లపన్ను వసూళ్ల మరింతగా మెరుగుపడ్డాయి. దీనితో ఎక్కడికక్కడ ఆన్‌లైన్‌లోనే నిఘావ్యవస్థ పటిష్టం కావడంతో జీఎస్టీ ఎగవేతకు కళ్లెం పడిందనే చెప్పాలి.

## అక్రమ మైనింగ్ కేసులో ఐఎన్‌ఎల్‌డి పార్టీ నేత దిల్‌బాగ్‌సింగ్ అరెస్టు

**చండీగఢ్, జనవరి 8:** అక్రమ మైనింగ్ కేసులో హర్యానా మాజీ ఎమ్మెల్యే దిల్‌బాగ్‌సింగ్ ఆయన సహాయకుడు కుల్విందర్‌సింగ్‌లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేసింది. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్‌ఎల్‌డి)కు చెందిన దిల్‌బాగ్ సింగ్, సోనిపట్‌లోని కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేంర్ పన్వార్ ప్రాంగణాలపై ఈ నెల 4వ తేదీ నుంచి ఇడి దాడులు నిర్వహించింది. దిల్‌బాగ్‌సింగ్ ఆయన సహచరుల ఆవరణలో విదేశీ ఆయుధాలు, 300 కాట్రిడ్జ్‌లు, 100కుపైగా మద్యం సీసాలు, రూ. 5 కోట్ల విలువైననగదు, సుమూరు 5 కిలోల ఆభరణాలను ఇడి స్వాధీనం చేసుకుంది. దిల్‌బాగ్ సింగ్, కుల్విందర్‌సింగ్‌లను మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు.లీజు గడువు ముగిసినప్పటికీ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిషేధం విధించిన తర్వాత కూడా యమునానగర్ పరిసర జిల్లాల్లో అక్రమ మైనింగ్ చేపట్టినట్టు దర్యాప్తులో తేలింది.

09-1Pg6exHMNWJQE :Layout 1 1/1/02 6:01 AM Page 1





సోమవారం ఆదివిద్యాసంస్థల ప్రాంగణాన్ని సందర్శించిన తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి

# ఆదిత్య క్యాంపస్ వర్సిటీగా అభివృద్ధి చెందాలి

## తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**గండేపల్లి , జనవరి 8, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీగా అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సాయంత్రం ఆదిత్య విద్యా సంస్థల ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌కు విచ్చేసిన భట్టి వి క్రమార్కకు ఆదిత్య సంస్థ అధినేత మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, మాజీ మంత్రి తోట నరసింహం పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాటాడ్లుతూ ఆదిత్య శేషారెడ్డి తనకు మంచి మిత్రులు అని కాకినాడ ఒక వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన తాను శేషారెడ్డిని స్నేహ పూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. ఆదిత్య క్యాంపస్ ఎంతో ప్రశాంత వాతావరణంలో ఎంతో అభివృద్ధి చేశారని త్వరలోనే ఈ క్యాంపస్ యూనివర్సిటీగా అభివృద్ధి చెందాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు. మల్లు భట్టి విక్రమార్క ప్రస్తుత తెలంగాణ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖా మంత్రిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరుపున మధిర శాసనసభ నియోజకవర్గం శాసన సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2009, 2014 ఎన్నికల్లో శాసనసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2009 నుండి 2011 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చీఫ్ విప్‌గా ఉన్నారు. 2011 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ శాసన సభకు డిప్యూటీ స్పీకర్‌గా కూడా పనిచేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, రంగంపేట జడ్పీటిసి పేపకాయల రాంబాబు, తోట రాంజీ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ, కాకినాడ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఆదిత్య



వేదికపై ప్రసంగిస్తున్న తెలంగాణ మాజీ ఎంపి ప్రొ ఆజ్మీరం సీతారాం నాయక్

# ప్రకృతి ఫలాలను సమాజానికి అందిస్తున్న గిరిజనులు

## గిరిజనుల శంఖారావం ఆత్మగౌరవ సభలో ప్రొ ఆజ్మీరం సీతారాం నాయక్

**విజయవాడ, జనవరి 8, ప్రభాత వార్త:** గిరిజన ప్రజాసమైక్య, గిరిజన విద్యార్థి సమైక్య జాతీయ కార్యవర్గం ఆధ్వర్యంలో గిరిజనుల జీవన ప్రమాణ స్థాయిని పెంచే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమీషన్ సలహాదారు ఒడిత్యా శంకర్ నాయక్ జరిగిన గిరిజనుల శంఖారావం ఆత్మగౌరవ సభలో తెలంగాణ మాజీ ఎంపి ప్రొ ఆజ్మీరం సీతారాం నాయక్‌లు మాట్లాడుతూ ఆదిమానవుడుగా గుర్తింపుపొందిన గిరిజనులు మూలవాసులని, ఆదివాసులని, గిరిజనులు, గిరిపుత్రులు ప్రకృతి పూజారులని, ప్రకృతి సంరక్షకులని వివిధ పేర్లతో కొనియాడబడు తున్నారన్నారు. వీరు ప్రకృతి ఫలాలను సమా జానికి అందిస్తు నాగరికతకు ఆమడ దూరంలో వున్నారన్నారు. ఆదివాసులు పర్యావరణానికి అందించిన సేవలకు గుర్తుగా ఐక్యరాజ్యసమితి 1994లో ఆగస్టు 9న ఇంటర్నేషనల్ డే ఆఫ్‌ది వరల్డ్ ఇండిజీనస్ పీపుల్ (ఆదివాసి దివస్)గా ప్రకటించిందన్నారు. ఈ రోజున వారి శ్రమను గుర్తించి వారిని ప్రోత్సహించి సన్మానిస్తారన్నారు. వీటిని చాలా దేశాలు, రాష్ట్రాలు అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. ప్రస్తుతం 90దేశాల్లో 45కోట్ల జనాభా వుందని అంచనా అని, ఒక ఆసియా ఖండంలోనే 70శాతం గిరిజనులు వుండగా, మన దేశంలో720గిరిజన తెగలున్నా యన్నారు. 1963 జనాభా లెక్కల ప్రకారం 7.5శాతం మందిమాత్రమే విద్య, ఉద్యోగాల్లో వున్నార న్నారు. అటవీ చట్టాలను అమలు పర చకుండా, లక్షల గిరిజన కుటుంబాలను అటవీ ప్రాంతం నుండి తరిమేసే ప్రయత్నాలు జరు గుతున్నా యన్నారు. వీటన్నింటిని అధిగమించి అందరూ ఏకతాటిపై నిలిచి హక్కులసాధనకై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గిరిజన వాసుల 2024 క్యాలం డర్‌నుఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని పలుప్రాంతాల నుండి గిరిజన నాయకులు హాజరయ్యారు.



దాతలకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం


**ఇంద్రకీలాద్రి, జనవరి 8, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన హరిమంజూష్, వేదశ్రీలు రు.1,01,116ల విరాళాన్ని సోమవారం అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# చేనేత బతికితేనే.. ధర్మవరం బతుకుతుంది

## మహిళల కోసం గార్మెంట్ పరిశ్రమలను తీసుకొస్తా

## సమస్యలు పరిష్కరించనప్పుడు గుడ్ మార్నింగ్ కార్యక్రమం ఎందుకు?

## పాదయాత్ర ముగింపు సందర్భంగా పరిటాల శ్రీ రామ్ వెల్లడి



**అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో :** చేనేత కార్మికులు బతికితేనే ధర్మవరం బ్రతుకు తుందని లేదంటే అసలు మనుగడే ఉండదని టిడిపి యువ నాయకుడు, ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో గత రెండు రోజులుగా సాగిన పాదయాత్ర సోమవారంతో ముగిసింది. చివరి రోజు యాదవ వీధిలోని ఈశ్వరుని గుడి వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభించి 23, 22, 21, 20, 19, 18 వార్డుల్లో పాదయాత్ర కొనసాగింది. ప్రతి వార్డులోనూ శ్రీరామ్‌కు ప్రజలు వివిధ సమస్యలు కూడా ఏకరువు పెట్టారు. విజ్ఞాప పత్రాలు ఆయన చేతికి అందించి సమస్యలు వివరించారు. శ్రీరామ్ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని వారికి హామీ ఇచ్చారు. చివరిరోజు పాదయాత్ర ముగింపు తర్వాత ఎన్టీఆర్ సర్కిల్‌లో ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరంలో ఏ కాలనీలో చూసినా సమస్యలే కనిపించాయని, మొత్తం 40 వార్డుల్లో తాను పర్యటించినట్లు చెప్పారు. గుడ్ మార్నింగ్ అంటే ఏదో ఒక మంచి జరుగుతుందన్న అభిప్రాయం బయట సమాజంలో ఉందని కానీ ఇక్కడ కేతిరెడ్డి చేస్తున్న పని చూస్తుంటే ఎంత దారుణంగా వాస్తవ పరిస్థితులు ఉన్నాయో అర్థం అవుతోందన్నారు. పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను నోట్ చేసుకున్నానని వాటి పరిష్కారానికి కచ్చితంగా చర్యలు తీసుకుంటానని ధర్మవరం ప్రజలకు హామీ ఇచ్చారు.

# వైఎస్సార్సీ హయాంలో వెనుకబడిన వర్గాలకు పెద్ద పీట

## ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే

**బద్వేలు, జనవరి8 ప్రభాతవార్త:** చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు వెనుకబడిన వర్గాలను చిన్నచూపు చూడడమే కాకుండా ఒక్కవర్గానికి కూడా సమన్యాయం చేయలేదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వెనుకబడిన వర్గాలకే పెద్ద పీట వేశారని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. కడపజిల్లా బద్వేలులో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వెనుక బడిన వర్గాలకు పెద్దపీట వేయడమేకాకుండా ప్రభుత్వంలో 50 శాతం వెనుకబడిన వర్గాలకు చోటు కల్పించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ప్రభుత్వంలో మంత్రిపదవులు, ఎమ్మెల్సీలు కార్పోరేషన్ చైర్మన్‌లతో పాటు ఎమ్మెల్యేలుగా గుర్తింపునిచ్చి వారికి పెద్దపీట వేశారన్నారు. చంద్రబాబు వెనుకబడిన వర్గాలను అణగదొక్కడమే కాకుండా ఎస్సీలపై గతంలో అనుచిత వ్యాఖ్యలు చేసి మాల, మాదిగలను విడగొట్ట పాలించి సమన్యాయం చేయకపోగా వారిపై పెత్తనం చెలాయించారు. ఈరోజు అణగారిన వర్గాలకు వెన్నంటి ఉంటూ రాబోయే రోజులలో మాకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కావాలని అన్నట్లుగా ప్రతినోటా వారి మాట అనేలా న్యాయం చేశారన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా టీడీపీ వ్యక్తి అని, రాజశేఖర్‌రెడ్డి మరణిం చిన పుడు జగన్‌పై కుట్రలు చేసేందుకు సోనియాగాంధీ, చంద్రబాబులు ఏకమై ఇబ్బందులు పెట్టినా ప్రజల అండదండలతో ముందుకు సాగిన నాయకులు జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఈరోజు ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా పేదవాడి బ్యాంక్ ఖాతాలో డబ్బులు పడేలా చేసి సంచల నం సృష్టించారన్నారు. కుట్రలకు పాల్పడడంలో చంద్రబాబుకు మించినవారు లేరని, ఎన్‌టీఆర్ ను వెన్నుపోటు పొడిచి రాజకీయాలలోకి వచ్చి కులాలకు చిచ్చుపెట్టి మళ్లీ ప్రజలలోకి వస్తున్నారని వెవరూ నమ్మవద్దని ప్రజలకు వివరించారు. అవసరాన్ని బట్టి ఏదైనా చేయగల సామర్థ్యం ఉన్న వ్యక్తి చంద్రబాబు అని, ఓట్ల కోసం ఎలాంటి హామీలైనా ఇవ్వగలరని, జగన్‌పై ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు, పవన్‌లాంటి ఎంతమంది నాయకులతో కలిసవచ్చినా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమ న్నారు. బద్వేలు ఎమ్మెల్యే సుధ, కడప మేయర్ సురేష్ బాబు, నెల్లూరు మేయర్ స్రవంతిలు మాట్లాడుతూ ఈరోజు జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడో ఉన్న మాలాంటి వెనుకబడిన వర్గాలకు చేయూత నివ్వడంతో పరిపాలన సాగించే ప్రతినిదులుగా ప్రజల ముందు నిలిచామని ఇంతకన్నా వెనుకబడిన వర్గాలకు ఏ నాయకుడు బాసటగా నిలిచారో చెప్పాలన్నారు. నంద్యాల మాజీ ఎంపీ బుట్టా రేణుక మాట్లాడుతూ బీసీలకు వైసీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రాధాన్యత ఏ నాయకుడు ఇవ్వలేదని అన్ని వర్గాలకు సమన్యాయం చేశారన్నారు. నంద్యాల ఎమ్మెల్సీ ఇషాత్, ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లు మాట్లాడుతూ 5 సంవత్సరాలు అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చారనేందుకు మా పదవులే నిదర్శనమని మరోసారి అవకాశం జగన్‌కు వస్తే ఎంతమంది ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనా ర్టీలు ప్రజాప్రతినిదులుగా నిలుస్తారో చెప్పడం సాధ్యం కాదన్నారు. చట్ట సభలలో మాకు ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయమని, దీనిని బట్టే వైసీపీ వెనుకబడిన వర్గాలకు వెన్నంటి ఉన్నారనడానికి నిదర్శనమన్నారు.

# మచ్చ దత్తరెడ్డి మెరుపు సెంచరీ

**అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో** భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బిసిసిఐ ఆధ్వర్యంలో కడప పట్టణంలోని వైఎస్.రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న సీకె నాయుడు అండర్-23 అంతరాష్ట్ర క్రికెట్ పోటీలలో భాగంగా ఆంధ్ర, గోవా జట్ల మధ్య పోటీలు జరుగుతున్నాయి.

ఇందులో రెండవ రోజు అనంతపురం జిల్లాకు చెందిన మచ్చా దత్తరెడ్డి అద్భుతమైన బ్యాటింగ్‌ప్రదర్శనతో గ్రౌండ్ నలమూలన సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించారు. మెరుపు సెంచరీ చేశారు. రెండవ రోజు మచ్చ దత్తారెడ్డి కేవలం 86 బంతుల్లో ఏడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో అద్భుతమైన సెంచరీ 102 పరుగులు సాధించి నాట్ ఔట్‌గా నిలిచారు. ఆంధ్రా జట్టు అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో మొదటి ఇన్నింగ్స్ లో కేవలం 4 వికెట్లు కోల్పోయి 606 పరుగులు సాధించి డిక్లేర్ చేసింది. గోవా జట్టుపై టాస్ గెలిచిన ఆంధ్ర జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. రెండో రోజు ఆటలో గోవా బౌలర్లను ఆంధ్ర జట్టు అద్భుతంగా ఆడి ఆకట్టుకుంది. మచ్చ దత్తరెడ్డి గ్రౌండ్ నలుమూలల అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో బౌండరీలు సిక్సర్లు వర్షం కురిపించడంతో గోవా జట్టు క్రీడాకారులు ఏమి చేయాలో దిక్కుతోచలేదు. ఆంధ్ర జట్టు భారీ స్కోరు చేసింది. ఆంధ్ర జట్టులో రేవంత్‌రెడ్డి, వంశీకృష్ణ, మొదటి రోజు సెంచరీలు చేశారు.

రెండవరోజు మచ్చ దత్తరెడ్డి హేమంత్‌రెడ్డిలు సెంచరీలు సాధించారు. బ్యాట్స్‌మెన్ రాణించడంతో ఆంధ్ర జట్టు భారీ స్కోర్ చేసింది. ఇంకా మ్యాచ్ రెండు రోజులు సమయం మిగిలింది. ఆంధ్ర జట్టు బౌలింగ్‌లో ఏ విధంగా రాణిస్తుందో వేచి చూడాలి. బౌలింగ్‌లో కూడా ఆంధ్ర రాణిస్తే ఈ మ్యాచ్ ఆంధ్ర జట్టు ఘన విజయం సాధించే అవకాశం ఉంది. అద్భుత సెంచరీ చేసిన మచ్చా దత్తారెడ్డిని అసోషియేషన్ సభ్యులు అభినందించారు.

## 86 బంతుల్లో 7 సిక్సర్లు, 7 ఫోర్లతో అద్భుత ప్రదర్శన

## సికెనాయుడు అండర్ 23 అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీల్లో గోవా జట్టుపై శతకం



మచ్చ దత్తరెడ్డిని అభినందిస్తున్న అసోషియేషన్ సభ్యులు

# ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసే వరకు ఈ పోరాటం ఆగదు : సుంకర

**విజయవాడ,జనవరి 8,ప్రభాతవార్త:** ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసే వరకు న్యాయవాదులు సలిపై ఈ పోరాటం ఆగదని సీనియర్ న్యాయ అవగాహన లేని వ్యక్తులు ల్యాండ్ టైట్లింగ్ ట్రిబ్యునల్స్‌లో భూహక్కులకు సంబంధించి తీర్పులివ్వడం సమంజసం కాదన్నారు. ప్రజల భూ హక్కుల



రిలే నిరాహారదీక్షలో కూర్చున్న న్యాయవాదులు,ప్రసంగిస్తున్న బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్

వాది,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని కోరుతూ బెజవాడ బార్ న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు నేటితో 19వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా విచ్చేసిన బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఏకపక్షంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం న్యాయస్థానానికి సంబంధించి అధికారాలను లాక్కున్నట్లు అవుతోందని, చట్టంపై పరిరక్షణకు ఈ చట్టం ఏ మాత్రం ఉపయోగపడదన్నారు.

నేటి రిలే నిరాహారదీక్షలో న్యాయవాదులు ఆలూరి సుధాకర్, చిలువేరు మార్కండేయ, ఆవుల వెంకట్రావు, ఎన్.రాంప్రసాద్, ఎం.ప్రేమలత, జి.జీవన ప్రశాంతి, పిఎల్‌వి వరప్ర సాద్, విక్రమ్ కుమార్, శ్రవణం అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు.

# స్వర్ణపతకం సాధించిన విద్యార్థినికి కలెక్టర్ అభినందన

**విజయవాడ(గన్నవరం), జనవరి 8, ప్రభాతవార్త :** జాతీయస్థాయి షూటింగ్ పోటీల్లో స్వర్ణపతకం సాధించిన విజయవాడలోని ఒప్రయివేటు పాఠశాల్లో 7వతరగతి చదువుతున్న తమన్య సిరంగిని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు అభినందించారు. పతకం సాధించిన తమన్య, కోచ్ సుబ్రమణ్యంలో సోమవారం ఉదయం విజయవాడలో కలెక్టర్ డిల్లీరావును కలిసారు. ఈసందర్భంగా గత నెల 27వతేదీ నుండి ఈనెల ఒకటవతేదీ వరకు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన 67వ జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్ ఛాంపియన్‌షిప్ షూటింగ్ పోటీల్లో పాల్గొన్న 12ఏళ్ళ తమన్య మరో ఇద్దరు క్రీడాకారులతో కలిసి 14సంవత్సరాలలోపు టీమ్ విభాగంలో 1229.9 పాయింట్‌లు సాధించి స్వర్ణపతకం సాధించిందని, వ్యక్తిగత విభాగంలో 412.9 పాయింట్లు సాధించి జాతీయస్థాయిలో నాల్గవస్థానంలో నిలిచినట్లు కోచ్ యం.సుబ్రమణ్యేశ్వరావు కలెక్టర్‌కు



జాతీయస్థాయిలో పతకం సాధించిన విద్యార్థిని తమన్యను అభనందిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

వివరించారు. ఈసందర్భంగా పతకం సాధించిన విద్యార్థినిని, కోచ్‌ను కలెక్టర్ అభినందించి భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో మరిన్ని పతకాలు సాధించి, తల్లిదండ్రులకు, దేశానికి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని క్రీడాకారులు ఉన్నతస్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డిఆర్‌ఓ ఎస్.వి.నాగేశ్వరావు, పశుసంవర్థకశాఖ ఏడి.డాక్టర్ కె.విద్యాసాగర్, తమన్య తల్లి చందన తదితరులు పాల్గొన్నారు. కాగా తమన్య తండ్రి ప్రదీప్ ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను ఈపతకం సాధించగలిగానని తమన్య తెలిపారు.

# అంగన్‌వాడీల ఆందోళనతో తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు

## సిబ్బందిపై 'ఎస్మాస్త్రం' జగన్‌రెడ్డి నియంతృత్వ పోకడలకు నిదర్శనం

## అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికర సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత



**అమరావతి, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ న్యాయమైన సమస్యల పరిష్కారంకోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించడం జగన్‌రెడ్డి అరాచకపాలనకు పరాకాష్ట అని, ఎస్మా ప్రయోగిం చాల్సినంత తప్పు అంగన్‌వాడీలు ఏంచేశారని, అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికర సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ప్రశ్నించారు. జీతం పెంచమని అడగటం నేరామా? అంటూ నిలదీశారు.. తెలంగాణ కంటే వెయ్యి ఎక్కువే ఇస్తానని ప్రగల్బాలు పలికింది మీరుకాదా? అని అన్నారు.. మీరు ఇచ్చిన మాట మీకు గుర్తుచేస్తే అంత ఆక్రోశమా? అని అన్నారు. అంతా మీ ఇష్టానుసారంగానే నడవాలంటే ఎలా అంటూ ప్రశ్నించారు. ఇదేమైనా రాచరికం అనుకుంటున్నారా? అని నిలదీశారు.. ప్రజస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని జగన్‌రెడ్డి తెలుసుకోవాలన్నారు.. ఐదేళ్లలో కేవలం రూ.వెయ్యి పెంచి అంగన్‌వాడీల జీవితాలను ఉద్ధరించినట్టు జగన్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. పైగా సమ్మె కాలానికి వేతనంలో రూ.3,450 కోత విధించటం దుర్మార్గం అని అన్నారు. జగన్‌రెరెడ్డి నియంత పోకడలకు అంగన్‌వాడీలు బెదరరు అని రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు మేం ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని, జగన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పలుకుదామని అన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అని, అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

# అంగన్‌వాడీ కార్మికుల ఐక్యతకు సిపిఐ అండ

## ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్త బంద్‌కు సిద్ధం

## అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగిస్తామనడం దుర్మార్గం

## సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ

**చంద్రగిరి, జనవరి 8 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కార్మికుల ఐక్యతకు సిపిఐ అండగా నిలుస్తుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ అన్నారు. స్థానిక కొత్తపేటలో ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 28 రోజులుగా జరుగుతున్న అంగన్‌వాడీల ఆందోళనకు సోమవారం ఆయన తన మద్దతు ప్రకటించారు. అంగన్‌వాడీలు మూడు సంఘాలు ఐక్యతతో చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర బంద్‌కు సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. అంగన్‌వాడీల సమస్యలను పరిస్కరించడం చేతకాని జగన్ ఆందోళనపై ఎస్మా ప్రయోగిస్తామనడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో కార్మికులు సంతోషంగా లేరనీ, పెరిగిన నిత్యవసర ధరలతో అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గల 6 లక్షల మంది అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీని అమలు చేయలేని జగన్ కక్ష సాధింపు



చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. కేంద్రంపై ఒత్తిడిచేసి రాష్ట్రానికి రావలసిన నిధులను తీసుకురావడంలో జగన్ విఫలమైనట్లు దుయ్యబట్టారు. అనంతరం వర్షాన్ని సైతం లెక్కచేయక అంగన్‌వాడీలు చేపట్టిన ర్యాలీలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి వాణీశ్రీ, ఏఐటియుసి నాయకులు వైఎస్ మణి, లాజరస్, శ్రీనివాసులు, ముద్దుకృష్ణ, సుశీల, సుజాత, శ్రీనివాసులు, కార్తీక్, సెల్వ, తదితరులు పాల్గొన్నారు.

# కడుబండికి శృంగభంగం?

**విజయనగరం, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి విజయనగరం జిల్లాలోని ఎస్.కోట శాసనసభా నియోజకవర్గంలో వైసీపీ రాజకీయం ముదిరి పాకాన పడింది. ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపై అసమ్మతి రోజు రోజుకీ తీవ్రమవుతోంది. ఇటీవలి కాలంలో ఎక్కడికెళ్ళినా పార్టీ వర్గాల నుంచి ఆయనకు శృంగభంగం తప్పడం లేదు. ఆయనకి టిక్కెట్ ఇవ్వద్దనే నినాదాలు కేవలం ఎస్.కోట నియోజకవర్గంలోనే కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి. నిన్నటికి నిన్న ఆయన అసమ్మతి వర్గం నేతలంతా విశాఖలోని వైసీపీ కార్యాలయంలో పార్టీ పెద్దలను కలిసి తమ గోడు వినిపించారు. ఆయనకి తప్ప టిక్కెట్ ఎవరికిచ్చినా గెలిపించుకొస్తామని కూడా చెప్పుకొచ్చారు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ తమపై ఆయన పెత్తనం ఏంటని కూడా ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈసారి కూడా ఆయనకే టిక్కెట్ ఇస్తే ఓడిపోవడం ఖాయమని కూడా పార్టీ వర్గాలు కరాఖండీగా చెబుతున్నాయి. కొంతమందైతే ఒకడుగు ముందుకేసి ఆయనకే టిక్కెట్ ఇస్తే ఓడిస్తామని కూడా చెబుతున్నారు. పార్టీ వర్గాల నుంచి ఎదురవుతున్న అసమ్మతితో కడుబండి ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఏం చెయ్యాలో తెలియక అటూ ఇటూ తిరుగుతూ పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా సోమవారం తెల్లవారేసరికి విజయనగరంలోని మంత్రి బొత్స ఇంటి ముందు వాలిపోయారు. నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ డొంక తిరుగుడుగా సమాధానమిచ్చారు. మంత్రి బొత్స సతీమణి ఝాన్సీకి విశాఖ ఎంపీ సీటు నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చానని ఆయన చెప్పుకొచ్చారు. కానీ అసలు విశాఖ ఎంపీ సీటు తమకిస్తామని తాము కేవలం మీడియా ద్వారానే తెలుసుకున్నామని ఓ పక్క సాక్షాత్తూ మంత్రి బొత్స సత్యనారాయణ చెబుతుంటే జగనే నేరుగా విశాఖ ఎంపీ సీటు ఝాన్సీకి ఇచ్చామని తనకి చెప్పేసినట్లు, అంతా ఖరారైపోయినట్లు కడుబండి బిల్డప్ ఇవ్వడం మీడియాని సైతం విస్మయానికి గురిచేసింది. నిజానికి కడుబండిపై అసమ్మతి ఈనాటిది కాదు. ఏనాటి నుంచో ఉన్నదే. ఎమ్మెల్సీ రఘురాజు, కడుబండి మధ్య అనేక సందర్భాల్లో వివాదం ఏర్పడింది కూడా. కేవలం వీళ్ళిద్దరి మధ్యే కాదు..వీళ్ళ అనుయాయులు కూడా కీచులాడుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కడుబండి, రఘురాజుల మధ్య ఆధిపత్య పోరు నాలుగేళ్ళుగా కొనసాగుతూనే ఉంది. తాజాగా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ముదిరి పాకాన పడింది. ఇక కడుబండి విషయంలో తాడో పేడో తేల్చుకునేందుకు అసమ్మతి వర్గమంతా సిద్ధమైపోయింది. పార్టీ మై కమాండ్‌కి తల బొప్పి కట్టిస్తోంది. ఈ పరిస్థితుల్లో పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

### రేపో మాపో తుది జాబితా

కాగా తొలి జాబితాలో పదకొండు, మలి జాబితాలో మరో ఇరవై ఏడు మందితో మార్పులు, చేర్పులు చేసిన వైసీపీ అధిష్టానం రేపో మాపో మరో ఇరవై తొమ్మిది మందితో తుది జాబితా విడుదల చేయనున్నట్లు పార్టీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఈ తుది జాబితాలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వారి పేర్లు కూడా ఉండొచ్చని చెబుతున్నారు. దీంతో ఈ రెండు జిల్లాల్లోని తాజా ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైంది. ఇప్పటికే కొంత మందికి పిలుపొచ్చిందని కూడా ప్రచారం జరుగుతోంది.

ఎచ్చెర్ల, నెల్లిమర్ల నియోజకవర్గాల్లో మార్పు ఉండొచ్చని తెలుస్తోంది. అలాగే బొబ్బిలిలో కూడా అభ్యర్థిని మార్చే అవకాశం లేకపోలేదని సమాచారం. అయితే, అక్కడ సరైన అభ్యర్థి కోసం అన్వేషణలో భాగంగానే కొంత జాప్యం జరుగుతోందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

## మహిళలకు సీఎం జగన్ ఎంతో ప్రాధాన్యం



8లో


## విశాఖ ప్రజలకు సంక్రాంతి విందు : జీవిఎల్



8లో



# నేడు రాష్ట్రానికి భారీ వర్షసూచన



విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో వాతావరణం సడన్‌గా మారింది. ఒక్కసారిగా భారీ మేఘాలతో అల్పపీడనం లాంటిది పరుగులు పెడుతూ ఏపి వైపు వస్తోంది. ఆల్రెడీ ఇది తమిళనాడు దగ్గరకు వచ్చేసింది. ఇవాళ ఏపికి రానుంది. అందువల్ల ఇవాళ ఆంధ్రప్రదేశ్ భారీ వర్ష సూచన ఉందని భారత వాతావరణ విభాగం చెప్పింది. ఐఎండి తాజా వాతావరణ బులెటిన్ ప్రకారం బంగాళాఖాతంలో అల్పపీడనం దక్షిణ శ్రీలంక నుంచి బయలుదేరి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతం గుండా పరుగులు పెడుతూ.. ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీర ప్రాంతానికి వస్తోంది. దీని మేఘాలు ఆల్రెడీ ఏపిపైకి వచ్చేశాయి. తమిళనాడు, కేరళ, లక్షద్వీప్‌లో 5 రోజులపాటు తేలికపాటు నుంచి మోస్తరు వర్షాలు పడతాయి అని, అలాగే తమిళనాడు, కేరళలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కూడా పడతాయని, అలాగే జనవరి 8న ఏపిలో కొన్ని చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం బాగా ఉందని ఐఎండి చెప్పింది. మరింత స్పష్టత కోసం శాటిలైట్ ప్రెసిపిటేషన్ అంచనాలను చూస్తే ఇవాళ తమిళనాడు తీరంలో ఆల్రెడీ వానలు పడుతున్నాయి. ఉదయం నుంచే రాయలసీమలో భారీ మేఘాలున్నాయి. ఇవి మధ్యాహానికి తెలుగు రాష్ట్రాల్లో చాలా వరకూ విస్తరిస్తాయి. ఉదయం 11 గం. నుంచి తీర ప్రాంత తూర్పు రాయలసీమ, దక్షిణలో వర్షాలు పడతాయి. ఇవి సాయంత్రం 6గం. వరకు పడతాయి. మిగతా ప్రాంతాల్లో ఇవాళ మేఘాలు మాత్రమే ఉంటాయి. తెలంగాణలో ఇవాళ రోజంతా మేఘాలు పరుగెడుతూ ఉంటాయి. గాలిని గమనిస్తే బంగాళాఖాతంలో ఇవాళ గంటకు మాగ్జిమం 35కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. ఏపీలో గంటకు 17కి.మీ. తెలంగాణలో గం.కు 16 కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి ఐతే మనకు చల్లగా ఉన్న ఫీలింగ్ కలగదు. ఎందుకంటే... మేఘాల వల్ల ఉక్కపోత అనేది ఉంటుందని ఐతే చలికాలం కావడం వల్ల మరీ ఎక్కువ ఉక్కపోతగా కూడా అనిపించదని తెలిపారు. మేఘాల వల్ల ఉష్ణోగ్రత కొద్దిగా పెరిగాయి. ఇవాళ తెలంగాణలో రాత్రి ఉష్ణోగ్రత మినిమం 18 డిగ్రీల సెల్సియస్ ఉండగా, ఏపీలో 20 డిగ్రీల సెల్సియస్ ఉంది. పగటివేళ తెలంగాణలో మాగ్జిమం 27 డిగ్రీల సెల్సియస్, ఏపిలో మాగ్జిమం 29 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. ఇవాళ కోస్తా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో కొంత వేడిగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. మిగతా తెలుగు రాష్ట్రాల్లో అంతగా ఎండ ఇబ్బంది పెట్టదు.

# జగన్‌ని మళ్లీ గెలిపించుకుందాం

### - రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే పరమావధిగా నాలుగున్నర ఏళ్ల కాలంలో విప్లవాత్మకమైన సంస్కరణను తెచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ సీపీ దక్షిణ కోస్తా జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో నరసరావు పేట నియోజకవర్గ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ద్వితీయ తృతీయ స్థాయి నాయకుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నియోజక వర్గంలో సమస్యలను స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏవైనా సమస్యలు పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకురావాలని, సాధ్యమైనంతవరకు పరిష్కరిస్తానని లేని పక్షంలో ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్తానని వారికి వివరించారు. వైఎస్సార్‌సీపీ మరోసారి అధికారంలోకి తీసుకొచ్చే విధంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. నరసారావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో కంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించుకోవాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ 2014, 2019లో గెలిపిచ విధంగానే మరోసారి గెలిపించి హ్యాట్రిక్ సాధించాలని అన్నారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ప్రతి కుటుంబం సంతోషమే - మిగతా 8లో

# పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి

### - జనసేన విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ - వీర మహిళలతో ఆత్మీయ సమావేశం



విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

శివాజీపాలెం జనసేన క్యాంప్ కార్యాలయంలో జీవీఎంసీ పరిధిలో గల జనసేర వీర మహిళలతో విశాఖ నగర జనసేన అధ్యక్షులు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కోసం ఇప్పటి వరకు అహర్నిశలు శ్రమించిన వీర మహిళల అభిప్రాయాలను, సూచనలను స్వయంగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ త్వరలో పూర్తి స్థాయిలో మహిళల ముఖ్యపాత్రను భూమికను పోషించే విధంగా కమిటీల్లో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. పార్టీ మరింత బలపడేందుకు, వీర మహిళలు చేయాల్సిన విధి విధానాలను గౌరవ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం మహిళలను ప్రోత్సహిస్తామని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను, పార్టీ విధి విధానాలను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, నార్త్ ఇన్‌చార్జి ఉషాకిరణ్, వెస్ట్ ఇన్‌చార్జి ఆంగా ప్రశాంతి, ఫ్లోర్ లీడర్ వసంతలక్ష్మి, ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ కిరణ్ ప్రసాద్, నాగలక్ష్మి, త్రివేణి, వీరమహిళలు పాల్గొన్నారు.

# విశాఖ రేంజ్‌లో సిఐలకు బదిలీ

### - ఉత్తర్వులు జారీ చేసిన విశాఖ రేంజ్ ఐజి హరికృష్ణ



విశాఖ క్రైం - ప్రభాతవార్త

విశాఖపట్నం రేంజ్ పరిధిలో సిఐలను బదిలీ చేస్తూ విశాఖ రేంజ్ ఐటి హరికృష్ణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రేంజ్ విఆర్‌లో ఉన్న జి.దుర్గాప్రసాద్, సిహెచ్ ప్రసాద్, టి. సీతారాం, సిహెచ్ శ్రీనివాసరావు, పి.శోభన్‌బాబు, ఎస్.రామకృష్ణను విశాఖ సిటీకి బదిలీ చేశారు. అలాగే విశాఖ సిటిలో ఉన్న రమణమూర్తిని శ్రీకాకుళం విఆర్‌కు, అక్కడ ఉన్న ఎస్.రామకృష్ణను విశాఖ సిటికి, విజయనగరం రూరల్ సర్కిల్‌లో ఉన్న టి.వి. తిరుపతిరావును విశాఖ సిటీకి, అక్కడ ఉన్న కె.రామారావును విజయ నగరం టూటౌన్‌కు, ఇచ్ఛాపురం సర్కిల్‌లో ఉన్న ఆర్‌ఈసిహెచ్ ప్రసాద్‌ను విశాఖ సిటీకి, శ్రీకాకుళం టాస్క్‌ఫోర్స్‌లో ఉన్న ఇమ్మానుయల్‌రాజ్‌ను ఇచ్ఛాపురం సర్కిల్‌కు, శ్రీకాకుళం డిసిఆర్బీలో ఉన్న సూరి నాయుడును శ్రీకాకుళం టాస్క్‌ఫోర్స్‌కు, విశాఖ సిటీలో ఉన్న సోమశేఖర్‌ను శ్రీకాకుళం డిసిఆర్బీకు శ్రీకాకుళం టూటౌన్‌లో ఉన్న పి.శ్రీనివాసరావును విశాఖ సిటీకి, అక్కడ ఉన్న ఉమామహేశ్వరరావును శ్రీకాకుళం టూటౌన్‌కు, రేంజ్ విఆర్‌లో ఉన్న బాల సూర్యారావును అనకాపల్లి జిల్లా పరవాడ లా అండ్ ఆర్డర్‌కు, అక్కడ ఉన్న ఈశ్వరరావును కాశీబుగ్గ రూరల్‌కు, అక్కడ ఉన్న శంకర్‌రావును అనకాపల్లి టౌన్‌కు, అనకాపల్లి ట్రాఫిక్‌లో ఉన్న టి.శ్రీనుని శ్రీకాకుళం సోషల్ మీడియా సైబర్ సెల్‌కు, విజయ నగరం టూటౌన్‌లో ఉన్న ఆనంద్‌ను కాశీబుగ్గ టౌన్‌కు, విశాఖ సిటీలో ఉన్న నిర్మలను శ్రీకాకుళం డిటిసికి, కాశీబుగ్గ టౌన్‌లో ఉన్న నవీన్‌కుమార్‌ను అల్లూరి జిల్లా పాడేరు పిఎస్‌కు, రేంజ్ విఆర్‌లో ఉన్న రంగనాథంను విజయనగరం ట్రాఫిక్‌కు, రేంజ్ విఆర్‌లో ఉన్న జగన్నాధరాజును విజయనగరం విఆర్‌కు, విశాఖ సిటీలో ఉన్న అశోక్ కుమార్‌ను విజయనగరం టాస్క్‌ఫోర్స్‌కు టివి విజయకుమార్‌ను విజయనగరం సైబర్ సిల్కు ఎం.అప్పారావును పార్వతీపురం సీసీఎస్‌కు బిఎండి ప్రసాద్‌ను పార్వతీపురం మన్యం జిల్లా సైబర్ సెల్‌కు బదిలీ చేశారు.

## రాష్ట్రం నుంచి వైసీపీని బదిలీ చేయాలి : గండి బాబ్జీ



విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ నుంచి వైసీపీని బదిలీ చేయాలని మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోలో మూడు అంశాలు ఇప్పుడే చేసేస్తాం అని వైసీపీ నేతలు అంటున్నారని, టీడీపీ ప్రకటించింది. కాబట్టి ఇప్పుడే అమలు చేస్తామని ప్రగల్భాలు పలుకకుతున్నారన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు అంటున్నారని, ఎక్కడ ఇచ్చారు అంటూ సచివాలయ ఉద్యోగులను పర్మినెంట్ చేశారా అని ప్రశ్నించారు. నవ రత్నాలలో 98 శాతం అమలు ఎక్కడ చేశారని నిలదీశారు. విద్యుత్ 300 యూనిట్లు దాటితే రేషన్ కట్ అంటే ఎలా అని మండిపడ్డారు. వైసీపీ నేతలు తమతో వస్తే క్షేత్ర స్థాయిలో ఎన్ని పథకాలు అమలు చేశారో చూపిస్తానని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే బదిలీలు చేసిన ప్రభుత్వం ఎక్కడ చూడలేదని ఎద్దేవా చేశారు. అన్ని క్యాంటీన్, సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక, రంజాన్ తోఫాలు తీసేశారని ఆయన తెలిపారు. టిడ్కో ఇళ్లకు రంగులు వేసి, రోడ్లు మౌళిక సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు.

## ఉత్తరాంధ్ర ప్రజలకు సీఎం జగన్ ద్రోహం

### - యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం : పీలా గోవింద్



విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

బాబూ జజ్జీవన్ సుజల స్రవంతి పథకానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర ప్రజలకు ద్రోహం చేశారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతుల ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైకాపా పాలనో రాష్ట్ర ప్రజలందరూ సంక్షోభంలోకి వెళ్లిపోయా రన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు చీకట్లోకి వెళ్లిపోయిందని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే రూ.20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తాం అని అన్నారు. సోమవారం అనకాపల్లి స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైకాపా పాలనలో గ్రూపు 1,2,3, నోటిఫికేషన్లు ఇవ్వలేదని అన్నారు. కోట్ల ప్రజా ధనాన్ని దోచుకున్న మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నాడన్నారు. వైకాపా పాలనలో ప్రజలకు మంత్రి గుడివాడ అమర్నాథ్ మంచి చేస్తే ఎందుకు అనకాపల్లిలో పోటీ చేయడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, పచ్చికూర రాము, కర్రి బాబీ, కరణం రమణ, కొణతాల రమణబాబు, పోలీన జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను మరలా ఆశీర్వదించాలి

### 12వ వార్డులో కొనసాగుతున్న ఎంపీ ఎంవీవీ పాదయాత్ర



8లో

## రాజాధిరాజ వాహనంపై స్వామివారి తిరువీధి





10లో

# బెల్ట్‌షాపుపై టాస్క్‌ఫోర్స్ దాడులు

### 51 మద్యం సీసాలు స్వాధీనం


### పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్, ఎస్‌బి ఎడిసిపి ఆదేశాల మేరకు

విశాఖ క్రైం -ప్రభాతవార్త

విశాఖ నగరంలో బెల్ట్ దుకాణాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ , ఎస్‌బి ఎడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు జరగనున్న ఎలక్షన్స్ దృష్ట్యా బెల్ట్‌షాప్స్ విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా ఉంచారు. ఈ మేరకు సోమవారం టాస్క్‌ఫోర్స్ ఏసిపి త్రినాథరావు ఆధ్వర్యంలో సిబ్బంది భీమిలి, పిఎం పాలెం కంచరపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో బెల్ట్ దుకాణాలపై దాడులు చేశారు. ఈ మేరకు 51 వివిధ రకాల క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను సంబంధిత పోలీస్ స్టేషన్లకు అప్పగించారు.

## నూతన వలంటీర్లకు నియామక పత్రాలు

### - అందజేసిన ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు



విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన వలంటీర్లకు షాదీఖానా కళ్యాణ మండపంలో నియామక పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు అల్లు శంకరరావు, జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఏపిడి పద్మావతి, స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజని, కంటిపాము కామేష్, కార్పొరేటర్లు, కె. అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, సారిపల్లి గోవింద్, ఆళ్ల లీలావతి, శ్రీనివాసరావు, పి.ఉషశ్రీ, వావిలాపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ, కెవిఎన్ శశికళ, వార్డు అధ్యక్షులు నీలి రవి, పీలా వెంకటలక్ష్మి, పైడి రమణ, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు , తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ వనిత అనకాపల్లి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



8లో



## మహిళలకు సీఎం జగన్ ఎంతో ప్రాధాన్యం

విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా పార్టీ ఆఫీసులో ఉత్తరాంధ్రలో ఉన్న మహిళా విభాగం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో మహిళలకు ఎంతగానో ప్రాధాన్యత ఇచ్చారు. పదవుల్లో, పథకాల్లో, పాలసీల్లో అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మహిళల్లో నామినేటెడ్ పదవుల్లో, నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం రిజర్వేషన్స్ ఇవ్వడానికి సంకల్పించారు. దీనికోసం అసెంబ్లీ లో ఏకంగా చట్టం తీసుకువచ్చారు. రాజ్యాంగం ఇచ్చిన పదవుల కంటే జగనన్న మహిళల కోసం ఎక్కువ పదవులు ఇచ్చారన్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌తో సహ మంత్రి మండలిలో, ఎమ్మెల్సీ ఇలా మహిళలకు అగ్రతాంబూలం ఇచ్చారని ఇళ్ల పట్టాలు, ఇళ్లు, సంక్షేమ పథకాలు మహిళల పేరు మీదే ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలన్నీ తుచ తప్పకుండా పాటించారన్నారు. ఎన్నికలకు ఇంకా మూడు నెలలే ఉంది కాబట్టి రానున్న రోజుల్లో మన మహిళా విభాగం మరింత బలోపేతం అయ్యి, ముఖ్యమంత్రి మహిళలకి చేసిన మంచిని, మేలుని గ్రామాల్లో గ్రౌండ్ లెవెల్లో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తొందరగా మండల స్థాయి వరకు కూడా కమిటీలు ఏర్పాటు చేసుకుందామని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అవడానికి శాయశక్తులా కష్టపడదాం ఒక సైనికుల్లా పనిచేస్తాం, ఇంత మహిళా పక్షపాతి ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదని కాబట్టి ఈ ముఖ్యమంత్రి మరో 30 ఏళ్ల ఈ రాష్ట్రానికి పరిపాలించాల్సిన అవసరం ఉందని కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేస్తామన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, శాసనమండలి సభ్యురాలు అలాగే రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ వరుదు కళ్యాణి, రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంటు మంతెన మాధవి శర్మ, స్టేట్ అఫీషియల్ స్పోక్స్‌పర్సన్ కోలగట్ల శ్రావణి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ శ్రీదేవి వర్మ, జిల్లా మహిళా ప్రెసిడెంట్లు అద్దాల కృపా జ్యోతి, చింతాడ మంజు, ఇ. అనురాధ, స్టేట్ మహిళా కమిటీ సెక్రటరీ రాజేశ్వరి, సత్యవతి, ఆర్. నారాయణమ్మ, కె.విజయవినీత, ఎం.ఎస్.మల్లేశ్వరి, ఎం.జ్యోతిరాణి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ప్రజలకు సంక్రాంతి విందు : జీవిఎల్

విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

నగర, పరిసర ప్రాంత ప్రజలకు జనవరి 12 నుంచి 15వ తేదీ వరకు సంక్రాంతి సంబరాల ద్వారా పండుగ అనుభూతిని కల్పించబోతున్నట్టు రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ప్రకటించారు. మద్దిలపాలెం జంక్షన్ పక్కన గల ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ మైదానంలో భారీ ఎత్తున గ్రామ వాతావరణాన్ని నిర్మించి, అక్కడ భారతీయ గ్రామీణ సంస్కృతులను ప్రతిబింబించే నిర్మాణాలతో పాటు సందర్శకులకు కనువిందు చేసే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, కళాశాలలు, ముగ్గులపోటీలు, వివిధ రకాల సాంప్రదాయ పిండి వంటలు తయారు చేసే స్టాల్స్ వగైరాలను ఏర్పాటు చేస్తున్నట్టు వేదిక వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జీవీఎల్ తెలిపారు. టీం జీవీఎల్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు ఎవరూ ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని, వివిధ రకాల ఖాదీ, చేనేత వస్త్ర దుకాణాలు కూడా ఏర్పాటు చేయబోతున్నామని, మహిళల చేతులను గోరింటాకుతో సుందరంగా తీర్చిదిద్దే నిపుణులు, రకరకాల సాంప్రదాయ వంటకాలను వేడి వేడిగా చేసి వడ్డించే ఔత్సాహికులు, ఈ సంబరాలలో సందడి చేస్తారని జీవీఎల్ తెలిపారు. టీం జీవీఎల్ ఎన్సీసీగా చెరుపు రామకోటయ్య వ్యవహరిస్తున్నారని, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా కేవలం స్నేహ సంబంధాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కొన్ని వందల మంది కళాకారులను ఈ సంబరాలలో ప్రోత్సహిస్తున్నామని, ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ముగ్గుల రాణులుగా గౌరవించడంతో పాటు ప్రథమ బహుమతిగా రూ.25,116లు ద్వితీయ బహుమతిగా రూ.15,116, ఇతరులకు వివిధ రకాల బహుమతులు అందించనున్నట్టు జీవీఎల్ తెలిపారు. నగర ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు లక్షకు పైగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని భావిస్తున్నామని, వీరందరికీ అక్షయపాత్ర ఫౌండేషన్ వారిచే తయారు చేయించబడిన వివిధ రకాల ప్రసాదాలు నిత్యం అందజేస్తామని తెలిపారు. ప్రజలంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకుని నిరంతరం గుర్తుండిపోయే సాంప్రదాయ సంక్రాంతి వేడుకల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సంక్రాంతి సంబరాలకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖ నేతలను ఆహ్వానించామని, దేశంలోనే మొత్తం పార్లమెంట్ సభ్యులను, రాష్ట్రంలోని శాసనసభ్యులందరినీ కూడా రాజకీయాలకు అతీతంగా ఆహ్వానిస్తున్నామని ఇది కేవలం సహృద్భావ వేడుక అని, అందరూ పాల్గొనాలని జీవీఎల్ తెలిపారు. జీవీఎల్ సతీమణి మైథిలీరావు, మేడపాటి రవీంద్ర రెడ్డి, కరణం రెడ్డి నరసింగరావు, చెరువు రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు. గంగిరెద్దు విన్యాసాలు, శ్రీకాకుళం బృందంచే తప్పెటగుళ్లు, పాటలు, నృత్యం ప్రదర్శించారు.

## జగన్‌ని మళ్లీ గెలిపించుకుందాం

7వ పేజీ తరువాయి..

ద్యేయంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని చెప్పారు. నాలుగున్నరేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని, అవినీతి అక్రమాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. పార్టీలో నాయకుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పార్టీ విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా అందరం కట్టుబడి కలిసి ముందుకు వెళ్లాలన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిందంటే అది కేవలం జగన్ కృషి పట్టుదల వల్లనే వచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ రాష్ట్రం దశ దిశను మార్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఆయన సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని చెప్పారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే గోపి రెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు గజ్జల బ్రహ్మారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, హనిఫ్, ఓబుల్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

## నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

2024వ సంవత్సరానికి సంబంధించి వాసవి క్లబ్ వనిత అనకాపల్లి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం అనకాపల్లి ఎంవీపీ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 2024వ సంవత్సరం వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్‌గా జంగాల ఫణి, కార్యదర్శిగా జి.సువర్ణ, ట్రెజరర్‌గా డి.సునీత ప్రమాణ స్వీకారం చేశారు. వాసవి క్లబ్ ప్రస్తుత గవర్నర్ వై. నరసింహారావు ఇన్స్టలేషన్ ఆఫీసర్‌గా వీరిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ పాస్ట్ గవర్నర్ పిఎస్ వరహాల రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన కమిటీ 2024 సంవత్సరంలో వాసవి క్లబ్ ద్వారా ప్రజలకు సేవ చేస్తారని అన్నారు. ఈ కమిటీ చేసే ప్రతి సేవా కార్యక్రమానికి మా సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్య అతిథి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత అనకాపల్లికి ప్రెసిడెంట్‌గా ప్రమాణ స్వీకారం చేసిన జంగాల ఫణి మాట్లాడుతూ ఇలాంటి సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు వాసవి క్లబ్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంవత్సర కాలంలో ప్రజలకు అవసరమైన ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు, పేద విద్యార్థులకు కావలసిన పుస్తకాలను పంపిణీ చేస్తామని అన్నారు. అలాగే వాసవి క్లబ్ ప్రెసిడెంట్‌గా ఒక బ్లైండ్ హోంకి కావాల్సిన అన్ని వసతులను సమకూర్చడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ సంవత్సరంలో ఈ క్లబ్ థీమ్ ఆఫ్ ది ఇయర్ బి పాజిటివ్, ప్రోగ్రాం ఆఫ్ ది ఇయర్ బి క్రియేటివ్ అని తెలిపారు. తన ప్రమాణ స్వీకారం నాడు 30 మంది నూతన సభ్యులు వాసవి క్లబ్ వనితలో తన ఆధ్వర్యంలో మేరకు జాయిన్ అయినందుకు వారికి జంగాల ఫణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్యాబినెట్ ట్రెజరర్ కొల్లూరి పూర్ణిమ, క్యాబినెట్ సెక్రటరీ కరిమి శెట్టి ప్రిపి స్వామి, వైస్ గవర్నర్ శ్రీహరి ఉమాధర్, రీజియన్ సెక్రటరీ వి. వెంకటరావు, జోన్ చైర్మన్, ఫాస్ట్ ప్రెసిడెంట్ జి.నాగిని దేవి, ఫాస్ట్ సెక్రటరీ కె.కవిత ఫాస్ట్ ట్రెజరర్ ఎం.పద్మజ, సభ్యులు పాల్గొన్నారు.

## జగన్‌ను మరలా ఆశీర్వదించాలి

ఆరిలోవ, జనవరి 8, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు 16వ రోజు సోమవారం 17వ సచివాలయ పరిధిలోగల బిటిఆర్ నగర్, బీసీ కాలనీ, గణబాబు నగర్, న్యూ శాంతినగర్, తోటగరువు ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు, గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 16 రోజుల నుండి ప్రజా సమస్యలను తెలుసుకొనేందుకు పాదయాత్ర చేస్తున్నామని, ఈ క్రమంలో ప్రతి గడపగడపకు వెళ్లిన విశేష స్పందన లభిస్తుందన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దృష్ట్యా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఎంతయినా ఉందని ఎమ్వీవీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు హారతులు ఇచ్చి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలు ద్వారా ప్రజలకు మేలు జరిగిందన్నారు. విశాఖకు కార్యనిర్వాహక రాజధాని వలన ఉత్తరాంధ్ర 6 జిల్లాలు అభివృద్ధి జరుగుతుందన్నారు. విశాఖలో రాజధాని వస్తు అంటున్న ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొన్నేటి సుబ్బారెడ్డి, సత్తల సాగరిక, సత్తల వెంకట్, బోని శ్రీను, మోహన్, రామకృష్ణ, సుజాత కొండమ్మ, రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జెకె హైస్కూల్‌లో ముగ్గుల పోటీలు

ఆరిలోవ, జనవరి 8, ప్రభాతవార్త



ఎంవిపి కాలనీలో ఉన్న జె కె హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలలో భాగంగా సోమవారం పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో హాజరై ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థులు ముగ్గుల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రత్యేకంగా భౌతిక శాస్త్ర, గణిత శాస్త్ర సాంకేతికాలు, సూత్రాలను రంగు, రంగు డిజైన్లతో ముగ్గులు వేసి అబ్బుర పరిచి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం పోటీలో గెలుపొందిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.వి విజయకుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు ఎస్.పద్మ, సి.జ్యోతి, ఎస్.కృష్ణకుమారి, సెల్వీ , తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు కంచర్ల బహుమతుల ప్రదానం

జగదాంబ, జనవరి 8, ప్రభాతవార్త



విశాఖలోని బాలభాను, అర్చక, పురోహిత సంఘం ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం శివాజీపాలెం పార్కులో ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలోసినీ నిర్మాత కంచర్ల అచ్యుత్‌రావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా.. తాను అండగా నిలుస్తానన్నారు. కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన అర్చకులు, పురోహితులకు అచ్చుతరావు చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేసారు.

## రూ.లక్షతో మరుగుదొడ్లు నిర్మించిన జెసిఐ అచీవర్స్



జగదాంబ, జనవరి 8, ప్రభాతవార్త

జెసిఐ వైజాగ్ అచీవర్స్(జెసిఐ) ఆధ్వర్యంలో అనంతగిరి మండలంలోని గరిగుడి గ్రామంలో గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ఆయా గ్రామానికి లక్ష రూపాయలతో ప్రత్యేకంగా మరుగుదొడ్లు నిర్మానాలు చేపడుతున్నట్టు సంస్థఅధ్యక్షుడు దిలీప్‌కుమార్ తెలిపారు. ఆదివారం విశాఖలో ఆయన మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ సిఎస్ఆర్ ద్వారా అందిస్తున్న లక్ష రూపాయల నిధులను వినియోగించి ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. గతేడాది ఈ ఫౌండేషన్ అందించిన నిధులతో పాడేరులోని మొండికోటలో వాటర్‌ప్లాంట్‌ఏర్పాటు చేసామన్నారు. ఈ ఏడాది ప్రారంభమైన సందర్భంగా తొలి కార్యక్రమం చేపడుతున్నామని, మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేలా యాక్షన్‌ప్లాన్ సిద్ధంచేశామన్నారు. కార్యక్రమంలో జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ వైజాగ్ అచీవర్ ్స ప్రతినిధులు రంజీత్‌సాహు, డాక్టర్ శీతల్, ప్రేరణ, తదితరులు పాల్గొన్నారు.

## జనభాగీదారి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### - జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్

జగదాంబ, జనవరి 8, ప్రభాతవార్త

అమరావతిలోని స్వరాజ్ మైదానంలో జనవరి 19న 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో జనభాగీధారి పేట ఈనెల 9 నుంచి 18వతేదీ వరకు నిర్వహించనున్న జిల్లా స్థాయి చైతన్య కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని, విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ పిలుపునిచ్చారు. అందులో భాగంగామంగళవారం ఉదయం 7 గంటలకు స్థానిక ఎల్ఐసి భవనం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి రామాటాకీస్ వద్ద ఉన్న అంబేడ్కర్ భవన్‌వరకు జిల్లాస్థాయి మారథాన్ నిర్వహించనున్నటగ్టు చెప్పారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన జెకెసి కార్యక్రమం అనంతరం డిఆర్ఒ జిల్లా అధికారులతో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో మంగళవారం, బుధవారం, జనవరి 18న పలు కార్యక్రమాలను చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈనెల 9వ తేదీ అంబేడ్కర్ భవన్‌లో ఉదయం 9 గంటల నుండి రక్తదాన కార్యక్రమం, జిల్లా స్థాయి ఫోటోఎగ్జిబిషన్, అంబేడ్కర్ జీవిత చరిత్రపై తీసినషార్ట్ ఫిల్మ్ ప్రదర్శనలు ఉంటాయన్నారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రదర్శనలకు బహుమతి ప్రదానం ఉంటుందని చెప్పారు. 18వేతదీఉదయం ఎల్ఐసి భవనం వద్ద గల అంబేడ్కర్ విగ్రమానికి పూలమాలంకరణ, మానవహారం, స్థానికప్రజా ప్రతినిధులు, ప్రజలతో ప్రతిజ్ఞ కార్యక్రమాలు ఉన్నట్టు వివరించారు. అదేరోజు ఉదయం 11 గంటలకు అంబేడ్కర్ భవన్లఓ సెమినార్ నిర్వహించనున్నట్టు తెలిపారు. అధేవిధంగా వుడా ఎరీనాలో 9,10 తేదీల్లో రక్తదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లా అధికారులు, వార్డు,గ్రామ సచివాలయ సిబ్బంది భాగస్వాములు అవుతారని తెలిపారు. రకర్తదాన కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని చెప్పారు.

## శ్రీ కాశ్యప్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



విశాఖసిటీ, జనవరి 8 ప్రభాతవార్త


నగరంలో శ్రీ కాశ్యప్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో సోమవారం నాడు సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా జరిగాయి. ఇందులో విద్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సహంగా ,ఉల్లాసంగా , పాల్గొని అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీలు ముగ్గురు పతంగుల పోటీల్లో పాల్గొని ఆటపాటలతో ఎంతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా సంస్థ అధికారులు మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ప్రతి ఏటా పండుగకు మూడు నాలుగు రోజులు ముందు గానే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో గౌరవ అతిధగా విచ్చేసినటువంటి శ్రీ కాశ్యప్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ టి.రవిశంకర్ వర్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల దేశ సంస్కృతి యొక్క విశిష్టత విలువలు పెరుగుతాయని ప్రతి ఒక్క విద్యార్థి ఇలాంటి కార్యక్రమాలను చెయ్యడం ఎలంతో ఆనందదాయకమని ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయ ,ఉపాధ్యాయనులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ యస్.నారా యణమూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.సత్యనారాయణ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జోత్స్న రెడ్డి ఉపాధ్యాయ. ఉపాధ్యాయేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్ర

విశాఖసిటీ, జనవరి 8 ప్రభాతవార్త

టిఎన్‌టీయుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు సారధ్యంలో జరుగుతున్న చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర టెక్కలి నుండి కుప్పం వరకు నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం విశాఖ పార్లమెంట్ నియోజకవర్గంలో జరుగుతున్న అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ రౌండ్ టేబుల్ సమావేశం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఈ సమావేశంలో రఘురామరాజు మాట్లాడుతూ కార్మికలపై ఈ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని అన్నివర్గాల కార్మికులు రోడ్ ఎక్కి నిరసనసలు చేస్తున్నారంటే ఈ ప్రభుత్వ విధానాలు ఎలా ఉన్నాయో అర్థం అవుతుందని అంగన్వాడీ కార్యకర్తలు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది శానిటేషన్ వర్కర్లు అత్యవసర సేవలు అందిస్తున్న 108 సిబ్బంది వాల్ ఇంటర్లో ఆశ వర్కర్లు ఆర్టీసీ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు భవన నిర్మాణ కార్మికులు రోజువారి కూలీలసు అందరూ ప్రభుత్వ విధానాలకి విసుకు చెంది ధర్నాలో నిరసవలు తెలియజేస్తున్నారని తెలిపారు. వారందరికీ టీఎన్‌టియుసి అండగా ఉంటుందని రేపు రానున్న రోజుల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పడి నట్లుయితే కార్మికుల సమస్యలు అన్నిటిని చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్లి కార్మిక సమస్యలు పరిష్కరించడానికి తమవంతు కృషి చేస్తామని కార్మిక బాంధవుడు చంద్రబాబు అని అన్నారు.

## క్యూ.సి.ఎఫ్.ఐకు నావెల్ డాక్‌యార్డు బృందాలు



విశాఖసిటీ, జనవరి 8 ప్రభాతవార్త

క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా 37 వ నేషనల్ కన్వెన్షన్ ఆన్ క్వాలిటీ కాన్సెప్ట్‌లకు నేవల్ డాక్‌యార్డు నుంచి సభ్యులు పాల్గొ న్నారు. ఈ నెల నాలుగు నుంచి ఏడు వరకు నాగ్‌పూర్‌లో నిర్వహిస్తున్న క్యూ.సి.ఎఫ్.ఐకు డాక్ యార్డు నుంచి 12 మంది మహిళలతో సహా 72 మంది సిబ్బంది కూడిన 14 బృందాలు పాల్గొన్నాయి. ఈ 14 ఎన్‌డీ(వి) టీమ్‌లలో రెండు జట్లు పార్‌ఎక్సలెన్స్, 11 టీమ్‌లు ఎక్సలెంట్ ,ఒక టీమ్ మెరిటోరియస్‌గా, దేశ వ్యాప్తంగా ఉన్న పిఎస్‌యులతో సహా వివిధ ప్రఖ్యాత పరిశ్రమల నుంచి మొత్తం 2,200 టీమ్‌లు ఎంపికయ్యాయి.

## అనారోగ్యంతో బాధపడుతున్న యువతికి ఎంపీ పరామర్శ



ఆరిలోవ, జనవరి 8, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు వైసీపీ సీనియర్ నేత భూమిరెడ్డి వెంకటరెడ్డి కుమార్తె గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో సోమవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ వెంకటరెడ్డి ఇంటికి వెళ్ళి యువతిని పరామర్శించారు. వైద్యులు సలహాలు తీసుకొని ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని సూచించి ధైర్యం చెప్పారు. ఎంవీవీతో పాటు వార్డు ఇంచార్జ్ కెల్ల సత్యనారాయణ, వంకర బాబురావు, శ్రీను, పిల్లి వీర్రాజు పరామర్శించారు.

## అధ్వానంగా బాలుర వసతి గృహం

### - కనీస మౌలిక వసతులు లేక అవస్థలు- రోడ్డుపై ఆందోళన చేపట్టిన విద్యార్థులు

ఆరిలోవ, జనవరి 8, ప్రభాతవార్త



చినగదిలి సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతి గృహం అధ్వానంగా తయారవ్వడంతో విద్యార్థులు ఆదివారం రాత్రి వంట సామాగ్రితో వసతి గృహం ఎదట నిరసన చేపట్టారు. గత మూడు నెలలుగా ఇంచార్జ్ వార్డెన్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ముఖ్యంగా మంచినీరు, చాలీచాలని భోజనం పెడుతున్నారని విద్యార్దులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతిగృహంలో ఎక్కడికక్కడే శానిటరీ లోపం తలెత్తడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారు. అంతేకాక మరుగుదోడ్లు పూర్తిగా పాడైపోవడంతో లైట్రీన్‌కు బయటకు వెళ్ళే పరిస్థితి ఏర్పాడడంతో విద్యార్ధులు నానా అవస్థలు పడతున్నారు. ఇదిలా ఉండగా త్రాగేందుకు మంచినీరులేక హాస్టల్ ఎదురుగా ఉన్న అపార్ట్‌మెంట్‌కు లేకపోతే దగ్గరలో ఉన్న ప్రభుత ్వ ఆఫీసుకు వెళ్ళి మంచినీరు తెచ్చుకొని త్రాగుతున్నామన్నారు. పోస్ట్ - మెట్రిక్ వసతి గృహాలు ఆహార పట్టిక ప్రకారం విద్యార్ధులకు అందజేయవల్సిన భోజన్నాని ఇక్కడ అధికారులు అందించడం లేకపోవడమే కాక ...విడ్డురం ఏమిటంటే మీకు పూర్తిస్థాయిలో మంచినీరు సమస్య పరిష్కరించాలంటే హాస్టల్‌లో నాన్‌వెజ్ తినపోతే మంచి నీరు సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని సుమారు 45 రోజులుగా నాన్‌వెజ్ వండలేదని హాస్టల్ విద్యార్ధులు తెలియజేశారు. వసతి గృహం వసతులపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సరైన సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

**త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తాం... ఎయస్‌డబ్యూ రమాదేవి**

వసతి గృహంలో మౌలిక వసతులు కరువయ్యాయని విద్యార్ధులు నిరసన చేపట్టడంతో విషయం తెలుసుకున్న ఎయస్‌డబ్యూ రమాదేవి సోమవారం హాస్టల్‌ను సందర్శించి విద్యార్ధులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఉన్నతధికారులకు విద్యార్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులకు తెలియజేశారు.

## స్వయం సహాయక సంఘాలు భాగస్వామ్యంతోనే మహిళా మార్టు-పిడి

మాకవరపాలెం జనవరి 8 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా తొలిదశలో 5మహిళమార్టులు ఏర్పాటు చేస్తున్న వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ శచీదేవి తెలిపారు. ఈమేరకు సోమవారం అమె మాకవరపాలెంలో నూతనంగా ఏర్పాటుచేసిన మహిళామార్టును ఎమ్మెల్యే గణేష్‌తో కలిపి ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక విలేకరులతో అమె మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో సబ్బవరం చోడవరం మాడుగుల మాకవరపాలెం మండలాల్లో మార్టు ప్రారంభించామని తెలిపారు. అడ్డురోడ్డులో మార్టు సంబందించి మౌళిక వసతులు కల్పన జరుగుతుందని త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రతీమహిళామార్టుకు మౌళికవసతుల కల్పనలకు రూ,14లక్షల వ్యవయంలో సెర్ఫ్ నుంచి సిబ్బంది వచ్చి తయారు చేయడం జరుగు తుందన్నారు.మాకవరపాలెం మహిళామార్టుకు స్వయం సహాయక సంఘాల సభ్యులు ఒకొక్కరి నుంచి రూ,250 చొప్పలు వసూలు చేయడం ద్వారా వారి పూర్తి భాగస్వామ్యంతో మార్టును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దీని నిమిత్తం ఇంతరకూ రూ,35లక్షల 12వేల 5వందల రూపాయిలు సేకరించడం జరిగిందన్నారు.మార్టు నిర్వహణకు నెలకు రూ,80ఖర్చు చేయడం జరుగుతుందనా ్నరు. ప్రతీ మార్టు రోజుకి రూ,80వేలు నుంచి 1లక్ష రూపాయిలు ఖర్చుఅవుతుందని తెలిపారు.మహిళామార్టులో ప్రతీ ఇంటికి అవసరమైన నిత్యవసర సరులకు ప్రతీ వస్తువుపై కనీసం 10రూపాయిలు రాయితీ వస్తుందన్నారు. రాచపల్లిలో డ్వాక్రాసంఘాల్లో అక్రమంగా డబ్బులు కాజేసిన విషయం బయటకు పొక్కడంతో తిరిగి చెల్లించిన విషయం విలేకరులు పి,డి దృష్టికి తీసుకురావడం జరిగింది.దీనిపై తీవ్రంగా స్పంధించిన పి,డి శచీదేవి కాజేసిన డబ్బు తారిగిచెల్లినంత మాత్రాన కుదరదని వారిపై కేసులు నమోదు చేసి ఎఫ్,ఐ,అర్ కట్టించడం జరుగుతుందన్నారు.ఇటువంటి సంఘటన అనకాపల్లిఓ జరిగితే వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వెలుగు నర్సీపట్నం ఏరియా కో-అర్డ్ నేటర్ సత్యన్నారాయణ వెలుగు ఎపిఎం చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి ముగ్గులు



చింతూరు, డిశంబర్ 08, ప్రభాతవార్త

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటిలు నిర్వహించారు.కళాశాల మైదానాన్ని విద్యార్ధినులు రంగవల్లుతో నింపేశారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకోని కళాశాలలో హెయిర్‌స్టైల్,సాంప్రదాయ వస్త్ర ధారణ,మోహంది,మ్యూజికల్ ఛైర్,వన్ మినిట్ గేమ్,పాటల పోటిలు,కవితల పోటిలు,100,400 మీటర్ల పరుగు పందెం ,వాలీబాల్ పోటిలను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రధానా చార్యులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరికి శుభాలు కలగజేయాలని,తెలుగుదనం సంక్రాంతి పండుగలో ఉట్టిపడుతుందని,సంస్కృతి సాంప్రదాయాలు అంటె సంక్రాంతి పండుగ గుర్తుకు వస్తుందని ఆయన అన్నారు. జి.వెంకట్రావు,ఆర్‌సిహెచ్ నాగేశ్వరరావు, డా॥వై.పద్మ, అప్పనమ్మ,హారతి,శకుంతల,శైలజ, నాగమోహన్‌రావు , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణిచేసిన యంయల్‌ఏ-యంయల్‌సి

చింతూరు, డిశంబర్ 08, ప్రభాతవార్త



చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్దులకు ట్యాబ్‌లను యంయల్‌ఎ ధనలక్ష్మి,యంయల్‌సి అనంతబాబు చేతుల మీదుగా పంపిణి చేశారు.ఈ కార్యక్రమములో మండల కన్వీనర్ వై.రామలింగారెడ్డి,జెడ్‌పిటిసి మురళి,యంపిపి అమల,జేసియ్ మండల కన్వీనర్‌లు,సర్పంచులు వార్డుమెంబర్లు ,కార్యకర్తలు ,తదితరులు పాల్గోన్నారు.

## పింఛన్‌లపై మాటనిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



### యంయల్‌ఎ ధనలక్ష్మి-యంయల్‌సి అనంతబాబు

చింతూరు, డిశంబర్ 08, ప్రభాతవార్త

రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆవ్వా తాతలకు ఫెంక్షన్లు రూ॥3000ఇస్తాను అని చెప్పిన మాట నిలబట్టుకున్నారని యంయల్‌ఎ ధనలక్ష్మి,యంయల్‌సి అనంతబాబు అన్నారు.సోమవారం చింతూరులో జరిగిన వైయస్సార్ పెంక్షన్ కానుక పంపిణి కార్యక్రమానికి యంయల్‌సి అనంతబాబు, యంయల్‌ఎ ధనలక్ష్మికులు ముఖ్య అతిధులుగా పాల్గోన్నారు.దశలవారి ఫెంక్షన పెంచి ఇవ్వటంలో అవ్వతాతల కళ్ళలో ఆనందం కనిపిస్తుందని ఈ సందర్బంగా వారు పేర్కోన్నారు.ఒక్క చింతూరు మండలానికి 5209 వైయస్సార్ పెంక్షన్ కానుక క్రింద ఫింక్షన్లు అందజేస్తున్నారని,మండలానికి దాదాపు ఏడాది రూ॥70కోట్లు ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమములో మండల కన్వీనర్ వై.రామలింగారెడ్డి,జెడ్‌పిటిసి మురళి,యంపిపి అమల,జేసియ్ మండల కన్వీనర్‌లు,సర్పంచులు వార్డుమెంబర్లు ,కార్యకర్తలు ,తదితరులు పాల్గోన్నారు.

## అక్రమంగా ఓట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ఏ.మల్లికార్జున ను తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్

విశాఖసిటీ, జనవరి 8 ప్రభాతవార్త



అక్రమంగా ఓట్లు తొలగించిన వారిపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ఏ.మల్లికార్జున కు సోమవారం కలెక్టరేట్ లో తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేసారు. తన ఓటు తోపాటు తల్లిదండ్రుల ఓట్లు కూడా గల్లంతైయ్యాయని ఈ నేపథ్యంలో ఫిర్యాదు చేసారు. ఫారం 6 ద్వారా తిరిగి ఓటు నమోదు చేసుకుంటే కేవలం ఆరు రోజుల్లోనే ఓటు హక్కు తిరిగి పొందే విధంగాతాను చూసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చిరని రామ్‌తెలిపారు. కలెక్టర్ మాటపైన గౌరవంతో తాను తిరిగి ఓటు హక్కు కోసం దరఖాస్తూ చేసుకుంటానని అయితే అక్రమంగా తమ ఓట్లు తొలగింపు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. తాను వెంకోజీపాలెంలో నివసిస్తుండగా తాను మరో డోర్‌నెంబర్‌లో ఉన్నానని పేర్కొంటూ ఓటు తొలగించినట్లు అధికారులు చెబుతున్నారని అనేక సంత్సరాలనుండి అదే ఇంటిలో నివసిస్తూన్నానని ఆయన తేల్చిచెప్పారు. తన డ్రైవింగ్‌లైసెన్స్ ,పాస్‌పోర్టు , ఆధార్‌కార్డు అన్ని కూడా అదే అడ్రస్‌లో జారీ అయ్యాయని కేవలం వాలంటీర్ వ్యవస్థ కారణంగా ఈ ఆర్‌వోలు , బూత్‌లెవెల్ అధికారులు ఓట్లు తొలగింపులో కీలకంగా వ్యవహరించారన్నారు. తన ఓటు తొలగింన విషయాన్ని గతంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కు ఫిర్యాదు చేయగా సంబంధిత అధికారులు తమ ఇంటికి వచ్చి ఫారం 7 ద్వారా ఓటు తొలగిపోలేదని గరుడ అనే యాప్ ద్వారా ఓటు తొలగిపోయ్యాయని చెప్పారన్నారు. దీనికి సంబంధిత ఆధారాలు తనవద్ద ఉన్నాయని స్పష్టం చేసారు.

## బీసీలకు గౌరవం లేకనే వైసీపీకి రాజీనామా

### వేణుమాధవ్



విశాఖసిటీ, జనవరి 8 (ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు వ్యతిరేకంగా ఉన్నాయని వైసీపీ నేత కర్రి వేణుమాధవ్ పేర్కొన్నారు. ఆయన పాండురంగ పురంలో తన నివాసంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. గురువయ్యలు అర్.కృష్ణయ్యకి పలు విన్నపాలు చేసారు. బీసీలకు తగిన గౌరవం లేనందునే తాను వైసీపీ కి రాజీనామా చేసానని ప్రకటించారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రతి ఇంటియజమానులు టాక్సు చెల్లిస్తున్నారని దీనికి అర్ధం మౌలిక సదుపాయాల పంచాయతీ నుండి మున్సిపాలిటీ ,కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని దీనికి వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను పేరుతో ప్రజలపై భారంమ మోపిందని అన్నారు. రాష్ట్రంలో తిరిగే వాహనదారులు యజమానులు రోడ్డు టాక్స్ అనేక రకాల పన్నులుచెల్లించి వాహనాలు నడుపుతున్నారు దీనికి వైసీపీ ప్రభుత్వం అనేక రకాలుగా రోడ్లు గుంతలు పెంచడమే కాకుండా గోతులు పడిన రోడ్లను పూర్తిచేసే పనిచేసేందుకు ప్రజల అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. బీసీలు బ్యాక్‌బోన్‌గా చెప్పుకునే వైసీపీ పార్టీ ఆ పార్టీలో 11 సంవత్సరాలు కష్టపడిన వారికే న్యాయం చేయలేదని ఏపీలో 56 కార్పొరేషన్ వారికి నిధులు లేవని ఆయన తెలిపారు. పేద మధ్యతరగతి వారికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం కొన్ని వర్గాలకు మాత్రమే సహాయసహకారాలు అందిస్తుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ ,మైనారిటీ, వర్గాలు పార్టీ మారేస్తే అమ్ముడు పోయారంటూ ప్రచారం చేస్తున్న వారికి అంటగడుతున్నారని అన్నారు. అమరావతి రైతులు ఉద్యమం చేస్తుంటే ఈ రాష్ట్రం నుండి భూములను ఇచ్చిన వారిని అవహేళన చేస్తూ 20 వేల ఓట్లు దస్త్రించిన రియాలిస్టిక్ ని నానుం చేస్తూ రైతులను అవమానిస్తూ అభివృద్ధి వినాశనికి కారకులు అయ్యారని తెలిపారు.

## 'మానవత' స్వచ్ఛంద సేవా సభ్యులచే అంత్యక్రియలు

గాజువాక జనవరి8,ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు కాపు తుంగ్లాంలో అనారోగ్యంతో స్వర్గస్థులైన ప్రజాపతి రాంజీ మృతదేహానికి గాజువాక ఎస్ఐ ఎం రవికుమార్ ఆదేశాల మేరకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సోమవారం స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ దేనం కొండ కృష్ణారావు మాట్లాడుతూ కాపు తుంగ్లాంలో గత రెండేళ్లుగా నివాసం ఉంటున్న ప్రజాపతి రాంజీకి స్వంత ఊరు ఉత్తరప్రదేశ్ కర్షపూర్ అని అనారోగ్యంతో కెజిహెచ్ లో మృతి చెందాడని అన్నారు. ఆయనకు ఎవరు లేకపోవడంతో శాంతి రథం ద్వారా స్మశాన వాటికకు తీసుకొచ్చి గాజువాక పోలీసుల ఆదేశాల మేరకు అంత్యక్రియలను నిర్వహించామని తెలిపారు. తాము మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేనం కొండ కృష్ణారావు తెలిపారు.

## సంక్రాంతి సెలవుల్లో చదువుపై దృష్టి సారించాలి

### ఏటిడబ్ల్యుఓ టి.రమేష్

రాజవొమ్మంగి, జనవరి 8, ప్రభాతవార్త



సంక్రాంతి సెలవుల్లో చదువుపై కొంత సమయాన్ని కేటాయించాలని జెడ్డంగి ఆశ్రమ పాఠశాల తనిఖీలో గిరిజన విద్యార్థులకు నూతన ఏటిడబ్ల్యుఓ టి.రమేష్ సూచించారు. ఇటీవల రాజవొమ్మంగి మండల సహాయ గిరిజన సంక్షేమాధికారిగా విధుల్లో చేరిన రమేష్ సోమవారం మొట్టమొదటిగా రాజవొమ్మంగి మండలంలోని గల జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాల, రాజవొమ్మంగి బాలుర ఆశ్రమోన్నత పాఠశాల, తాళ్ళపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసారు. పదోతరగతి పరీక్షలు వ్రాయనున్న విద్యార్థిని, విద్యార్థులు సంక్రాంతి సెలవుల్లో ఇంటి వద్ద చదువుపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్య జాగ్రత్తలను పాటించాలన్నారు. రికార్డులను ఏటిడబ్ల్యుఓ పరిశీలించారు. రాజవొమ్మంగి ఆశ్రమపాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు దినకర్ అధ్యక్షతన ఉపాధ్యాయులు ఏటిడబ్ల్యుఓ పుష్పగుచ్ఛాలను ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమం లో ఏటిడబ్ల్యుఓ టి.రమేష్, ప్రధానోపాధ్యాయులు శైలజ, దినకర్, యాదల సత్యవతి, వార్డెన్లు కారం సత్యనారాయణమ్మ, కోపూరి రాజబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ పోరుబాటకు వెళ్లకుండా ముందస్తుగా నోటీసులు ఇచ్చిన పోలీసులు



రాజవొమ్మంగి, జనవరి 8, ప్రభాతవార్త

విజయవాడ ధర్నా చౌక్ వద్ద 9,10 తేదీల్లో 36 గంటల పాటు జరిగే యుటిఎఫ్ పోరుబాటకు ముందస్తుగా రాజవొమ్మంగి మండలం యుటిఎఫ్ ముఖ్యనేతలకు పోలీసులు నోటీసులను జారీ చేసారు. రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ పరిధి లో జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో జిల్లా కౌన్సిలర్ మిరియాల రమేష్‌బాబు,మండల యుటిఎఫ్ అధ్యక్షులు దాసరి పైడిమల్లి, మండల యుటిఎఫ్ కోశాధికారి కలగం శ్రీనివాసు నోటీసులు ఇచ్చారు. రాజవొమ్మంగి పరిధిలో మండల ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రాంబాబు, రాష్ట్రకౌన్సిలర్ మరం ఉదయ్ అసోసి యేట్ అధ్యక్షులు పరిశిక సుబ్బారావు, మహిళా అధ్యక్షులు తాడే లక్ష్మీప్రసన్న, గౌరవ అధ్యక్షులు మిరియాలసత్యవతి,రాష్ట్ర కౌన్సిలర్ బీరబోయిన వెంకటలక్ష్మిలకు నోటీసులు అందుకున్నారు. పోరుబాటకు వెళ్ళడానికి ముందస్తు అనుమతులు లేని కారణంగా ఉన్నతస్థాయి అధికారులు ఆదేశాలు ప్రకారం నోటీసులను ఇవ్వడం జరిగిందని, వెళ్ళితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య, జెడ్డంగి అడిషనల్ ఎస్ఐ యం.యస్.యన్ రాజు తెలిపారు. వీరందరిపై పోలీసులు రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం, డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

**Annexure-13 (Revised SI-10 )** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: అసిల్‌మెట్ట (105610))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ అనిల్ రోడ్ క్యారియర్స్** వారు **తేది. 31-10-2023** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **క్యాష్ క్రెడిట్ - అనిల్ రోడ్ క్యారియర్స్ - అకౌంట్ నెం.0913250000408కు రూ.52,66,149.01 పై మరియు టెర్మ్ లోన్ - (హెచ్ఎల్) - ఎన్. కోటేశ్వరరావు అకౌంట్ నెం.0913300126229కు రూ.14,43,543.37 పై మొత్తం - రూ.67,09,692.38 పై** (అక్షరాల అరవై ఏడు లక్షల తొమ్మిది వేల ఆరు వందల తొంబై రెండు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) + **తేది.01-11-2023** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.31-10-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది **(తేది.26-10-2023న ఎన్.పి.ఏ అయినది).**

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 03-01-2024న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.31-10-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.67,09,692.38 పై** (అక్షరాల అరవై ఏడు లక్షల తొమ్మిది వేల ఆరు వందల తొంబై రెండు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) + **తేది.01-11-2023** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**1. శ్రీ నెట్టిమి ధరణి కుమార్ గారి పేరున గల ఆస్తి :** సమాన తనఖాలో గల ద్వారకా నగర్ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు జివిఎమ్‌సి పరిధిలో, మద్దిపాలెం గ్రామం కొత్త సర్వే నెం.101/1ఎ (జివిఎమ్‌సి రికార్డ్స్ ప్రకారం) పాత సర్వే నెం.101/1, పట్టా నెం.337, సమీప డోర్ నెం.38-37-27/1 లోని 309 చ॥గ॥లు లేదా 258.457 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో క్రింది అంతస్తు నందు 925 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు నందు 925 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (డూప్లెక్స్ హౌస్) గల ఆర్‌సిసి స్లాబ్డ్ భవనం ఆస్తి. **భవనం హద్దులు : తూర్పు :** 30 అ॥ల రోడ్డు, **దక్షిణం :** అమ్మకందారుకు చెందిన ఆస్తి, **పడమర :** బి. దేవరాజు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** బి. ఈశ్వరరావు గారికి చెందిన ఆస్తి.

**2. శ్రీ ఎన్. కోటేశ్వరరావు గారి పేరున గల ఆస్తి :** సమాన తనఖాలో గల విశాఖపట్నం, జివిఎమ్‌సి, అల్లిపురం, కమల వీధి, టి.ఎస్.నెం.739 లోని మొత్తం 210.83 చ॥గ॥లు లేదా 176.28 చ॥మీ॥ల విస్తీర్ణంలో 20 చ॥గ॥లు లేదా 16.72 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలో ఆర్‌కె రెసిడెన్సీ, క్రింది అంతస్తు నందు డోర్ నెం.33-10-1, 560 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల సమీప నెం.1 (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) తో గల ఫ్లాట్ నెం.1 ఎన్. కోటేశ్వరరావు గారి పేరున కలదు. **భవనం హద్దులు : తూర్పు :** కె.త్రినాధరావు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** 5 అ॥ల దారి ఆ తరువాత డా॥ సన్యాసికి చెందిన ఆస్తి, **పడమర :** కె. జగన్నాధరావు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు.

తేది : 03-01-2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్


## అరకులోయ చేరుకున్న అయోధ్య శ్రీరాముని పూజిత అంక్షితలు

### 271 మంది మాల రామ భక్తులతో వైభవోపేతంగా శోభాయాత్ర బిజెపి నేతలు పురందేశ్వరి, కొత్తపల్లి గీత చేతులు మీదుగా పూజిత అంక్షితలు పంపిణీ



అరకులోయ, జనవరి 8, ప్రభాతవార్త:

అయోధ్య శ్రీరాముని పూజిత అంక్షితలు సోమవారం అరకులోయ కు చేరుకున్నాయి. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆర్ఎస్ఎస్ పరిషత్ సంస్థలు ఆద్వర్యంలో అరకులోయ కు చేరుకున్న పూజిత అంక్షితలు ముందుగా స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంకు చేరుకోగా అక్కడ ఆలయ ప్రధాన అర్చకులు బాలగణేష్, బాణుగణేష్, సునీల్ కార్తీక్ పూజిత అంక్షితలకు పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని 14 పంచాయతీ లకు చెందిన 271 గ్రామాల రామ భక్తులతో అరకులోయ పుర వీధుల్లో పూజిత అంక్షితలు ను శ్రీరామ నామ సంకీర్తనలతో, భజన బృందాలతో, మాతృమూర్తులతో, హిందూ బంధువులందరితో కలిసి శోభాయాత్ర ను భక్తి,శ్రద్ధ లతో నిర్వహించారు. అంతకు ముందు శ్రీ వెంకన్న ఆలయంలో భారతీయ జనతా పార్టీ నాయకులు దగ్గుబాటి పురందేశ్వరి, కొత్తపల్లి గీత లు స్వామి వారిని దర్శించుకుని పూజిత అంక్షితలను రామ భక్తులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్, ఆర్ఎస్ఎస్ నాయకులు జగన్నాధం, వనవాసి కళ్యాణాశ్రమం జిల్లా సంఘటన కార్యదరి ్శ కె బుద్ద, కుమార్, తాంగుల హరి, అర్జున్, అప్పు (అప్పన్న), సాంభశివరావు, వర్తక సంఘం అధ్యక్షులు కాపుగంటి కృష్ణారావు లు మాట్లాడుతూ అయోధ్య పూజిత అంక్షితలు అరకులోయ కు చేరుకోవడంతో భక్తి శ్రద్ధలతో శోభా యాత్రను నిర్వహించామని చెప్పారు. పూజిత అంక్షితలను మండలంలోని 14 పంచాయతీలకు వితరణ జరిపినట్లు తెలిపారు. ఈనెల 22 న అయోధ్య లో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని, అప్పటి వరకు వితరణ జరిపిన పూజిత అంక్షితలను ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో దేవుని సన్నిదిలో వుంచుతారని చెప్పారు. శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట అనంతరం దేవుని సన్నిదిలో ఉన్న అంక్షితలను భక్తులకు వితరణ చేస్తారని చెప్పారు. ఇదిలా ఉండగా అరకులోయ లో జరిగిన పూజిత అంక్షితలు శోభా యాత్ర లో మండలానికి చెందిన వేలాది మంది రామ భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామ భక్తులు అప్పలరాం, మింజు, బీమ్, రాజు, హరి, నాయుడు, సంతోష్, గుణేశ్వరావు, కార్య, బంగార్రాజు, రామరాజు, సహదేవ్, దైతరి, జిన్ను, ఆనంద్, కోటి, మొనిమ, కమల మరియు రాధా కృష్ణ స్త్రీ బృందం తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రాంతం'కన్నా..వ్యక్తిత్వం ఎంతో మిన్న..!

### 'అరకు'అభ్యర్థిగా గొడ్డేటి మాధవి అర్హురాలే-వైసిపి విద్యార్థి విభాగం

కొయ్యూరు, జనవరి8, ప్రభాతవార్త



'ప్రాంతం కన్నా, వ్యక్తిత్వం ఎంతో మిన్న' అని, మనంలో కష్టంలో ఉన్నప్పుడు మనకు సాయంచేసే వ్యక్తి కులం,ప్రాంతం,మతం చూడబోమని, అరకు అసెంబ్లీనియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఎంపి గొడ్డేటిమాధవి అన్నివిధాలా అర్హురాలేనని వైసిపి మండల విద్యార్థివిభాగ అధ్యక్షుడు, అలాగే ముంచంగిపుట్టు వాసి సమరెడ్డి కృపానందం అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులకు పంపించిన ఒకసందేశంలో ఇలా పేర్కొన్నారు. ఏజన్సీప్రాంతాభివృద్ధికి ఎంపిగా మాధవి చేతనైనంత కృషిచేసారన్నారు. ఆమె గిరిజన బిడ్డఅనీ, ఆమె భర్త శివప్రసాద్ గిరిజనేతరుడైనప్పటికీ గిరిజనప్రాంతంలో 'నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్' పేరుతో ఎన్నో సేవాకార్యక్రమాలు చేసారు, ఇంకా చేస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో కూడా ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవలందించి, ప్రాణాలకు తెగించి గిరిజనులకు కరోనాపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు అందించారన్నారు. ఈ సేవాకార్యక్రమాలు చేసేటప్పుడు ఫౌండేషన్ సభ్యులు కులం,మతం,ప్రాంతం బేధాభిప్రాయాలు చూడకుండా అందరికీ సేవలందించారని గుర్తుచేసారు. గిరిజనులంటే అపారమైన ప్రేమాభిమానాలు కలిగిన వ్యక్తి శివప్రసాద్ అంటూ కొనియాడారు. ఏదిఏమైనా అధిష్టానం తీసుకున్న నిర్ణయమే నిర్ణయమని, దీనికి కట్టుబడి ఉండాల్సిన బాధ్యత ప్రతీ వైసిపికార్యకర్త,నేతలపై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అరకులో గొడ్డేటిమాధవిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీఒక్క వైసిపికార్యకర్తపై ఉందన్నారు. అంతేతప్పా లేనిపోని ప్రాంతబేధాభిప్రాయాలు తెచ్చి పార్టీకి, అలాగే ఒక సేవకురాలికి అన్యాయం చేయడం తగదని కృపానందం అభిప్రాయపడ్డారు.

## 10న కా.బన్నిన మల్లయ్య 17వ వర్ధంతి..!



### సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు

కొయ్యూరు, జనవరి8, ప్రభాతవార్త

ఈనెల10న మండలంలోని అంతాడ పంచాయితీ, కొత్తపల్లిలో దివంగత కామ్రేడ్ బన్నిన మల్లయ్య 17వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడదేవుడు ఒకప్రకటనలో తెలిపారు. ఈ వర్ధంతికార్యక్రమానికి సిపిఐజిల్లాస్థాయి నేతలు హాజరవ్వున్నందున మండలంలోని పార్టీకార్యకర్తలు, నేతలు, అభిమానులు విధిగా హాజరై వర్ధంతివేడుకలను విజయవంతం చేయాలని ఇరువాడదేవుడు కోరారు.

## దాతలూ..మానవత్వంతో ఆదుకోగలరు..!

### పక్షవాతంతో ఓ నిరుపేద గిరిజనుడు ఎదురుచూపు



కొయ్యూరు, జనవరి8, ప్రభాతవార్త

అనుకోకుండా పక్షవాతంబారినపడి, ఆసుపత్రికిచేరి సరైన చికిత్సకు ఆర్థికస్థోమతలేక దాతల సాయంకోసం ఓ గిరిజనుడు ఆతృతగా,ఆశగా ఎదురుచూస్తున్న వైనమిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చింతలపూడి గ్రామానికి చెందిన నిరుపేద గిరిజనుడైన శాసపుకృష్ణ జీవనోపాధికోసం రోజుకూలీపనులపై ఆధారపడి బతుకు ఈడుస్తున్నాడు. అయితే ఇటీవల గిరిజనుడు శాసపుకృష్ణ అకస్మాత్తుగా పక్షవాతానికిగురవడంతో బంధువులు నర్సీపట్నం ఏరియాఆసుపత్రికి తరలించారు. అయితే కృష్ణ కోలుకోవాలంటే ఉన్నతవైద్యం అవసరమైయుంది. దీనికి కొంతఖర్చుపెట్టక తప్పదు. దీనితో ఆర్థికస్థోమతలేక ఆ గిరిజనుడు నిస్సహాయస్థితిలో ఉన్నాడు. దాతలెవరైనా ముందుకొచ్చి తన వైద్యఖర్చులకు సాయం అందించాలంటూ గిరిజనుడు శాసపుకృష్ణ కోరుతున్నాడు. దాతలు 9391768433 సెల్‌నెంబర్‌ను సంప్రదించాలని అతని శ్రేయోభిలాషులు కోరుతున్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం

మాకవరపాలెం, జనవరి 8, ప్రభాతవార్త




మహిళలు ఆర్ధిక స్వావలంభనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్సార్ చేయూత తద్వారా మహిళామార్టులు ఏర్పాటు జరుగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే పెట్లఉమా శంకర గణేష్ అన్నారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రం మాకవరపాలెం మెయిన్ రోడ్డులో ఏర్పాటుచేసిన మహిళా మార్టును ఆయన ప్రారంభించారు.స్వయం సహాయక సంఘాలు సభ్యులు ఆర్థిక సహాయంలో ప్రారంభించిన మార్టును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. మహిళలు అన్నిరంగాల్లో ఆర్థికంగా వృద్ధి సాదించాలని దీనిలో భాగంగా వారి ఖాతాలోని కొంత సొమ్మును వారివాటగా మార్టులో పెట్టుబడిగా పెట్టడం ద్వారా వచ్చే లాభాన్ని పంచేందుకు వీలుకలిగేలా మార్టులు ఉపయోగపడతాయన్నారు.ముఖ్యమంత్రి అన్నివర్గాలు వారు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలన్న ప్రదాన ఉద్దేశంతోనే ఎన్నో సంక్షేమపధకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మరి ముఖ్యంగా సుమారు రూ,40లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన చేయూత మహిళామార్టులో ఇరత షాపుల కంటే తక్కువ ధరకే సరుకులు అందుబాటు ఉన్నాయని తాను సరుకులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిర్‌డిఏ ప్రాజెక్టుడైరెక్టర్ శచీదేవి చేయూత డిపిఎం వరప్రసాద్ లైనీహుడ్ డిపిఎం శ్రీనివాస్ ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ సత్యన్నారాయణ ఎపిఓ చినబాబు మండల వైసిపి నాయకులు పెట్లబద్రాచలం మూకల బాలకృష్ణ బొడ్డుగోవిందరావు చిటికిలరమణ పిఎసిఎస్ అధ్యక్షులు పాసెపు నాగేశ్వరరావు వెలుగు సిబ్బంది స్వయం సహాయ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 108,104 సిబ్బంది సమ్మె నోటీసులు

విశాఖసిటీ, జనవరి 8 ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్‌లో 108,104 సిబ్బంది సమ్మె సైరన్ మోగించారు. ఈనెల 22లోపు తమ సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేసారు. లేదంటే 23 నుంచి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ మేరకు సమ్మె నోటీసులు ఆరోగ్యశ్రీ సీఈవో , వైద్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి అందజేశారు. మొత్తం 7వేల మంది ఉద్యోగులు 108,104 తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్‌లో పనిచేస్తున్నట్లు నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ ఎంటిపోస్టుల భర్తీలో వెయిటేజీ కల్పించాలని కోరారు. ఈ నెల 22 వరకు నిరసన కార్యక్రమాలు చేపపట్టనున్నట్లు వెల్లడించారు.

## పోలింగ్ బూత్‌లో సౌకర్యాలపై ఉపాధ్యాయులు వివరాలు ఇవ్వండి

### తహసీల్దార్ వై.వి.సుబ్రమణ్యాచారి



రాజవొమ్మంగి, జనవరి 8, ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో పోలింగ్ బూత్‌లను నిర్వహించే పాఠశాలల్లో ఉండాల్సిన కనీస సౌకర్యాలపై ఉపాధ్యాయులు వివరాలను ఇవ్వాలని తహసీల్ధారు వై.వి.సుబ్ర మణ్యాచారి సూచించారు. సోమవారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయ మీటింగు హాలులో అన్ని పాఠశాలల ప్రధానోపాద్యాయులుతో సమావేశం యంఇఓ కె.తాతబ్బాయిదొర అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా తహశీల్ధారు మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల్లో విద్యుత్, ర్యాంప్, త్రాగునీరు, మరుగుదొడ్లు, రహదారి పరిస్థితిపై వివరాలను సకాలంలో ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల విధులను సిద్ధంగా ఉండాలని యంఇఓ తాతబ్బాయిదొర అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన బియ్యంలో తగ్గుదల ఉంటే తెలుపాలని తహశీల్ధారు అన్నారు. నూతన ఏటిడబ్ల్యుఓ రమేష్ మాట్లాడుతూ యుడైస్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు వివరాలను ఆన్‌లైన్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, ఏటిడబ్ల్యుఓ రమేష్, యంఇఓ కె.తాతబ్బాయిదొర, యంఇఓ.2 తూము సూరయ్యరెడ్డి, కాంప్లెక్సుల ప్రధానోపాద్యాయులు దినకర్, పొట్టబోయిన రాంబాబు, సుబ్రమణ్యేశ్వరి, కొప్పు విక్టోరియా ప్రమీలారాణి, ఎర్రాశాస్త్రి, పప్పుల సత్యనారాయణ, నాగసుశీల, అన్ని పాఠశాలల ప్రధానోపాద్యాయులు పాల్గొన్నారు.

## పోరాటాలకు భయపడే ఎస్మా

### సిపియం జిల్లా కార్యదర్శి కిరణ్



రాజవొమ్మంగి, జనవరి 8, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం అంగన్‌వాడీల పోరాటాలకు భయపడే ఎస్మాచట్టాన్ని ప్రయోగించిజీవో నెంబరు 2ని తీసుకుని వచ్చిందని సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శి కిరణ్ ఆరోపించారు. రాజవొమ్మంగిలో అంగన్‌వాడీల చేపట్టిన సమ్మె28వ రోజుకు చేరింది,స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ ఎదురుగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మెకు కిరణ్, గిరిజన సంఘ రాఊష అద్యక్షులు లోతా రామరావు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీలు నల్లచీరలను ధరించి బిక్షాటన కార్యక్రమాలను నిర్వహించారు.ఎస్మాచట్ట జీవో ప్రతులను అంబేద్కర్ విగ్రహానికి ఇచ్చారు. ఈసందర్భంగా సిపియం జిల్లా కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం తన భయాన్ని ఎస్మా రూపంలో బయటపెట్టిందన్నారు. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలతో 5ధపాలుగా నిర్వహించిన చర్చల్లో సమస్యకు పరిష్కారం చూపకుండా ఎస్మాని ప్రయోగించడంలో ప్రభుత్వ డొల్లతనం తెలిసిందన్నారు.అంగన్వాడీలకు మద్ధత్తుగా ఈనెల 9 తేదీన జైల్‌బరో కార్యక్రమాన్ని నిర్వహించాలనికేంద్ర కార్మిక సంఘాలు తీర్మానించాయని అన్నారు. పట్టుదలతో పోరాడుతున్న అంగన్వాడీలకు మద్ధత్తుని ఇస్తున్న కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు అంగన్వాడీ వర్కర్సు, హెల్పర్సు యూనియన్ అద్యక్ష కార్యదర్శులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఈమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ పోరాటం కొనసాగిస్తామని కుమారి, వెంకటలక్ష్మి వెల్లడించారు. ఈకార్యక్రమంలో కుంజం జగన్నాధం, కోండ్ల సూరిబాబు, పుట్టా రామరాజు, తాటితూరి శ్రీనివాస్, పి.పాపారావు, పి.సత్యనారాయణ, పి.రాంబాబు, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, నూకరత్నం, కె.లక్ష్మి, చిన్నమ్ములు, రమణి, రమణ,రత్నం, రాజేశ్వరి, మంగ, రాధ, భవానీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## 12 మందిపై బైండోవర్ కేసులు నమోదు

రాజవొమ్మంగి, జనవరి 8, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో సంక్రాంతికి ముందస్తుగా 5 కేసుల్లో 12 మంది పందెం రాయుళ్ళలపై బైండోవర్ నమోదు చేసినట్లు అడిషినల్ ఎస్ఐ యం.యస్.యన్ రాజు తెలిపారు. రాజవొమ్మంగి మండల ఎగ్జిగ్యూటివ్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పర్చగా వ్యక్తిగత పూచీకత్తులపై విడుదల జరిగిందని అడిసినల్ ఎస్ఐ యం.యస్.యన్ రాజు వెల్లడించారు.


ఇండియన్ బ్యాంక్
గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.24-01-2024**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **తేది.04-01-2024** నాటికి **రూ.48,43,949/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల నలభై మూడు వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రము)** తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1. మెస్సర్స్ శివ శంకర్ ఇన్‌కార్పొరేషన్,** డోర్ నెం.7-5-111, మైత్రేయి నగర్, పాండురంగాపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. **2. శ్రీమతి కోడులూల గౌతమి,** తండ్రి : కెవివిఎస్ఎస్ దత్తు, డి.నెం.8-18-65సి, శ్రీరామ్ నగర్ కాలనీ, బాలాజీ నగర్, శ్రీనివాస జూనియర్ కాలేజ్ దగ్గర, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535002. **3. శ్రీ సాకాల సూర్యారావు,** తండ్రి : శ్రీ సాకాల సూర్యనారాయణ, డి.నెం.26-14-371ఎ, వుడ్ యార్డ్ వీధి, టౌన్ కొత్త రోడ్డు, విశాఖపట్నం - 530001.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, విశాఖపట్నం జాయింట్ ఎస్ఆర్ఓ, మార్కెట్ యార్డు, టి.ఎస్.నెం.526, బ్లాక్ నెం.17, వుడ్ యార్డ్ వీధి తూర్పు వైపున, అసెస్మెంట్ నెం.2170ఎ, డి.నెం.26-14-371/ఎ లోని 168 చ॥గ॥లు లేదా 140.448 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఇంటితో గల యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : పి. వెంకటేశ్వరరావు గారి ఆస్తి, దక్షిణం : ఎస్. శంకరరావు గారి ఆస్తి, పడమర : వుడ్ యార్డ్ వీధి, ఉత్తరం : వి. చిన్నయ్య గారి ఆస్తి. ఆస్తి ఐడి నెం.: IDIBG065SS101 | రూ. 58,53,000/- (అక్షరాల యాభై ఎనిమిది లక్షల యాభై మూడు వేల రూపాయలు మాత్రమే) | రూ. 5,85,000/- (అక్షరాల ఐదు లక్షల ఎనభై ఐదు వేల రూపాయలు మాత్రమే) | 24-01-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.23.01.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com/auction/home/ibapi**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** **సంప్రదించవచ్చును.** ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : గాజువాక
తేది : 06-01-2024
సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్



ఇండియన్ బ్యాంక్
గోపాలపట్నం శాఖ
11-7 టు 11, మెయిన్ రోడ్డు, రామాలయం ఎదురుగా, గోపాలపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530027.

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, గోపాలపట్నం శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.24-01-2024**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, గోపాలపట్నం శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **ది.08-01-2024** నాటికి **రూ.5,11,342/- (అక్షరాల ఐదు లక్షల పదకొండు వేల మూడు వందల నలభై రెండు రూపాయలు మాత్రము)** తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత : 1. శ్రీ ఉప్పాడ చలపతిరావు (ఋణగ్రహీత/దరఖాస్తుదారు),** తండ్రి : శ్రీ ఉప్పాడ జగన్నాయకులు, డి.నెం.30-82-89, ఫ్లాట్ నెం.301, 2వ ఫ్లోర్, అమృత ఎన్‌క్లేవ్, వడ్లపూడి, తిరుమల నగర్, విశాఖపట్నం - 530046. **వేరొక చిరునామా:** 18-01-65/5, 2వ ఫ్లోర్, విష్ణు లక్ష్మీ నిలయం, దాబా గార్డెన్స్, కె.జి.హెచ్. డౌన్, మహారాణిపేట, విశాఖపట్నం - 530020. **2. శ్రీ బాగాడి కామేశ్వరరావు (ఋణగ్రహీత/సహ-దరఖాస్తుదారు),** తండ్రి : శ్రీ బి. తాతయ్య (లేటు), డి.నెం.36-92-198/1, అల్లూరి సీతారామరాజు నగర్, బర్మా క్యాంప్, కంచర్లపాలెం గోల్కొండ, విశాఖపట్నం - 530008. **3. శ్రీ చొల్లంగి సత్య సూర్య వరప్రసాద్ రావు (హామీదారు),** తండ్రి : చొల్లంగి అనంతరావు, 16-240, వారాహగిరి కాలనీ, పోర్ట్ హాస్పిటల్ దగ్గర, వారాహగిరి కాలనీ, సాలగ్రామపురం, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం - 530024.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| నివాస ఇంటి ఆస్తి : సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా, పెద గంట్యాడ రిజిస్ట్రేషన్ ఎస్ఆర్ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, వడ్లపూడి గ్రామం, తిరుమల నగర్, ఎస్.నెం.59/2, ఫ్లాట్ నెం.90/పి, ఎల్.పి. నెం.23/36, లోని 200 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 18.18 చ॥గ॥లు లేదా 15.20 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో "అమృత ఎన్‌క్లేవ్" 2వ అంతస్తు నందు 600 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 10 చ॥అ॥ల న్కూటర్ పార్కింగ్‌తో, డి.నెం.30-82-89తో గల నివాస ఫ్లాట్ నెం.301 యావత్తు ఆస్తి. ఆస్తి హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.91/పి లోని ఆర్‌సిసి ఇల్లు, దక్షిణం: ఫెర్రో హద్దు, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ఫ్లాట్ నెం.90. 2వ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.301 హద్దులు: తూర్పు: కామన్ కారిడార్ నివాస యూనిట్ నెం.302, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై. ఆస్తి ఐడి నెం.: IDIB3153445194 | రూ. 12,74,000/- (అక్షరాల పన్నెండు లక్షల డెబ్బై నాలుగు వేల రూపాయలు మాత్రమే) | రూ. 1,27,400/- (అక్షరాల ఒక లక్షా ఇరవై ఏడు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే) | 24-01-2024 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.23.01.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com/auction/home/ibapi**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** **సంప్రదించవచ్చును.** ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 08-01-2024
సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

## రాజాధిరాజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ

నక్కపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం గరుడ వాహనంపై స్వామి వారి తిరిగి సేవ ఘనంగా జరిగింది. గరుడాద్రి పర్వతంపై గల మూలవిరాట్‌కు ఆలయ అర్చక స్వామి సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు అభిషేకము విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి అనంతరం భక్తులందరకూ దర్శన సౌకర్యం ఏర్పాటు చేశారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారికి ఉపాయములలోనూ అర్చక బృందం గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు పీసపాటి వేంకట శేషాచార్యులు భాగవతం గోపాలచార్యులు నండూరి వెంకట రాజగోపాల్ ఆచార్యులు ఆధ్వర్యంలో నిత్య కార్యక్రమములు పూర్తి చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనంపైన గోదాదేవి అమ్మవారిని పల్లకి వాహనముపైన అధిష్టింపచేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి వ్రత దీక్షలో భాగంగా అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలో తిరుప్పావైలోని అన్రు ఇవ్వులగం అళన్దాయ్ అడిపోత్తి 24వ పాశురముతో ప్రత్యేక నీరాజనములు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గురవయ్య గ్రామానికి చెందిన గొట్టుముక్కల రంగనాథ స్వామి రేజేటి సింగరాచార్యులు పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పూజా కార్యక్రమం...



నక్కపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

విశ్వహిందూ పరిషత్తు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్తుంగా కలిసి నిర్వహిస్తున్న అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా పంపించి నటువంటి అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో దేవవరం గ్రామంలో ఎంతో వైభవంగా ఆది వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవ వరం గ్రామ సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి, నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ కోరిమి సూర్య గణపతి, సత్యనారాయణ, విహెచ్పి సభ్యులు వరహాలు, రామాల శివ, నాగేశ్వరావు, దేవవరం భజన బృందాలు కోలాట, బృందాలు గ్రామ ప్రజలు గ్రంథం ఘనంగా నిర్వహించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## నక్కపల్లిలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ



నక్కపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

మండలం కేంద్రం నక్కపల్లిలో టౌన్ అధ్యక్షుడు అడ్డూరి లోవరాజు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వ అధికారులకు వస్తే మీకు ఇచ్చే ష్యూరిటీ ఇది అంటూ కరపత్రాలను అందజేస్తున్నారు. 2024 సంవత్సరంలో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం ప్రతి ఒక్కరు నడుము కట్టాలని బూత్ ఇంచార్జ్ దేవవరపు లోవరాజు, మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు, కొప్పిశెట్టి వీరబాబు, సీనియర్ పార్టీ నాయకులు అల్లాడ రాము, సన్యాసిరావు, తాతారావు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటేష్ ఇంటికి కరపత్రాలు పంచి ప్రచారంలో పాల్గొన్నారు.

## సీతంపాలెంలో సంక్రాంతి సందడి..

### బోదిగల్లం హైస్కూల్‌లో అట్టహాసంగా సంక్రాంతి వేడుకలు -ఎన్.నర్సాపురంలో అలరించిన సంక్రాంతి వేష ధారణలు -చిన దొడ్డిగల్లులో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు - సంస్కృతి, సంప్రదాయాల మేలు కలయిక సంక్రాంతి : ఎంఈవో నరేష్ -పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు





నక్కపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

మండలంలో ఎన్.నరసాపురం ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు పలువురునాకర్షించాయి. స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ పాల్గొన్నారు. గ్రామపెద్దల సహకారంతో అపర అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మ, అంబేద్కర్, నేతాజీ, అల్లూరి సీతారామ రాజు, వివేకానంద విగ్రహాలను పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణంతా చిన్నారులు వేసిన వివిధ వేషధారణలతో పండుగ శోభ సంతరించుకుంది. చిన్నతనం నుండే విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపట్ల అవగాహన కలిగించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నరేష్ పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా మండలంలోని పెద్దదొడ్డి గళ్ళు శివారు సీతంపాలెం ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు జరగా చిన్న దొడ్డి గళ్ళు, నక్కపల్లి బాలిక హైస్కూలు, జానకయ్యపేట, వేంపాడు, డిఎల్ పురం, ఉద్దండపురం, రాజయ్యపేట, గుడివాడ, దేవవరం, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. అన్ని పాఠశాలలలో చిన్నారులు ముగ్గులతో కళకళ లాడాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేమగిరి నూక రాజు, సుందరరావు రాజు, విశ్రాంత ఉపాధ్యాయుడు రాయి రమేష్, నక్క బాబు, చిక్కాల శ్రీను, ఎస్ఎమ్‌సి ఆచార్యులు, పొల్లనరావు, శేషగిరిరావు, నాగు సర్పంచ్, గ్రామపెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా వద్ద పోలీస్ చెక్ పోస్ట్... ముమ్మరంగా వాహనాలు తనిఖీ...



నక్కపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం వేంపాడు కాగిత హైవే టోల్ ప్లాజా వద్ద సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ జి.అప్పన్న ఆధ్వర్యంలో ఎస్సై వి.విభీషణరావు తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ అప్పన్న మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఈ చెక్ పోస్ట్ ఏర్పాటు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో భాగంగా సీఐ అప్పన్న,ఎస్ఐ విభీషణరావు పోలీస్ సిబ్బంది తుని, విశాఖ మధ్య రాకపోకలు సాగించే ప్రతి వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అక్రమంగా వాహనాల్లో డబ్బు తరలిస్తే పట్టుకోవడానికి ఏర్పాటు చేశారు. అయితే ఇది తాత్కాలికంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ మాత్రమే నని ఎస్ఐ చెప్పారు.

## 10న నక్కపల్లి మండల పరిషత్ సమావేశం....



నక్కపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ వినుపుపల్లి రత్నం అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జరుగుతుందని ఎండిఓ వి.శ్రీనివాసరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులతో పాటు ఎంపీటీసీలు సర్పంచులు హాజరుకావాలని కోరారు. సమావేశానికి వచ్చే అధికారులు పక్కా సమాచారంతో హాజరుకావాలని తెలిపారు.


## ఘనంగా సంతకాల సేకరణ...



నక్కపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 120 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా అన్ని సచివాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమం నక్కపల్లి సచివాలయం వద్ద సోమవారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్, డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సామాజిక న్యాయ విగ్రహం బ్యానర్‌పై మొదటి సంతకాన్ని రామకృష్ణ చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 19న రాష్ట్ర పండుగ లాగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజధాని కేంద్రంలో ప్రారంభం కానుందని అందుకు సంబంధించి అన్ని గ్రామాల్లో ప్రతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి గ్రామంలో డా.బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని నింపాలని పిలుపునిచ్చారు. పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో ఎంపీపీ వినుపుపల్లి రత్నం, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, సురేష్, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, విద్యార్థి విభాగపు జిల్లా కన్వీనర్ కొప్పిశెట్టి పావిబాబు, మాజీ సర్పంచ్ ఎల్లెటి సత్యనారాయణ, సిబ్బంది, మహిళా పోలీసులు సింగంశెట్టి పద్మ, డిజిటల్ అసిస్టెంట్ హేమ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలు వినూత్న నిరసన..



నక్కపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె 28వ రోజుకు చేరుకుంది ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీ కార్యకర్తలు గడ్డి తింటున్నట్లు వినూత్న రీతిలో నిరసన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తెలిపారు. సిఐటియు అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుబ్బులక్ష్మితో పాటు పలువురు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



నక్కపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చినదొడ్డిగల్లు నందు రవీంద్ర నాథ్ ఠాగూర్ ఇంగ్లీష్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కవిత విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంగ్లీష్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు యేడిద వెంకట రమణ మాష్టారు పాఠశాల విద్యార్థులచే హరిదాసు, సోదమ్మ, కొమ్మరి దాసు, తప్పిట గుళ్ళు, భోగిమంటలు, సంక్రాంతి ముగ్గులు, కోలాట నృత్యాలు, బొమ్మల కొలువులు, గాలిపటాలు, గొబ్బెమ్మలు మొదలగు సంక్రాంతి పండుగ సందర్భంగా జరుపుకునే వేడుకలు అత్యంత వైభవోపేతంగా ప్రదర్శింప జేశారు.సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. ముగ్గులు పోటీలు, సంక్రాంతి పండుగ విచిత్ర వేషధారణలో పాల్గొన్న విద్యార్థులకు రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంగ్లీష్ క్లబ్ తరుపున తన సొంత నిధులతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎ.కాంతి, ఆదిలక్ష్మి, సాంబశివ తదితరులు, పాల్గొన్నారు. విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులలో సంక్రాంతి పండుగ విశిష్టత అర్థం చేసుకునే విధంగా రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంగ్లీష్ క్లబ్ ద్వారా ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థుల్లో పండుగ ఉత్సాహం నింపిన యేడిద వెంకట రమణ మాష్టారునీ పాఠశాల హెచ్ఎం, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ సందర్భంగా అభినందించారు.

## బీసీలకు అండగా ఉంటా : చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి..



నక్కపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

యాదవులతో పాటు బీసీ వర్గాలు అందరికీ అండగా ఉంటానని వారికి సేవ చేసుకుంటానని బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి పిలుపు నిచ్చారు. యలమంచిలి నియోజకవర్గ అచ్యుతా పురం మండలం మోసయ్యపేట గ్రామంలో సోమవారం యాదవ బీసీ నాయకుల ఆహ్వానం మేరకు ఆ వర్గాలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బైరా దిలీప్ చక్రవర్తిని పుర్రె శ్రీను బీసీ వర్గాలకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా దిలీప్ చక్రవర్తి మాట్లాడుతూ అన్ని బీసీ వర్గాలు ముఖ్యంగా యాదవులు సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేయాలని బీసీ వర్గాలన్నీ ఏకపక్షంగా మీకు అండగా ఉండి మీ విజయాన్ని సాధించి పెడతామని తెలియజేశారు. యాదవ సోదరులు ఎక్కడ ఉన్నా సరే టిడిపి పార్టీ కి మద్దతుదారులుగా ఉంటారని చంద్రబాబు ఒక సభలో చెప్పారని, ఆ విషయాన్ని ఇప్పుడు మరలా గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. యాదవ సోదరులందరూ మంచి మనుషులని, స్నేహభావం కలవారిని చెప్తూ, నా చిన్నతనంలో మా ఇంటి చుట్టుపక్కల యాదవ సోదరులు ఎక్కువగా ఉండటం వల్ల వారి గురించి నాకు బాగా తెలుసు అని, నన్ను కూడా ఒక యాదవ మాతృమూర్తి తన కొడుకులా నన్ను చూసుకునేదని, ఇప్పటికీ కూడా నేను ఆ మాతృమూర్తిని నా తల్లితో సమానంగా చూస్తానని గుర్తుతెచ్చుకున్నారు. యాదవ సోదరులు మంచి మనసు వాళ్ళు కష్టాలు తనకు తెలుసని వాళ్ళ అభివృద్ధి కచ్చితంగా కృషి చేస్తానని మాట ఇచ్చారు. అనకాపల్లి జిల్లాలో యాదవులు ఉన్నత స్థానంలో రావాలని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఉన్నతమైన స్థానంలో కూర్చో పెట్టే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ బీసీల అభివృద్ధి సంక్షేమానికి ఎప్పుడు కట్టుబడి ఉందని తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే బీసీల అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. వారు చూపించిన ప్రేమ, ఆతిథ్యం, గౌరవం మర్చిపోలేనని నేను కూడా మీలో ఒకరినని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మనాయుడు, షేక్ బషీర్, కొయ్య మహాలక్ష్మి నాయుడు, వెంకటరమణ, సత్తిబాబు, శాంతి, పుర్రె సోదరులు, అనేకమంది యాదవ నాయకులు, గ్రామ పెద్దలు, బీసీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని, దిలీప్ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## లోన్ యాప్ వేధింపులు తాళలేక నదిలో దూకి యువకుడు ఆత్మహత్య అంటూ ప్రచారం

### ఘటనాస్థలి వద్ద సూసైడ్ నోట్ లభ్యం -పోలీసుల విస్తృత గాలింపు -దొరకని మృతదేహం, కుటుంసభ్యుల రోధనలు -చివరిలో సినిమా తలదన్నే ట్విస్ట్



ఎస్.రాయవరం, జనవరి 8, ప్రభాతవార్త

ఆన్ లైన్ లోన్ యాప్ ద్వారా లోన్ తీసుకుని వారి వేధింపులు తాళలేక యువకుడు ఆత్మహత్యకు పాల్ప డిన ఘటన మండలంలో పెను సంచలనం సృష్టిస్తుంది. సోమవారం తెల్లవారు ఝూమున ఎస్.రాయవరం గ్రామానికి చెందిన ఉల్లి మణికంఠ (30) పెనుగొల్లు జాతీయరహదారిపైనున్న వంతెన పైనుండి వరహానదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడి నట్లు స్థానికులు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులకు తెలియచేయడంతో వారు స్థానిక పోలీసులకు సమాచారమందించారు. లోన్ యాప్ వేధింపులు తట్టుకోలేక తమ బిడ్డ ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహం కొరకు విస్తృత గాలింపు చేపట్టిన స్థానిక ఎస్ఐ ప్రసాదరావు గజ ఈతగాళ్ళను రప్పించి వరహానదిని జల్లెడ పట్టారు.

### ఇదీ అసలు ట్విస్ట్...

సోమవారం ఉదయం సుమారు 8గం నుండి సాయంత్రం 5గం వరకు గాలింపు చేపట్టినప్పటికి మృతదేహం లభ్యం కాకపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు దగ్గరలో గల సిసి కెమెరాలో పరిశీలించగా ఆత్మహత్యకు పాల్పడ్డాడు అనుకుంటున్న మణికంఠ తన వస్తువులు, బ్యాగ్, సూసైడ్ నోట్ బ్రిడ్జి వద్ద వదిలి వేరే వ్యక్తి ద్విచక్ర వాహనంపై తుని వైపు వెళ్తున్నట్లుగా సిసి కెమెరాలో రికార్డు కావడంతో అవాక్కవడం పోలీసులు వంతయ్యింది. ఈ ఘటనపై ఎస్ఐ ప్రసాదరావు మాట్లాడుతూ మణికంఠ కోసం గాలింపు చేపట్టామని, పోలీసులను, ప్రజలను తప్పుదోవ పట్టించిన మణికంఠను అదుపులోకి తీసుకుని మరిన్ని వివరాలు రాబట్టి పై అధికారుల సూచన మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గుండెపోటుతో పంచాయితీ కార్యదర్శి మృతి



నక్కపల్లి, జనవరి 8, ప్రభాతవార్త

కోటవురట్ల మేజర్ పంచాయితీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం గుండెపోటుతో ఆకస్మికంగా సోమవారం మృతి చెందారు. నర్సీపట్నంలో ఉంటున్న సుబ్రహ్మణ్యం, ఆయన తల్లికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్లడానికి కారు ఎక్కిస్తుండగా, కారు సీటులోనే కుప్పకూలిపోయారు. ఆయన మృతి పట్ల రెవెన్యూ సిబ్బందితో పాటు గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాళీ బిందువులతో వాంబే కాలనీ వాసులు నిరసన




గాజువాక, జనవరి 8,ప్రభాతవార్త

గడిచిన 15 రోజులుగా తీవ్ర మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న 65వ వార్డ్ వాంబే కాలనీ వాసులు వార్డు అధ్యక్షులు రట్టి వాసు నాయకత్వంలో 500 మంది కుటుంబాలు గాజువాక జోన్ జీవీఎంసీ ముట్టడించి ఖాళీ బిందెలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాస్ వారికి సంఘీభావం తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము జీవీఎంసీ అధికారుల అసమర్థత చర్యల వలన ఒకవైపు పారిశుద్ధ సమస్యతోను మరోవైపు మంచినీటి సమస్యలను గాజువాక ప్రజలు పలు వార్డుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవీఎంసీ అధికారులు చొరవ తీసుకొని సమ్మెలో ఉన్న ఔట్సోర్సింగ్ సిబ్బందితో మాట్లాడి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశరు. తక్షణమే వాంబే కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 65వ వార్డు అధ్యక్షులు రట్టి వాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు రట్టిజయమ్మ, బోసరి శాంతి, మొర్రికోటి, సావిత్రి కరణం, మోసి, కెవిఎస్ ప్రసాద్, పి.రాజేష్ ఇతర నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో రాజ్యసభ సభ్యులు సి.ఏం రమేష్

### కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం : రాజ్యసభ సభ్యులు సి.ఏం రమేష్



పాడేరు,జనవరి8, ప్రభాతవార్త

ప్రభాతవార్తభారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ పిలుపు మేరకు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో, కేంద్ర ప్రభుత్వా పథకాల అవగాహన కార్యక్రమం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జి.మాడుగుల మండలం కే.కొడాపల్లి, కుంబిడిసింగి పంచాయితీలలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యుడు సిఎం రమేష్ మాట్లాడుతూ అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కేంద్ర ప్రభుత్వం, నుంచి వచ్చేటటువంటి పథకాలు, ప్రధానమంత్రి జల జీవన్ మిషన్, ప్రధానమంత్రి గ్రామ సటక్ యోజన పథకం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం,ఉచిత రేషన్,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం. ఉజ్వల యోజన పథకం గురించి వివరించారు.అలాగే గిరిజన ప్రాంతం ఏకలవ్య పాఠశాలలు, గిరిజన ప్రాంతంలో మెడికల్ కాలేజీ గిరిజన విశ్వవిద్యాలయం, జాతీయ రహదారులు, పీఎం కిసాన్ వంటి కార్యక్రమాల గురించి మోడీ ప్రసంగాన్ని వీడియో రూపంలో చూపించి, ఎరువులు పిచ్చి కారి మందు కొట్టేటటువంటి, డ్రోను మిసన్ ఉపయోగించి, పంచాయతీ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పి.వి.యన్. మాధవ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణరావు,బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వర రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,అధికార ప్రతినిధి ఏర్లే శ్రీరామ మూర్తి, అల్లూరిజిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామక్రిష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుసా రాజారావు, జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి, జి మాడుగుల బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోయిన నూకరాజు, జిల్లా కార్యదర్శి వాసాది సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు రెగం మత్యలింగం బిజెపి పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పండ ఈశ్వరరావు, చింతపల్లి మండల అధ్యక్షులు సాగిన బాలకృష్ణ, యువ మోర్చా జిల్లా కార్యదర్శి పొటుకూరి శ్రీను మండల కార్యదర్శి బద్నైని సన్యసయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడిలపై ఏస్మా ప్రయోగం దారుణం



పాడేరు,జనవరి8, ప్రభాతవార్త

అంగన్వాడి ఉద్యోగుల ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వం ఏస్మా ప్రయోగించడంపై ఆమ్ ఆద్మీ పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్చార్జి సోనాయి గంగరాజు తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీల సమ్మెపై ఎస్మా ను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 2 తక్షణమే రద్దు చేసి 26 రోజులుగా సమ్మెను చేస్తున్న అంగన్వాడీల న్యాయబద్ధమైన సమస్యలకు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సోనాయి గంగరాజు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుండా సమ్మె కాలంలో అంగన్వాడి జీతాలు కోత విధించడం చాలా దుర్మార్గమని గంగరాజు అన్నారు. ఈ కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ మహిళ నాయకులు రూడి రవణమ్మ ముష్య నానమ్మ పాంగి విజయలక్ష్మి పార్టీ జిల్లా నాయకులు కుంభీడి చిన్నబాబు పాల్గొన్నారు.

## తలారిసింగిలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



పాడేరు,జనవరి8,ప్రభాతవార్త

పాడేరు మండలం చింతల వీధి పంచాయతీలో తలార్ సింగ్ గ్రామంలో బూత్ నెంబర్ 271 పరిధిలో పాడేరు నియోజక వర్గం తెలుగు యువత అధ్యక్షులు డప్పోడి వెంకటరమణ ఆధ్వ ర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది. దీనికి ముఖ్యఅతిథిగా పాడేరు నియోజకవర్గం పరిశీలకులు రాజమండ్రి నారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ సాలెబు అప్పలకొండ ఇంటింటికి వెళ్లి 6 గారంటీ పథకాలు వివరించి ఎన్రోల్మెంట్ చేయడం జరిగింది. రాజమండ్రి నారాయణ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ రిజిస్ట్రేషన్ ఈనెల పదో తేదీలోగా చేసుకోవాలని కావునా క్లస్టర్లు ఇన్చార్జిలకు, యూనిటీ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లతో త్వరగా చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## అమ్మవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు సిఎం రమేష్

### అలయ మర్యాదలతో స్వాగతం



పాడేరు,జనవరి 8,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్యప్రజల ఇలవెల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని రాజ్యసభ సభ్యులు సిఎం రమేష్, మాజీ ఎమ్మెల్సీ మాధవ్‌తో కలిసి అమ్మవారిని సోమవారం దర్శించుకున్నారు. తొలిసారిగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన రాజ్యసభ సభ్యులు రమేష్‌కు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో వారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, బిజెపి నాయకులు చేతుల మీదుగా అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మాజీ ఎమ్మెల్సీ మాధవ్,బిజెపి నాయకులు కురుసా ఉమామహేశ్వరరావు, కురుసా రాజారావు,కూడా కృష్ణారావు,సళ్ళా రామకృష్ణ,పాత్రుడు,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌతమి పాఠశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



పాడేరు,జనవరి8,ప్రభాతవార్త

పాడేరు శ్రీ గౌతమీ పాఠశాల విద్యాసంస్థల్లో స్కూల్ యాజ మాన్యం విద్యార్థిని, విద్యార్థులతో అంబరాన్ని అంటేలా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు సాంప్రదాయబద్ధంగా కనుల విందుగా జరుపుకోవడం జరిగింది. ముందుగా స్కూల్ చైర్మన్ పి.మాణిక్యం, ప్రిన్సిపాల్ వెంకట శివ సాంప్రదాయ పిండి వంటలతో హారతులు వెలిగించి, పూజా కార్యక్రమాలతో భోగి మంట పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్‌లో ప్రతి పండగ జరుపుకుంటామని, అందులో భాగంగానే సోమవారం సంక్రాంతి సంబరాలు కనులవిందులుగా పూజా కార్యక్రమాలు చేసి, భోగిమంట వేయడం జరిగింది. స్కూల్ యాజమాన్యం, సాంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థులు, సాంస్కృత కార్యక్రమాలు, డాన్సులతో ఉత్సవంగా జరుపుకోవడం జరిగింది. స్కూల్లో క్రిస్టియన్, హిందువు పండుగ ఏ పండుగ అయినా స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులతో, కలసి ప్రతి పండగ జరుపు కుంటామని, ఇది మా స్కూలు ప్రత్యేకత అని మా విద్యాసంస్థల్లో విద్యార్థిని, విద్యార్థులతో సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం, ఎంతో ఆనందంగా ఉందని స్కూల్ యాజమాన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉద్యోగుల తొలగింపు నోటీసు వెనక్కి తీసుకోండి : ప్రజా సంఘాల డిమాండ్



అరకులోయ, జనవరి 8, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతున్న 140 మంది కేజీబీవీ ఉద్యోగులకి ప్రభుత్వం ఇచ్చిన టెర్మినేషన్ నోటీసులును తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిఐటియు, గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అరకులోయ లో నోటీసులు దగ్ధం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ కార్మికులు ఉద్యోగుల పట్ల మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. పెరిగిన ధరలకు అనుగుణంగా చట్ట ప్రకారం కనీస వేతనాలు అడగడం తప్పేంటని ప్రశ్నించారు. సమ్మె చేయడం కార్మికుల హక్కు అని అన్నారు. జగన్ కార్మికులు, చిరు ఉద్యోగులు జోలికి వెళ్లి తన గొయ్యిన తనే తవ్వుకుంటున్నారన్నారు. కేజీబీ ఉద్యోగులకు కార్మిక సంఘాలు, గిరిజన సంఘాలు అండగా ఉంటాయని, హక్కుల కోసం ధైర్యంగా బెదరకుండా పోరాడా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు సింహాద్రి, కే మగ్గన్న, ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు జి.బుజ్జిబాబు, రాము, ఆదివాసి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు జోషి తదితరులు పాల్గొన్నారు.

### జీకేవీధిలో వైసీపీ ముఖ్య నాయకులతో

## నూతన పాడేరు సమన్వయ కర్త ఎంవిఆర్ పరిచయ కార్యక్రమం

### పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి : మత్స్యరాస విశ్వేశ్వర రాజు



గూడెంకొత్తవీధి, జనవరి 8, ప్రభాతవార్త

పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త నూతనంగా ఇం చార్జ్‌గా నియమితులై మొట్టమొదటిసారిగా జికేవీధి మం డలంలో అడుగు పెట్టిన సందర్భంగా మండల నాయ కులు విశ్వేశ్వరరాజుకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా మండల కేంద్రంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో విశ్వేశ్వరరాజు నాయకులతో మాట్లాడుతూ జికేవీధి మండలంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కూడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉండాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేసినా ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికె సాధ్యమయ్యిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ మండలంలో నుండి ఎమ్మెల్యే అభ్యర్థికి, పార్లమెంట్ అభ్యర్థికి మంచి మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులు అందరూ సమన్వయంతో కార్యకర్తలను కోరారు. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, మండల సర్పంచులు పోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ, అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మాజీ జెడ్పీటీసీ మచ్చెల మత్స్యరాజు, మాజీ ఎంపీపీ వంతల బాబురావు, వైస్ ఎంపీపీ లు, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, స్థానిక ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, కొయ్యూరు మండల పిఎసిఎస్ ఛైర్మన్ సూరిబాబు, డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు, మరియు జీకేవీధి మండలం 16 పంచాయితీల సర్పంచులు ఎంపీటీసీలు వైస్ సర్పంచులు వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు పార్టీ సీనియర్ నాయకుల, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గాయపడిన ఉపాధ్యాయుడికి యూటిఎఫ్ ఆర్థిక సహాయం



వి.ఆర్.పురం, జనవరి 8, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇప్పూరు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పనిచేస్తు, రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్ అదుపుతప్పి పడిపోయి, కాకినాడ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న, ఉపాధ్యాయుడు ముర్లా శ్రీనివాస్ రెడ్డికి యూటిఎఫ్ నాయకులు రూ.32,500లు ఆర్థిక సహాయాన్ని అందించారు. గాయపడిన శ్రీనివాస్ రెడ్డికి మెడ నరాలు చిట్లిన కారణంగా కాళ్లు, చేతులు కదలికలు లేవని తెలిసింది. తమ సహచరుడి పరిస్థితి తెలుసుకున్న ఉపాధ్యాయులు సోమవారం తమ వంతుగా, తక్షణ సహాయంగా పై మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ నాగేశ్వరావు, మండల అధ్యక్షులు కె. వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎన్.జగదీష్, మండల సహ అధ్యక్షులు ఓ.మంగా రావు రెడ్డి, మండల కోశాధికారి ఎం.బాబు, మండల కార్యదర్శి ఎన్.రామకృష్ణ, కాంప్లెక్స్ కార్యదర్శి ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా నక్క వెంకన్న...



ఎటపాక, జనవరి 8, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా నక్క వెంకన్న నియామకం పట్ల మండల వాసులు నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాల్గవ సారి మండల అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకు సోనియా గాంధీని, రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ,అలాగే ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఏపీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు పిసిసి డెలిగేట్ హబీబ్ మొదలగు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం నాయకులను కార్యకర్తలను సమన్వయంతో ముందుకు తీసుకువెళతానని అన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నర్సీపట్నం,జనవరి 8, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సోమవారం పలువురు బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపాలిటీలోని 4వ వార్డుకు చెందిన నక్కా శ్రీనివాస్‌కు 2లక్షలు, గచ్చపువీధికి చెందిన రుత్తల భాస్కర్ రావు కుటుంబానికి 3లక్షలు మొత్తం 5 లక్షల చెక్కులను అందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ పాల్గొన్నారు.

## సచివాలయాల్లో అంబేద్కర్‌కు నివాళి అర్పించాలి

### ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు ప్రతీ సచివాలయాల్లో అంబేద్కర్ కు నివాళి అర్పించాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉ మాశంకర్ గణేష్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 19న విజయవాడలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవం జరగనుందన్నారు. రూ.400 కోట్లతో 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడ మ్యూజియం, మినీ థియేటర్, ఫుడ్ కోర్టు తదితరవి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విగ్రహావిష్కరణను పురస్కరించుకొని నర్సీపట్నం నియోజకవర్గంలోని అన్ని సచివాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులు బకాయిలు చెల్లించాలి



నర్సీపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ రెండు నెలలు, సెక్యూరిటీ గార్డ్ లకు 3నెలలు బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణడిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో కార్మికులు సమావేశం ఉదయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్‌వి.రమణ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు వలె ఆసుపత్రి కార్మికులకు కనీస వేతనం 21 వేలు అములు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎల్వి. రమణ, సలహా దారులుగా పల్ల ఉదయ్, బాబురావు, అధ్యక్షులుగా రాజాన అప్పలరాజు, కార్యదర్శిగా కర్రి, పార్వతి, కోశాధికారిగా పొనగంటి వరలక్ష్మి, ఉపాధ్యక్షులు పి.సత్యవతి సహాయ కార్యదర్శి బండారు మల్లేశ్వరి, కార్యవర్గ సభ్యులుగా వడ్డాది, సోమేశ్వ రరావు, బొబ్బిలి, అప్పలనాయుడు, కె.లక్ష్మి, సిహెచ్. లావణ్య ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ, ఏఐటీయూసిరాష్ట్ర సమితి సభ్యులు ఎల్‌వి.రమణ, ఏఐటీయూసీ నాయకులు వాయిబోయిన శేఖర్, అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులు వినూత్న నిరసన



నర్సీపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలంటూ నర్సీపట్నంలో సోమవారం మున్సిపల్ కార్మికులు వినూత్నంగా నిరసన తెలిపారు. వేప కొమ్మలను కట్టుకొని ర్యాలీ నిర్వహించి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అక్కడ గడ్డి తింటూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు 14రోజుల నుండి సమ్మె కొనసాగిస్తున్నారన్నారు. వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కరోనా సమయంలో పని చేసిన కార్మికులు విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ బేసిక్ లో పని చేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలన్నారు. తక్షణమే వీరి డిమాండ్లు పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు శ్రీను, బుర్ర ప్రసాదు, కుమారు, లక్ష్మీ, పాల్గొన్నారు.

## జగన్ పేదల నేస్తం

### ఒక్క ముంచంగిపుట్టు మండలానికే నెలకు రూ.2 కోట్ల పెన్షన్ల రూపంలో అందజేత -నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, జనవరి 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతనంగా పెంచిన పెన్షన్లను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి దశలవారీగా రూ.3వేల వరకు పెన్షన్ పెంచుకుంటూ పోతామన్న మాటకు కట్టుబడి ఈ రోజు ఆ మాట నిలబెట్టుకున్నా రన్నారు. నూతన పెన్షన్ పెంపుపై హర్షం వ్యక్తం అవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాగితాలకే పరిమితం చేసిన గత ప్రభుత్వాలు, పార్టీలకు అతీతంగా మానిఫెస్టోనే భగవద్గీతగా భావించి నేడు అమలు చేసి చరిత్ర సృష్టించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. భారతదేశ చరిత్రలోనే ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసినటువంటి ఏకైక వ్యక్తిగా నిలిచిపోయారన్నారు. ఒక్క ముంచంగిపుట్టు మండలానికి వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద రెండు కోట్ల రూపాయలు ప్రభుత్వం ప్రతినెల అందిస్తుందని ఈ లెక్కన సంవత్సరానికి రూ.24 కోట్లను ఖర్చు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ మండలంలో 6426 మందికి పెన్షన్లు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. నూతనంగా ముంచంగిపుట్టు మండలానికి 22 పెన్షన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వైఎస్సార్ పెన్షన్ కానుకతో అవ్వ తాతల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని వారి కష్టాలను, ఆలనాపాలన చూసే మనవడిగా జగన్మోహన్ రెడ్డి నిలిచిపోయారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాలనలో చేస్తున్నటువంటి జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జునరావు, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, సుజన కోట సర్పంచ్ రమేష్, ఏనుగు రాయి సర్పంచ్ నర్సింగ రావు, జేసీ ఎస్ జిల్లా కన్వీనర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జగబంధు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదరం, జల్లిపల్లి మూర్తి, జయదేవ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండలంలో 28వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె

ముంచంగిపుట్టు, జనవరి 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం 28వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె శిబిరంలో ఎస్మా చట్టం పత్రాలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాధ్, ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు ఎంఎం శ్రీను మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలను వేధింపులకు గురిచేస్తూ వైసీపీ ప్రభుత్వం తీసుకొ వచ్చిన ఎస్మా చట్టం వెంటనే రద్దు చేసి, న్యాయ మైనా సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తలకు ఉద్యోగ భద్రత, వేతనాలు పెంపు కొత్త కాదు, ఉద్యమాలు చేస్తున్నపుడు ప్రభుత్వం విధించిన నిర్బంధాలు ఎదురుకొని విజయాలను సాధించిన సందర్భాలు ఉన్నాయి,అందుకు ప్రభుత్వం సామరస్యంగా వ్యవహారించి సమస్య పరిష్కారం చేసే సమ్మె విరమింపజేయాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే అన్ని పార్టీలు,ప్రజా సంఘాలు కలుపుకొని ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు జరుగుతుంది. ఇందులో అంగన్వాడీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కాంతమ్మ, ఎస్.ఈశ్వరమ్మ, పార్వతి, సుజాత, భవాని, మొంగ్లి, కళ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, జనవరి 8, ప్రభాతవార్త

గిరిజన గ్రామాల్లో మౌళిక వసతులు కల్పనే ధ్యేయంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండలం సుజన కోట పంచాయతీ గొడ్డుపుట్టు గ్రామంలో రూ.5లక్షలతో నిర్మాణం కానున్న సీసీ రోడ్డు పనులకు సుభద్ర సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన గ్రామాలను మండలానికి, జిల్లాలకు అనుసంధానం చేస్తూ అత్యంత వేగవంతంగా రహదారుల నిర్మాణం చేయడం జరుగుతుందని చెప్పారు. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ఈ నాలుగున్నరేళ్ళ కాలంలో అత్యధికంగా రహదారుల నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి పల్లెకు రహదారి నిర్మించేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని తెలిపారు. ప్రభుత్వం ఒకపక్క సంక్షేమానికి మరోపక్క అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తుందని సుభద్ర వెల్లడించారు. ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. గిరిజన గ్రామాలు ఎదుర్కొంటున్న తాగునీటి రహదారి సమస్యలను త్వరతగతిన పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుజన కోట సర్పంచ్ రమేష్ ఎంపీపీ సీతమ్మ, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, ఏనుగు రాయి సర్పంచ్ నర్సింగ రావు, జేసిఎస్ జిల్లా కన్వీనర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జగబంధు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదరం, జల్లిపల్లి మూర్తి, జయదేవ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### సర్వ శిక్ష అభియాన్, కెజిబివి ఉద్యోగాలకు తొలగిస్తూ జారి చేసిన

## జీఓ కాపీని దగ్ధం చేసిన సిఐటియు, ఆదివాసీ గిరిజన సంఘం



ముంచంగిపుట్టు, జనవరి 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం సర్వ శిక్ష అభియాన్, కెజిబివి ఉద్యోగాలకు తొలగిస్తూ జారి చేసిన జీఓ కాపీ సీఐటీయూ, ఆదివాసీ గిరిజన సంఘం దగ్ధం చేశారు. సీఐటీయూ, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పి.భీమరాజు, ఎంఎం శ్రీను మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం తమకు రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని నాలుగు న్నర సంవత్సరాల పాటుగా అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళిన సమస్య పరిష్కారం చేయలేదు. దానితో గత్యంతరం లేక 20 రోజుల పాటు సమ్మె చేస్తున్న ఉద్యోగులకు తొలగిస్తూ జీఓ నంబర్ 2 జారీ చేయడం దారుణమని అందుకు ప్రభుత్వం సామరస్యంగా ఉద్యోగస్తులు సమస్యలు పరిష్కారం చేయాలని లేనిచో భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని ఇందులో లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాధ్, జర్రెల ఉప సర్పంచ్ వి గణపతి, ఆదివాసీ మహిళ సంఘం అధ్యక్షురలు ఎస్.విజయ పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

యలమంచిలి, జనవరి 8, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధి మండలం పరిధిలో గల ప్రభుత్వ పాఠశాల లో ప్రైవేటు పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి పండుగ ఆవశ్యకతను తెలియజేసే విధంగా పిల్లలతో ముగ్గులు పోటీలు గాలిపటాలు బొమ్మలకొలువు సాంప్రదాయ దుస్తులు వేషాలు ధరించి భోగిమంటలు వేశారు. విద్యార్థులతో సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా కోలాటంతో పాటు సంక్రాంతి పాటలతో అందర్నీ మెప్పించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రిషికేశ్ దాస్ మాట్లాడుతూ మన సాంప్రదాయాలను సంస్కృతిని ప్రతి తరం కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భీందత్తు అసిస్టెంట్ శ్రీనివాస ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలక్ష్మి ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ శాంతి ఏవో ప్రకాష్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా హాకీ జట్టు ఎంపిక....



యలమంచిలి, జనవరి 8, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఆదివారం జిల్లాస్థాయి హాకీ జట్టునుఎంపిక చేశారు. సోమవారం జిల్లా జట్టు ఎంపికైన జట్టు తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొనేందుకు సోమవారం బయలుదేరింది. ఆంధ్ర రాష్ట్ర 14వ హాకీ టోర్నమెంట్‌కు అనకాపల్లి జిల్లా జట్టు ఎంపిక పూర్తయినట్లు అనకాపల్లి హాకీ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈనెల 9,10 తేదీల్లో తిరుపతిలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటారు. జట్టు సభ్యులు ఆర్ఎంఎస్ దత్తాత్రేయ, సరూప్ కుమార్, ఏ వెంకటేష్. టి.నాగగణేష్, బంగారు గణేష్ (గోలి కే.తేజ, సిహెచ్ చరణ్, ఎం.వెంకటేష్. జె.భానుప్రసాద్, పి.జగదీష్. కె మహేష్. బి రామ్‌చరణ్ స్వామి, జి.రాజ్‌కుమార్, కె.మనోజ్, ఎస్ ప్రణీత్. పి భరత్, కె సూర్య గణేష్‌లు ఎంపికయ్యారు. మల్ల రూపేష్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారు.

## పండుగ వేళ అందని జీతాలు

పీఎం పాలెం, జనవరి 8, ప్రభాతవార్త

నేషనల్ హెల్త్ మిషన్ కాంటాక్ట్ ఉద్యోగులకు సంక్రాంతి పండగ దగ్గర పడుతున్నా డిసెంబర్ నెల జీతాలు 8వ తేదీ అయినా ఇంకా రాష్ట్ర ప్రభుత్వం వారు ఖాతాలో జమ చేయలేదు. రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న 26 వేల మంది 186క్యాడర్లో పనిచేస్తున్నారు. సంక్రాంతి పండక్కి నాలుగు రోజులు ఉండగా ఇంకా జీతాలు అందకపోతే ఉద్యోగస్తులు ఏ విధంగా పండగ చేసుకోగలరు మా కుటుంబ సభ్యులు సంతోషాలు ఏ విధంగా నింపగలరు అని ఉద్యోగస్తులు ఆందోళన చెందుతున్నారు. విశాఖపట్నం జిల్లాలో 150 మంది నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్నారు వెంటనే జీతాలు వారి వారి ఖాతాలో జమ చేయవలసిందిగా యునేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు ఉద్యోగాల యూనియన్ నాయకులు ఎంవీవీ గోపీనాథ్, వి.వీరబ్రహ్మం కోరుతున్నారు.

## డిప్లొమా మెకానికల్, ఎలక్ట్రికల్ గ్రాడ్యుయేట్ల కోసం సుజ్లాన్ గ్లోబల్ సర్వీసెస్ వాక్-ఇన్ డ్రైవ్

పీఎం పాలెం, జనవరి 8, ప్రభాతవార్త

జీఐసీఈ విశాఖపట్నం డిప్లొమా మెకానికల్, ఎలక్ట్రికల్ గ్రాడ్యుయేట్ల కోసం సుజ్లాన్ గ్లోబల్ సర్వీసెస్ వాక్-ఇన్ డ్రైవ్‌ను నిర్వహిస్తుంది. జీఐసీఈ విశాఖపట్నంలో సోమవారం సుజియాన్ గ్లోబల్ సర్వీసెస్ లిమిటెడ్ 2022-2023 డిప్లొమా మెకానికల్, ఎలక్ట్రికల్ పాస్‌అవుట్‌ల కోసం అలాగే అనుభవజ్ఞులైన నిపుణుల కోసం వాకిన్ డ్రైవ్ నిర్వహించింది. మొత్తం 187 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. వ్రాసిన, సాంకేతిక ఇంటర్వ్యూ రౌండ్లు కొనసాగాయి. ఆసక్తి గల అభ్యర్థులకు మరో అవకాశాన్ని కల్పిస్తూ మంగళవారం కూడా డ్రైవ్ కొనసాగుతుంది. సెషన్‌లు 9గం.నుండి 5గం.వరకు కొనసాగుతాయి. పాల్గొనేవారు ఎంపిక ప్రక్రియకు హాజరు కావడానికి అనుమతిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లను తీసుకురావాలని, నిర్దేశించిన వేదిక వద్ద వాక్-ఇన్ డ్రైవ్‌కు హాజరుకావాలని ఆహ్వానించబడ్డారు.

## ఘనంగా ప్రారంభమైన జాతీయ యువజనోత్సవాలు

మాధవధార, జనవరి 8, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో జాతీయ జాతీయ యువజన ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 8వ తేది 12 వరకు ఈ వేడుకలు నిర్వ హించనున్నారు. ఈ కార్యక్రమంలో 2(ఎ) గర్ల్స్ బెటాలియన్ ఎన్.సి.సి విజయనగరం, కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఉపేంద్ర ముఖ్యఅతిథిగా విచ్చేసారు. 100 మంది ఎన్.సి.సి కాడెట్స్ పాల్గొని స్వామి వివేకానందుని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్నల్ గోపేంద్ర మాట్లాడుతూ స్వామి వివేకానందుని సూక్తులను గుర్తు చేశారు. మనలని తీర్చిదిద్దేది మన ఆలోచనలే కెరటం నాకు ఆదర్శం లేచిపడుతున్నందుకు కాదు పడిన లేస్తున్నందుకు చెప్పారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణరావు మాట్లాడుతూ నేటి యువత రేపటి భవిష్యత్తుకు మార్గదర్శకం అని కొనియాడారు. ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి వివేకానందుని ఆచార వ్యవహారాలు ఇప్పటి యువత ఆచరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి క్యాడెట్‌లకు ర్యాంక్ వేడుక నిర్వహించారు. వ్యాసరచన, ప్రసంగం వంటి పోటీలను నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు. గాజులరేగ గ్రామం వరకు ప్లకార్డులతో స్వామి వివేకానందుని నీతి సూక్తులను ప్రజలకు మార్గ దర్శక సూత్రాలని చెబుతూ ఎన్సిసి క్యాడెట్లు ర్యాలీలో పాల్గొన్నారు. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, కళాశాల సంచాలకులు డా.మజ్జి శశి భూషణ రావు, డా.ఎం. సాయిదేవమని, సుబేధర్ మేజర్ పరేశ్వర్ సింగ్, బి.ఎస్.బొడెలే, కెప్టెన్ ఎం.సత్యవెని, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, లెఫ్టినెంట్ ఎస్.ప్రశాంత్, సి.ఎస్.ఒ. కె.సత్యనారాయణ, ఎన్.సి.సి కాడెట్స్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

### శిబిరం వద్ద ఉన్న కరెంట్ స్థంభంకు అంటించిన జిఒ



పాడేరు,జనవరి8,ప్రభాతవార్త

అంగన్‌వాడీలు సమ్మె విరమించి విధుల్లో చేరాలని 28వ రోజు దీక్ష శిబిరం వద్దకు పాడేరు ఐసిడిఎస్‌ప్రాజెక్టు అధికారిణి ఝాన్సీ సూపర్ వైజర్‌తో వచ్చి ఎస్మా చట్టం ఉత్తర్వులు ప్రభుత్వం తీసుకువచ్చిందని విధుల్లో చేరాలంటూ పిఒ తీసుకువచ్చిన జిఒ కాఫీని అంగన్‌వాడీలకు ఇవ్వడానికి ప్రయత్నించగా దానిని తిరస్కరించడంతో గత్యంతరం లేక సమ్మె శిబిరం వద్ద ఉన్న కరెంట్ స్థంభానికి అంటించి పిఒ ఝాన్సీ వెళ్లిపోయారు.విధుల్లో చేరకపోతే తొలగిస్తామని హెచ్చరిస్తూ వెళ్లి పోయారని అంగన్‌వాడీలు పేర్కొన్నారు.అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకూ విధుల్లో చేరే ప్రసక్తే లేదని ఎస్మా ఉత్తర్వులు ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి భాగ్యలక్షి ,చిన్నారి,దేవి,భాగ్య,జయ, అంబిక, సత్యవతి, వెంకటలక్ష్మి,లక్ష్మి,భారతి,విమల,సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన టిడిపి కార్యకర్తకు ఆర్థిక సహాయం

జగదాంబ, జనవరి 8, ప్రభాతవార్త



జివిఎంసి పరిధిలోగల 55వ వార్డు ధర్మానగర్‌లో నివసిస్తున్న టిడిపి సీనియర్ కార యకర్త బి.సహదేవ అకాల మరణంచెందడంతో వారి కుటుంబాన్ని వార్డు కారొ ్పరేటర్ అభ్యర్థి డా.ఈతలపాక సుజాత సోమవారం ఉదయం పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5000లు అందచేసారు. వార్డు అధ్యక్షులు జి.వీరుబాబు ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు, ఈ.ఈశ్వరరావు, ఎం.దేవి, బూత్ కన్వీనర్, కె.సత్యకుమార్, జి.నాగరాజు, జె.రామకృష్ణ,జె.ప్రకాష్, పి.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

### మహిళలకు 50శాతం రిజర్వేషన్స్ అమలు చేసిన జగన్ శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

విశాఖసిటీ, జనవరి 8 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలో ఉన్న మహిళ విభాగం సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా పార్టీ కారాలయంలో సోమవారం సమావేశం నిర్వహిచారు. ఈ మేరకు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఈ నాలుగున్నర సంవత్స రకాలంలో మహిళలకు ఎంతగానో ప్రాధాన్యత ఇచ్చారని చెప్పరు. పదవుల్లో ,పథకాల్లో ,పాలసీల్లో అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని చెప్పారు. మహిళ లలో నామినేటెడ్ పదవుల్లో 50శాతం రిజర్వేషన్స్ ఇవ్వడానికి సంకల్పించారని తెలిపారు. దీని కోసం అసెంబ్లీ లో ఏకంగా చట్టం తీసుకొచ్చారని రాజ్యాంగం ఇచ్చిన పదవుల కంటే జగన్ మహిళల కోసం ఎక్కువ పదవులు ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్సీ డిప్యూటీ చైర్మన్ తో సహామంత్రి మండలిలో ఎమ్మెల్సీ ఇలా మహిళలకి అగ్ర తాంబూలం ఇచ్చారని ఇళ్ళ పట్టాలు ,సంక్షేమ పథకాలు మహిళల పేరు మీదే ఇచ్చారని మహిళలకి ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా పాటించారని తెలిపారు. ఎన్నికలకు ఇంకా మూడు నెలలే ఉందని కాబట్టి రానున్న రోజుల్లో మన మహిళ విభాగం మరింత బలోపేతం చేసి ముఖ్యమంత్రి మహిళలకి చేసిన మంచిని ,మేలుని గ్రామాల్లో గ్రౌండ్‌లెవెల్ లో ప్రజలకు తెలియజేయాల్సి న అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, రాష్ట్ర మహిళా వైస్‌ప్రెసిడెంట్ మంతెన మాధవివర్మ, స్టేట్ అఫీషియల్ స్పోక్స్ పర్స న కొలగట్ల శ్రావణి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ శ్రీదేవివర్మ పాల్గోన్నారు.

## మనసు దోచుకునే అందమైన వైజాగ్ బీచ్‌లు



విశాఖపట్నం, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అందమైన నగరం విశాఖపట్నం, ఈ నగరానికి వాణిజ్యపరంగానే కాక పర్యాటకంగానూ ప్రత్యేక స్థానం ఉంది. సెలవు రోజులను సరదాగా గడిపేందుకు ఇది సరైన గమ్యస్థానం. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా దేవ, విదేశీ టూరిస్టులు కూడా ఏటా అధిక సంఖ్యలో విశాఖ సందర్శనకు వస్తూ ఉంటారు. విశాఖ నగరాన్ని వైజాగ్ అని కూడా పిలుస్తారు. విశాలమైన సాగరతీరం, ఎత్తైన కొండలు, ఉద్యాన వనాలు, నోరూరించే ఆహారపదార్థాలు,షాపింగ్, నైట్ లైఫ్ ఇలా పర్యాటకులకు దొరకనిదంటూ ఏదీ ఉండదు. విశాఖపట్నం వచ్చి ఇక్కడి ప్రముఖ బీచ్‌లను సందర్శించకపోతే మీరు చాలా మిస్ అయిన వారు అవుతారు. తెల్లవారు జామున వాకింగ్ మొదలుకొని సాయంత్రం వేళ సేద తీరే వరకూ సందర్శించాల్సి నవి అనేక బీచ్‌లు ఇక్కడ ఉన్నాయి. ఇవి వినోదాన్ని పంచడంతోపాటు మీలో కొత్త ఉత్సా హాన్ని నింపుతాయి. కాబట్టి ఆలస్యం లేకుండా ఆ బీచ్ ప్రదేశాలు ఏమిటీ? ఎక్కడ ఉన్నాయి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆర్.కె.బీచ్ .... అందమైన, సుందరమైన బీచ్...

రామకృష్ణ మఠం ఈ బీచ్‌కు సమీపంలో ఉండడం వలన రామకృష్ణ బీచ్ అనే పేరు వచ్చింది. దీనిని ఆర్.కె.బీచ్ అని కూడా పిలుస్తారు. నగరానికి వచ్చే పర్యాటకులు మొట్ట మొదట ఆకర్షించే బీచ్ ఇదే. దీనిని సందర్శించిన తరువాతే పర్యాటకులు విశాఖలో తమ ట్రిప్ మొదలుపెడుతుంటారు. సాయంత్రం వేళ జనసందోహాలతో ఈ బీచ్ కోలాహలంగా ఉంటుంది. నగరంలో బాగా అభివృద్ధి చెందిన బీచ్‌లలో ఇది ఒకటి. ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లతో పాటు పార్క్‌లు, మ్యూజియంలు, వంటి అనేక పర్యాటక ఆకర్షణలు ఇక్కడ ఉంటాయి. పొడవైన ఈ బీచ్ రోడ్డులో సైకిల్ రైడ్ చేసే వీలుంది. మొబైల్ యాప్ ద్వారా ఈ సైకిళ్లకు కొంత రుసుము చెల్లించి రైడ్‌కు వెళ్లవచ్చ్చు. తొలిసారి సందర్శించే వారికి ఫ్రీ రైడ్ కూడా ఉంటుంది. బీచ్ దృశ్యాలను చూస్తూ రాత్రి బస చేయాలనుకునే పర్యాటకుల కోసం బీచ్ రోడ్డులో అనెక హోటళ్లు అందుబాటులో ఉన్నాయి.

### అందాలకు నిలయం ... రుషికొండ బీచ్....

ఆర్.కె.బీచ్ నుంచి 11.5 కి.మీ. దూరంలో రుషికొండ బీచ్ ఉంటుంది. నగరానికి కాస్త దూరంగా పచ్చదనం మధ్య లేతనీలి రంగులో కనిపించే ఈ బీచ్ దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి. పారాగ్లైడింగ్ స్పీడ్ బోట్ రైడింగ్‌తో పాటు అనేక వాటర్ స్పోర్ట్స్ ఇక్కడ టూరిస్టులకు అందుబాటులో ఉంటాయి. స్నేహితులు లేదా ప్యామిలీతో కలిసి ఇక్కడ సరదాగా సమయాన్ని గడపవచ్చు. విదేశీ పర్యాటకుల తాకిడి కూడా ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. టూరిస్టులు బస చేసేందుకు వీలుగా అనేక కాటేజీలు, హోటళ్లు అందుబాటులో ఉంటాయి. సాయంత్రం వేళ రుషికొండలో ప్రకృతి దృశ్యాలు ఎంతో రమణీయంగా అనిపిస్తాయి.

### యారాడ బీచ్... యమ అదుర్స్...

ఆర్.కె.బీచ్ నుంచి 22 కి.మీ దూరంలో యారాడ బీచ్ ఉంటుంది. విశాఖ పర్యటనకు వచ్చే టూరిస్టులు తప్పక చూడవల్సి న బీచ్‌లలో ఇది ఒకటి. విశాఖ నుంచి యారాడ మధ్య ప్రయాణం పర్యాటకులకు ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఇక్కడికి చేరుకోవాలంటే యారాడ కొండ ఎక్కి దిగాల్సి ఉంటుంది. ఈ ఘాట్ రోడ్డు ప్రయాణం, అక్కడి నుంచి కనిపించే సాగర తీర దృశ్యాలు ఎంతో మనోహరంగా ఉంటాయి. ఇక్కడ పర్యాటకులకు నచ్చిన ఆహార పదార్థాలు చాలా తక్కువగా లభిస్తాయి. కాబట్టి కావాల్సి న స్నాక్స్, భోజనం మంచి నీటిని మీ వెంట తీసుకెళ్లడం మంచిది. మీ ప్రియమైన వారితో ఏకాంతంగా గడిపేందుకు యారాడ ఎన్నో సుందర దృశ్యాలను ఆవిష్కరిస్తుంది.

### భీమిలీ బీచ్ అంటే నే బే ఆఫ్ బెంగాల్...

ఆర్.కె.బీచ్ నుంచి భీమిలీ బీచ్ రోడ్డు గుండా 27. కి.మీ ప్రయాణించి ఇక్కడికి చేరుకోవాలి. బే ఆఫ్ బెంగాల్‌లో గొస్తనీ నది కలిసే దృశ్యాలు భీమునిపట్నం బీచ్‌లో పర్యాటకులను ఎంతో ఆకట్టుకుంటాయి. చారిత్రక నేపథ్యంలో ఉన్న భీమిలీలో ఎన్నో పర్యాటక ఆకర్షణలు ఉన్నాయి. 17వ శతాబ్ధం నాటి కోటలు, సమాధులు డచ్ కాలం నాటి వైభవాన్ని కళ్లకు కడతాయి. ఇక్కడి పావురాల కొండపై బౌద్ధమత ఆనవాళ్లతో పాటు లైట్ హౌస్ సందర్శన ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. మత్స్యకారుల జీవన విధానాన్ని అతి దగ్గరగా ఇక్కడ చూడవచ్చు.

### షూటింగ్‌లకు నిలయం ... గంగవరం బీచ్ ...

ఆర్.కె.బీచ్ నుంచి గాజువాక వయా సింధియా మార్గంలో 28 కి.మీ దూరంలో గంగవరం బీచ్ ఉంటుంది. దీనికి సమీపంలో ఉండే పోర్టు ప్రాంతం నగరంలో ఎంతో ప్రసిద్ధి చెందింది. దర్శకులు, టీవీ సీరియళ్లు, సినిమా షూటింగ్‌లకు గంగవరం బీచ్‌కు ప్రాధాన్యత ఇస్తుంటారు. ఆకట్టుకునే ప్రకృతి దృశ్యాలు, కొబ్బరి చెట్లు, తాటిచెట్లు, మధ్య స్నేహితులతో కలిసి సరదాగా ఇక్కడ సమయాన్ని గడపవచ్చు. ఈత కొట్టేందుకు ఈ ప్రాంతం అంత అనువుగా ఉండదు. కాబట్టి తీర ప్రాంతంలో సముద్రపు అలలను చూస్తూ ఆట పాటలతో కాలక్షేపం చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వండి. ఇక్కడి వాతావరణాన్ని టూరిస్టులు తప్పక ఇష్టపడతారు.

### లాసన్స్ బే బీచ్... సర్ఫింగ్‌కు అనువైన బీచ్

ప్రసిద్ధి రామకృష్ణ బీచ్ యొక్క విస్తరణగా లాసన్స్‌బే బీచ్ పరిగణించబడుతుంది. ఇది పచ్చదనంతో పాటు తెల్లని ఇసుక తెన్నెలతో నిర్మలంగా, ప్రశాంతంగాకనిపిస్తుంది. ఏకాంత సమయాన్ని గడపాలనుకునే టూరిస్టులకు ఇది సరైన ఎంపిక. ఈ అందమైన సముద్ర తీరపు జలాలు ఎంతో స్పష్టంగా ఉంటాయి. వైజాగ్‌లోని ఉత్తమమైన బీచ్‌లలో ఒకటిగా లాసన్స్‌బే బీచ్‌ను పరిగణిస్తారు. స్విమ్మింగ్, సన్‌బాత్, సర్ఫింగ్‌లను ఇది ఎంతో అనువైనది.



09-1Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:07 AM Page 1



# పెద్దిరెడ్డి, బాలయ్య ఢీ అంటే ఢీ

## ఒకేరోజు పోటాపోటీ సమీక్షలు

## హీటెక్కిన హిందూపురం రాజకీయం



**హిందూపురం, జనవరి 8 ప్రభాతవార్త:** వైనాట్ హిందూపురం.. అనే టార్గెట్‌తో బాలయ్యకు చెక్ పెట్టాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రంగంలోకి దిగగా ఈ ఎన్నికల్లో కూడా గెలిచి హ్యాట్రిక్ కొడతానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సవాల్ చేస్తున్నారు. వీరద్దరూ ఒకేసారి నియోజకవర్గంలో పర్యటిస్తుండడంతో హిందూపురం రాజకీయం సడన్‌గా హీట్ ఎక్కింది. ముఖ్యంగా హిందూపురం ఎమ్మెల్యే టికెట్ దీపికమ్మకే నని మంత్రి ప్రకటించడంతో కొందరు కార్యకర్తల్లో ఉన్న అయోమయం తొలగిపోయింది. వైసిపి రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్, విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం, హిందూపురం నియోజకవర్గాలను టార్గెట్ చేసుకుని గేమ్ ప్లాన్‌లో భాగంగానే నియోజకవర్గంలో వరుసగా 6రోజుల పాటు పెద్దిరెడ్డి పల్లెబాట పట్టారు.హిందూపురం మండలం, లేపాక్షి, చిలమత్తూరులో రెండు రోజుల చొప్పున ఆయా పంచాయతీల కేంద్రాలకు వెళ్లి క్షేత్రస్థాయి సమీక్షలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు హిందూపురం దక్షిణ మండలం ప్రాంతంలోని ఏడు పంచాయతీల్లో సదస్సులకు భారీ సంఖ్యలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావడం కనిపించింది. మంత్రి ప్రసంగాల్లో క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలపై కూడా ఫోకస్ పెట్టడం పార్టీకి ప్లస్ పాయింట్‌గా పలువురు పేర్కొంటున్నారు. కాగా గ్రూపు తగాదాలకు పేరొందిన హిందూపురం వైసిపిలో కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మధుమతిరెడ్డి హాజరు కాగా ఏపి ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ గైర్హాజరు కావడం చర్చనీయాంశమైంది. హిందూపురంలో ఎలాగైనా గెలుపు సాధించాలన్న లక్ష్యంతో మంత్రి తరుపున చిత్తూరు జిల్లా నుండి ఆరుగురు ప్రత్యేక రాజకీయ పరిశీలకులు దగ్గరుండి పార్టీ వ్యవహారాలను పర్యవేక్షిస్తుండడం ఆసక్తికంగా మారింది. మరోవైపు నాలుగు దశాబ్దాల టిడిపి విక్టరీని హా య్రిక్ గెలుపుతో కంటిన్యూ చేయాలని ఎమ్మెల్యే బాలకృష్ణ ధీమాగా వున్నారు. అందుకేమ అధికార పార్టీకి ధీటుగా వరుస సమీక్షలు సమావేశాలు నిర్వహిస్తున్నారు.

నెల రోజుల వ్యవధిలో ఇది మూడోసారి బాలయ్య పర్యటన, గత నెలలో చిలమత్తూరు, లేపాక్షి మండలాల పంచా యతీల సమీక్ష నిర్వహించి నాయకులతో విడివిడిగా మాట్లాడిన బాలయ్య పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే కోవలో సోమవారం నుండి మూడు రోజుల పాటు సదస్సులు చేపడు తున్నారు. తొలిరోజు హిందూపురం రూరల్ మండ లం నాయకులతో భేటీ అయ్యారు. స్థానిక జెవిఎస్ ఫంక్షన్‌హాల్‌లో కార్యకర్తలతో కోలాహలంగా నెల కొంది. మంగళ, బుధవారాల్లో హిందూపురం టౌన్ సమీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను ఇప్పటికే ఎమ్మెల్యే పిఎలు సురేంద్ర, శ్రీనివాస్‌రావు, ఇతర నాయకులు పూర్తి చేశారు. గత టిడిపి పాలనలోనే హిందూపురం ప్రాంత అభివృద్ధి జరిగిందని, వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడి అరాచకం రాజ్యమేలుతోందని ప్రజల్లో వ్యతిరేకత వున్నందున మరలా టిడిపి అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. హిందూపురంపై మంత్రి పెద్దిరెడ్డి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడంతో టిడిపి నాయకులు అలర్ట్ అయ్యారు.

వైసిపికి ధీటుగా ఆ పార్టీ నాయ కులు కౌంటర్ పాలిటిక్స్ అమలు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే పెద్దిరెడ్డితో ఢీ అంటే ఢీ అనేటట్లుగా పోటాపోటీ సమావేశాలు ఒకేసారి ప్రారంభించడం అటు రాజకీయ వర్గాలు ఇటు ప్రజల్లో తీవ్ర ఉత్కంఠత రేపింది. పెద్దిరెడ్డి స్కెచ్ ఫలించకుండా వుండాలంటే ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని, ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు పార్టీ నుండి చేజారి పోకుండా కాపాడు కోవాలని భావిస్తున్నారు. అలాంటి నాయకులు ఎవరెవరు వున్నారు అన్న కోణంలో ప్రత్యేక నిఘా పెట్టారు. ఏది ఏమైనా ఎన్నికలకు ఇంకా మూడు నెలల ముందే హిందూపురం రాజకీయం హీట్ ఎక్కడం, రానున్న రోజుల్లో ఇంకా హై రేంజ్‌కు చేరడం ఖాయమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



# నాగార్జునసాగర్ కుడికాలువకు నీటి విడుదల

**విజయపురిసౌత్,(పల్నాడుజిల్లా), జనవరి 8 ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువకు సోమవారం కృష్ణానది యాజమాన్య బోర్డు సభ్యుడు అజయ్‌కుమార్ గుప్తా పర్యవేక్షణలో నీటిని విడుదల చేశారు. కుడి కాలువ 5, 7 గేట్ల ద్వారా 5000 క్యూసెక్యుల నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరు మురళీధర్‌రెడ్డి, అజయ్‌కుమార్ గుప్తా పూజలు చేసి నీటిని వదిలారు. ఈ సందర్భంగా సీఈ మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ తాగునీటి అవసరాల కోసం 5 టీఎంసీల నీటిని 11 రోజులపాటు విడుదల చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఈఈలు రఘునందన్‌రావు, శివశంకర్, లింగంగుంట్ల సర్కిల్ ఎస్ఈ వరలక్ష్మి, సాగర్ ప్రాజెక్టు ఈఈ శ్రీహరి, డీఈలు మురళీధర్, వెంకటసుబ్బయ్య, జేఈలు బాబుమియా, భారతి, సాగర్ ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్ఎస్‌పిను రద్దు చయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన రైల్వే కార్మికులు

# ఎన్‌పిఎస్ రద్దు చేసేవరకు ఉద్యమం ఆగదు

## కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రైల్వే కార్మికుల పోరుబాట

## ప్రారంభమైన రిలేనిరాహార దీక్షలు

**గుంతకల్లు రైల్వే, జనవరి 8 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రైల్వేకార్మికులు పోరుబాట పట్టారు. జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి,పాతపెన్షన్‌పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలనే ఏకైక ఎజెండాతో సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజులపాటు రైల్వే కార్యాలయాలు, వర్క్‌షాపులు, డిపోలు, రైల్వేస్టేషన్ల ఎదుట, రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని పాత పెన్షన్ పథకం పునరుద్దరణ జాతీయ ఫోరం ఇచ్చిన పిలుపు మేరకు ఎన్ఎఫ్ఐఆర్, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య, జోనల్ సహాయ కార్యదర్శి భరణ్ భాను ప్రసాద్‌ల ఆదేశాల మేరకు గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని 25 బ్రాంచిలలో కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా డివిజనల్‌కార్యదర్శి కె.ప్రభాకర్ దీక్షలను ప్రారంభించిన అనంతరం ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ.. జాతీయ పెన్షన్ పథకాన్ని తక్షణం రద్దు చేసి పాతపెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ప్రస్తుతం మూడు రోజులపాటు రిలే దీక్షలు ప్రారంభించామని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం దిగిరాని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.

# గరం గరంగా అనంతపురం వైఎస్సార్సీ రాజకీయం

## 3వ జాబితాలో శింగనమల, ఉరవకొండలకు కొత్త ఇన్‌చార్జ్‌లు?

## శింగనమలకు డిఎస్పీ శ్రీనివాసమూర్తి, ఉరవకొండ వై.ప్రణయ్‌రెడ్డి ?



జొన్నలగడ్డ పద్మావతి, డిఎస్పీ శ్రీనివాసమూర్తి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి, వై.ప్రణయ్‌రెడ్డి

**అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో :** వైసీపీ అధిష్టాన వర్గం రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల మార్పులు చేర్పులు చేస్తుండటంతో అనంత రాజకీయం రసవత్తరంగా మారింది. ఇప్పటికే రెండు వెలువడ్డాయి. పలువురు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్పు చేసిన విషయం తెలిసిందే. తాజాగా 3వ జాబితా మంగళవారం లేదా బుధవారం వెలువడే అవకాశం కనిపిస్తోంది. 3వ ఇన్‌చార్జ్‌ల జాబితాలో అనంతపురం జిల్లాలోని శింగనమల శింగనమల, ఉరవకొండ శాసనసభ నియోకవర్గాలు చోటు చేసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. శింగనమల నియోకవర్గానికి జొన్నలగడ్డ పద్మావతి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. పద్మావతి భర్త ఆలూరు సాంబశివారెడ్డి రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులుగా ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వీరిద్దరు అత్యంత ఆప్తులు. రాష్ట్రప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమాలు ఎక్కడున్నా పాల్గొంటుంటారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు సాంబశివారెడ్డి సీఎంకు అత్యంత విధేయతగా ఉంటూ పలు కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు సన్నాహాలు చేస్తుంటారు. అదే సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా ఆలూరు సాంబశివారెడ్డి చొరవను చూసి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వచ్చారని చెబుతూ వచ్చారు. అయితే పలు సర్వేల ఆధారంగా శింగనమల నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి బదులు కొత్తవారికి అవకాశం ఇస్తే వైసీపీ విజయం సునాయాసంగా ఉంటుందని, వైసీపీ అధిష్టాన వర్గం పలు సర్వేల ద్వారా ఓ నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాల సామాజిక వర్గానికి చెందిన వారు. ప్రస్తుత ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి వైసీపీ అభ్యర్థిగా చేస్తే బాగుంటుందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పలు సర్వేల ఆధారంగా ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా సిట్టింగ్ ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతికి ఈ సారి ఎన్నికల్లో టికెట్టు ఇవ్వలేమని వైసీపీ అధిష్టాన వర్గం నచ్చజెప్పినప్పటికీ తమకే సీటు ఇవ్వాలని గట్టిగా కోరుతూ వస్తోంది. ఈ సమయంలో ఆలూరు సాంబశివారెడ్డి కూడా నియోజకవర్గానికి తాము చేసినసేవలను దృష్టిలో ఉంచుకుని తమకు మళ్లీ అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అయితే వైసీపీ అధిష్టాన వర్గం చిత్తూరు జిల్లాలో డిఎస్పీగా పని చేసే శ్రీనివాసమూర్తి, బుక్కరాయ సముద్రంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ కిరణ్‌కుమార్ పేర్లను పరిశీలిస్తున్నట్లు తాజా సమాచారం. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వీరిద్దరి పేర్లను పరిశీలిస్తూ.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించేందుకు కసరత్తు చేసినట్లు, 3వ జాబితాలో వీరి పేర్లు ఉండనున్నట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో డిఎస్పీగా పని చేసే శ్రీనివాసమూర్తి స్వగ్రామం పుట్లూరు మండలం కడవకల్లు అని, శ్రీనివాసమర్తి శింగనమలలో వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇటు పుట్లూరు, అటు శింగనమల ప్రాతాల్లో శ్రీనివాసమూర్తికి బంధువర్గం కూడా ఉన్నట్లు సమాచారం. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారా శ్రీనివాసమూర్తి వచ్చే ఎన్నికల్లో శింగనమల నుంచిపోటీ చేసేందుకు ఆసక్తి చూపుతూ గత కొద్ది కాలంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి స్థానంలో శ్రీనివాస మూర్తిని ఇన్‌చార్జ్‌గా నియమించే అవకాశం ఎక్కువగా ఉందని వైసీపీ పార్టీ వర్గాల బోగట్ట. ఇదే సమయంలో బుక్కరాయ సముద్రం సమీపంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహిస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్ స్వగ్రామం కూడా శింగనమల అని తెలిసింది. డాక్టర్ కిరణ్‌కుమార్ కరోనా వైరస్ వ్యాప్తి చెందక ముందు నుంచి ఆసుపత్రి నిర్వహిస్తున్నాడని, కరోనా వైరస్ వ్యాప్తి చెందిన సమయంలో బుక్కరాయ సముద్రం, శింగనమలప్రాంత వాసులకు మంచి సర్వీసు అందించారన్న అభిప్రాయం కూడా పార్టీ దృష్టికి వెళ్లినట్లు తెలియవచ్చింది.

శింగనమల సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి వచ్చే ఎన్నికల్లో తమకే అవకాశం కల్పించాలని కోరుతున్నప్పటికీ శ్రీనివాసమూర్తి డాక్టర్ కిరణ్‌కుమార్ పేర్లు తాజాగా పరిశీలనలో ఉండటం, ఇప్పటికే అధిష్టాన వర్గం ఓ నిర్ణయానికి వచ్చిందని 3వ జాబితాలో పేరు ఉంటుందని తెలుస్తోంది.

**ఉరవకొండనియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా వై.ప్రణయ్‌రెడ్డి..? :** ఉరవకొండ వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో విశ్వేశ్వర్‌రెడ్డి తనదైన శైలిలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఉరవకొండ నియోజ కవర్గంలో అసమ్మతి కార్యకలాపలు ఉన్నప్పటికీ తనదైన శైలిలో జనంలోకి వెళ్తున్నారు. గత ఎన్నికల్లో ఉరవకొండ సిట్టింగ్ ఎమ్మెల్యే, టిడిపి నేత పయ్యావుల కేశవ్ వైసీపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డిపై గెలుపొందారు. గత ఎన్నికల్లో ఉరవకొండ, హిందూపురం స్థానాల్లో మాత్రమే టిడిపి అభ్యర్థులు గెలవగా, జిల్లాలోని మిగత 12 అసెంబ్లీలు, రెండు లోక్ సభ స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు గెలిచారు. తాజారాజకీయాల పరిణామాల నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో వై.విశ్వేశ్వర్‌రెడ్డి బదులు ఆయన కుమారుడైన వై.ప్రణయ్‌రెడ్డిని బరిలో దింపితే ఎలా ఉంటుందన్న కోణంలో వైసీపీ అధిష్టాన వర్గం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో చిత్తూరు జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు అయిన భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు బదులు వారి కుమారులను ఎన్నికల బరిలోకి దింపేందుకు యువకులను ప్రోత్సహించేందుకు వైసీపి అధిష్టాన వర్గం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లుగా నియమించింది. ఈ కోణంలోనే పార్టీ కార్యక్రమాలో తండ్రితోపాటు చురుగ్గా పాల్గొంటున్న వై.ప్రణయ్‌రెడ్డిని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించి ఎన్నికల బరిలో దింపాలని వైసీపీ అధిష్టాన వర్గం భావిస్తున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో ఉండి ఇప్పటి వరకు చురుకైన రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటూ తనకంటూ ఓ ప్రత్యేకత పెట్టుకున్నారు. విద్యార్థి దశలో ఎఐఎస్ఎఫ్‌లో పని చేశారు. ఆ తర్వాత సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల్లో పని చేశారు. వైసీపీ ఆవిర్భావం నుంచి సీఎం వైఎస్.జగన్‌వెంటే విశ్వేశ్వర్‌రెడ్డి నడుస్తున్నారు.

వైసిపి అధిష్టాన వర్గంతో కూడావిశ్వేశ్వర్‌రెడ్డికి మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వై.ప్రణయ్‌రెడ్డిని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ఇది నిజమా కాదా అన్నది వేచి చూడాల్సి ంది.

# వైఎస్ మరణంపై అవాస్తవాలు ప్రచారం..

# ఎపి డిప్యూటీ సిఎంపై ఫిర్యాదు

## ఆయనపై కఠినచర్యలు తీసుకోవాలి

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి మరణంపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్న ఎపి ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామిపై కఠినచర్యలు తీసుకోవాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి హైదరాబాద్‌లోని బేగంబజార్ పోలీసు స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం ప్రమాదం కాదని సోనియాగాంధీ కారణమని ఆదివారం నారాయణ స్వామి ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో కూడా ప్రసారం కాకుండా అడ్డుకోవాలని మల్లురవి పోలీసులను అభ్యర్థించారు. వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి నికార్సైన కాంగ్రెస్ వాది అని ఆయనకు సోనియాగాంధీ నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందని చివరిశ్వాస వరకు ఆయన కాంగ్రెస్ వాదిగా బతికారని అన్నారు.

రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయాలనే ఆకాంక్షతో ఆయన కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం కృషిచేశారని తెలిపారు. వైఎస్ తుఫాను కారణంగా హెలికాఫ్టర్ ప్రమాదంలో చనిపోయారని ఆయన మృతదేహం వెతకడానికి యుద్ధవిమానాలతో అడువులు జల్లెడ పట్టించింది ఆనాటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం అని ఆయన గుర్తుచేశారు.

సోనియాగాంధీ ఆయన మృతదేహంకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయించారని రాజశేఖర్ రెడ్డికి ఇప్పటికి కాంగ్రెస్‌లో సముచిత స్థానం ఉందని ఆయన తెలిపారు. సోనియాగాంధీ ఆమె కుటుంబం కూడా వైఎస్ పట్ల ఎనలేని గౌరవ వుందని అన్నారు.

# తెలంగాణలో యూరియా కొరత లేదు

## యాసంగికి 19.24 లక్షల టన్నుల ఎరువులు

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



హైదరాబాద్‌లోని సచివాలయంలో సోమవారం అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎరువులకు ప్రధానంగా యూరియాకు ఎక్కడా కొరత లేదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4,67,788 టన్నుల మేర యూరియా లభ్యత ఉంద న్నారు. హైదరా బాద్‌లోని సచివాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి సీజనుకు గాను 19.24 లక్షల టన్నుల మేర వివిధ రకాల ఎరువులు అవసరం ఉంటుందనే అంచనాతో ప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. గత యాసంగిలో 7.01 లక్షల టన్నుల వివిధ రాకాల ఎరువులు నిల్వ ఉండగా, ప్రస్తుత సీజనుకు గాను 9 లక్షల టన్నుల ఎరువులను సిద్ధంగా ఉంచామని వెల్లడించారు.

గత ఏడాదితో పోలిస్తే ఇది 28 శాతం అధికకమన్నారు. గత యాసంగిలో ఈ సమయానికి 3.57 లక్షల టన్నులు నిల్వ ఉండగా, ఇప్పుడు 4.68 లక్షల టన్నుల మేర నిల్వ ఉంచినట్లు పేర్కొన్నారు. ముందస్తుగా రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం నెల వారీగా రాష్ట్రానికి కేటాయించిన వివిధ రకాల ఎరువులను ఉత్తర, దక్షిణ తెలంగాణ ప్రాంతాల్లో ముందుగా వేసే పంటల ప్రణాళికకు అనుగుణంగా రైతుల అవసరాల మేరకు సరఫరా చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా గ్రామీణ స్థాయి రైతాంగం వరకూ ఈ ఎరువులను సకాలంలో చేరేలా మార్క్‌ఫెడ్ చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి రఘు నందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కాటేసిన కల్తీ వరి విత్తనాలు

## భారీగా నష్టపోయిన రైతాంగం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో కల్తీ విత్తనాలతో పలువురు రైతులు భారీగా నష్టపోయారు. రాష్ట్రంలో ఎంటియు పేరుతో ఉన్న వరి విత్తనాలను సాగు చేసిన రైతులు నష్టపోయి రోడ్డున పడ్డారు. ఖమ్మం, ఆదిలాబాద్, సూర్యాపేట్, వరంగల్ తదితర ఉమ్మడి జిల్లాల్లోని పలు చోట్ల రైతులకు కొందరు ఏజెంట్లు, విత్తన వ్యాపారులు నకిలీ విత్తనాలను అంటగట్టినట్లు తెలియవచ్చింది. నాటిన రెండున్నర నెలలకే వరి కంకులన్నీ తాలుగా మారడంతో నకిలీ విత్తనాలతో మోసపోయినట్లు రైతులు గ్రహించారు. ఈ రకం వరి పంట 5 నెలల 15 రోజులకు కోతకు రావాల్సి ఉండగా, నాలుగు నెలల లోపే కోతకు వచ్చిందని పలువురు రైతులు చెబుతున్నారు. ఖమ్మం జిల్లా వైరా మండలంలోనే 400 ఎకరాల్లో కల్తీ విత్తనాలతో రైతులు ఆర్థిక నష్టాలకు గురైనట్లు కన్నీటి పర్యంతమవుతున్నారు.

# కెసిఆర్ కుటుంబాన్ని ఓడించాలని జనం ఆశించారు!

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** సిట్టింగ్ లను కొంత మంది మార్చితే ఓడిపోయే వాళ్లం కాదని కెటిఆర్ భాష్యం చెప్పు కుంటు న్నారు కానీ ప్రజలు కెసిఆర్ కుటుంబంను ఓడించాలని జనం ఆశించారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నెలరోజులుగా ప్రజలు సంతోషంగా వున్నారని నియంతల పాలన ఇక మళ్లీ కోరుకోవడంలేదని అన్నారు. కాంగ్రెస్ అప్రతిష్ట పాలైందని కెటిఆర్ అనడం విడ్డురంగా వుందని ఆయన అన్నారు. మాది జాతీయ పార్టీ అయినా రాష్ట్ర స్థాయిలో విభాగంకు తెలంగాణ ఉంది కానీ మీ పార్టీలో తెలంగాణ పదమే లేదని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ పదం మార్చి బిఆర్ఎస్ ను పెట్టి తెలంగాణ ఉనికి లేకుండా చేశారని విమర్శించారు. జిల్లాల భౌగోళిక సరిహద్దులు శాస్త్రీయంగా నిర్ణయించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు చేయాలని భావించడంలో తప్పేమి ఉందని ఆయన అన్నారు. 33 జిల్లాలను సాపేక్షంగా ఉండేలా చూస్తామని ముఖ్యమంరతి చెప్పారని ఆయన అన్నారు. సమీక్షల పేరుతో కెటిఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారు. సిట్టింగ్‌లను మార్చినా బిఆర్ఎస్‌ను ఓడించేందుకు ప్రజలు కంకణం కట్టుకొని ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబం నిరంకుశ పాలన మార్చాలని ప్రజలు భావించి మార్చివేశారు అహంకారంతో కళ్ళు మూసుకుపోయిన వీళ్ళు ఓటమి పాలైన తరువాత కూడా అసలు విషయం గుర్తించడంలేదని ఆయన ఎగతాళి చేశారు.

# హారితహారం పేరిట కోట్లు దండుకున్న కెసిఆర్ ప్రభుత్వం

## ఆటోడ్రైవర్ల నిరసన వెనుక బిఆర్ఎస్ నేత ప్రమేయం

## టిపిసిసి ఉపాధ్యక్షురాలు నేరెళ్ల శారద

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** హారితహారం పేరుతో బిఆర్ఎస్ పాలకులు గత పదేళ్ళలో కోట్ల రూపాయలు దండుకున్నారని టిపిసిసి ఉపాధ్యక్షురాలు నేరెళ్ళ శారద ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులారా మీ అవినీతి అంతా బయటికి తీస్తాం ముందున్నది ముసళ్ళ పండుగా అని ఆమె చమత్కరించారు. ఇరిగేషన్‌శాఖలో కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీటిని అదనంగా కొత్తగా ఇవ్వలేదని ఆమె ఆరోపించారు. మిషన్ భగీరథ ఉపరిత శిరోభాండగారాలు శిథిలావస్థలో వున్నాయని వాటి పక్కన ఉన్న ఆర్‌డబ్ల్యుఎస్ నిర్మించిన ఓహెచ్‌ఆర్‌లు బలంగా వున్నాయని అన్నారు. గ్రామాల్లో అవి ఎప్పుడు కూలుతాయో అనే భయంతో ఉన్నారని దుయ్యబట్టారు. పది సంవత్సరాలు అధికారంలో వుండి తెలంగాణవాసులకు కనీసం పెద్దపెద్ద సంస్థలు నిర్మించే అవకాశం కూడా కల్పించలేదని తెలంగాణ ప్రజలుకు ఏం చేశారని ఇప్పుడు మీకు తెలంగాణ వాదం గుర్తుకొచ్చిందని ప్రశ్నించారు. ప్రజలందరికి ఆరు గ్యారెంటీ స్కీములు అందుతాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అడ్డుకోవడానికి ఆటోడ్రైవర్లతో బిఆర్ఎస్ నాయకులు కలిసి కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేశారాఅని ఆమె ప్రశ్నించారు. యువతకు ఉపాధి కల్పించలేదు. పబ్లిక్ సర్వీసు కమీషన్ పేపర్‌లీకేజిలు చివరికి స్కూల్ పిల్లలు రాసే వార్షిక పరీక్షలు పేపర్లు కూడా రహస్యంగా ఉంచడంలో విఫలమైన అసమర్థులు బిఆర్ఎస్ పాలకులు అని ఆమె దుయ్యబట్టారు. పోలీసు శాఖలో కూడా ఉద్యోగులు మీ నిర్వాకం వల్ల ఆత్మహత్యలు చేసుకున్నారు.

# ఇంటర్ సర్కిల్ కబడ్డీలో ఎస్‌బిఐకి శ్రీనివాస్ నాయకత్వం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** ముంబైలో ఈ నెల 10వ తేదీ నుండి ఆల్ ఇండియా ఇంటర్ సర్కిల్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలు జరగనున్నాయి. ఈ కబడ్డీ టోర్నమెంట్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) హైదరాబాద్ సర్కిల్‌కు వై శ్రీనివాసరావు నాయకత్వం వహించనున్నారు. లీగ్ కమ్ నాకౌట్ ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నమెంట్‌లో దేశం నలుమూలల నుండి మొత్తం 16 సర్కిల్స్ జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ జట్టులో వై శ్రీనివాసరావు, ఎం నర్సింగ్‌రావు, సికె సాగర్‌యాదవ్, సి విజయ కుమార్‌యాదవ్, ఎం సునీల్‌కుమార్, బి తరుణ్, ఎం మల్లికార్జున్‌యాదవ్, రమేశ్‌బానోత్, ఎ సెయిలర్‌మోసెస్, బి రవికుమార్, కె అరవింద్, బివై ధన్‌కిషోర్‌లు ఉన్నారు.

# తప్పుడు ప్రచారంచేస్తే సహించేది లేదు

## ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** తనపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు హెచ్చరించారు. తనపై తప్పుడు, లేనిపోని వార్తలు రాస్తున్న పలు వెబ్ సైట్‌లకు ఈ వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ సినిమా ఇండస్ట్రీలో పక్కన ఉంటూనే మనపై రాళ్లు వేస్తారన్నారు. ప్రతీ సంక్రాంతికి చిన్న సినిమాలు విడుదల అవుతుంటాయని, ఏదో ఒక రకంగా తనపై ప్రతీ సంక్రాంతికి కొందరు విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరంజీవి తనపై మాట్లాడిన మాటలను కొన్ని వెబ్ సైట్లు తప్పుగా వక్రీకరించాయన్నారు. అటువంటి లేనిపోని దుష్ప్రచారం చేస్తే వాటిని సహించేది లేదని స్పష్టం చేశారు. వ్యాపార పరంగా వచ్చే విమర్శలను వాళ్లకు అనుకూలంగా మార్చు కుంటున్నారన్నారు. హనుమాన్ సినిమా విడుదల చేయాలని చెప్పినట్లు తెలిపారు. నైజాంలో హనుమాన్, గుంటూరు కారం సినిమాలకు థియేటర్లు ఉన్నాయన్నారు.

## త్వరలోనె జనసెన మండల కమిటిలు ఏర్పాటు చెస్తాం



శృంగవరపుకోట, జనవరి 8, ప్రభాతవార్త

ఎస్.కోట నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో జనసేన పార్టీకు సంబంధించి మండల కమిటీలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుతం ఎస్.కోట, వేపాడ మండలాలకు పార్టీ అధ్యక్షులను ఉన్నారని ఇక జామి, లక్కవరపుకోట, కొత్తవలస మండలాలకు పార్టీ అధ్యక్షులను నియమించాల్సి ఉందన్నారు. అలాగే మండల కమిటీలు, పట్టణం అధ్యక్షులు, బూత్ కమిటీలను కూడా నియమించనున్నామని ఆయన తెలిపారు. ఇటీవల జిల్లాలోని భోగాపురంలో జనసేపార్టీ పిఏసి సభ్యులు పాలవలస యశస్విని, పడాల అరుణ, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి లోకం మాధవి ఆధ్వర్యంలో జరిగిన పార్టీ సమావేశంలో మండల మిటీలు ఏర్పాటుపై చర్చ జరిగిందన్నారు. మరో వారం రోజుల్లో నియోజకవర్గ స్థాయిలో పార్టీ సమావేశం నిర్వహించి మండల కమిటీలు ఏర్పాటుపై తగు నిర్ణయం తీసుకుంటామని ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ తెలిపారు.

## భారీ అన్నదాన కార్యక్రమం



బలిజిపేట, జనవరి 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలో శబరిమలై అయ్యప్ప భక్తులకు సుమారు 15 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి బల్లిపేట సత్యసాయి సేవా సమితి, అయ్యప్ప భక్తులు దానికి కావాల్సినటువంటి సామా గ్రి వితరణగా అందజేశారు. ఇందులో భారతీయ విద్యా సంస్థలు శ్రీ బారతి విద్యా సంస్థలు అధినేత బి.రామ్మోహన్‌నాయుడు పలువురు దాతలు విరాళాలు భారీగా ఇవ్వడంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది. అలాగే భక్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వితరణ అందజేశారు. అలాఏ ప్రత్యేక బస్సులు శబరిమలై పంపించడం జరిగింది. వైస్ ఎంపిపి వెలిది సాయిరాం, వెలిది సుబ్బారావు, తెలుగుదేశం బీసీ సెల్ ఇన్‌చార్జి బి.రామ్మోహన్‌నాయుడు, స్థానిక ఎస్.ఐ వి.పాపారావు అయ్యప్ప స్వాములు పాల్గొనా న్నరు.

## డీవీఎల్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



శృంగవరపుకోట, జనవరి 8, ప్రభాతవార్త

మండలంలోని భవానీనగర్ డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో ముందుగా సంక్రాంతి సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ వరలక్ష్మి విద్యార్థినీ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలు, రైతుల విలువను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం డాక్టర్ వరలోక్ష్మి చిన్నారులపై భోగి పండ్లను పోసి విద్యార్థులను ఆశీర్వదించారు. భోగి మంటలు, బొమ్మల కొలువు, రంగురంగుల రంగవల్లికలతో పాఠశాల ప్రాంగణం అంత పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాల ప్రిన్సిపాల్ కందపల్లి రమేష్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఎస్.కోటలో సువద పౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన పలు విభాగాల పోటీలలో గెలుపొందిన పలువురు పాఠశాల విద్యార్థులను డాక్టర్ వరలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే ఖాళీ ఉద్యోగాలను భర్తీచేయాలి



విజయనగరం అర్బన్, జనవరి 8, ప్రభాతవార్త

అనాటి ప్రతిపక్షనేత హోదాలో పాదయాత్ర చేస్తూ రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తనని గెలిపిస్తే భర్తీ చేస్తానని అనేక బహిరంగ సభలలో ఉపన్యాసం చేసిన నేటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎందుకు ఉద్యోగాల ప్రకటన చేయలేదని తెలుగు యువ పార్లమెంటు అధ్యక్షుడు వేమలి చైతన్యబాబు ప్రశ్నించారు. సోమవారం కావడంతో ఉద్యోగాల జాబ్‌క్యాలెండర్‌పై గ్రీవెన్స్‌లో డిఆర్‌ఒకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారం పూర్తి కావస్తున్న నేపథ్యంలో ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగ ప్రకటన చేసిన దాఖలాలు లేవని తీవ్రంగా విమర్శించారు. ప్రతీయేటా జాబ్‌క్యాలెండర్‌ను విడుదల చేస్తానని చెప్పి ఆయన అధికారంలోకి వచ్చారన్నారు. జనవరి 1వస్తే ఒకేఒక్కసారి జాబ్‌క్యాలెండర్ విడుదల చేసి అవికూడా భర్తీ చేయకపోవడం అత్యంత బాధకరమని అన్నారు. ఇప్పటికీ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో యువతీయువకులంతా మూకుమ్మడిగా జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా తెలుగుదేశం, జనసేన కూటమికి ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిల ప్రవీణ్ మాట్లాడుతూ నిరుద్యోగులు అనేక రకాలుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వానికి కనీసం చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టభద్రులైన నిరుద్యోగులే 73 శాతం ఉన్నారంటే పరిపాలన ఏ విధంగా ఉందో అవగతమవుతుందన్నారు. అభివృద్ధి లేకపోవడంతో ఉద్యోగాల రాక యువత ఆత్మహత్యలు చేసుకున్నారని మాదకద్రవ్యాలకు బానిస అవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ప్రదాన కార్యదర్శి గొలగాన సురేంద్ర, నియోజకవర్గాల అధ్యక్షులు గంటా రవి, పిన్నింటి కిశోర్, కర్రోతు రాజు, చిప్పాడ స్వామి, తెలుగుయువత నాయకులు పడాల జోగేష్, శంకర్, బాను ప్రకాష్, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.


## టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల రఘురామరాజు రాక



విజయనగరం అర్బన్, జనవరి 8, ప్రభాతవార్త

రాష్ట్రంలో కార్మికులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టిముక్కల రఘురామరాజు కార్మిక చైతన్య బస్సుయాత్ర అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం టెక్కలి నుంచి కుప్పాం వరకు చేస్తున్న కార్మిక చైతన్య బస్సుయాత్ర సోమవారం విజయనగరం కోట జంక్షన్‌కు చేరుకున్న సందర్భంగా విజయనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి అదితి గజపతిరాజు పాల్గొన్నారు. ముందుగా కోట జంక్షన్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన పార్టీనాయకులు అనంతరం జంక్షన్‌లో భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు కూరగాయల కార్మికులు, తోపుడు బళ్ల కార్మికులు, హమాలీలు వివిధ రంగాల కార్మికులో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా ప్రస్తుత వైకాపా పాలనలో కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై వారికి వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకోచ్చేలా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేస్తే కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుని వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కృషి చేస్తారని పేర్కొన్నారు. కార్మికుల శ్రేయస్సు కోసం 2024లో తెలుగుదేశం, జనసేన కూటమిని గద్దెనెక్కించాలని కోరారు. అనంతరం బాలాజీ జంక్షన్‌లో బిఆర్అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు, సర్వశిక్షాభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు అందరూ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, పార్లమెంటు టిఎన్ఎటియుసి అధ్యక్షులు విక్రం, ఐవిపి రాజు, ప్రసాదుల లక్ష్మీప్రసాద్, అల్తిబంగారు బాబు, మాడుగుల పరిశీలకులు కర్రోతు నిర్స ంగరావు తదితరులు పాల్గొన్నారు.

## లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు



ఇచ్ఛాపురం, జనవరి 8, ప్రభాతవార్త

పట్టణంలో జడ్పీ చైర్మన్ క్యాంప్ కార్యాలయం (సిరిసహస్ర రేజింగ్ ప్యాలెస్)లో సోమవారం సర్ లూయిస్ బ్రెయిలీ 215వ జన్మదినం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె సిరిసహస్ర పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విజువల్లీ చాలెంజ్‌డ్ అయినటువంటి వ్యక్తులకు సర్ లూయిస్ బ్రెయిలీ మార్గదర్శకంగా నిలిచారన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన లిపి ద్వారా అనేక మంది తన సత్తాను నిరూపించుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సిరిసహస్ర యుజువల్లీ చాలెంజ్‌డ్ ఎంప్లాయిస్ యూత్ అసోసియేషన్ సభ్యులకు తమవంతు 15 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చిన చిన్నశ్రీను సోల్జర్స్ సంస్థను సంప్రదించాలని ఆమె వారికి సూచించారు.

## రా కదలిరా కార్యక్రమానికి తరలిరావాలి



రామభద్రపురం, జనవరి 8, ప్రభాతవార్త

ఈ నెల 10వ తేదీన తెలుగుదేశంపార్టీ జాతీయ అద్యక్షుడు చంద్రబాబునాయుడు రా కదలిరా సభలో పాల్గొంటారు. ఆ సభను విజయవంతం చేసేందుకు మండల తెలుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశంపార్ట్ట మండల నాయకులకు, గ్రామాల నాయకులకు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు, మాజీ సర్పంచ్‌లకు, మాజీ ఎంపిటిసిలకు తెలుగుదేశంపార్టీ శ్రేణులందరికీ దిశా నిర్దేశం బేబినాయన చేశారు.

## ఎంజెల్ ఎన్జివొ ఆధ్వర్యంలొ గిరిజన పిల్లలకు ఉచితంగా దుస్తులు పంపిణి



విజయనగరం అర్బన్, జనవరి 8, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా గంట్యాడ మండలం పరిధిలో డికెపర్తి చుట్టుపక్కల పరిధిలో ఉన్న 800 మంది గిరిజనుల పిల్లలకు దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కొండ ప్రాంతంలో వివిధ గ్రామాల్లో నివసించే చిన్నారులకు నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్త దుస్తులను అందజేశారు. ఎంజెల్ సంస్థ అధ్యక్షుడు ఎం.ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కూడా ఇలాంటి గిరిజనుల పిల్లలకు సహాయం చేయాలని సూచించారు. తాను సంపాదించిన సంపదనలో సమాజం హితం కోసం కొంతైనా ఖర్చు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి తనిఖీలను నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేపడతానని సంస్థ అధ్యక్షులు తెలియజేశారు. గంట్యాడ మండల విద్యాశాఖాధికారితో పాటు గ్రామ సర్పంచ్ సన్యాసిరావు కూడా పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం : ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

విజయనగరం అర్బన్, జనవరి 8, ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ గెలుపే లక్ష్యంగా మహిళానేతలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి సంయుక్తంగా పిలుపునిచ్చారు. సోమవారం విశాఖపట్నం వైసిపి కార్యాలయంలో రాష్ట్ర మహిళా విభాగం నాయకుల సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో మహిళా నాయకులు వైసిపి గెలుపునకు చేపట్టాలని వ్యూహాలకు పతక రచన చేశారు. వరుదు కల్యాణి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ మహిళా పక్షపాతిగా ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. ప్రతీ పతకాన్ని మహిళల పేరిట అందిస్తూ మహిళా సాధికారతకు పెద్దపీట వేశారన్నారు. అయితే ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాల తీరుని వివరిస్తూ వైసిపికి మద్దతుగా నిలిచే విషయంలో మహిళలల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. విశాఖపట్నం వైసిపి అధ్యక్షుడు గురువులు, గదుల సత్యలత పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబానికి వైఎస్సార్ సంక్షేమమే : ఎమ్మెల్యే



బొబ్బిలి, జనవరి 8, ప్రభాతవార్త

మన ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ కుటుంభానికి అందుతున్నాయిని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పల నాయుడు అన్నారు. సోమవారం మండలంలో పిరిడి గ్రామంలో నిర్వహించిన పింఛన్ల పింపిణీకార్యక్రమంకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిదంగా వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు ఇంటి ముందుకూ అందజేయడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కడలేనివిదంగా సంక్షేమ పథకాలుగుర్తించడంలో వాలంటీర్లు ముందున్నారని గుర్తుచేసారు. ఈకార్యక్రమంలో శంబంగి వేణుగోపాలనాయుడు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన సాదించడమే మన ముఖ్యమంత్రి లక్ష్యమని గుర్తుచేసారు. ప్రతీ సంక్షేమ పథకం మన సచివాలయ కార్యాలయం సిబ్బంది అందజేయడం ప్రథమ లక్ష్యమని అన్నారు. ఎంపిపి శంబంగిలక్ష్మీచ సర్పంచ్ తుట్ట వరలక్ష్మి, జెడ్పీటీసి సంకిలిశాంతకుమారి కమ్మవలస సర్పంచి పిల్లావసుందర ,ఎంపిడిఓ రవికుమార్, వైసిపి నాయకులు కొల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

## రాష్ట్రంకి పూర్వవైభవం రావాలంటే చంద్రబాబు రావాలి

### మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు



బొబ్బిలి, జనవరి 8, ప్రభాతవార్త

రాష్ట్రానికి పూర వ్రవైభవం రావాలంటే తెలుగుదేశంప్రభుత్వం చంద్రబాబు నాయకత్వం కావాలని మాజీ మంత్రి కిమిడి కిమిడి కళావెంకటరావు అన్నారు. సోమవారం స్థానిక దర్బార్ మహల్లో ఈనెల 10న బొబ్బిలి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీజాతీయ అద్యక్షుడు నారాచంద్రబాబునాయుడు విచ్చేయు చున్న సందర్భంగా ఏర్పాట్లు పరిశీలనకు విచ్చేసిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఒక్క చాన్స్ చెప్పివచ్చున వైఎస్ ఆర్‌పార్టీ అద్యక్షుడు జగన్‌మోహనరెడ్డి ఒక్కటి చేయకుండా ప్రజలకు మొండి చేయచూపుతున్నారని అన్నారు. మద్యనిషేదం చేస్తానని చెప్పి మద్యలోనే వదిలేసాడని అన్నారు. 2.40 లక్ష నిరుద్యోగులు వీదిన వదిలేసారని అన్నారు. ప్రతీ జనవరికి జాబ్‌క్యాలండర్ విడుదల చేయవలసి ఉన్నా ఇంతవరకు ఎక్కడ విడుదల చేసారని అన్నారు. ఇసుక ఉచితంగా ఇవ్వవసింది పోయి 6వేలకు రూపాయులు అమ్ముకుంటున్నారని ఏది సంక్షేమ మని అన్నారు. ధరలు పెరుగుదల చేయడం తప్ప ఆయన చేసిందిఏదని అన్నారు. 12వందకోట్లు అప్పలు చేసి ప్రజలనెత్తిన భారం మోపుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశంపార్టీ విజయానికి దోహదపడాలని అన్నారుఈకార్యక్రమంలోబొబ్బిలి తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు ,తెలుగుదేశంపార్టీ పార్లమెంటరీపార్టీ సభ్యులు బుడగల కృష్ణ, భంజ్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం నియోజకవర్గాన్ని యాదవులకు కేటాయించాలి

విజయనగరం అర్బన్, జనవరి 8, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ యాదవ స్టూడెంట్ యూత్‌వింగ్ ఆధర్యంలో స్థానిక మయూర్ హోటల్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్‌వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు బి.సాయికిరణ్‌యాదవ్ మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో రెండు లక్షల యాభై మంది పై చిలుకు యాదవులు ఉన్నారన్నారు. ఇప్పటి వరకు రాజకీయంగా యాదవులు సముచిత స్థానం కల్పించ లేదన్నారు. విజయనగరం పట్టణంలో యాభై వేలుకు పైగా ఓటు బ్యాంకు ఉన్న యాదవులకు సముచిత స్థానం కల్పించకపోవడం శోచనీయమన్నారు. 18 సంవత్సరాల నుంచి మున్సిపల్ మేయర్ పదవికి మాత్రమే పరిమితం చేస్తున్నారని తెలిపారు. పక్కా నెల్లిమర్ల నగరపాలక సంస్థలో 30 వేల యాదవ ఓటుబ్యాంకు ఉందని అలాగే చీపురుపల్లిలో 25 వేల ఓటు బ్యాంకు ఉందని, ఎస్.కోట 35 వేల ఓటుబ్యాంకు, బొబ్బిలిలలో 38 వేల ఓటు బ్యాంకు, రాజాం 25 వేల ఓటు బ్యాంకు ఉన్నాయని పేర్కొన్నారు. అధిక శాతంలో ఉన్న విజయనగరం అసెంబ్లీ యాదవులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్పొరేషన్ సీట్లు ఇచ్చి రాజకీయ నాయకులు చేతులు దులుపేసుకుంటున్నారని తెలిపారు యాదవులు రాజకీయంగా ఎదగాలంటే విజయనగరం అసెంబ్లీ సీటు యాదవులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. యాదవులకు విజయనగరంలో సీటు ఇస్తే సరేసరి లేనిచో ఈ నెల 30న విజయనగరం పట్టణంలో యాదవ విద్యార్థి యువజన సంహగర్జన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రైతులకు మేలు జరుగుతుంది...



కొత్తవలస, జనవరి 8, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీతో రైతుకు మేలు జరగుతుందని నియోజకవర్గం ఇన్‌చార్జి కోళ్ళ అన్నారు. మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద సోమవారం ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే ప్రజావేదిక కూల్చివేతతో పరిపాలన మొదలు పెట్టి రాష్ట్రాన్ని కూల్చేశాడన్నారు. నేడు రాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న అన్ని రకాల రైతులందరూ రోడ్డున పడ్డారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ఓటమి తలరాతను ఎవరూ మార్చలేరన్నారు. ఇది మమ్మూటికి వంద శాతం జరుగుతుందని రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ళ వెంకటరమణ (శ్రీను) రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, రాష్ట్ర తెలుగు యువత కార ్యనిర్వాహక కార్యదర్శి మాకిన సీతారామపాత్రుడు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ వెల సాధికార సమితి కన్వీనర్ లాలంఅర్జునరావు, తెలుగుదేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాసాపేటలో ఉచిత పశువైద్య శిబిరం

లక్కవరపుకోట, జనవరి 8, ప్రభాతవార్త

మండలంలోని ఖాసాపేట గ్రామంలో పశు గర్భకోశ వ్యాధులు చికిత్సా శిబిరం వెటర్నరీ డాక్టర్ కె.గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు చూలు తనిఖీలు, కృత్రిమ గర్భదారణ ఇంజెక్షన్లు, ఎదకి రాని పశువులను, తిరగ పోర్లుతున్న పశువులకు, గర్భకోశ వ్యాధులకు వైద్యం అందించారు. ఈ శిబిరంలో రైతులకు ఆడపెయ్యిలు ఉత్తత్తి పథకం, పశుగ్రాస పెంపకం ప్రాముఖ్యత, ఉపాధి యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కోసం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

## పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## కలర్ ప్రింటర్ వితరణ చేసిన శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్

బాడంగి, జనవరి 8, ప్రభాతవార్త



బాడంగి జడ్పీ పాఠశాల దివ్యాంగుల వనరుల కేంద్రానికి రామభద్రపురం మండలం బుసాయివలసకు చెందిన శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్ అధినేత ముచ్చెట్టి శ్రీను, అనూష దంపతులు 15 వేలు విలువగల కలర్ ప్రింటర్ హెచ్‌ఎం దత్తి సత్యనారాయణ ద్వారా ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల అవసరాల కోసం కలర్ ప్రింటర్ వితరణ చేయటం చాలా అభినందించదగ్గ విషయమని ఇంతకముందూ కూడా పాఠశాలకు 25 కుర్చీలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలోనే పేదలకు సంక్షేమం : ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట, జనవరి 8, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగనన్న పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. సోమవారం మండలంలోని బొడ్డవరలో రామాలయం వద్ద పెంచిన పింఛన్లు, నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులు ఇతర లబ్దిదారులకు మూడు వేల రూఐపాయలు పింఛన్ అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం జగన్ శతశాతం అమలు చేశారని ఆయన తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ఎమ్మెల్సీ రఘురాజు పింఛన్లు పంపిణీ చేశారు. వైసిపి నాయకులు బి.మురళీరాజు, డి.దేముడు, కె.సత్యనారాయణ, డి.శ్రీరాములు, వైస్ సర్పంచ్ అప్పారావు, డి.శంకర్, ఇన్‌చార్జి కార్యదర్శి బంగారునాయుడు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో ప్రోటోకాల్ పాటించరా : ఎంపీపీ ఆగ్రహం

శృంగవరపుకోట, జనవరి 8, ప్రభాతవార్త



పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించరా ఇది పద్దతి కాదని ఎంపిపి సోమేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎస్.కోట ఎంపిడివో కార్యాలయ సమావేశ భవనంలో సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు మాట్లాడుతూ మాకు తెలియకుండా పింఛన్ల పంపిణీ టీమ్స్‌ను ఎవరు వేశారని ఏ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం టీమ్స్‌ను వేశారని ఎంపిడిఓ శేషుబాబును ప్రశ్నించారు. పింఛణ్ల పంపిణీకి ఎటువంటి సంబందం లేని వ్యక్తులను టీమ్‌లుగా వేసి పంపిణీ చేయడం సరికాదని మండి పడ్డారు. ప్రభుత్వ ఆదేశాలు తప్పక పాటించాలని ఎంపిడిఓ కార్యదర్శులకు ఆయన సూచించారు. సచివాలయం సిబ్బంది కూడా కార్యాలయాల్లో సక్రమంగా ఉండటం లేదని సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, ఇవోపిఆర్‌డి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రా కదలిరా సభను విజయవంతం చేయాలి : సంధ్యారాణి

సాలూరు, జనవరి 8, ప్రభాతవార్త



టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ ఆదేశాల మేరకు 10వ తేదీ బొబ్బిలిలో జరగబోయే రా కదలిరా బహిరంగ సభకు జన సమీకరణ చేసిన విజయవంతం చేయడానికి కృషి చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి జి.సంద్యారాణి పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. సోమవారం ఆమె నివాసం వద్ద జరిగిన సమావేశంలో పొగ్రాం అబ్జర్వర్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానయుడు పాల్గొన్నారు. సంద్యారాణి మాట్లాడుతూ బొబి ్బలి మహసభలో అదినేత చంద్రబాబునాయుడు ప్రజలనుద్దేశించి మాట్లాడతారని టీడీపీ ప్రభుత్వం వస్తే ప్రజలకు ఏఏ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్య్కరమాలు అందిస్తారో వివరిస్తారని అందుకే బారీగా జన సమీకరణ చేసే బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల స్ట్రాంగ్ రూవమ్ కౌంటింగ్ హాల్ పరిశీలన

గరుగుబిల్లి, జనవరి 8, ప్రభాతవార్త



మండల పరిధిలో ఉన్న వైఎస్సార్ ఉద్యానవన కళాశాల ఉల్లిభద్రలో ఎన్నికల ఏర్పాట్లు నిమిత్తం జిల ఆల కలెక్టర నిశాంత్‌కుమార్ సోమవారం పరిశీలించారు. ఒక్కొక్క బ్లాక్‌లో మూడు ఆపార్ట్‌మెంట్లను మొత్తం చూశారు. అలాగే మౌళిక సదుపాయాలు నీరు విద్యుత్ సరిగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. తరువాత ఓట్లు లెక్కింపు సమయంలో వాహనాలు నిలుపుదల స్థల సేకరణ పరిశీలించారు. ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించి సంతృఇప్తగా ఉన్నాయని కలెక్టర్ అన్నారు. వీరితో పాటు ఆర్డీవో కె.హేమలత, ఎస్పీ విక్రాంత్‌పాటిల్, మండల తహశీల్దార్ గేదెల వెంకట జనార్థన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మండంగి కృష్ణ, సర్వే బృందం హాజరయ్యారు.


ఇండియన్ బ్యాంక్

గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.24-01-2024**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **తేది.04-01-2024** నాటికి **రూ.43,45,072/- (అక్షరాల నలభై మూడు లక్షల నలభై ఐదు వేల డెబ్బై రెండు రూపాయలు మాత్రము)** తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1. శ్రీ గొంపా వెంకటరావు (ప్రొప్రయిటర్), మెస్సర్స్ శ్రీ వెంకట సత్య సాయి ట్రేడర్స్**, డోర్ నెం.2-23ఎ, నిమ్మలపాలెం గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా - 535183. **2. శ్రీ గొంపా పోతు నాయుడు (హామీదారు)**, డి.నెం.2-5, వీరభద్రాపురం, నిమ్మలపాలెం గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా - 535183.

**ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి**

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **రైస్‌మిల్‌తో గల ఆస్తి :** ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, అప్పన్నపాలెం పంచాయితీ, దత్తి గ్రామ సర్వే నెం.3/4 లోని 871.2 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి **హద్దులు మరియు కొలతలు : తూర్పు :** విశాఖపట్నం నుండి అరకు పోవు రోడ్డు, **దక్షిణం :** జి. సూరిబాబు గారి భూమి, **పడమర :** జి. సూరిబాబు గారి భూమి, **ఉత్తరం :** ఎమ్. మల్లేశ్వరరావు గారి భూమి. **ఆస్తి ఐడి నెం.: IDIB3226387230** | రూ. 46,35,000/- (అక్షరాల నలభై ఆరు లక్షల ముప్పై ఐదు వేల రూపాయలు మాత్రమే) | రూ. 4,64,000/- (అక్షరాల నాలుగు లక్షల అరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) | **24-01-2024** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

**ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.23.01.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు**

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com/auction/home/ibapi**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును.** ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : గాజువాక
తేది : 06-01-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

# ప్రెసిడెంట్‌గారి పెళ్లాం.. అంతటి ఘనవిజయం సాధిస్తుంది:

**కింగ్ నాగార్జున అక్కినే తాజా చిత్రం నా సామిరంగ... ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.. ఇప్పటికే పాటలు చార్ట్‌బస్టర్ హిట్స్‌గా నిలిచాయి... శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాసచిట్టూరి హైబడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించారు.. సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణితో జరిపిన ఇంటర్వ్యూ విశేషాలు..మీకోసం..**

**మీరు చాలా సెలక్టివ్‌గా సినిమాలు చేస్తుంటారు.. ఇలాంటి సమయంలో 'నా సామిరంగ' ఒక సర్‌ప్రైజ్ ప్యాకేజ్‌లా వస్తోంది కదా.. ఆస్కార్‌తోవచ్చిన హైప్ వలన నా సామిరంగ..పై దానిప్రభావం ఎలా ఉంటుంది?**

నేను మొదటి నుంచి సెలక్టివ్‌గానే చేస్తున్నాను. దీన్ని అందరూ అంగీకరిస్తారు.. .ఒక సినిమాకు హైప్ అనేది రిలీజ్ అయ్యే పాట ల ద్వారా వస్తుంది.. ఆస్కార్ అనేది ఒక సినిమా సక్సెస్‌కు కొంచెం కూడ పనిచేయదని భావిస్తాను.. నావరకూ బాగా వర్క్ చేయాలి.. డైరెక్టర్ బాగా తీయాలి..అది జనాలకి కనెక్ట్ కావాలి.

**నా సామిరంగ.కు పనిచేయటానికి ఆసక్తిని కనబర్చిన అంశాలు?**

నాగార్జునగారితో పనిచేయటం నాకు అలవాటైన విద్య. మా కాంబినేషన్ ఎపుడూ విజయం సాధిస్తూ వచ్చింది. ఈసినిమా కూడ మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది... కొత్త దర్శకుడు బిన్నీ ఈసినిమాతో పరిచయం అవుతున్నాడు. కొత్త దర్శకులు ఎలాగైనా నిరూపించుకోవాలనే కసితోపనిచేస్తారు.. అలాంటి కొత్త దర్శకులతో పనిచేయటం ఆసక్తిగా ఉంటుంది.

**నాగార్జునగారితో ప్రెసిడెంట్‌గారి పెళ్లాం.. అల్లరి అల్లుడు, నుంచి అన్నమయ్య, శ్రీరామదాసు ఇలా అన్ని వైవిధ్యమైన చిత్రాలు చేశారు.. నా సామిరంగ ఎలాంటి కొత్త అనుభూతి నిచ్చింది?**

ప్రెసిడెంట్‌గారి పెళ్లాం ఎంతటి ఘనవిజయం సాధించిందో తెలిసిందే... నా సామిరంగ కూడ అలాంటి విజయం అందుకుంటుంది. ప్రెసిడెంట్‌గారి పెళ్లాం విలేజ్ నేపథ్యం ఉన్న సినిమా.. ఇది కూడ అంతే.. అందులో ఎన్ని రకాల వినోదాత్మక అంశాలు ఉంటాయో ఇందులో కూడ అన్నీ ఉంటాయి.. ఇది మరో ప్రెసిడెంట్‌గారి పెళ్లాం అవుతుందని ఆశిస్తున్నాను. నా సామిరంగ నాగార్జునగారికి యాప్ట్ టైటిల్... తెలుగు సాంప్రదాయం, మన కట్టుబాట్లు, నేటివిటీ, సంక్రాంతి పండుగ కళ ఉట్టిపడేలా ఈచిత్రాన్నిరూపొందించారు.. సంగీతం కూడ ఫ్రెష్‌గా ఉంటుంది.

**ఇందులో మీరు కూడ ఒక పాట రాశారు కదా?**

ఈచిత్రానికి సింగిల్ కార్డ్ చంద్రబోస్‌గారే... అయితే అన్నం తిన్నపుడు కొంచెం పచ్చడి నంచుకుంటాం... అలా అని పచ్చడి తిన్నామని ప్రత్యేకంగా చెప్పం కదా (నవ్వుతూ)... ఇదీ అంతే.. నేను ప్రొఫెషనల్ లిరిక్ రైటర్‌ను కాదు. ఎవరైనా వచ్చి రాయమని అడిగినా రాయను.. కానీ రీరికార్డింగ్ చేసినపుడు ఒక సందర్భం పుడుతుంది.. అలాంటి సందర్భంలో నుంచి ఆలోచన వస్తుంది.. సందర్భం వచ్చింది కాబట్టి రాశాను.. అవసరమైతేనే రాస్తాను.

**కొత్త దర్శకుడు విజయ్ బిన్నీలో మీరు గమనించిన అంశాలు ఏంటి?**

చాలా త్వరగా నిర్ణయాలు తీసుకుంటారు.. దానివల్లే ఎక్కడా క్వాలిటీ తగ్గకుండా త్వరగా ఈ సినిమా తీయగలిగాడు. క్వాలిటీ తగ్గకుండా తొందరగా సినిమా తీయంటం తన పధానబలం అని భావిస్తున్నాను. తను డ్యాన్స్ మాస్టర్ కాబట్టి ప్రతి పాట డ్యాన్స్ కోణంలో ఆలోచించటం సహజం. కానీ దానికి భిన్నంగా ఇందులో చాలా మంచి మూడు మెలోడీస్ చేయించారు.. తను పరి పక్వత ఉన్న దర్శకుడని అన్పించింది.

**ఇపుడు పాట ఎంతలా వైరల్ అయ్యిందనేది పాట విజయానికి కొలమానం అయిపోయింది కదా.. కొన్ని మంచి పాటలు కొన్నిసార్లు వైరల్ కావు..దీన్ని ఎలాచూస్తారు?**

పాట వైరల్ అవ్వటం అనేది మన చేతిలో లేదు. ఒకపుడు పాట హిట్ అయ్యిందా? లేదా?న తెలుసుకోవాలంటే ఏదైనా పెళ్లికి వెళ్లి. అక్కడ బ్యాండ్‌లో ఆ పాట ప్లే చేస్తున్నారా? లేదా ? అన్నదాని బట్టి తెలుసుకునేవాళ్లం.. ఇపుడు వ్యూస్‌ను బట్టి తెలుస్తోంది.. నిజాయితీగా పనిచేయ ఎటం మాత్రమే మన చేతిలో ఉంది.. వైరల్ అనేది మనచేతిలో లేదు.


**ఈ మధ్యకాలంలో మ్యూజిక్ పరంగా మీకు నచ్చినచిత్రాలు?**

యానిమల్ బావుంది.. జైలర్ నేపథ్య సంగీతం నచ్చింది.. ఆ మ్యూజిక్ డైరెక్టర్‌కు మెసేజ్ కూడ పెట్టాను.

**మీరు చేసిన పాటల్లో మిమ్మల్ని వెంటాడే పాట?**

ఒక యాభై, వంద వరకూ ఉంటాయి.

**రాజమౌళితో చేయబోయే కొత్త సినిమా వర్క్ ఎపుటి నుంచి ఉంటుంది?**



**ఆస్కార్ అనేది ఒక సినిమా సక్సెస్‌కు కొంచెం కూడ పనిచేయదని భావిస్తాను..**

దాని గురించి తెలుసుకోవాలంటే రాజమౌళికి ఫోన్‌చేసి కనుక్కోవాలి.. ఫోన్‌చేస్తే అది ఆఫ్‌లో ఉంటుంది (నవ్వులు). అంటే ఇంకా వర్క్ నా వరకూ రాలేదని అర్థం

**హరిహర వీరమల్లు పాటల గురించి?** ప్రస్తుతానికి మూడు పాటలు రికార్డుచేశాం.

**చిరంజీవి సినిమా వర్క్ ఎంతదాకా వచ్చింది?**

షూటింగ్ జరుగుతోంది.. మ్యూజిక్ సిట్టింగ్స్ స్టార్ట్ అయ్యాయి.

# 'హను-మాన్' సూపర్ డూపర్ హిట్ అవుతుంది: చిరంజీవి

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజిలన్ సూపర్ హీరో మూవీ హను-మాన్... తేజ సజ్జ హీరోగా నటించారు. ఈ మాగ్నమ్ ఓపస్ టీజర్, పాటలు, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో మెగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడారు.. హనుమాన్ నా ఆరాధ్యదైవమని, మా



ఇలవేల్పు అన్నారు. ఆ స్వామి గురించి తెలిపేకథ ఈ హనుమాన్ అన్నారు. మరొకటి తేజ సజ్జ అన్నారు.. కచ్చితంగా ఇది గొప్ప సినిమా అవుతుందని అన్పిస్తోందన్నారు. భగవంతుడు బాహ్యంగా ఉండడని, మన అంతరాత్మలో ఉంటాడని అన్నారు.. హనుమాన్ మనకు ఆశీస్సులు అందిస్తూ జీవితాంతం వదలడు అని అన్నారు. మనల్ని నిరంతరం రక్షిస్తూ, మార్గనిర్దేదశం చేస్తుంటాడని తెలిపారు. ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని అన్నారు. ప్రశాంత్ వర్మ విజన్, హీరో తేజ సజ్జ కష్టం వృధ్థా పోవని అన్నారు. ఎన్ని సినిమాలు వచ్చినా కంటెంట్‌లోసత్తా ఉంటే కచ్చితంగా ప్రేక్షకులు ఆదరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో దర్శకుడు ప్రశాంత్ వర్మ, హీరో తేజ సజ్జ, హీరోయిన్ అమృత అయ్యర్, నిర్మాత కె.నిరంజన్‌రెడ్డి,వరలక్ష్మీ శరత్‌కుమార్, డైరెక్టర్ కేవీ అనుదీప్, బివిఎస్ రవి తదితరులు మాట్లాడారు.

# ఫ్యామిలీ మొత్తం చూసేలా 'సైంధవ్'ను తీశాం: వెంకటేష్

విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం సైంధవ్...పాన్‌ఇండియా మూవీగా రాబోతోంది.. శైలేష్‌కొలను దర్శకత్వం వహిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో వైజాగ్‌లోతాజాగా ప్రిరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. వెంకటేష్ మాట్లాడుతూ, నా తొలిసినిమా నుంచి వైజాగ్‌తో అనుబంధంఉందన్నారు.. కలియుగ పాండవులు, సుందరకాండ, మల్లీశ్వరి, సీతమ వాకిట్లో సిరిమల్లెచెట్టు, గోపాలగోపాల ఇలా చాలా చిత్రాలు ఇక్కడ చిత్రీకరణ జరుపుకున్నాయని గుర్తుచేశారు.. సైంధవ్ చిత్రీకరణ కూడ చాలా రోజులు ఇక్కడే చేశాం.. అభిమానులు, ప్రేక్షకులు, నాపైచూపించిన ప్రేమకు ధన్యవాదాలు అని అన్నారు. కుటుం



బంలోని ప్రతిఒక్కరూచూసేలా నా 75వ చిత్రంగా న్యూఏజ్ యాక్షన్, ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా సైంధవ్‌ను తీశామన్నారు.. దర్శకుడు శైలేష్ అద్భుతంగా ప్రజెంట్ చేశారన్నారు. మీకు నచ్చే యాక్షన్ చాలా కొత్తగా చేశానని అన్నారు. మంచిసినిమా ఇవ్వాలని అందరం కష్టపడి పనిచేశామని తెలిపారు. ఇది పండుగ రోజు వసునందని, పండగే పండగ..అన్నట్టుగా ఉంటుందన్నారు. జనవరి 13న మీ ముందుకు వస్తుందని అన్నారు. బ్రహ్మాండంగా ఉంటుందన్నారు. తప్పకుండా చూడాలని అన్నారు. ఈసినిమాకు హీరో సారా పాపే అని, చాలా అద్భుతంగా నటించిందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శైలేష్‌కొలను, నవాజుద్దీన్ సిద్ధిఖీ, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, నిర్మాత వెంకట్ బోయినపల్లి, రామజోగయ్యశాస్త్రి తదితరులు మాట్లాడారు.

# సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో యశస్వి

ప్రతిభగల కళాకారులను,సాంకేతిక నిపుణులను ప్రోత్స హించటంలో క్రియేటివ్ జీనియస్‌దర్శకుడు సుకుమార్ ముందు వరుసలో ఉంటారు. ఆయన వద్ద దర్శకత్వ శాఖలో పనిచేసి తొలిచిత్రం తోనే బ్లాక్‌బస్టర్ విజయాలు అందుకున్న దర్శకులుకొందరైతే,,, ఆయనను తమ గురువుగా భావించిన ఏకలవ్య శిష్యులుగామారిపోయి సినిమా తెరకెక్కించే దర్శకులు మరికొందరున్నారు.. అలాంటి జాబితాలో దర్శకుడు యశస్వి.. వి. దీపక్ సరోజ్ హీరోగా యశస్వి సిద్ధార్థ్ రాయ్ పేరతో ఓ వైవిధ్యమైన ప్రేమకథా చినరతాన్ని రూపొందించారు.. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..



సిద్దార్థ్ రాయ్ చిత్రం విషయంలో యశస్వి ప్రతిభను చూసి ఎంతోఇంప్రెస్ అయ్యారు దర్శకుడు సుకుమార్... అందుకే సుకుమార్ తన సొంత నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ సంస్థలో యశస్వి తదుపరి చిత్రం చేసే అవకాశం ఇచ్చారు.. ఇప్పటికే సుకుమార్ రైటింగ్స్‌లో పలు బ్లాక్ బస్టర్ చిత్రాలు నిర్మించిన సంగతి తెలిసిందే.. ప్రస్తుతం సుకుమార్ రైటింగ్స్ సంస్థ పలు అగ్ర నిర్మాణ సంస్థతో కలిసి పాన్‌ఇండియా చిత్రాలతోపాటు విభిన్నమైన, వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.

# అంతర్జాతీయ ప్రమాణాలు...

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తాజా భారీ చిత్రం.. దేవరతో మాస్ అవతార్‌లో మరోసారి తన సత్తా చాటటానికి సిద్ధమవుతున్నారు.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోందిఇ.. మరో బాలీవుడ్‌స్టార్ సైఫ్ ఆలీఖాన్ కీలకపాత్రలో అలరించనున్నారు. దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న ఈచిత్రం రెండు భాగాలుగా రానుంది.. అందులో తొలిభాగం దేవర పార్ట్1 ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 5న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది. దేవరసినిమా కోసం తారక్ అభిమానులతోపాటు సినీ ప్రేక్షకులు, ట్రేడ్ వర్గాలు ఎంతో ఆసక్తిగా ఎదరుచూస్తున్నారు. ఆ అంచనాలను దృష్టిలోపెట్టుకుని ఈచిత్రాన్ని అద్భుతంగా



తెరకెక్కిస్తున్నారు. ఈనేపథ్యంలో సోమవారం ఈసినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు.. పాన్ ఇండియా భారీ బడ్జెట్ మూవీ గ్లింప్స్‌లోని సన్నివేశాలను చూస్తుంటే ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో రూపొందుతోందని తెలుస్తోంది. వీడియో గ్లింప్స్‌ను గమనిస్తే అందులోసముద్రం, ఓడలతోపాటు రక్తంతో నిండిన ప్రపంచాన్ని పరిచయం చేశారు.. ఇంతకు ముందెన్నడూ చూడని మాస్ అవతార్‌లో దేవరగా ఎన్టీఆర్ నటన, లుక్ చూస్తుంటేన పులి గాండ్రిస్తున్నట్టు అన్పిస్తోంది.. లుక్ . ఎన్టీఆర్‌ను చూస్తుంటే వావ్ అన్పిస్తుంది. గ్లింప్స్‌లోని ప్రతిఫ్రేమ్ చూస్తుంటే కొరటాల శివ రూపొందించిన సరికొత్త భారీ ప్రపంచం ఆశ్చర్యాన్ని కల్గిస్తోంది.. టైగర్ నటన అద్భుతం అంటూ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ అంతర్జాతీయ స్థాయిసంగీతం అందించారు.. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ ప్రొడక్షన్ బ్యానర్లు అంచనాలను మించేలా ఎక్కడా తగ్గకుండా అన్‌కాంప్రమైజ్డ్‌గా సినిమాను రూపొందిస్తున్నాయి. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# ఫాంటసీ ప్రపంచంలోకి..

కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వం వహిస్తున్న తన తాజా చిత్రం యుఐ ది మూవీ యూనిక్ టీజర్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు.. ఈచిత్రానికి లహరి ఫిల్మ్స్, జిమనోహరన్ అండ్ వీనస్ ఎంటర్‌టైనర్స్, కేపీ శ్రీకాంత్ నిర్మాతలుగా , నవీన్ మనోహరన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తన విలక్షణమైన స్టోరీ టెల్లింగ్‌తో ప్రసిద్ధిచెందిన ఉపేంద్ర ఈసినిమా ఫస్ట్‌లుక్ టీజర్‌తో




ముందుకు వచ్చారు. బర్త్‌డే గ్లింప్స్ ద్వారా తన క్రియేటివ్ విజన్ ప్రదర్శించిన ఆయన వీక్షకులను ఫాంటసీ ప్రపంచంలోకి తీసుకెళ్లారు.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎటుచూసినా చీకటి... దాన్నుంచి తప్పించుకోవటం ఎలా? అని ఉపేంద్ర వాయిస్‌తో టీజర్ ఓపెన్‌గా.. సినిమా కోసం నిర్మించిన వరల్డ్ అద్భుతంగా అన్పిస్తూ ఆసక్తి పెంచింది.. చివరగా, ఎద్దుపై హీరోయిక్ ఎంట్రీ ఇచ్చిన ఉపేంద్ర, ఇందులోఎలాంటి వీరోచిత పాత్ర పోషిస్తున్నారో తెలియజేస్తోంది... గ్రాండ్ విజువల్స్, ప్రపంచస్థాయి విఎఫ్‌ఎక్స్‌ఆకట్టుకునే సంగీతం సరికొత్త అనుభూతిని అందిస్తాయి... మేకర్స్ చెప్పినట్టుగా మొత్తం సీక్వెన్స్ వర్చువల్ రియాలిటీ పైప్‌లైన్‌లో చిత్రీకరించారు.. ఇండస్ట్రియల్ లైట్ అండ్ మ్యాజిక్ క్రియేషన్ టెక్నాలజీని కూడ ఉపయోగించారు.. మేకర్స్ దాదాపు 90శాతం చినరతంలో విఎఫ్‌ఎక్స్ ఉంటుంది. నాలుగు వేర్వేరు స్టూడియోల్లో జరుగుతుంది.. అజనీష్ బి.లోక్‌నాథ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తునానసరు. రేష్మా నానయ్య, నిధి సుబ్బయ్య, మురళీశర్మ,పి.రవిశంకర్‌ప ముఖ్యపాత్రల్లో నటించారు.



న్యూ ఫొటో లుక్: నిధిఅగర్వాల్

# 'పోలీసు వారి హెచ్చరిక'

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ నిర్మిస్తున్నచిత్రం పోలీసు వారి హెచ్చరిక... చిత్రం ప్రస్తుతం పోరాట సన్నివేశాల చిత్రీకరణ జరుపుకుంటోంది. పాన్‌ఇండియానటుడు రవి కాలె, అజయ్ ఘోష్, సంజయ్ నాయర్, అఖిల్ సన్నీలతోపాటు హీరో, హీరోయిన్‌ల బృందంపై టాలీవుడ్ స్టూడియో, చిత్రమందిర్ స్టూడియోస్, చందా నగర్, టీరంగూడా, ఘణపూర్, సామీర్‌పేట్ ప్రాంతాల్లో భారీగా వేసిన సెట్స్‌లో ఫైట్స్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నామనిమేకర్స్ తెలిపారు. అక్టోబర్ 23న ప్రారంభమైన ఈచిత్రం చిత్రీకరణను సింగిల్ షెడ్యూల్‌లోపూర్తిచేస్తామని తెలిపారు. జనవరి నెలాఖరుకు చిత్రీకరణ పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు బాబ్జీ తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత బెల్లి జనార్ధన్ తదితరులు మాట్లాడారు.



# 'జగజ్జీవన్‌రామ్' బయోపిక్ 'బాబూజి'

భారత మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ జీవిత కథ ఆధారంగా ప్రముఖ టివి, చలన చిత్ర దర్శకుడు దిలీప్‌రాజా తెరకెక్కిస్తున్న జగజ్జీవన్‌రామ్ బయోపిక్ 'బాబూజి' సినిమా షూటింగ్ తెనాలికి సమీపంలోని పెదరావూరులో శరవేగంగా జరుపుకుంటోంది.. ఈనేపథ్యంలో దర్శకుడు దిలీప్‌రాజా మాట్లాడారు.. జగజ్జీవన్‌రామ్ స్వగ్రామం బిహార్‌లోని చాంద్వాలో జరిగిన ఒక సన్నివేశాన్ని ప్రస్తుతం చిత్రీకరిస్తున్నట్టు తెలిపారు..వందేళ్ల క్రితం జరిఇన యదార్థ జీవితకథ కాటంతో తెరకెక్కించాలంటే అప్పట్లో విద్యుత్, రోడ్లు, పక్కా భవనాలు లేనందున విశాఖ బీచ్ సమీపంలోని ఎర్రకొండల్లో కళా దర్శకుడు అన్సారీ ఆధ్వర్యంలో అప్పటి కాలం గుర్తుకొచ్చేలా సెట్స్‌వేశామని తెలి పారు. రెండో షెడ్యూల్ షూటింగ్ జరుగుతోందని, గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రిలతో జగజ్జీవన్‌రామ్‌కు ఉన్న సంబంధాలకు సంబంధించిన చిత్రీకరణను తెనాలిలోనే తెరకెక్కించినట్టు తెలిపారు. టైటిల్ పాత్రలో మిలటరీ నరపసాద్, ఆయన కుమార్తె మీరాకుమార్‌గా సీనియర్ నటి తాళ్లూరిరామేశ్వరితోపాటు యుపికి చెందిన నటుడు మీర్‌చోద్రి,కేఆర్‌డి, ముంబై నటి కావ్యకీర్తి,పూజా కఠారి, సుజాత,భాను మున్నంగి, చదలవాడ హరిబాబు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. అనుపమ ఆర్ట్స్ పతాకంపై ఆలూరి సుందర రామయ్య, ప్రదీప్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.



## రాజాం పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా



### జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

రాజాం, జనవరి 8, ప్రభాతవార్త

రాజంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో సోమవారం నాడు జరిగిన అవ్వ, తాతలకు, పెంచిన 3 వేలు పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి. శ్రీనివాసరావు (చిన్న శ్రీను), పెంచిన 3 వేలు పింఛను మొత్తాన్ని రాజాం నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ తలే రాజేష్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. చిన్న శ్రీను మాట్లాడుతూ రాజం పట్నాన్ని సుందరీకరణ చేసి జిల్లాలోనే రెండు వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దామని, దేశంలోనే 3 వేలు రూపాయలు పింఛన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే చెందిందని తెలిపారు. అనంతరం టిడిపి జనసేన పార్టీల నుంచి వైఎస్సార్ సిపి పార్టీలోనికి చేరిన వారికి కండువా కప్పి సావధానంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్రావు, ఎంపీపీ ప్రతినిధి లావేటి రాజగోపాల్, జడ్పిటిసి బండి నరసింహులు, వైస్ ఎంపీపీలు వెంకటేష్, రాజం టౌన్ వైసీపీ కన్వీనర్ పాలవల శ్రీనివాసరావు, వివిధ మండలాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికైన ఎన్సిసి విద్యార్థి: ఉదయ్ కిరణ్



రాజాం, జనవరి 8, ప్రభాతవార్త

రాజాం జిసిఎస్ఆర్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న ఎన్సిసి 14ఏ బెటాలియన్‌కీ చెందిన ఏకైక విద్యార్థి ముచ్చు పల్లి ఉదయ్ కిరణ్ అనే విద్యార్థి జనవరిలో 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికయ్యారు. ఎంపికైనందుకు కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తం, ఎన్సిసి కెప్టెన్ ఎస్.వెంకట్రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## అంగన్వాడీలు సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆగదు .. సిఐటియు ప్రజాసంఘాలు

కొత్తూరు, జనవరి 7ప్రభాతవార్త



మండలకేంద్రమైన కొత్తూరులో గతకొద్దిరోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నసంగతి పాఠకులకు విదితమే. ఈ కార్యక్రమంలో సోమవారం అంగన్వాడీలు సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం ఆగదని సిఐటియు ప్రజాసంఘాలు ఈరోజు కొత్తూరు మండలకేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరిను నిరసిస్తూ బ్లాక్ బెలూన్లు ఎగరవేసి ప్రదర్శన చేశారు. అనంతరం అంభేద్కర్ విగ్రహం ఎదుట నిరశన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు. కె.హేమలత. ధనలక్ష్మి. అమ్మాయమ్మ, జలజాక్షీ బోడమ్మ, నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకుండా అంగన్వాడీలు ను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ నాటి నల్లచట్టం ఎస్మాను అంగన్వాడీ సమ్మెను జి.ఓ.2 ద్వారా అణిచివేయటానికి చూస్తే పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో లక్ష్మీ, అరుణ, మధురవేణి, రజనీ, అమ్మాయి, భార్గవి, ప్రజాసంఘాలు నాయకులు, సిర్ల, ప్రసాద్, నిమ్మక, అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు



కొత్తూరు, జనవరి 7,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఏపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్ సూర్య నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలు చేపట్టారు. ఈ మేరకు స్టాల్ వద్దకు కొత్తూరు ముఖ్య అతిథిగా నరసింహులు హాజరయ్యారు. స్టాల్ వద్ద జరుగుతున్న మార్కెటింగ్ తీరును అభినందించారు. ఈ వారం ముఖ్యంగా బొప్పాయి, మునగ, అరటి కాయలు, పెండ్లము, కందులు, ముల్లంగి, టమాటా, రెడ్ రైస్, బెల్లం, చోడి పిండి తదితర అమ్మకాలు జోరుగా జరిగినట్లు మాస్టర్ శిక్షకులు ఎస్ సూర్య నారాయణ పేర్కొన్నారు. కార్యక్రమానికి, బీజేపీ మండల అధ్యక్షులు నర్సింహులు ఎంటి ఎస్ సూర్యనారాయణ, యూనిట్ ఇన్చార్జి పెంటయ్య, జనార్ధన, చిన్నమ్మి, గోవింద్, మొఖలింగం, మాధవి, చిన్న, స్వాతి హాజరైనారు.

## 6వ వార్డ్‌లో పింఛన్లు పంపిణీ




ఇచ్ఛాపురం, జనవరి 8, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి ఆరో వార్డులో వైఎస్సార్ పెన్షన్ కానుక పింఛన్లు పంపిణీ చేశారు. 2750 నుండి 3000రూపాయలు పెంచిన పింఛన్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోకి పాలభిషేకం లబ్ధిదారు చేతుల మీదుగా చేసారు. ఈ కార్యక్రమంలో పరపటి మంజులత రెడ్డి మరియు యూత్ ప్రెసిడెంట్ పి కోటేశ్వరరావు రెడ్డి పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలు సంక్రాంతి సెలవులు పాటించాలి

ఇచ్ఛాపురం, జనవరి 8,ప్రభాతవార్త



ప్రభుత్వం ఆదేశాలు మేరకురాష్ట్రంలో సంక్రాంతి సెలవులను జనవరి 9వ తేదీ నుండి 18వ తేదీ వరకు ప్రకటించినట్లు నియోజకవర్గ ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు చాట్ల తులసీదాసు రెడ్డి చెప్పారు.ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఈ సెలవులను ప్రైవేట్ విద్యాసంస్థలు కచ్చితంగా అమలు చేయాలని, సెలవు దినాలలో పాఠశాలలు నిర్వహించరాదని, ప్రభుత్వ సూచనలను పాటించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను కోరుతున్నట్లు చెప్పారు.

## మండపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



ఇచ్ఛాపురం, జనవరి 8, ప్రభాతవార్త

మండపల్లి పంచాయితీలో సీసీ రోడ్ నిర్మాణానికి సర్పంచ్ పిట్ట శశిరేఖా రెడ్డి భూమి పూజ చేశారు. ఉపాధిహామీ నిధులతో పనులు చేపడుతున్నారు. గాంధీ విగ్రహం నుంచి ఆంధ్ర ఒడిశా సరిహద్దు వరకు పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పిట్ట మామయ్య రెడ్డి, మోహన్‌దాస్, పొలయ్య, తుంబా బెహేరా, వల్లభ రావు, సారధి, భరత్, ప్రకాశ్, అప్పలస్వామి, నూకయ్య, కురయ్య, అసి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



ఇచ్ఛాపురం, జనవరి 8,ప్రభాతవార్త

అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. శాంతికేతన్ స్కూల్‌లో చైర్మన్ దక్కాత కృష్ణమూర్తి రెడ్డి, జ్ఞాన భారతి స్కూల్‌లో సెక్రటరీ జోహార్ ఖాన్, స్వర్ణ భారతి స్కూల్‌లో చాట్ల తులసీదాసు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. లొద్దపుట్టిలో హెచ్ ఎమ్ ఉషారాణి, పంజా వీధి పాఠశాలలో హెచ్ ఎమ్ ధనలక్ష్మి, డొంకురు స్కూల్లో హెచ్ ఎం సరోజిని, వెంకటేశ్వర స్కూల్‌లో కరస్పాండెంట్ గోరు డిల్లేష్,పురుషోత్తపురం స్కూల్‌లో హెచ్‌ఎం లత, రవీంద్రభారతిలో ప్రిన్సిపాల్ గెడల కన్నం నాయుడు, కొలిగాం స్కూల్లో హెచ్‌ఎం వాసుదేవరావు, ఈదుపురం స్కూల్లో హెచ్‌ఎం రామారావు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. భోగి మంటలు వేశారు. పిల్లలు సంప్రదాయ సాంస్కృతిక వేషధారణలో ఆకట్టుకున్నాయి.

## శ్రీరాముని అక్షింతలు పంపిణీ



ఇచ్ఛాపురం, జనవరి8, ప్రభాతవార్త

ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముని ఆలయ ప్రతిష్టలో భాగంగా అక్షింతలు పంపిణీ చేశారు. డబ్బూరి వీధి, ఉప్పల వీధి తదితర ప్రాంతాల్లో తిరువిధి నిర్వహించారు.

## ఉంగరాడమెట్ట ఏపీజీవీ బ్యాంకు స్థల మార్పిడి

రేగిడి, జనవరి 8, ప్రభాతవార్త




మండలంలోని ఉంగరాడ మెట్ట స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ స్థల మార్పిడి జరిగిందని ఏపీజీవీ బ్యాంక్ మేనేజర్ పి.ఈశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బ్యాంకు మేనేజర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఏపీజీవీ బ్యాంకు స్థల మార్పిడి జరిగిందని ఉంగరాడ మెట్ట వద్దనే ఉంగరాడ గ్రామానికి వెళ్తున్న త్రోవలో బ్యాంకు కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రేగిడి అందాల వలస మండలంలో గల బ్యాంకు సేవలు వినియోగించుకుంటున్న ప్రజలందరూ ఈ విషయాన్ని గ్రహించాలని తెలిపారు. మేనేజర్‌తో పాటు అకౌంటెంట్ ఈశ్వరరావు సిబ్బంది ఉన్నారు.

## మండల సమావేశం రసాభాస...

### తొడగొట్టిన వైకాపా సర్పంచ్... సర్పంచ్‌పై దూసుకుపోయిన తెదేపా ఎంపిటిసి.. ఎంపీపీ జోక్యంతో సద్దుమణిగిన గొడవ...



కంచిలి, జనవరి 8, ప్రభాతవార్త

కంచిలి మండల కార్యాలయంలో ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సమావేశం రసాభాసగా సాగింది. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సమావేశం వైయస్సార్ పార్టీ శ్రీరాంపురం వైకాపా సర్పంచ్ బల్లెడ సుమన్ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ మాదిన విమల మధ్య సెల్ఫోన్ టవర్ విషయం సమస్యపై ఘర్షణ జరిగింది. ఓకేనా ఒక సమయంలో సర్పంచ్ తొడగొట్టడంతో ఎంపీటీసీ వేముల అతనిపై దూసుకుపోయింది. గొడవ ముదురుతుండడంతో ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, కలుగజేసుకొని ఇద్దరిదీ తప్పుందని సమావేశం లో ఇరువురు ప్రవర్తన సరి కాదని వారించడంతో గొడవ సద్దుమణిగింది. ఎంపిటిసి మాట్లాడుతూ కత్తివరం రెవెన్యూ పరిధిలో రెండో విడత జగనన్న భూ సర్వేలో పొరపాట్లు జరిగాయని రెవెన్యూ అధికారులు రైతుల భూములు సరిగ్గా నమోదు చేయలేదని దీనివలన రైతులంతా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తహశీల్దార్ హైమావతి కలుగు చేసుకుని ఆ రెవెన్యూ పరిధిలో భూమి రీ సర్వే మరలా చేపడతామని చెప్పరు. పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రామదాసు మాట్లాడుతూ ఒరిస్సా నుంచి అక్రమంగా ధాన్యం జరుగుతుందని అధికారులు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరరావు ఆర్బికె అధ్యక్షులు లడ్డు కేసరి పాత్ర, వైకాపా మండల అధ్యక్షులు మృత్యుంజయం, మండల ప్రత్యేక అభినందనలు దుర్గాసి ధర్మారావు, వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరామ అక్షతలకు ప్రత్యేక పూజ



రేగిడి, జనవరి 8, ప్రభాతవార్త

మండలం పెద్ద లింగాల వలస గ్రామంలో గల శ్రీరామ మందిరంలో అయోధ్య నుండి వచ్చిన శ్రీరామ అక్షతలకు ప్రత్యేక పూజ కార్యక్రమం గత రెండు రోజులుగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు బృందావనం సీతారామాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీతారామాచార్యులు మాట్లాడుతూ ఈనెల 22వ తారీఖున అయోధ్య శ్రీరామ జన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో గర్భగుడిలో బలరాముని ప్రాణ ప్రతిష్ట చేపడుతుండడం వల్ల భక్తులందరికీ స్వయంగా అయోధ్య నుండి వచ్చిన శ్రీరామ అక్షతలు మందిరం వద్దకు చేరుకున్నాయని ఈ శ్రీరామ అక్షతలకు ప్రత్యేక పూజ గత రెండు రోజులుగా నిర్వహించడం జరుగుతుందని మరో మూడు రోజులు ప్రత్యేక పూజ నిర్వహించి భక్తులందరకు శ్రీరామాక్షతలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అక్షరాలను భద్రపరచుకొని అయోధ్యలో ప్రతిష్ట సమయంలో సుముహూర్త సమయంలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం ఒంటి గంట లోపు శిరస్సుపై వేసుకుని శ్రీరామ స్వామివారి పాత్రులు కాగలరని తెలిపారు. వీరితో పాటు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు ఉన్నారు.

## పురుషోత్తపురంలో జగనన్న గ్లోసైన్ బోర్డులు ధ్వంసం




ఇచ్ఛాపురం, జనవరి 8, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి పురుషోత్తపురంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్లోసైన్ బోర్డులు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఇటీవల మా నమ్మకం నువ్వే జగన్ పేరుతో బోర్డులు అన్ని షాప్‌లకి కార్యకర్తలు ఇంటికి కోరుకున్న మేరకు అందించారు. ఇటీవల ఒక రాజకీయ నాయకుని జన్మదినం సందర్భంగా జరిగిన పార్టీలో చించి వేసినట్లు 1వ వార్డు కౌన్సిలర్ ప్రేమకుమార్ చెప్పారు. తిరిగి మరోసారి పార్టీ జండా దిమ్మ కూడా ధ్వంసం చేశారని చెప్పారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## అవ్వాతాతలకు అండగా.. ముఖ్యమంత్రి జగన్

### టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి

కోటబొమ్మాళి, జనవరి 8, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అవ్వాతాతల కు అండగా నిలిచారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజక వర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. అమె సోమవారం మండలం హరిశ్చంద్రపురం సచివాలయం పరిధిలో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపును స్థానిక సర్పంచ్ గురువెల్లి కేశవరావు అద్వర్యంలో పెంచిన పింఛన్లు రూ.3వేలను అవ్వాతాతలకు వీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత టిడిపి పాలనలో పింఛన్‌లు కోసం ఎంత ఇబ్బంది పడేవరో మీకు తెలుసని క్యూలో నిలబడి వేచి ఉండి తెచ్చుకునేవారని ఈ ప్రభుత్వంలో ప్రతినెల ఉదయాన్నే ఇంటి వద్దకు వాలంటీర్లు వచ్చి పింఛన్ పంపిణి చేయడం జరుగుతుంది అని వివరించారు. అయితే ప్రస్తుత ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రతీ ఒక్కటి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అర్హులకు ఇచ్చే సామాజిక ఫించన్ మొత్తాన్ని రూ.3వేలకు పెంచి, నూతన సంవత్సర కానుకగా వారికి అందించడం జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలు, హామీల అమలు వైనంపై ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట తప్పని ముఖ్యమంత్రి లభించడం రాష్ట్ర ప్రజల అదృష్టం అని కొనియాడారు. త్వరలోనే జరిగే ఎన్నికల్లో మరోసారి జగన్ మోహనరెడ్డికి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీలు బగాది దివాకర్, పూజారి సత్యం, సచివాలయ అధికారులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలు ఊరేరిగింపు

కోటబొమ్మాళి, జనవరి 8, ప్రభాతవార్త



మండలంలోగల యలమంచిలి గ్రామంలో సోమవారం అయోద్య నుంచి వచ్చిన బాలరాముని పూజాక్షితలు కలశాలతో శోభ యాత్ర జరిగింది. రామభక్తులు, మాతృమూర్తు లు, గ్రామపెద్దలు, యువకులు విశేషంగా పాల్గొన్నారు. ఇంటింటికి ఆయోధ్య పూజా అక్షతలు, భవ్యమైన రామమందిర చిత్రపటాలు, మరియు రామాలయ ప్రాణ ప్రతిష్ట ఆహ్వాన పత్రికలను సాంద్రయాబద్దంగా మాతృమూర్తులు కుంకుమ బొట్టు పెట్టి, వారికి అందించడం జరిగింది. ఇంటింటికి కళశాలతో వచ్చి వారికి హారతులు ఇచ్చి అయోధ్య నుంచి వచ్చిన వాటిని స్వీకరించడం జరిగింది. గ్రామంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక సంస్థ సభ్యులు, రామభక్తులు కెల్లి లత్సన్న స్వామి, నారాయణస్వామి, మెట్ట మన్మధరావుస్వామి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై ప్రభుత్వం కన్నెర్ర




కోటబొమ్మాళి, జనవరి 8, ప్రభాతవార్త

అంగన్వాడీలు 27 రోజులుగా కనీసవేతనాలు కోసం సమ్మె చేస్తుంటే వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కారం చేయడం చేతకాని ప్రభుత్వం ఎస్మా ప్రయోగించటం దుర్మార్గమని అంగన్వాడీలు మండి పడ్డారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టి ఎస్మా జీవోను రద్దుచేయాలని కోరుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ. 5లక్షలు, వేతనంలో సంఘం పించన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్‌కు వయోపరిమితి 50సం.కు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలు చేయాలని తదితర డిమాండ్‌లు ను ప్రభుత్వం చెల్లించాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, గొండు నీలన్న, దుంపల సుధర్శన, అంగన్వాడీ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## హరిశ్చంద్రపురం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

కోటబొమ్మాళి, జనవరి 8, ప్రభాతవార్త



మండలం హరిశ్చంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యా యుడు నూక లక్ష్మణరావు ఆద్వర్యంలో విద్యార్థులు పాఠశాల అవరణలో ముగ్గులు, బోగిమంటలు వేసి, పిండి వంటలు తయారుచేసి సంక్రాంతి పండగను ముందస్తుగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రాదాయ దుస్తులు ధరించి గొబ్బెమ్మల పాటలు, తప్పెడుగుళ్లు, తదితర ఆటలతో చేసిన నృత్యం పలువురుని ఆలరించింది. ఆదునాతన యుగంలో కూడా సాంప్రాదాయాన్ని పునికి పుచ్చుకోవటంతో గ్రామంలో సంక్రాంతి ముందే వచ్చినట్టు చూపర్లకు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నూక లక్ష్మణరావు మాట్లాడుతూ నేటి పిల్లలకు మన పెద్దలు జరుపుకొనే పండగలు గూర్చి పురాతన సంప్రదాయం గూర్చి తెలియజెప్పడానికే ఇటువంటి వేడుకలు దొహదపడతాయని అన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## సీఎం జగనన్నను మళ్లీ మళ్ళీ గెలిపించండి : ఎమ్మెల్యేరెడ్డి శాంతి



హిరమండలం, జనవరి 8, ప్రభాతవార్త

అవ్వ తాతలకు ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని మళ్లీమళ్ళీ సీఎంగా జగనన్నను గెలిపించాలని పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పేర్కొన్నారు. సోమవారం మండలం లోని గులుమూరు గ్రామంలో వైఎస్సార్ పెన్షన్ కానుక ,ఇకపై నుండి రూ.3వేలకి పెంపు ఉత్సవలి కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎమ్మెల్యే శాంతి హాజరయ్యారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిఅని అందరూ ఆదరించి మళ్లీ గెలిపించుకోవాలని ఎమ్మెల్యే శాంతి పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 99% నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తుంటారని.. వారి కల్లబొల్లి మాటలు ప్రజలెవరు నమ్మవద్దని హితువు పలికారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విజయాన్న ఎవరు ఆపలేరనిఆమె స్పష్టం చేశారు. జై రెడ్డి శాంతమ్మ మా నియోజకవర్గం ఎమ్మెల్యే నువ్వే నమ్మ అని ప్రజలు జైజైలు పలికారు. ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ అంద వరం వెంకట్ సురేష్, వైస్ ఎంపీపీ వంగ పల్ల చిన్నారావు, మండలం వైస్సార్సీపీ యూత్ ప్రెసిడెంట్ చక్కబాలకృష్ణ, టి మురళి దర్, సర్పంచ్ వి జ్యోతి, నక్క ఆనంద్, గొర్లె తిరుపతి, కె పాల్గుణ రావు,, యార్లంకి రమణయ్య, వి.సింహచలం, సచివాలయం సిబ్బంది, గ్రామవాలంటీర్లు పింఛన్ దార్లు, గ్రామస్తులు, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి



ఆమదాలవలస, జనవరి 8, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాల ఆర్థికలబ్ధితో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సమృద్ధి సాధించాలని మెప్మా జిల్లా సంస్థాగత బలోపేత నిపుణులు బి.రామారావు అన్నారు. ఈమేరకు సోమవారం మునిసిపల్ కార్యాలయంలో పట్టణ, స్లం సమాఖ్యల ఆర్పీలకు మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయం సంఘాలు సంస్థాగతంగా బలోపేతం అయినప్పుడే సుస్థిర అభివృద్ధి సాధించగలరని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి పెద్దఎత్తున తోడ్పాటును అందిస్తున్న వైనాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకులద్వారా అధిక మొత్తంలో రుణసౌకర్యం కల్పించడం, వడ్డీ, ఆసరా (రుణమాఫీ), స్వయం ఉపాధి కల్పనకు అదనపు ఋణ ప్రోత్సాహాలు కల్పించడం జరుగుతోందన్నారు. వీటితోపాటు జగనన్న మహిళా మార్టులు, పట్టణ ప్రగతి యూనిట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సభ్యురాలు సంఘంలో జరుగుతున్న ఆర్థిక లావాదేవీల అక్షరాస్యతను కలిగి ఉండడం ద్వారా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను సంఘ స్థాయిలో సభ్యులకు అవగాహన కల్పించాలని చెప్పారు.బ్యాంకులింకేజీ, జీవనోపాధుల, సామాజిక భద్రతా బలోపేత నిపుణులు ఎస్.వెంకటరావు, బి.భాస్కరరావు, వి.విజయకుమారి, స్థానిక సిబ్బంది రాజేష్ కుమార్, నాగమణి, అమ్మినాయుడు, ఆర్పీలు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన వంగర మండల ఎంపీపీ సురేష్ ముఖర్జీ

వంగర, జనవరి 8, ప్రభాతవార్త



మండలంలో సోమవారం ఎంపీపీ కార్యాలయంలో వార్త క్యాలెండర్‌ను ఎంపీపీ ఉత్తరవెల్లి సురేష్ ముఖర్జీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో కన్నా పత్రికా రంగం గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మురుగునీటితో మగ్గిపోతున్న కేజీ బీవీ విద్యార్థులు సిబ్బంది



వంగర జనవరి 8, ప్రభాతవార్త

మురుగు నీటి కష్టాలు కేజీ బీవీ విద్యార్థులను వెంటాడుతున్నాయి. దుర్గంధ భరితమైన వాసన నీటితో వంగర కేజీబీవీ కాలేజీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నీటితో వారు కాలేజీలో మగ్గిపోతున్నారు. కాలేజీ విద్యార్థులు, సిబ్బంది అందరూ ఈ మురుగు నీరుతో గత రెండు నెలలుగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఎవరికీ పట్టటం లేదు. దీంతో చేసింది లేక విద్యార్థులు, సిబ్బంది భరించలేని కంపు కొడుతున్న ప్పటకీ చేసిందులేక మానసికంగా ఎన్నో ఇబ్బందులు పడకతప్పటం లేదని ఆందోళన మధ్య కొట్టు మిట్టాడుతున్నారు. నీటుపోయేదారిలేక సంభందిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ మురుగు నీటి సమస్యను పరిష్కరించటానికి చొరవ తీసుకోవటం లేదన్న విమర్శలున్నాయి. కేజీబీవీ కాలేజీ విద్యార్థులకు మురుగు నీటి బాదలు తీర్చే దెవ్వరుఎన్నాళ్ళ కన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఎవరోపడుతున్నారులే, మనకెందున్నట్లు వ్యవరిస్తున్నరా అందరూ భావిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తంకాక తప్పటం లేదు. 320 మంది విద్యార్థులు, సుమారుగా 25 మందివరకూ ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అందరూ గత రెండు నెలలుగా ఇబ్బందులు పడుతున్నారు. నీరు కాలేజీ పక్కన ఉన్నటువంటి పెద్ద గుంత నిండి పోయినప్పుడల్లా ఇంజిన్లుతో బయటకు తోడువేస్తున్నప్పటకీ, కాలేజీ వెనుక భాగమంతా నిత్యం నీటితో నిండి అందరకూ కంపు కొడుతూ నిత్యం కాలేజీ మొత్తం పైన దుర్గంధమైన భరించ లేని వాసనలు, రాత్రింబవల్లు దోమలు బాధలతో సతమత మవుతున్నారు. ఈసమస్యను ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. నెలలుగా విద్యార్థులు, స్టాఫ్, మురుగు నీటి, ఈ నీటి వల్ల దోమలు తదితర ఇబ్బందులతో బాధలు పడుతున్నప్పటికీ పట్టించుకోవటం లేదన్నవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మురుగు నేరుపోయే దారులు మూసువేయ టం వల్ల నీరు పోదు, విద్యార్థులు, సిబ్బంది బాధలు తప్పటం లేదు. సంభందిత అధికారులు కల్పించుకొని యుద్ధ ప్రాతిపదికన శాశ్వితంగా వ్యర్థమురుగు నీరు బయటకు పోయే మార్గాన్ని ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. 10రోజులు మురుగునీటి ఇబ్బందులు లేనట్లే? ప్రస్తుత పండుగ సెలవులు నేటి 9 నుంచి 18 వరకూ విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వటంతో ఈ పదిరోజులు ఈ మురుగు నీటి ఇబ్బందులు తప్పునట్లేనని చెప్పకతప్పదు. దీంతో విద్యార్థులు, సిబ్బంది ఊపిరి పీల్చు కొంటున్నారు.

సిక్కోలు డ్వాక్రా బజార్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, జనవరి8, ప్రభాతవార్త

సిక్కోలు డ్వాక్రా బజార్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. మున్సిపల్ గ్రౌండ్లో జనవరి 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఏర్పాటు చేసిన సిక్కోలు డ్వాక్రా బజార్ ను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వారం రోజులు ప్రదర్శనలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని స్వయం సహాయక సంఘాల సభ్యులను ఆయన అడుగగా ఏ విధమైన ఇబ్బందులు లేవని స్వయం సహాయక సంఘాల సభ్యులు తెలిపారు. స్టాల్స్ అన్నింటిని పరిశీలించి ఎక్కడ నుండి వచ్చారు, వ్యాపారం ఎలా ఉందని కలెక్టర్ అడుగగా వ్యాపారం బాగుందని, మరిన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సభ్యులు కలెక్టర్ ను కోరారు. ఇతర ప్రాంతాలలో కూడా జిల్లా స్టాల్స్ ఏర్పాటు చేసి మన ఉత్పత్తులు అడిగే విధంగా ఉండాలన్నారు. డిఆర్డిఎ పిడి విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.



9-1Pg10:Layout 1 1/1/02 5:48 AM Page 1





## వరల్డ్‌కప్‌కు ముందు అఫ్ఘాన్‌తో టి20 సిరీస్

### 11న మనాలిలో తొలి టి-20

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా పర్యటననుముగించిన టీమిండియా సొంతగడ్డపై ఈనెల 11నుంచి ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు టి20ల సిరీస్‌కు తలపడుతోంది. రోహిత్‌కెప్టెన్సీ లోజట్టు ఇప్పటికే సిద్ధం అయింది. జూన్‌లో టి20 ప్రపంచకప్ జరగనున్న క్రమంలో ఆఫ్ఘన్‌సిరీస్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. మెగాటోర్నీకి ముందు ఆడే ఏకైక టి20 సిరీస్ ఇదేకావడంతో ఆఫ్ఘనిస్తాన్‌లోకూడా ఉత్కంఠ ఉంది. 14నెలలుగా పొట్టిఫార్మాట్‌కు దూరంగా ఉన్న రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీలు ఈసిరీస్‌తో రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధం అయ్యారు. అజిత్ అగార్కర్ ఆధ్వర్యంలోని బిసిసిఐ సెలక్షన్‌కమిటీ ప్రకటించింది. ఇ కెఎల్‌రాహుల్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహనమద్‌సిరాజ్‌లకు రెస్ట్ ఇచ్చిన సెలక్షన్‌కమిటీ వీరితోపాటే సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్ పాండాన, రుతురాజ్‌గైక్వాడ్, మహ్మద్‌షమీలకు కూడా విశ్రాంతి ఇచ్చింది. ఇషాన్‌కిషన్‌కూడా దూరంగానే ఉన్నాడు. ఆతనిస్థానంలో వికెట్‌కీపర్‌సంజూశాంసన్ వచ్చాడు. కోహ్లీ రోహిత్‌ల రీ ఎంట్రీ నేపథ్యంలో తుదిజట్టు ఎలా ఉంటుందనేదే ఆసక్తిగా ఉంది. 11వ తేదీ మొహాలి వేదికగా జరిగే తొలిటి20లో ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్‌లు బరిలోకి దిగవచ్చని అంచనా. లెఫ్ట్‌రైట్ కాంబినేషన్‌తోపాటు తొలిబంతినుంచే హిట్టింగ్‌చేసే సామర్థ్యం యశస్వికి ఉండటంతో గిల్‌కు బదులు ఆతడికే ఛాన్స్ ఇస్తారు. ఫస్ట్‌డౌన్‌లో విరాట్‌కోహ్లీన ఆలుగోప్లేస్‌లో గిల్‌తోపాటు తిలక్‌వర్మ, శివమ్‌దూబేల్లో ఒకరు ఆడతారు. తుది అంచనా జట్టుగా చెప్పుకుంటే రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్/శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శివమ్‌దూబే/తిలక్‌వర్మ, రింకూసింగ్, జితేష్‌శర్మ, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, ముకేష్‌కుమార్‌లు ఉంటారని చెప్పుకోవచ్చు.

## పారిస్ ఒలింపిక్స్‌కు ఇద్దరు యువషూటర్లు



**న్యూఢిల్లీ:** భారత యువ షూటర్లు వరుణ్ తోమర్, ఈషాసింగ్‌లు 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. ఇండోనేసియాలోని జకార్తాలో జరుగుతున్న ఆసియా క్వాలిఫయర్స్‌లో భారత యువషూటర్లు వరుణ్‌తోమర్, ఈషా సింగ్‌లు బంగారుపతకాలు సాధించారు. పదిమీటర్ల ఎయిర్‌పిస్టల్ ఈవెంట్‌లోపురుషులవిభాగంలో వరుణ్, మహిళల విభాగంలో ఈషా మొదటిస్థానంలో నిలిచి ఒలింపిక్స్ బెర్త్‌లు ఖరారుచేసుకున్నారు. ఈ ఏడాదిజులై ఆగస్టునెలల్లో జరిగే పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనేభారత షూటర్ల సంఖ్య వీరిద్దరితో 15కి పెరిగింది. 20 ఏళ్ల వరుణ్ 239.6 పాయింట్లతో తొలిస్థానంలోన ఇలిచాడు. అర్జున్‌సింగ్ చీమా 237.3 పాయింట్లతో రజతం అందుకున్నాడు. మంగోలియా షూటర్ ఎంక్‌తైవాన్ 217.2 పాయింట్లతో కాంస్యపతకాన్ని గెలిచాడు. ఈషాసింగ్ 243.1 పాయింట్లతో స్వర్ణం కైవసం చేసుకుంది. పాక్‌కు చెందిన షూటర్ కిష్మలాతలత్ 236.3 పాయింట్లతో రజతం భారత్‌కు చెందిన రిథమ్ సాంగ్వాన్ 214.5 పాయింట్లతో కాంస్యపతకాలుసాధించారు. 10 మీటర్ల ఎయిర్‌పిస్టల్ టీమ్ విభాగంలో తోమర్ 586, అరుజ్జున్ 579, ఉజ్వల్‌మాలిక్ 575 పాయింట్లతో మొత్తం 1740 పాయింట్లు సాధించి బంగారుపతకం అందుకున్నారు. ఇరాన్‌జట్టుకు రజతం, కొరియా బృందానికికాంస్యపతకాలు దక్కాయి. ఈషాసింగ్, రిథమ్, సురభిరావుబృందం 1736 పాయింట్లుతో కూడా టీమ్ విభాగంలో స్వర్ణం అందుకుంది. సోమవారం ఒక్కరోజే భారత్ ఆరుపతకాలు సాధించింది.

### అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ-ఆర్డిటి, ఫౌండేషన్ లాలిగా సహకారంతో

# ఇన్‌స్పైర్ కప్ 3వ ఎడిషన్


### అండర్-17 బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్-ఇన్‌స్పైర్ కప్, బాలికలకు ఒక జాతీయ స్థాయి వేదికను అందించడమే లక్ష్యం

#### ఫాస్ట్ అండ్ అఫ్ న్యూట్రిషన్ భాగస్వామి బ్యాంకు ఆఫ్ బరోడా నగదు బహుమతి భాగస్వామి

**అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో:** ఆర్డిటి యొక్క అభివృద్ధి కోసం క్రీడల విభాగం అయిన అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, ఫౌండేషన్ లాలిగా సహకారంతో, భారతదేశం అంతటా అభివృద్ధి చెందుతున్న బాలికల కోసం అండర్-17 బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఇన్‌స్పైర్‌కప్ మూడవ ఎడిసన్‌ను అనంతపురం క్రీడా గ్రామంలో 2024 జనవరి 3 నుంచి 7వ తేది వరకు నిర్వహించింది. ఆర్డిటి, అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ద్వారా నిర్వహించబడే ఇన్‌స్పైర్ కప్ వార్షిక ఫుట్ టోర్నమెంట్‌ను లాలిగా ఫౌండేషన్ భాగస్వామ్యంతో, ప్రతి భావంతులైన బాలికలకు వారి నైపుణ్యాలు, సామర్థ్యాలను ప్రదర్శించ దానికి వేదికను సృష్టించి, చాలా మంది బాలికలను ఫుట్‌బాల్‌ను కొన సాగించేలా ప్రోత్సహిస్తుంది. ఇన్‌స్పైర్ కప్‌మొదటి ఎడిషన్‌ను 2022 లో ఐదు జట్లతో నిర్వహించగా, గత సంవత్సరాలుగా టోర్నమెంట్ విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగించింది. ఈ మూడవ ఎడిషన్ లో భారతదేశం నలుమూలల నుంచి 8 జట్లు పాల్గొన్నాయి. ఇన్‌స్పైర్ కప్ యొక్క మొదటి రెండు ఎడిషన్‌లలో కంపాషన్ ఎఫ్‌సి ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన మూడవ ఎడిషన్ ఫైనల్స్‌లో అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టు కంపాషన్ ఎఫ్‌సిజట్టుని 3-0తో ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ టోర్నీలో ఎఫ్‌సి (గోవా), లిబర్టీ లేడీస్ (తమిళనాడు), లైఫ్‌స్పోర్ట్స్ (తమిళనాడు), నాంది (గుజరాత్), గుజరాత్ స్పోర్ట్స్ స్కూల్ గుజరాత్), అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ (ఆంధ్రప్రదేశ్), మహిళ జన్ అధికార సమితి (రాజస్థాన్), అనంతపురం యునైటెడ్ (ఆంధ్రప్రదేశ్) అనే 8 జట్ల నుంచి మ ఒత్తం 144 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారు. ఇన్‌స్పైర్ కప్ యొక్క మూడవ ఎడిషన్‌లో నగదు బహుమతి భాగస్వామి, బ్యాంక్ ఆఫ్ బరోడాతోపాటు భారతదేశంలోని ప్రముఖ పోషకాహార రబాండ ఫాస్ట్ అండ్‌ఆఫ్ న్యూట్రిషన్ భాగస్వా మిగా టోర్నమెంట్‌కు సహకారం అందించాయి. భారతదేశం అంతటా బాలికల అకాడమీలు, బాలికల క్లబ్‌ల కోసం నాణ్యమైన పోటీ వేదికను సృష్టిస్తూ, ఇన్‌స్పైర్‌కప్ భారతదేశంలోని మహిళల ఫుట్‌బాల్‌ను అభి వృద్ధి చేయడంలో అడుగులు వేస్తోంది. రౌండ్-రాబిన్ లీగ్, నాకౌట్ ఫైన ల్ ఫార్మాట్‌లలో నిర్వహించబడే ఈటోర్నమెంట్ సాంస్కృతిక మార్పి డి యొక్క ప్రాముఖ్యతను కూడా నొక్కి చెప్పడానికి 4-ఎ-సైడ్ మినీ- ఫుట్ బాల్‌గేమ్, అనంతపురంజిల్లా, రాప్తాడు గ్రామంలోని ఆమె హస్త కళల కేంద్రంలోని వస్తువుల సందర్శన వంటి పాఠ్యేతర కార్యకలాపాల ద్వారా అవకాశం కల్పిస్తుంది. టోర్నీ గురించి ఏఎస్ఏ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు మాట్లాడుతూ.. టోర్నమెంట్‌లో జట్ల శక్తి వంతమైన, అద్భుతమైన ఆటను చూసి చాలా సంతోషిస్తున్నాము. ఇన్‌స్పైర్ కప్ రెండు సంవత్సరాల క్రితం 5 జట్లతో ప్రారంభమైంది. కొత్త జట్ల కొత్త జట్ల చేరికతో ప్రతి సంవత్సరం అభివృద్ధి చెందుతూ ఉంది. క్రీడాకారిణుల నాణ్యతలో చాలా మంది మెరుగుదలని చూస్తున్నాము. సవాళ్లు ఉన్నప్పటికీ ప్రతి జట్టు ఎంతో కృషి చేసి భాగస్వామ్యులు అయినందుకు, నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. గెలుపొందిన అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ టీమ్‌కి అభినందనలు అని అన్నారు. విజేత : అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ 3-0తో కంపాషన్ ఎఫ్‌సిని ఓడించి టోర్నమెంట్‌ను గెలుచుకుంది. ఏఎస్ఏ జట్టుకు చెందిన సాయి వర్షిత 3 గోల్స్ చేసింది. బెస్ట్ గోల్ కీపర్-సోఫ్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ టీమ్ నుంచి ప్రిషా ఠాక్కర్, బెస్ట్ డిఫెండర్-అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టుకు చెందిన యష్నశ్రీ, బెస్ట్ ప్లేయర్-కంపాషన్ ఎఫ్‌సి టీమ్ నుంచి ఫాతిమా, టాప్‌స్కోర్-కంపాషన్ ఎఫ్‌సి జట్టు నుంచి పర్ల్ ఫెర్నాండెజ్ టోర్నమెంట్ మొత్తంలో 17 గోల్స్ చేసింది.



ఇన్‌స్పైర్ కప్ 3వ ఎడిషన్ కార్యక్రమంలోని దృశ్యం



## ఐపిఎల్2024 కోసం హార్ధిక్ కఠోర శ్రమ

**బెంగళూరు:** టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ గాయం కారణంగా వన్డే వరల్డ్‌కప్ టోర్నీ మధ్యలోనే తప్పుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి జట్టుకు హార్ధిక్ దూరంగానే ఉన్నాడు. స్వదేశంలో ఆస్ట్రేలియాతోజరిగిన టి20 సిరీస్‌కు, దక్షిణాఫ్రికా పర్యటన కూడా పాండ్యా వదిలేసాడు. జనవరి 11నుంచి ఆఫ్ఘన్‌సిరీస్‌కు కూడా అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది. చీలమండ గాయంనుంచి హార్ధిక్ ఇపుడిపుడే కోలుకుంటున్నాడు. ఐపిఎల్ 2024 సీజన్‌తో రీ ఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. బెంగళూరు ఎన్సీయేలో ఉన్న హార్ధిక్ పూర్తిఫిట్‌నెస్‌నున తిరిగిపొందేందుకు తీవ్రంగా కష్టపడుతున్నాడు. తాజాగా జిమ్‌లో కసరత్తులుచేసునతన్న విడియోను హార్ధిక్ తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై విడుదలచేసాడు. బరువులు ఎత్తుతూ కఠోర సాధనచేస్తున్నాడు. ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా వ్యవహరించనున్నాడు. ఐపిఎల్ 2024 సీజన్ మినీవేలానికి ముందు హార్ధిక్‌నను గుజరాత్‌నుంచి ముంబయి ఫ్రాంచైజీట్రేడ్‌చేసిఅందరినీ ఆశ్చర్యపరిచింది.

## ఐపిఎల్‌కు సూర్యకుమార్ దూరం

### జర్మనీలో ఆపరేషన్‌కు వెళుతున్న స్టార్‌క్రికెటర్

**ముంబయి:** ఐపిఎల్ 2024 ప్రారంభానికి ముందు ముంబయి ఇండియన్స్ జట్టుకు భారీ షాక్ తగిలింది. టి20 టీమిండియా తాత్కాలిక కెప్టెన్ ముంబయి స్టార్‌ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ గాయంతో ఐపిఎల్‌లో కొన్ని మానయచ్‌లకు దూరం అయ్యే ఛాన్స్ ఉంది. దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌సందర్భంగా సూర్యకుమార్ చీలమండకు గాయమయింది. గాయం తర్వాత దక్షిణానరఫికాలో మిగిలినమ్యాచ్‌లకు దూరం అయిన సూర్య ఆఫ్ఘన్ సిరీస్‌కు కూడా దూరం అయ్యాడు. ఆతడు లేకుండానే టీమిండియా ఆఫ్ఘనిసానతన్‌తో టి20 సిరీస్‌కు సిద్ధం అవుతోంది. ప్రస్తుతం హెర్నియాతో బాధపడుతున్న సూర్యకుమార్ త్వరలో జర్మనీలో ఆపరేషన్ చేయించుకోనున్నట్లు తేలింది. ఇప్పటికే బిసిసిఐ అధికారులు వైద్యనిపుణులతో చర్చించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఆతడు కోలుకుంటున్నాడు. రెండుమూడురోజుల్లోనే జర్మనీకివెళ్లి శస్త్రచికిత్స చేయించుకుంటాడని అంచనా. ఆతడు కోలుకునేందుకు రెండుమూడునెలల వ్యవధి పడుతుంది. దీంతో ఆతడు రంజీట్రోఫీలో ముంబయి తరపున ఆడటంలేదు. ఐపిఎల్ 2024లో కొన్ని మ్యాచ్‌లు కూడా దూరం అయ్యే ఛాన్స్ ఉందని బిసిసిఐ వర్గాలుచెపుతున్నాయి.





## బంగ్లా ఎంపిగా క్రికెట్ కెప్టెన్ షకీబ్

**ఢాకా:** బంగ్లాదేశ్‌క్రికెట్ జట్టు కెప్టెన్ షకీబ్ అల్‌హసన్‌రెండో ఇన్నింగ్స్ ప్రారంబించాడు. బంగ్లాదేశ్‌పార్లమెంటుకుజరిగిన ఎన్నికల్లో షకీబ్ అల్‌హసన్ గెలిచాడు. షేక్ హసీనా ఆధ్వర్యంలోని అవామీ లీగ్‌పార్టీతరపున మగురా-1 నియోజకవర్గంనుంచి పార్లమెంట్‌కు పోటీచేసి విజయం సాధించారు. 36 ఏళ్ల షకీబ్‌కు ఈ ఎన్నికలోన 1,85,388 ఓట్లువచ్చాయి. సమీపప్రత్యర్థి బంగ్లాదేశ్ కాంగ్రెస్ అభ్యర్థి కాజీ రెజాల్‌హుస్సేన్‌కు 45,993 ఓట్లుమాత్రమే వచ్చాయి. ఎన్నికల్లో గెలిచిన షకీబ్ ఇకక్రికెట్‌కు గుడ్‌బై చెపుతాడా లేదా అనేది అతడే స్వయంగాప్రకటించాలి. అయితే షకీబ్‌కు హసీనా ప్రభుత్వంలో మంత్రిపదవి సైతం లభించవచ్చున్న ఊహాగానాలు వెలువడ్డాయి.

## డ్రగ్స్ ఆరోపణలు అవాస్తవం: మస్క్

**వాషింగ్టన్, జనవరి 8:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తరచుగా డ్రగ్స్ తీసుకుంటారంటూ ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఆయన స్పందించారు. అనేకసార్లు పరీక్షలు చేయించుకున్నానని, ఇప్పటి వరకూ తన శరీరంలో ఎలాంటి డ్రగ్స్ ఆనవాళ్లను గుర్తించలేదని తెలిపారు. అసలేం జరిగిందంటే.. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరిగే పార్టీల్లో ఎలాన్ మస్క్ తరచుగా పాల్గొంటూ, నిషేధిత డ్రగ్స్‌ను తీసుకుంటున్నారని అమెరికాకు చెందిన నివేదికలు కొన్ని కథనాలు వెలువరించాయి. ఈ కథనాన్ని మస్క్ ఎక్స్ ఖాతాలో ట్యాగ్ చేస్తూ 'గతంలో రోగన్‌తో ఒకసారి సేవించానని అంగీకరిస్తాను. నాసా అభ్యర్థన మేరకు మూడేళ్లుగా నేను పరీక్షలు చేయించుకుంటున్నా. ఇప్పటి వరకు నా శరీరంలో డ్రగ్స్, మద్యానికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు గుర్తించలేదు' అని ట్వీట్ చేశారు. 2018లో అమెరికన్ పాడ్‌కాస్టర్ జో రోగన్ షోలో మస్క్ పాల్గొన్నారు. ఆ సమయంలో ఆయన గంజాయి పీల్చిన ఫోటో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై స్పేస్‌ఎక్స్ సంస్థను నాసా లిఖితపూర్వక వివరణ కోరింది. ఫెడరల్ చట్టాల ప్రకారం తమ సంస్థను డ్రగ్స్ రహిత కార్యాలయంగా నిర్వహిస్తామని హామీ ఇస్తూ స్పేస్ ఎక్స్ లేఖ రాసినట్లు వార్తలు వెలువడ్డాయి.



## కేజీ బేసిన్‌లో ఒఎన్‌జిసి చమురు ఉత్పత్తి షురూ

**న్యూఢిల్లీ, జనవరి 8:** ప్రభుత్వ రంగ సంస్థ 'ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఒఎన్‌జిసి)' బంగాళాఖాతంలోని 'కృష్ణా గోదావరి బేసిన్ డీప్ సి' ప్రాజెక్ట్ నుంచి చమురు ఉత్పత్తి ప్రారంభించింది. కేజీ- డీడబ్ల్యూఎస్- 98/2 బ్లాక్‌లోని క్లస్టర్-2 ప్రాజెక్ట్ నుంచి ఉత్పత్తి మొదలైనట్లు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ వెల్లడించారు. దీన్ని క్రమంగా పెంచుతామని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ నుంచి ప్రస్తుతం రోజుకు ఎంత ఉత్పత్తి జరుగుతోందనే విషయాన్ని మాత్రం హర్దీప్ సింగ్ వెల్లడించలేదు. కానీ రోజుకు 45వేల బ్యారెళ్ల చమురు, 10 మిలియన్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజవాయువును ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉందని తెలిపారు. 'కేజీ-డీడబ్ల్యూఎస్--98/2 బ్లాక్ ప్రాజెక్ట్‌తో జాతీయ చమురు ఉత్పత్తిలో 7శాతం, సహజవాయువు ఉత్పత్తిలో 7శాతం అదనంగా జతవుతుంది' అని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభం దేశ ఇంధన రంగంలో గొప్ప ముందడుగని ప్రధాని మోడీ అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. క్లస్టర్-2లో చమురు ఉత్పత్తి 2021 నవంబర్‌లోనే ప్రారంభం కావాల్సి ఉంది. కొవిడ్ మహమ్మారి వల్ల ఆలస్యమవుతూ వచ్చింది. సముద్రగర్భం నుంచి చమురును వెలికి తీసేందుకు అర్మడ స్టెర్లింగ్-4 అనే 'ఫ్లోటింగ్ వెసెల్‌'ను ఒఎన్‌జిసి రంగంలోకి దింపింది. ఈ వెసెల్ యాజమాన్యంలో 70శాతం 'షాపూర్‌జీ పల్లోంజీ ఆయిల్ అండ్ గ్యాస్', 30శాతం మలేసియాకు చెందిన బుమి అర్మడ కంపెనీ చేతిలో ఉంది. దీన్ని 2023 జనవరి 2 నుంచే సిద్ధంగా ఉంచారు. కేజీ బేసిన్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ కేజీ-డీ6 బ్లాక్ పక్కనే ఒఎన్‌జిసికి చెందిన కేజీ-డీడబ్ల్యూఎన్-98/2 బ్లాక్ ఉంది. ఇక్కడ పలు ప్రాంతాల్లో చమురు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని మూడు క్లస్టర్లుగా విభజించారు.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జనవరి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలకు తోడు ఈ వారంలో వెలువడబోయే టెక్ కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. సోమవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 670 పాయింట్లు క్షీణించగా, నిఫ్టీటన 197 పాయింట్లు కోల్పోయింది. ఉదయం 72,113 పాయింట్ల వద్ద స్వల్ప లాభాలతో ప్రారంభమైన సూచి కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఒకదశలో 71,301 పాయింట్ల వద్ద కనిష్టస్థాయికి పడిపోయింది. చివరికి 670.93 పాయింట్లు కోల్పోయి 71,355.22 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 21,492-21,492 పాయింట్ల మధ్య ట్రేడయి, చివరికి 197.80 పాయింట్లు నష్టపోయి 21,513 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.14గా నిలిచింది. అదానీ పోర్ట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఒఎన్‌జిసి, హీరోమోటోకార్ప్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు పుంజుకున్నాయి. యుపిఎల్ లిమిటెడ్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, దివీస్ ల్యాబ్స్, బ్రిటానియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## ఫోన్‌పే, గూగుల్‌పే యూజర్లకు ఎన్‌పిసిఐ చీఫ్ ఝలక్!

**ముంబై, జనవరి 8:** చెల్లింపుల వ్యవస్థలో భారత్ ఓ కొత్త పద్ధతిని తీసుకొచ్చింది. యుపిఐ ద్వారా కేవలం సెకన్ల వ్యవధిలో నగదు బదలీ చేయడం సులభతరం అయింది. నెఫ్ట్, ఆర్‌టిజిఎస్ వంటి పేమెంట్ మోడ్స్‌కు ధీటుగా నిలబెట్టింది. అయితే ఈ సేవలు ఉచితంగానే అందుకోగలగడం ఓ పెద్ద బెనిఫిట్‌గా చెప్పుకోవచ్చు. దేశ ప్రజలకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) చీఫ్ దిలీప్ తాజాగా షాక్ ఇచ్చారు. యుపిఐ ఆధారిత చెల్లింపుల కోసం భవిష్యత్తులో ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని బాంబ్ పేల్చారు. కొత్త ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడానికి, వినియోగదారుల సంఖ్యను పెంచడానికి, క్యాష్‌బ్యాక్‌ల వంటి ప్రోత్సాహకాలను అందించడానికి సహేతుకమైన ఛార్జీలు విధించబడవచ్చని పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో వారు యుపిఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం అందరూ నగదుకు ప్రత్యామ్నాయ చెల్లింపులను అందించడం ద్వారా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ఆమోదాన్ని పెంచడంపై దృష్టిసారించాయన్నారు. బాంబే చార్టర్డ్ అకౌంటెంట్స్ సొసైటీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎన్‌పిసిఐ చీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఈ లావా దేవీల కోసం ఇండస్ట్రీ ప్లేయర్స్‌కు పరిహారం చెల్లిస్తోంది. దీంతో ఇప్పటి వరకు ఎటువంటి ప్రతిఘటన ఎదురుకాలేదు. ఇది వ్యవస్థ వృద్ధికి ఎంతగానో సహాయపడింది. అయితే యుపిఐ సేవలపై ఛార్జీలు విధిస్తే వివాదాలు చెలరేగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పేమెంట్ వ్యవస్థలో లేనిపోని అవరోధాలు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




## తమిళనాడులో హ్యుండాయ్ పెట్టుబడులు

**చెన్నై, జనవరి 8:** ప్రముఖ వాహన తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా దేశీయంగా భారీ పెట్టుబడులను ప్రకటించింది. తమిళనాడులో హైడ్రోజన్ రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు వివిధ కార్యకలాపాల కోసం తాజాగా 6,180 కోట్ల రూపాయల పెట్టుబడులు పెడుతున్నట్లు సోమవారం వెల్లడించింది. ఇదివరకు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం వచ్చే పదేళ్ల కాలంలో 20వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఇది అదనమని పేర్కొంది. తాజా పెట్టుబడులకు సంబంధించి తమిళనాడు గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్-2024 కార్యక్రమంలో ఆ రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఒయు కుదుర్చుకున్నట్లు కంపెనీ తెలిపింది. 'ఈ పెట్టుబడి దేశ స్వావలంబనకు, రాష్ట్ర సామాజిక-ఆర్థిక అభివృద్ధికి కంపెనీ కట్టుబడి ఉందనేందుకు నిదర్శనమని' హ్యుండాయ్ మోటార్ ఇండియా ఎండి, సిఇఒ అన్సూ కిమ్ అన్నారు. అలాగే హైడ్రోజన్ టెక్నాలజీ వృద్ధికి, గ్రీన్ ఎనర్జీ భవిష్యత్తుకు ఈ పెట్టుబడులు అవసరమని అన్నారు.




## వాణిజ్యం

### పన్ను చెల్లింపులకు క్రెడిట్, డెబిట్ కార్డులు

**ముంబై, జనవరి 8:** దేశంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్‌టి విధానాన్ని వ్యాపారులు కూడా విస్తృత స్థాయిలో స్వీకరిస్తున్నాయి. చిన్న వ్యాపారుల నుంచి పెద్దవారి వరకు అనేక మంది ఇప్పటికే దీని కింద నమోదయ్యారు. తాజాగా మోడీ ప్రభుత్వం పన్ను చెల్లింపులను మరింత సౌకర్యవంతంగా చేసేందుకుప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే వ్యాపారులు తమ పన్నును క్రెడిట్‌కార్డు, డెబిట్ కార్డు ద్వారా చెల్లించేందుకు వెసులుబాటు కల్పించింది. ప్రస్తుతం దేశంలో 10 రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల్లోని వ్యాపారులకు ఈసౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు జిఎస్‌టిఎన్ వెల్లడించింది. తర్వాతిదశలో మిగిలిన రాష్ట్రాలకు కూడా దీనికి ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వ్యాపారులు జిఎస్‌టిఎన్ పోర్టల్‌లో ఆన్‌లైన్,




ఆఫ్‌లైన్‌లో చెల్లింపులు చేయవచ్చు. ప్రస్తుతం ఆన్‌లైన్ పద్ధతుల్లో నెట్ బ్యాంకింగ్, తక్షణ చెల్లింపు సేవలు, యుపిఐ విధానాలు ఉన్నాయి. గత ఐదేళ్లలో దేశంలో జిఎస్‌టి రిజర్న్ దాఖలు చేసేవారి సంఖ్య 65శాతం పెరిగింది. ఏప్రిల్ 2023 నాటికి జిఎస్‌టి రిటర్న్‌లను దాఖలుచేసే వారి సంఖ్య 1.13 కోట్లకు చేరుకుంది. గత నెలలో జిఎస్‌టి వసూళ్ల రూ.1.64 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. వార్షిక ప్రాతిపదికన జిఎస్‌టి వసూళ్ల 10 శాతం పెరిగాయి. వ్యాపారులు చెల్లింపులు చేసేందుకు రూపే, మాస్టర్ కార్డు, వీసా, డైనర్స్ కార్డులను జిఎస్టిఎన్ అనుమతిస్తోంది. ఢిల్లీ, గోవా, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కేరళ, ఒడిశా, అస్సోం రాష్ట్రాల్లో తొలివిడత కార్డు పేమెంట్స్ అందుబాటులోకి వచ్చాయి. ఈ రాష్ట్రాల్లో ఇకపై జిఎస్‌టిఎన్ పోర్టల్‌లో ఇ-చెల్లింపు ఎంపికలో క్రెడిట్, డెబిట్‌కార్డు ఎంపికలు అందుబాటులోకి వస్తున్నాయి. రూ.5కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన కంపెనీలు, వ్యాపారులకు ఇ-ఇన్‌వాయిస్ తప్పనిసరి. ఈ విధానం మార్చి 1, 2024 నుంచి అమల్లోకి రానుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.